epaper.vaartha.com
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
23-9-2025
మంగళవారం సంపుటి: 31
సంచిక: 233 పేజీలు: 16
వెల: 6.50
WWW.VAARTHA.COM
విశాఖపట్నం
: fb.com/vaartha Digital
Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

# ఆదాయ మార్గం ఆక్వా, హార్టికల్చర్

## ప్రతి నిర్ణయం రైతు సంక్షేమానికే

## ఐటిపై మాట్లాడినా సాగుపైనే ఆలోచన

## ట్రంప్ కారణంగా ప్రింప్ విలవిల

## మైక్రో, డ్రిప్ ఇరిగేషన్‌తో వనరుల ఆదా

## వ్యవసాయంపై అసెంబ్లీలో సిఎం చంద్రబాబు



**విజయవాడ,సెప్టెంబరు 22, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వం తీసుకునే ప్రతి నిర్ణయం వ్యవసాయం కోసమేనని ఏపీ సీఎం చంద్రబాబు స్పష్టం చేసారు.రాష్ట్రానికి అత్యధిక ఆదాయం ఇచ్చే వనరు వ్యవసాయరంగమన్నారు.తరచు నేను ఐటీ గురించే మాట్లాడుతానని అనుకుంటారు. నేను వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తిని. నేను చేసిన పనులన్నీ రైతులకు ఉపకరించేవే. నీరుచెట్టు, రిజర్వాయర్లు, చెక్ డ్యాములు, కాలువలు ఇలా ప్రతీ అంశాన్నీ వ్యవసాయ రంగానికి అనుకూలమైన ఆలోచనలే చేశానన్నారు. సోమవారం అసెంబ్లీలో వ్యవసాయ శాఖపై లఘు చర్చజరిగింది. ఈ సందర్భంగా సీఎం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అలాగే వ్యవసాయ శాఖపరంగా తీసుకుంటున్న నిర్ణయాలు.. రైతులకు లబ్ధి చేకూర్చిన అంశాలను చెప్పడంతో పాటు.. భవిష్యత్తులో రైతు సంక్షేమం కోసం ఎలాంటి నిర్ణయాలు తీసుకోబోతున్నామనే విష యాలను ముఖ్యమంత్రి తన ప్రసంగంలో వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రతి నిర్ణయమూ రైతు కోసమే తీసుకుంటున్నానని, వ్యవసాయాన్ని లాభదాయకం చేసే అంశం మీదే ప్రతి నిమిషం ఆలోచిస్తున్నానని స్పష్టం చేశారు. వ్యవసాయం మీద ఆధారపడే ఆర్థిక వ్యవస్థ మనది. అందుకే ప్రతి ఎకరాకు నీళ్లివ్వాలని నిర్ణయించాం. ప్రతి పంటకు గిట్టుబాటు ధర దక్కేలా చూస్తున్నాం. అందుకే రకరకాల పంటలను ప్రొత్స హిస్తున్నాం. ఏ పంట వేస్తే గిట్టుబాటు ఉంటుందో చూసి ఆ పంటలు వేసేలా ప్రొత్సహిస్తాం అని సీఎం చెప్పారు.

ప్రతీ ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ నెలకు ఒక్క రోజు పొలం దగ్గరకు వెళ్లి రైతులతో మాట్లాడాలి. అక్టోబరు నుంచి ప్రతీ నెలా రైతుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలు విని పరిష్కారం చేస్తాం. ఈ మేరకు కార్యాచరణ రూపొందిస్తాం. పురుగు మందులు, ఎరువుల వాడకంలో దేశంలోనే రెండో స్థానంలో ఏపీ ఉంది. తెగుళ్లను గుర్తించి నివారణ చర్యల కోసం డ్రోన్లను వాడొచ్చు. అమెరికా తీసుకున్న నిర్ణయం వల్ల ఆక్వాలో అగ్రస్థానంలో ఉన్న ఏపీ ఇబ్బందులు ఎదుర్కోవాల్సి న పరిస్థితి. రైతులకు సంపద రావాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ తగ్గించడానికి టెక్నాలజీతో రైతును ఆదుకుంటాం అని సీఎం స్పష్టం చేశారు.

రైతులకు వాస్తవాలు చెప్పి పురుగుమందులు, ఎరువులు వాడుతుంటే వారికి అవగాహన కల్పించాలి. వరదలు, వర్షాలతో ఎరువు కొట్టుకుపోవటం వల్ల బూస్టర్ డోస్ ఇచ్చారు. రాష్ట్రంలో 1.16 లక్షల ఎకరాల్లో ఈ ఏడాది అదనంగా పంట వేశారు. 25 శాతం మేర యూరియా ఎక్కువ వినియోగించారు. ఖరీఫ్ సీజన్ కు 16.70 లక్షల మెట్రిక్‌టన్నుల మేరయూరియా అలాట్మెంట్ వచ్చిది. ప్రస్తుతం 5.54లక్షల మెట్రిక్ టన్నుల యూరియా >>2

## తెలుగు సంస్కృతికి దర్పణం

# ‘విజయవాడ ఉత్సవ్’

### దసరా వేడుకలను ప్రారంభించిన మంత్రి లోకేష్, వెంకయ్య నాయుడు

**విజయవాడ,సెప్టెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుసంస్కృతి, ఆచారాలకు దర్పణం పట్టే విధంగా విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్య నాయుడు అన్నారు. ఈ ఉత్సవ్‌తో విజయవాడకు నూతన శోభ సంతరించుకుందని చెప్పారు. విజయవాడ ఉత్సవ్ ద్వారా విజయవాడ గొప్ప తనాన్ని ప్రపంచానికి చాటి చెబుతోంది. మంచి చేసే >>2




సోమవారం విజయవాడ సాంస్కృతిక ఉత్సవాలను ప్రారంభిస్తున్న మంత్రి లోకేష్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

## రేపు తిరుమలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సిఎం చంద్రబాబు

**తిరుమల,సెప్టెంబరు 22ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామికి తొమ్మిదిరోజుల పాటు జరగనున్న సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో పాల్గొనేదందుకు బుధవారం సాయంత్రం ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ వస్తు న్నారు.అలాగే ఆనవాయితీ >>2



సోమవారం హైదరాబాద్‌లో అగ్రసేన్ మహారాజ్ జయంతి వేడుకలో పూలమాలవేస్తున్న తెలంగాణ సిఎం రేవంత్. చిత్రంలో అఖిలభారత వైశ్‌ఫెడరేషన్ అధ్యక్షుడు డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘీ

దేశ వికాసం, సంఘ సేవలో 2లో

# వైశ్ సమాజ్ కీలకం

### ఆర్థిక వ్యవస్థను శాసిస్తున్న వైశ్ సమాజ్ సంఘటితమవ్వాలి

### అఖిల భారత్‌వైశ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, మాజీ ఎంపి డా.గిరీష్‌కుమార్ సంఘీ

### ఘనంగా అగ్రసేన్ మహారాజ్ జయంతి ఉత్సవం

### వేడుకల్లో పాల్గొన్న తెలంగాణ సిఎం రేవంత్, డి.సిఎం భట్టి, స్పీకర్ జి.ప్రసాద్‌కుమార్ ప్రభృతులు



కార్యక్రమంలో పాల్గొన్న తెలంగాణ సిఎం రేవంత్, డిసిఎం భట్టి, స్పీకర్ ప్రసాద్‌కుమార్, డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ, షబ్బీర్ అలీ, హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు



# ఆదాయ మార్గం ఆక్వా, హార్టికల్చర్

>> రాష్ట్రంలో అందుబాటులో ఉంది. రాష్ట్రంలో హెక్టారుకు సగటున 255 కేజీల మేర యూరియా వినియోగం జరుగుతోంది. తద్వారా భూగర్భజలాలు,భూసారం కూడా దెబ్బతింటోంది. ప్రజారోగ్యంతో పాటు పంట ఆరోగ్యంపై కూడా తీవ్రమైన ప్రభావం పడుతోంది. పీఎం ప్రణామ్ కింద రసాయన ఎరువుల వినియోగం తగ్గించిన రైతులకు రూ.800 సబ్సిడీ నేరుగా రైతుల ఖాతాకే బదిలీ చేస్తాం. టెస్టింగ్ అండ్ ట్రేసింగ్ వల్ల రైతులు నష్టపోకూడదు. బాధ్యతలేని నాయకులు ఎరువులు ఇవ్వలేదని వారిని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారు. సర్టిఫికేషన్ ఇచ్చిన ఆహారాన్నే తీసుకుంటున్న ఆ నేతలు రైతులను మోసగిస్తున్నారు. రైతులు ఉత్పత్తి చేసే పంటలపై శ్రద్ధపెట్టాలి, సేంద్రీయ ఎరువులు ఉపయోగించి, రసాయన పురుగు మందులు తగ్గించి నాణ్యమైన ఉత్పత్తులు పండిద్దాం." అని చంద్రబాబు చెప్పారు. సమర్ధ నీటి నిర్వహణ కారణంగా అన్ని రిజర్వాయర్లల్లో నీటితో కళకళలాడుతున్నాయి. నెల్లూరులో ఎప్పుడూ ఒక పంటే వేస్తారు. ఈసారి అక్కడ రెండు పంటలు వేశారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రూ.20 వేలు రైతుల ఖాతాలో వేస్తున్నాం. తొలి విడతగా రూ.7 వేల చొప్పున మొత్తంగా రూ.3173 కోట్లు రైతుల ఖాతాలో వేశాం. ఉల్లి ధరలు పడిపోతే హెక్టారుకు రూ.50 వేల నష్ట పరిహారం ప్రకటించాం. ఈ స్థాయిలో ఉల్లి పంటకు నష్టపరిహారం గతంలో ఏ ప్రభుత్వమూ ఇవ్వలేదు. అలాగే టమాటో ధర పడిపోయినా ప్రభుత్వం 1267 మెట్రిక్ టన్నుల టమాటాలను కొనుగోలు చేసి రైతులను ఆదుకుంది. మామిడికి రూ.194 కోట్ల మేర అదనంగా చెల్లింపులు చేసి రైతును ఆదుకున్నాం. మిర్చి, కోకో, పత్తి, పొగాకు రైతులను అన్ని రకాలుగా ఆదుకున్నాం. అనంతపురంలో అమలు చేసిన మైక్రో, డ్రిప్ ఇరిగేషన్‌ను నమూనాగా తీసుకుని ప్రధాని మోదీ గుజరాత్ లో అమలు చేశారు. అందుకే దేశంలో ఈ రెండు రాష్ట్రాలు మైక్రో ఇరిగేషన్ రంగంలో అగ్రస్థానంలో ఉన్నాయి. 90 శాతం సబ్సీడిని మైక్రో ఇరిగేషన్ వినియోగించే రైతులకు అందిస్తున్నాం. మైక్రో ఇరిగేషన్ ద్వారా లక్ష హెక్టార్లకు 15 టీఎంసీల నీరు ఆదా అవుతుంది. ఏడేళ్లలో 105 టీఎంసీల నీరు ఆదా అయినట్టే. అలాగే రూ 434 కోట్ల విలువైన 10,871 లక్షల కిలోవాట్ల విద్యుత్ ఆదా అవుతుంది. అలాగే 364 లక్షల పని దినాలు కూడా ఆదా చేసుకున్నట్టే. దీని విలువే రూ.1820 కోట్ల మేర ఉంటుంది. 35 వేల టన్నుల యూరియా కూడా రైతులకు ఆదా అవుతుంది. మొత్తంగా రూ.8 వేల కోట్ల అదనపు ఆదాయాన్ని రైతులు సాధించినట్టే. ఆక్వా కల్చర్ తో పాటు వ్యవసాయ ఉత్పత్తుల్లోనూ ఏపీ నెంబర్ వన్ గా మారే పరిస్థితి తీసుకువస్తాం. ట్రంప్ దెబ్బకు ష్రింప్ విలవిల లాడుతోంది. రూ.21 వేల కోట్ల ఆక్వా ఎగుమతులు ఏపీ నుంచే జరుగుతున్నాయి. టారిఫ్ పెరిగిపోవటం వల్ల ప్రత్యామ్నాయాలను ఆలోచిస్తున్నాం. రిజిస్ట్రేషన్లు చేసుకుంటే... జోన్లకు అతీతంగా అక్వా రైతులకు రూ.1.50కే యూనిట్ విద్యుత్ ను అందిస్తున్నాం. రూ. 1000 కోట్ల భారం పడినా ఆక్వా రైతును అదుకునేలా చర్యలు చేపట్టాం. ఆక్వా ఫీడ్ కూడా కేజీకి రూ.9 చొప్పున ధర తగ్గించేలా కంపెనీలతో మాట్లాడాం. రాష్ట్రంలో 35 శాతం జీఎస్డీపీ వ్యవసాయ ఆధారితంగానే వస్తోంది. వ్యవసాయ రంగం ద్వారా రూ. 5.17 లక్షల కోట్లు, పారిశ్రామిక రంగం ద్వారా రూ. 3.40 లక్షల కోట్లు, సేవల రంగం ద్వారా రూ. 6.12 లక్షల కోట్ల గ్రాస్ వాల్యూ ఎడిషన్ వస్తోంది. ఒక్క పశు సంవర్థక రంగం నుంచే రూ.1.95 లక్షల కోట్ల జీవీఏ వస్తోంది. 202526 ఆర్థిక సంవత్సరంలో వ్యవసాయ అనుబంధ రంగాలు, పారిశ్రామిక, సేవల రంగం నుంచి రూ. 17.12 లక్షల కోట్ల జీవీఎను సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ రంగాల్లో 17.11 శాతం వృద్ధి రేటు నమోదయ్యే అవకాశం ఉంది. ఉద్యాన రంగం రాష్ట్రంలో రెండో గేమ్ చేంజర్‌గా మారుతుంది. 18.57లక్షల ఎకరాల్లో ఉద్యాన పంటలు పండిస్తున్నాం. కూరగాయలు, పండ్లు, మసాలా దినుసులు తదితరాలను పెద్ద ఎత్తున పండించుకునే అవకాశం ఉంది. హార్టికల్చర్, ఆక్వా కల్చర్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున ఆదాయాన్ని సమకూర్చే రంగాలుగా మారతాయి. 2029 నాటికి రాష్ట్రంలో ఉద్యాన పంటలను 25 లక్షల హెక్టార్లకు పెంచుతాం. సమీప భవిష్యత్తులో ఆంధ్రప్రదేశ్ దేశానికి హార్టికల్చర్ హబ్ గా మారుతుంది" అని ముఖ్యమంత్రి వివరించారు.

# 'విజయవాడ ఉత్సవ్'

>> వారిని ఎప్పుడు గౌరవించాలన్నారు. సోమవారం మంత్రి నారా లోకేష్‌తో కలిసి వెంకయ్యనాయుడుతో విజయవాడ ఉత్సవ్ 2025లో భాగంగా సాంస్కృతిక ఉత్సవాలను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ ప్రస్తుతం ఛిన్నా భిన్నం అవుతోంది. వంట విడిపోతే జంట విడిపోద్ది.. వంటను కాపాడుకోండి. భాష పోతే.. శ్వాస పోయినట్టే.. అందరూ మాతృ భాషను కాపాడుకోవాలి. ప్రభుత్వ ఉత్తర్వులు తెలుగులో ఇవ్వాలని చంద్రబాబును కోరా అన్నారు. ఇవాళ తెలుగులో ఇచ్చారు సంతోషం. ప్రైవేట్ వ్యక్తులు ముందుకు వచ్చి విజయవాడ ఉత్సవ్ నిర్వహించడం మంచి పరిణామం. ఫాస్ట్ లైఫ్, ఫాస్ట్ ఫుడ్ కు అలవాటు పడిపోయారు. అది మంచిది కాదు. విజయవాడ ఉత్సవ్ సక్సెస్ కావాలంటే అందరూ కష్టపడి పనిచేయాలి అని వెంకయ్య నాయుడు అన్నారు.

విజయవాడ పేరులోనే విజయం ఉందని, చరిత్ర రాయాలన్నా, సృష్టించాలన్నా విజయవాడతోనే సాధ్యమని ఏపీ మంత్రి నారా లోకేష్ అన్నారు. తెలుగు భాషాభివృద్ధికి మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ఎనలేని కృషి చేశారని లోకేష్ చెప్పారు. జీవోలన్నీ తెలుగులో వస్తున్నాయంటే అది వెంకయ్య నాయుడితోనే సాధ్యమైందని చెప్పారు.వెంకయ్య నాయుడు ఏజ్.. ఆయనకు ఒక నంబర్ మాత్రమే. ముఖ్యమంత్రి చంద్రబాబు, వెంకయ్య నాయుడుతో పోటీ పడలేకపోతున్నా అని లోకేష్ చెప్పుకొచ్చారు. విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం రాబోయే రోజుల్లో మరింత అభివృద్ధి చెందుతుంది. అని వెంకయ్యనాయుడు చెప్పారు. రాజధాని విజయవంతం కావాలంటే ఎడ్యుకేషన్, ఎంటర్ టైన్ అవసరమన్నారు. లండన్‌లో వండర్ కార్నివాల్ బాగా ప్రసిద్ధి. అమరావతి పనులు వేగంగా జరుగుతున్నాయి. ఎంపీ కేశినేని చిన్ని కలిసి విజయవాడ ఉత్సవ్ నిర్వహిస్తామని చెప్పినప్పుడు ఆశ్చర్యానికి గురయ్యా. మెగా డిఎస్‌సి సభ కూడా ఈనెల 25న ఘనంగా నిర్వహిస్తాం అని లోకేష్ తెలిపారు విజయవాడకు విశిష్ట సేవలు అందించిన పుర ప్రముఖులను వెంకయ్య నాయుడు, లోకేష్ సన్మానించారు.విజయవాడ ఉత్సవ్ కు సంబంధించి 3 వేల మంది కళాకారులతో అతిపెద్ద కార్నివాల్ అక్టోబర్ రెండో తేదీన ఉండబోతుందని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. 11 రోజులపాటు విజయవాడ వైభవాన్ని తెలిపే విధంగా డ్రోన్ షో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గా నిలుస్తుంది. పారా గ్లైడింగ్,హెలిరైడ్, లాంటి ఎంటర్టైన్మెంట్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నారు. మైసూర్ దసరా ఉత్సవాలకు ధీటుగా విజయవాడ ఉత్సవాలు జరగాలని ఏపీ సర్కారు పట్టుదలతో ఉంది. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన క్రాకర్స్ షో ప్రత్యేక ఆకర్షణగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో హోంమంత్రివంగలపూడి అనిత,ఎంఎల్ఏలు వసంత కృష్ణ ప్రసాద్, బొండా ఉమామహేశ్వరరావు,గద్దెరామ్మోహనరావు తదితరులు పాల్గొన్నారు.

## వారం - వర్జ్యం

23-09-2025, మంగళవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
ఆశ్వయుజ మాసం, దక్షిణాయణం
శరద్ ఋతువు, శుక్లపక్షం
విదియ తె.4.52
హస్త మ.1.41
వర్జ్యం : రా.10.34-12.20
దు.ఉ.8.22-9.10, 2) రా.10.55-11.43
శుభసమయం:ఉ.6.30-7.45
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం :** ఆర్థిక వ్యవహారాలలో పురోగతిని సాధిస్తారు. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి.

**వృషభం:** నూతన పెట్టుబడులకు అనుకూలమైన కాలం. ఆరోగ్యం పట్ల మెలుకువ అవసరం.

**మిథునం:** ఇంటా బయటా మీ మాటే చెల్లుబాటు కాగలదు. వాహనసౌఖ్యం.

**కర్కాటకం :** దూర ప్రాంతాల నుండి శుభవార్తలు వింటారు. శుభవార్తలు అందుకుంటారు.

**సింహం:**జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. ఆస్తి వివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

**కన్య :** ఇంటిలో శుభకార్యాలు జరుగుతాయి. బంధు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు.

**తుల :** సన్నిహితులతో ఏర్పడిన వివాదాలు తీరతాయి. ఇంటర్వ్యూలకు హాజరవుతారు.

**వృశ్చికం:**కొన్ని అవకాశాలు అనుకోకుండా లభిస్తాయి. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. పుణ్యక్షేత్రాలు సందర్శిస్తారు.

**మకరం:**కోర్టు కేసులు పరిష్కారదశకు చేరుకుంటాయి. స్పెక్యులేషన్ మధ్యస్థంగా ఉంటుంది.

**కుంభం:**రావలసిన మొండి బాకీలు వసూలవుతాయి. నూతన పెట్టుబడులలో తొందరపాటు వద్దు.

**మీనం :** కుటుంబ సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. భూవివాదాలు తీరి లబ్ధి పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్



సోమవారం పర్యటన ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

# రేపు తిరుమలకు ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్,సిఎం చంద్రబాబు

>> ప్రకారం సంప్రదాయంగా ప్రభుత్వం తరపున స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించేందుకు సిఎం చంద్రబాబునాయుడు రేపు తిరుమలకు చేరుకుంటూన్నారు. వీరితోబాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు వస్తుండటంతో తిరుమల,తిరుపతిలో భారీ భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు. ఇద్దరు ప్రముఖులు రేపు ,ఎల్లుండి తిరుమలలోనే ఉండటనుండటంతో భద్రతపై సోమవారం ఉదయం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, జిల్లా సంయుక్తకలెక్టర్ శుభంబన్సల్, తిరుపతి కమిషనర్ మౌర్యతో కలసి భద్రతా ఏర్పాట్లు, సౌకర్యాలుపై సమీక్షించారు. తిరుమలలో పద్మావతి విశ్రాంతి గృహం, బేడి ఆంజనేయస్వామి ఆలయం, శ్రీవారి ఆలయం, తిరిగి వాహనమండపం,అతిదిగృహం చేరుకోనుండటంతో పరిసరాల్లో భద్రత పరంగా తీసుకోవాల్సిన చర్యలపై తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణకు, డిఎస్పీ విజయ శేఖర్‌కు సూచనలు చేశారు. ప్రోటోకాల్ అంశాలు తదితర విధులుతోబాటు తిరుమలలో ముఖ్యమంత్రి పర్యటన ఆద్యంతం పోలీసు భద్రత నడుమ సాగనుంది.

# 108 సర్వీసులకు ఉరి: జగన్

**విజయవాడ,సెప్టెంబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీప్రభుత్వం 108 సర్వీసులకు ఉరివేస్తోందని, దీంతో ప్రజల ప్రాణాలు గాల్లో కలిసిపోతున్నాయని వైసిపి అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి విమర్శించారు. ఈ మేరకు సోమవారం ఆయన ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. పాడేరు సమీపంలో ముల్లుమెట్టకు చెందిన నిండు గర్భిణీని తరలించేందుకు 108 సమయానికి రాలేదని పేర్కొన్నారు. దీంతో ఆటోను ఆశ్రయించడంతో అందులోనే ప్రసవించి శిశువు మరణించిందని తెలిపారు. వైసిపి హయాంలో పట్టణ ప్రాంతాల్లో ఫోన్ చేసిన 15నిముషాల్లోనే అంబులెన్సులు రావాలని నిబంధన ఉంటే అంతకంటే తక్కువసమయంలోనే వచ్చేవని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో 17 నిముషాలు, గిరిజన ప్రాంతాల్లో 30 నిముషాల్లోలోపే వచ్చేవని వివరించారు. ఇప్పుడు ఎందుకు చేరుకోవడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వం పనిచేయడం లేదని ఈ ఘటనతో రుజువైందని తెలిపారు.ఇక ఈనెల 24వ తేదీన వైసిపి కేంద్ర కార్యాలయంలో పార్టీ విస్తృత సమావేశం జరగనుంది. దీనికి రీజనల్ కోఆర్డినేటర్లు, ప్రధాన కార్యదర్శులు, పిఎసి మెంబర్లు, అన్నిస్థాయిల నాయకులు పాల్గొంటారని పార్టీ కార్యాలయం తెలిసింది.

# 16 లక్షల మందికి వైద్య పరీక్షలు

## వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ వీరపాండ్యన్

విజయవాడ,సెప్టెంబరు 22,ప్రభాతవార్త ప్రతినిధి: 'స్వస్థ్' నారీ సశక్త్ పరివార్ అభియాన్‌లో భాగంగా నిర్వహిస్తున్న వైద్య శిబిరాలను అక్టోబరు 2 వరకూ కొనసాగిస్తామని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ వీరపాండ్యన్ పేర్కొన్నారు. ఈ నెల 17న ప్రారంభించిన ఈ కార్యక్రమంలో ఇప్పటి వరకూ 16 లక్షల మంది మహిళలు,బాలికలు,చిన్నారులకు వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. మొత్తం 8,050 వైద్య శిబిరాల ద్వారా 8 రకాల పరీక్షలను ఉచితంగా చేశామన్నారు. కోటి మందికి వైద్య పరీక్షలు చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వివరించారు. ఈ మేరకు ఓ ప్రకటన చేశారు.





సోమవారం హైదరాబాద్‌లో జరిగిన అగ్రసేన్ మహారాజ్ జయంతి కార్యక్రమంలో మాట్లాడుతున్న అఖిలభారత వైశ్ ఫెడరేషన్ అధ్యక్షుడు, వార్త సిఎండి డాక్టర్ గిరీష్ కుమార్ సంఘీ, హాజరైన ఫెడరేషన్ సభ్యులు

# పైలట్లను నిందించడం బాధ్యతారాహిత్యమే!

## ఎయిరిండియా ప్రమాదంపై విచారణలో సుప్రీం అసహనం

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** అహ్మదాబాద్ ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై సోమ వారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. విచారణ సందర్భంగా సర్వోన్నత న్యాయ స్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఏఏఐబీ ప్రాథ మిక నివేదిక ఆధారంగా పైలట్లను నిందించడం బాధ్యతా రాహిత్యం, దురదృష్టకరమని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. విమాన ప్రమాదంపై స్వతంత్ర, కోర్టు పర్య వేక్షణలో దర్యాప్తు కోరుతూ సేఫ్టీ మ్యాటర్స్ ఫౌండేషన్ అనే స్వచ్ఛంద సంస్థ దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్ కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. ఈ సందర్భంగా జూలై 12న విడుదలైన ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో ప్రాథమిక నివేదికలోని కొన్ని అంశాలను ధర్మాసనం పరిగణనలోకి తీసుకుంది. స్వచ్ఛంద సంస్థ తరఫున న్యాయవాది ప్రశాంత్ భూషణ్ వాదనలు వినిపించారు. ఎయిర్ ఇండియా విమాన ప్రమాదంపై ఏఏఐబీ ప్రాథమిక నివేదిక విడుదల చేసిందని, ఇందులో పైలట్ల తప్పిదం వల్లే ప్రమాదం జరిగిందని ఏఏఐబీ స్పష్టం చేసిందని ఆయన కోర్టు దృష్టికి తీసుకువచ్చారన్నారు. అయితే, నివేదికలోని పలు అంశాలపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. విమానం ఫ్లైట్ డేటా రికార్డర్ నుంచి సమాచారాన్ని విడుదల చేయాలని, ఇది ప్రమాదానికి కారణాన్ని గుర్తించడంలో సహాయపడు తుందన్నారు.

అయితే, ప్రాథమిక విచారణ ఆధారంగా పైలట్లను నిందించడం దురదృష్టకరమని వ్యాఖ్యానిం చింది. పైలట్లలో ఒకరు ఆత్మహత్య చేసుకున్నారని సూచించే మీడియా నివేదికలు అత్యంత బాధ్యతా రహితమైనవి ధర్మాసనం పేర్కొంది. నివేదిక ఆధారంగా పైలట్లను నిందిస్తే.. తుది విచారణలో వారి తప్పు లేదని తేలితే ఏం చేస్తారని అంటూ కోర్టు ప్రశ్నించింది. ఈ విషయంపై స్వతం త్ర, నిష్పాక్షికమైన, వేగవంతమైన దర్యాప్తు కోరుతూ దాఖలైన పిటిషన్‌పై కోర్టు కేంద్రానికి, పౌర విమానయాన డైరెక్టర్ జనరల్‌కు నోటీసు జారీ చేసింది. ఈ అంశం గోప్యత, గౌరవానికి సంబంధించినదని సుప్రీంకోర్టు పేర్కొంది. ప్రత్యర్థి విమానయాన సంస్థలు కొంత సమాచారాన్ని విడుదల చేయడం వల్ల దుర్వినియోగం జరిగే అవకాశం ఉందని హెచ్చరిస్తూ ప్రమాదంపై స్వేచ్ఛగా, న్యాయంగా, నిష్పాక్షికంగా, త్వరితగతిన దర్యాప్తు జరపడం అనే పరిమిత అంశంపై మాత్రమే నోటీసు జారీ చేస్తున్నట్లు ధర్మాసనం తెలిపింది.


# దేశ వికాసం, సంఘ సేవలో వైశ్ సమాజ్ కీలకం

**హైదరాబాద్, ప్రభాతవార్త, సెప్టెంబరు 22:** వైశ్ సమాజ్ భగవత్ స్వరూపుడు అగ్రసేన్ మహారాజ్ 5149వ జయంతి వేడుకలను సోమవారం హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో ఘనంగా నిర్వహించారు. మహారాజ్ అగ్రసేన్ జయంతి సందర్భంగా అఖిల భారత వైష్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు, మాజీ ఎంపీ,వార్త సిఎండి డాక్టర్ గిరీష్‌కుమార్ సంఘితో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అగ్రసేన్ మహారాజ్ విగ్రహానికి పూలమాలలు వేసి నమస్కరించారు. అగ్రసేన్ జయంతిని పురస్కరించుకుని ఆలిండియా వైశ్ ఫెడరేషన్, తెలంగాణ అగర్వాల్ సమాజ్ సంయుక్తంగా హైదరాబాద్ బంజారా హిల్స్ లోని అగ్రసేన్ కూడలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రితో పాటు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సిఎం సల హాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్, ఎమ్మెల్యే దానం నాగేందర్, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. అఖిల భారత వైశ్య సమాఖ్య అధ్యక్షుడు గిరీష్ సంఘితో పాటు ఇతర ప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అగ్రసేన్ మహారాజ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించిన అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆలిండియా వైశ్ ఫెడరేషన్ నేషనల్ ప్రెసిడెంట్, మాజీ ఎంపి, వార్త పత్రిక మేనేజింగ్ డైరక్టర్ గిరీష్ సంఘి మాట్లాడారు. దేశ అభివృద్దిలో వైశ్ సమాజం కీలక పాత్రలో ఉందని, ఇదే సమయంలో సంఘ సేవలో కూడా ముందు వరుసలో ఉందని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు దేశ వికాసంలో వైశ్ సమాజం ప్రధానంగా ఉందని, వైశ్ సమాజ్ లేకుండా ముందుకు వెళ్లలేదని, దేశ ఆర్థిక పరిస్థితిని శాసించే స్థితిలో వైశ్ సమాజ్ ఉందన్నారు. దేశ వికాసంలో, సంఘ సేవలో వైశ్ సమాజం ముందు వరుసలో ఉన్నందున ఇక నుంచి రాజకీయంగా ఎదగాల్సిన అవసరం ఉందని డాక్టర్ గిరీష్ కుమార్ సంఘి పిలుపునిచ్చారు. దేశంలోని ప్రముఖ వ్యాపారసంస్థలు, పారిశ్రామిక సంస్థలు వైశ్ సమాజ్ చేతిలో ఉన్నాయని కానీ వైశ్ సమాజ్ సంఘటితంగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలోనే కాకుండా హైదరాబాద్‌లో వ్యాపారానికి పేరుగాంచిన బేగంబజార్, ఉస్మాన్‌గంజ్, రాణిగంజ్ వైశ్ సమాజ్ చేతిలోనే ఉన్నాయన్నారు. పలు స్టీల్ ఫ్యాక్టరీలు తమ అధీనంలోనే ఉన్నాయన్నారు. ప్రముఖ బోయింగ్ ఫ్యాక్టరీ కూడా వైశ్ సమాజ్‌కి చెందిన వ్యక్తిదేనని తెలిపారు. వేలాది మందికి ఉద్యోగాలు ఇస్తున్న పలు సంస్థలు కూడా వైశ్ సమాజ్ చేతిలో ఉన్నాయన్నారు. వైశ్ సమాజ్ రాజకీయాలలో సమాజ్ నుంచి పేరున్న నాయకుడు ఒక్కరూ లేరన్నారు. వైశ్ సమాజ్ అధ్వర్యంలో ఎన్నో స్టార్టప్ కంపెనీలు, సంస్థలు ఉన్నాయని.. దేశ ఆర్థిక వ్యవస్థలో మనం కీలకంగా ఉన్నామన్నారు. ఇంత ఉన్నప్పటికీ రాజకీయంగా లేకపోవడం లోటని.. రాజకీయంగా మన నుంచి ఎదగాల్సిన అవసరం ఉందన్నారు. రాజకీయంగా ఎదగకపోవడంతో ఎన్నో అవమానాలను ఎదుర్కోవాల్సి వస్తుందని.. దీంతో అందరూ మనల్ని పిరికివారని అంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ డిజిపిగా కొనసాగుతున్న సీనియర్ ఐపిఎస్ జితేందర్ కూడా మన వైష్ సమాజ్‌కి చెందిన వారేనని.. ఇంకా ఎంతో మంది ఐఏఎస్, ఐపిఎస్‌లు చాలా మంది ఉన్నారని చెప్పారు.

గతంలో వైశ్ సమాజ్ అధ్వర్యంలో భారీ బహిరంగ సభలను నిర్వహించిన చరిత్ర ఉందని గిరిష్ సంఘి గుర్తు చేశారు. ఎల్‌బి స్టేడియంలో, ఎన్‌టిఆర్ స్టేడియంలో భారీ బహిరంగ సభలను నిర్వహించామన్నారు. భవిష్యతుల్లోనూ అటువంటి భారీ బహిరంగ సభలను నిర్వహించాల్సిన అవసరం ఉందని.. అటువంటి పరిస్థితి కూడా వస్తుందన్నారు. అగ్రసేన్ మహారాజ్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఇక్కడకు వచ్చి పూలమాలలు సమర్పించండం ఆనందంగా, సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఐఏఎస్ అధికారులు ఏకే గోయల్, వినోద్ అగర్వాల్, అనిరుద్ గుప్తా (అగర్వాల్ సమాజ్ తెలంగాణ ప్రెసిడెంట్), గోపాల్ మోర్, భద్రి విశాల్ బన్సల్, సురేష్ అగర్వాల్(కార్యక్రమ కన్వీనర్), సునీల్‌కుమార్ పటోడియా, సురేష్ జగ్‌నాని(కో కన్వీనర్),మున్నాలాల్ అగర్వాల్, నరేంద్ర కుమార్ గోయల్ తదితరులు పాల్గొన్నారు. అగర్వాల్ సమాజం వారు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. అగ్రసేన్ వేష ధారణతో ఊరేగింపుగా కళాకారులు వేదిక వచ్చారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

# లక్ష డాలర్ల వీసా ఫీజులో అమెరికా కంపెనీలకు రూ.1.23 లక్షల కోట్లు భారం!

**వాషింగ్టన్, సెప్టెంబరు 22:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ప్రకటించిన లక్షడాలర్ల వీసా ఫీజులతో ఏటా అమెరికన్ కంపెనీలు లక్షలకోట్లు నష్టపోతాయని సర్వేలు చెపుతున్నాయి. టెక్ కంపెనీల మేనేజ్‌మెంట్లు ఇకనుంచి హెచ్1బి వీసాలపై ఏటా 14 బిలియన్ డాలర్లు వెచ్చించాల్సి వస్తోంది. ఫిబ్రవరిలో లాటరీలో రానున్న కొత్త దరఖా స్తులుకు ఈ కొత్తఫీజు వర్తించనున్నది. అమెరి కన్లను నియమించుకునేలా కంపెనీలపై ఒత్తిడిచేయడమే లక్ష్యంగా ట్రంప్ నిర్ణయించారు. గత ఏడాది అనీన కలిపి 1.41 లక్షల హెచ్1బి వీసాలు జారీచేసినట్లు అమెరికా పౌరసత్వ వలససేవల విభాగం గణాంకాలు చెపుతున్నాయి. అదేస్థాయిలో వీసాలు జారీచేస్తే వాటికోంస అమెరికా కంపెనీలు ఫీజురూపంలో 14 బిలియన్ డాలర్లు అంటే భారత కరెన్సీలో 1.23 లక్షలకోట్లు చెల్లించాల్సి ఉంటుందని ఇది స్టార్టప్ కంపెనీలకు విఘాతమేనని స్టార్టప్ ఇంక్యుబేటర్ వై కాంబి నేటర్ సిఇఒ వెల్లడిం చారు. విదేశాల్లోని టెక్‌హబ్‌లకు ఇది ఒక బహుమతిగా ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. అయితే ట్రంప్ నిర్ణయాన్ని కోర్టుల్లో సవాల్‌చేసే ఛాన్స్ లేకపోలేదని న్యాయ వాదులు





చెపుతున్నారు. వీసాలపై అధికారాలపరిధిని దాటి నిర్ణయాలు ప్రకటించారని ట్రంప్ ప్రకటనలను న్యాయస్థానాలు అడ్డుకునే అవకాశం ఉందన్నారు.

వీసాకు అవసరమైన కనీస వేతనపెంపు వంటి విస్తృత మార్పులపై ట్రంప్ కార్యవర్గం గురిపెట్టి అక్కసుతోనే ఈ ప్రకటన చేసిందన్నారు. ఇప్పటికే కొందరు రిపబ్లికన్ చట్టసభ సభునయలు లాటరీలో కాకుండాజీతాల ఆధారంగా ఈ వీసాలు మంజూరుచేయాలన్న డిమాండ్‌ను సభలో ప్రవేశపెట్టారు.

# ప్రభుత్వ పాఠశాలల ఎదుట నో అడ్మిషన్ బోర్డులే నా లక్ష్యం: మంత్రి లోకేష్

**విజయవాడ,సెప్టెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలల వెలుపల నో అడ్మిషన్స్ బోర్డు పెట్టాలన్నదే నా లక్ష్యం. ఈ ఏడాది రాష్ట్రవ్యాప్తంగా వంద పాఠశాలల్లో నో అడ్మిషన్ బోర్డులు పెట్టారు. రాష్ట్రంలోని 42వేల పైచిలుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఇదేవిధమైన పరిస్థితి తీసుకువచ్చేలా పనిచేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ చెప్పారు. శాసనసభలో గత ప్రభుత్వం విడుదల జిఓ 117పై నర్సరావుపేట ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి నారా లోకేష్ సమాధానమిస్తూ... ప్రాథమిక విద్యకు గొడ్డలిపోటులా పరిణమించిన జిఓ నెం.117, జిఓ నెం. 85లను 135 2025న రద్దుచేశాం. వాటి స్థానంలో వన్ క్లాస్ - వన్ టీచర్ ఉండేలా జి.ఓ. నెం.19,20,21 ద్వారా చర్యలు తీసుకున్నాం. గత ప్రభుత్వం విడుదల చేసిన జిఓ నెం.117 కారణంగా 10లక్షలమంది పేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారు. గత ప్రభుత్వ నిర్వాకం వల్ల లెర్నింగ్ అవుట్ కమ్స్ లో రాష్ట్రం వెనుకబడింది. ప్రాథమిక విద్యకు తీవ్రనష్టం కలిగించే 117 జిఓ రద్దుచేయాలని పాదయాత్రలో పలువురు ఉపాధ్యాయులు నన్ను కోరారు. రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఉన్నతాధికారులతో 33 సమావేశాలు ఏర్పాటుచేసి, జిఓ నెం. 117 రద్దుచేసి, ప్రత్యామ్నాయ జిఓలు తెచ్చాం. అందుకు ప్రత్యామ్నాయంగా వన్ క్లాస్ వన్ టీచర్ మోడల్ ప్రైమరీ స్కూళ్లను ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం రాకముందు కేవలం 1398 స్కూళ్లలో మాత్రమే వన్ క్లాస్ - వన్ టీచర్ ఉండగా, మేం వచ్చాక 9620 పాఠశాలలకు పెంచాం. అప్పర్ ప్రైమరీ స్కూళ్లకు సంబంధించి గతంలో కేవలం 124 మాత్రమే ఉండగా, ప్రజాప్రభుత్వం వచ్చాక 729 పాఠశాలలను అప్ గ్రేడ్ చేశాం. రాష్ట్రంలో ప్రభుత్వ విద్యను దేశానికే మోడల్ గా ఏర్పాటు చేయాలని నిర్ణయించాం. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంది. మన బడి -మన భవిష్యత్తు కింద ఇందుకు సంబంధించిన ప్రక్రియ ప్రారంభమైంది. పాఠశాలల్లో అవసరమైన అదనపు తరగతి గదులు, మౌలిక వసతులపై ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి. ఇందుకోసం ఆన్ లైన్ పోర్టల్ ఏర్పాటు చేసి దాతల ద్వారా పారదర్శక విధానంలో ఎస్ఎంసిల పర్యవేక్షణతో వివిధ పాఠశాలల అభివృద్ధికి చర్యలుచేపడుతున్నాం. దాతలు అందజేసే నిధులను బట్టి ఆయా పాఠశాలలకు వారి పేర్లు పెట్టే ప్రతిపాదన కూడా ఉంది. పాఠశాలలకు ఇప్పటికే స్టార్ రేటింగ్ ఏర్పాటుచేశాం.వన్‌స్టార్,2స్టార్ పాఠశాలలను మెరుగ్గా తీర్చిదిద్దాల్సిన బాధ్యత శాసనసభ్యులపైఉంది. మౌలిక సదుపాయాలతోపాటు అటెండెన్స్, ఎగ్జామ్స్, పెర్ఫార్మెన్స్, లెర్నింగ్ అవుట్ కమ్స్ పై కూడా శ్రద్ధ పెడుతున్నాం. రాబోయే రోజుల్లో ప్రైవేటు పాఠశాలల కన్నా మెరుగ్గా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది, మంచి ఫలితాలు తీసుకురావడానికి కృషిచేస్తున్నాం.

23-9Pg3exHMNWJQE.qxd:23-9Pg3exHMNWJQE.qxd 1/1/02 7:08 AM Page 1



## బ్రహ్మాండనాయకుని బ్రహ్మోత్సవాలకు
# నేడు 'అంకురార్పణ'



**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** కలియుగవైకుంఠం తిరుమలలో స్వయంగా బ్రహ్మదేవుడు నిర్వహించే శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు సప్తగిరులు సర్వాంగసుందరంగా ముస్తాబయ్యాయి. బుధవారం నుండి తొమ్మిదిరోజులు పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు తొలిఘట్టంగా నేటి(మంగళవారం) రాత్రి 'అంకురార్పణ' కార్యక్రమం వేదోక్తంగా చేపట్టనున్నారు. ఆలయానికి నైరుతివైపు ఉన్న వసంతోత్సవమండపంలో స్వామివారి సర్వసేనాధిపతి విశ్వక్సేనులవారి పర్యవేక్షణలో ఆలయ అర్చకులు పుట్టమన్నుసేకరించి దాంతో నవధాన్యాలు మొలకెత్తించే కార్యక్రమం శ్రీకారం చుడతారు. ఆ తరువాత శ్రీవేంకటేశ్వరుని బ్రహ్మోత్సవాలకు బుధవారం సాయంత్రం మీనలగ్నంలో గోధూళి సమయంలో ధ్వజారోహణంతో ఉత్సవాల వేడుకలు మొదలుకానున్నాయి. శ్రీదేవిభూదేవి ఉభయదేవేరులతో కలసి శ్రీమలయప్పస్వామికి బుధవారం ఉదయం బంగారువాకిలిలో విశేష సమర్పణ చేస్తారు. యాగశాలలో సంప్రదాయ కార్యక్రమాల అనంతరం ఉత్సవర్లతో బాటు అనంత,గరుడ,చక్రత్తాళ్వార్, సేనాధిపతి ధ్వజపటం తదితరాలు తిరుచ్చిలో నాలుగుమాఢ వీధులప్రదక్షిణగా ఆలయానికి వేంచేపుచేస్తారు. సాయంత్రం 5.43గంటల నుంచి 6.15గంటల మధ్య మీనలగ్నంలో ధ్వజ స్తంభంపైకి గరుడ పటాన్ని అధిరోహిస్తారు. ఈ గరుడ పటం ధ్వజా రోహణంతో వెంకన్న బ్రహ్మోత్సవ వాహన సేవలు మొదలవుతాయి. రేపు రాత్రి రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు దంపతులు తిరుమలకు చేరుకుని పట్టువస్త్రాలు సమర్పిస్తున్నారు. తొలివాహనంగా బుధవారం రాత్రి 9గంటలకు వైకుంఠ శ్రీమహావిష్ణువు కలియుగప్రత్యక్షదైవంగా శ్రీనివాసుడు అవతారంలో ఏడుతలల పెద్దశేషవాహనంపై అధిరోహించి ఆలయమాఢవీధుల్లో ఊరేగుతారు. అక్టోబర్ 1వతేదీ బుధవారం రాత్రి అశ్వవాహనసేవవరకు వివిధ వాహనసేవలు ఉదయం,రాత్రి వేళల్లో ఆగమోక్తంగా జరుగుతాయి. 24వతేదీ రాత్రి రంగనాయకుల మండపంలో 2026కు సంబంధించిన నూతన సంవత్సర క్యాలండర్లు, డైరీలను ఆవిష్కరిస్తారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని తిరుమల ఆలయంలో జరిగే సుప్రభాతం మినహా మిగిలిన తోమాల,అర్చన ,కల్యాణోత్సవం, డోలోత్సవం, ఆర్జితబ్రహ్మోత్సవం, వసంతోత్సవం, సహస్రదీపాలంకరణ సేవలుతోబాటు తొమ్మిదిరోజులు అన్ని ప్రత్యేక ప్రవేశ దర్శనాలు రద్దుచేశారు. పూర్తిగా సర్వదర్శనంలో మాత్రమే భక్తులకు దర్శనం కల్పిస్తారు. సాలకట్ల బ్రహ్మోత్సవాలకు ఆలయ మాఢవీధుల్లో వాహనసేవలు నిర్వహిస్తుండటంతో దసరా సెలవులు ప్రారంభంతో భారీగా భక్తులు తిరుమలకు చేరుకోనున్నారు. భక్తుల రద్దీకి తగ్గట్లు టిటిడి అధికారులు అన్ని రకాల ఏర్పాట్లు, సౌకర్యాలు కల్పించారు.

రేపు ధ్వజారోహణం - పట్టువస్త్రాల సమర్పణకు తిరుమలకు సీఎం చంద్రబాబు

# ' వృత్తి పట్ల నిబద్ధతతో పని చేయండి'
## సేఫ్టీ అవార్డుల ప్రదానోత్సవంలో రైల్వే జిఎం శ్రీవాత్సవ

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 22, ప్రభాత వార్త:** ప్రస్తుత వర్షాకాలంలో రైలు ప్రయాణీకుల భద్రతకు, రక్షణలను దృష్టిలో ఉంచుకొని భద్రతా విభాగాలలో పనిచేస్తున్న సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాలని లని దక్షి ణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజీవ్ కుమార్ శ్రీవాత్సవ ఉద్ఘాటించారు. సోమవారం రైల్వే జోనల్ ప్రధాన కార్యాలయం రైల్ నిలయంలో జరిగిన భద్రతా,సమయపాలన సమీక్షా సమావేశంలో అదనపు జీఎం సత్యప్రకాష్, ప్రిన్సిపల్ సి ఎస్ ఓ కె.వెంకట రమణారెడ్డి డిప్యూటీ జీఎం మల్లాది శ్రీనివాస్, డిప్యూటీ సి ఎస్ ఓ (మెకానికల్) కిశోర్, ఆయా విభాగాలకు చెందిన సంబంధిత జోనల్ ఉన్నతాధికారులతో కలిసి జోన్ లో జరుగుతున్న రైల్వే పనితీరును సమీక్షి ంచారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకుల భద్రతా నిమిత్తం అన్ని ప్రధాన రైల్వే స్టేషన్ లలో మార్గదర్శకాలు అందించేందుకు మరికొంత మంది సిబ్బందిని నియమించుకోవాలని ఆయన సంబంధిత ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈఏడాది ఆగష్టు మాసంలో జోన్ పరిధిలో వివిధ ప్రాంతాలలో భద్రతా ప్రమాణాలను పాటించడం ద్వారా రైలు ప్రమాదాలను నివారించేందుకు కృషి చేసిన సికింద్రాబాద్ డివిజన్ లో ముగ్గురికి, హైదరాబాద్,విజయవాడ డివిజన్ లో ఇద్దరికి చొప్పున, గుంతకల్లు రైల్వే డివిజన్ లో రాయచూరులో లోకో పైలట్ గా పనిచేస్తున్న దరబ్ సింగ్ మీనా, గుంతకల్లులో కీ మెన్ గా పనిచేస్తున్న బాలరాజు, డోన్ రైల్వే స్టేషన్ మేనేజర్ గా పనిచేస్తున్న ఎన్. లాబన్, కలమలలో పాయింట్స్ మెన్ గా పనిచేస్తున్న రాజేష్ కుమార్ లతో పాటు, గుంటూరు,నాందేడ్ డివిజన్లలో పనిచేస్తున్న ఒకొక్కరితో కలిపి మొత్తం 13 మంది భద్రతా విభాగాల సిబ్బందికి రైల్వే భద్రతా అవార్డులను జి ఎం సంజయ్ కుమార్ శ్రీవాత్సవ ప్రధానం చేశారు. సమావేశంలో గుంతకల్లు డి ఆర్ ఎం చంద్రశేఖర్ గుప్తా, అదనపు డి ఆర్ ఎం సుధాకర్ లతో పాటు జోన్ పరిధిలోని అన్ని డివిజన్ లో డి ఆర్ ఎం లు తదితరులు పాల్గొన్నారు.



పూజలందుకుంటున్న బాలలు సువాసినులు

## బాలా త్రిపుర సుందరీ దేవిగా పూజలందుకున్న సువాసినులు

**ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త** ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రుల సందర్భంగా అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ వారి ఆలయంలో మొదటిరోజు బాలా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ దర్శనమిచ్చింది. సువాసినులను బాలా త్రిపుర సుందరి అవతారంగా భావిస్తూ సువాసినులుగా పూజలు అందుకున్నారు.

# తిరుమల సమాచారం

## రేపటి ధ్వజారోహణానికి దర్భచాప,తాడు కీలకం
### - అటవీశాఖ విభాగం సిద్ధం




**తిరుమల,సెప్టెంబర్ 22 ప్రభాత వార్త ప్రతినిధి:** తిరుమల ఏడుకొండల వేంకటేశ్వర స్వామికి జరిగే వార్షిక బ్రహ్మోత్సవాల్లో అత్యంత ముఖ్యమైన ధ్వజారోహణ ఘట్టానికి అవసరమైన దర్భచాప,తాడును టిటిడి అటవీశాఖ సిద్దం చేసింది. డిఎఫ్ఓ ఫణికుమార్‌నాయుడు ఆధ్వర్యంలో సిబ్బంది కొద్దిరోజులుపాటు ప్రత్యేక విష్ణుదర్భకోసం ఏర్పేడు మండలం చెల్లూరుగ్రామంలోనిని అటవీప్రాంతంలో సేకరించారు. ఈ దర్భను వారంరోజులు ఎండబెట్టి బాగా శుభ్రపరచి చాప,తాడుతయారుచేశారు. అటవీశాఖ సిబ్బంది 22 అడుగుల పొడవు, ఏడున్నరఅడుగుల వెడల్పుతో 60కిలోల బరువున్న దర్భచాపను, 255 మీటర్ల పొడవైన 106కిలోల తాడు సిద్దంచేశారు. వీటిని సోమవారం సాయంత్రం తిరుమలకు తీసుకువచ్చి ఆలయంలోకి చేర్చారు. రంగనాయకుల మండపంలో వీటికి డిఎఫ్ఓ ఫణికుమార్‌నాయుడు ప్రత్యేక పూజలు నిర్వహించి ఆలయ అధికారులకు అందజేశారు. బ్రహ్మోత్సవాలకు సకలదేవతలను ఆహ్వానిస్తూ ధ్వజారోహణంలో ధ్వజస్తంభానికి ఈ దర్భచాప,తాడును కడతారు. తిరుమలలో విష్ణుదర్భను పూజలకు వినియోగించడం ప్రత్యేకత.

## 27న తిరుమలకు గరుడసేవ గొడుగులు



**తిరుమల, సెప్టెంబర్22 ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠ వాసుడు శ్రీవేంకటేశ్వర స్వామికి ఏటా జరిగే సాలకట్ల వార్షిక బ్రహ్మోత్సవాల్లో గరుడసేవకు తమిళనాడు చెన్నై నుంచి హిందూ ధర్మార్థ సమితి గొడుగులు తీసుకురావడం పరిపాటి. ఈ గొడుగులు 28వతేదీ ఆదివారం రాత్రి తిరుమలలో జరిగే గరుడసేవకు అలంకరిస్తారు. అయితే ఈ గొడుగులను ట్రస్టీ, భక్తుల మధ్యకాలినడకన బయలుదేరి తీసుకువస్తారు. ఆదివారం ఉదయం ఈ గొడుగులకు చెన్నైలో హిందూధర్మార్థసమితి ట్రస్టీ ఆర్‌ఆర్ గోపాల్ జీ, మేనేజింగ్ ట్రస్టీ వేదాంతంజీ నేతృత్వంలో గొడుగులు ఊరేగింపు మొదలైంది. చెన్నైనుంచి ఈ గొడుగులు పంపడం, ఆదివారం ఉదయం చెన్నైలోని పూలబజారు చెన్నకేశవస్వామి ఆలయం నుంచి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బయలుదేరారు. చెన్నై నుంచి ఊరేగింపుగా గొడుగులు తీసుకువస్తూ మార్గమధ్యంలో భక్తులు పూజలు,కర్పూర హారతులిస్తారు. దారిపొడవునా పెద్దసంఖ్యలో భక్తులు గోవిందనామస్మరణలతో గొడుగులను దర్శించుకుని తిరుమలకు సాగనంపుతారు.

## రూ.1.80 కోట్ల విలువైన 15 బంగారు పతకాలు, వెండి తట్టలు విరాళం



**తిరుమల,సెప్టెంబర్ 22ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామికి అలంకరించేందుకు 15 బంగారు పతకాలు,కైంకర్యాల కోసం రెండు వెండి తట్టలను విద్యాదీశతీర్థస్వామి విరాళంగా అందజేశారు. శ్రీసంస్థాన్ గోకర్ణ పర్తగాళి జీవోత్తమ మఠం మఠాధిపతి విద్యాదీశతీర్థస్వామి 1.80కోట్ల రూపాయలు విలువైన ఆభరణాలను అందించారు. సోమవారం ఉదయం స్వామి శిష్యులతో కలసి వాటిని తీసుకువచ్చి శ్రీవారి ఆలయంలోపల రంగనాయకుల మండపంలో ఆలయ పేష్కార్ రామకృష్ణకు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బొక్కసం ఇన్‌ఛార్జి గురురాజస్వామి అర్చకులు పాల్గొన్నారు.

## శ్రీవారికి చేరే గొడుగులకు భక్తితో స్వాగతం

**తిరుమల,సెప్టెంబర్ 22(ప్రభాత వార్త ప్రతినిధి)** కలియుగవైకుంటం తిరుమల శ్రీవారి బ్రహ్మోత్స వాలు ప్రారంభమవుతున్న సమయంలో బ్రహ్మోత్సవాల వాహన సేవలో వినియోగించే గొడుగులను ఊరేగింపుగా తీసుకు వస్తారు. చెన్నై నుండి ఫోవైసీ అలిమేలు మంగమ్మ ట్రస్ట్ నిర్వాహకులు గోపాల కృష్ణ , ఈదయ చంద్రం నిరంజన్ ద్వారా 8 గొడుగులు గత పది సంవత్సరాలుగా తీసుకువస్తున్నారు. ఈ గొడుగులు పాదయాత్ర సోమవారం తిరుపతికి చేరుకోవడంతో స్థానిక రాముల వారి ఆలయం వద్ద స్థానిక భక్తులు ఆధ్వర్యంలో పూజలు నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తిరుమలకు తరలించారు. ఈ పూజాది కార్యక్రమంలో టీటీడీ మాజీ బోర్డ్ మెంబర్లు పోకల అశోక్ కుమార్, పసుపులేటి హరిప్రసాద్, రాయలసీమ రంగస్థలి చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి, కూటమి నాయకులు ఊకా విజయ్ కుమార్, పోనగంటి భాస్కర్, గోపాల్, సింగంశెట్టి సుబ్బరామయ్య, పోకల జనార్ధన్, హనుమంతరావు, కంబాలరాము, తొండమునాటి సుబ్రహ్మణ్యం రెడ్డి, కొండే చెంగారెడ్డి, పురోహితుడు సురేష్ స్వామి, రవి ప్రసాద్, చెన్నం నవీన్, రెడ్డిబాబు, మణికంఠ, వాసు భక్తులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబు, టిజి సిఎం రేవంత్‌రెడ్డికి పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు

**విజయవాడ,సెప్టెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** 'ఓజీ' చిత్రానికి సహకారం అందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలకు పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ కృతజ్ఞతలు తెలియచేశారు. సినిమా పరిశ్రమలు రెండు తెలుగు రాష్ట్రాల్లో అందుతున్న ప్రోత్సాహకాలకు ఇరువురు ముఖ్యమంత్రులూ చూపిస్తున్న చొరవే కారణమని కొనియాడారు. ఇవాళ హైదరాబాద్‌లో నిర్వహించిన 'ఓజీ కన్సెర్ట్‌కు అనుమతులు ఇవ్వడంలో తెలంగాణ ప్రభుత్వం సహకరించింది. తెలంగాణ మంత్రివర్గ సభ్యులకు, డీజీపీ జితేందర్‌కి,హైదరాబాద్ సిటీ పోలీస్ కమీషనర్ సివి ఆనంద్‌కి లాల్ బహదూర్ స్టేడియం నిర్వాహకులు,అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. భారీ వర్షం కురుస్తున్నా ఈ వేడుకలో ఎనలేని ఉత్సాహంతో అసంఖ్యాకంగా అభిమానులు పాల్గొన్నారు. వారు చూపిస్తున్న అభిమానం,ఉత్సహం మరువలేనిది వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈ కార్యక్రమ నిర్వహణలో భాగం పంచుకున్న శ్రేయాస్ మీడియా సంస్థకు,బందోబస్తు చేపట్టిన పోలీసు సిబ్బందికి ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఈ చిత్రానికి సహకరించిన కూటమి ప్రభుత్వ మంత్రివర్గ సహచరులకు,పోలీసు,రెవిన్యూ శాఖ అధికారులకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నాను. ఈ సినిమాకు ప్రచారం కల్పిస్తున్న ప్రింట్, ఎలక్ట్రానిక్,వెబ్ మీడియా యాజమాన్యాలు, ఫొటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు, విలేకర్లకు కృతజ్ఞతలు. 'ఓజీ' చిత్ర రూపకల్పనలో ఎంతో తపించి పని చేసిన దర్శకుడు సుజిత్,నిర్మాతలు డివివి దానయ్య,కళ్యాణ్ దాసరి,సంగీత దర్శకుడు తమన్,నటీనటులు, రచయితలు, సాంకేతిక నిపుణులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలియచేస్తున్నాను అని పవన్ కళ్యాణ్ ప్రకటన విడుదల చేశారు.

## శ్రీశైలానికి 3లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** కృష్ణమ్మకు రోజు రోజుకు వరద ఉధృతి పెరుగుతున్నది. నది ఉగ్రరూపం దాల్చుతున్నది. దీంతో కృష్ణానదిపై ఉన్నప ప్రాజెక్టులు జలకళను సంతరించుకున్నాయి. శ్రీశైలం డ్యాం నిండుకుండలా మారింది. సోమవారం సాయంత్రం 6గంటల సమాచారం మేరకు డ్యాం నీటిమట్టం 885అడుగులకు గాను 883.30అడుగులకు చేరింది. డ్యాం సామర్థ్యం 215.8070టీఎంసీలకు 206.0996 టీఎంసీలకు చేరింది. జలాశయానికి జూరాల పవర్‌హౌజ్ ద్వారా 29083 క్యూసెక్కులు, స్పిల్‌వే ద్వారా 2,36, 742క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 15717క్యూసెక్కులు, హంద్రీ నుంచి 250క్యూసెక్కుల వరద వచ్చి చేరుతున్నది. శ్రీశైలం జలాశయంలోని ఎడమ,కుడి విద్యుదుత్పత్తి కేంద్రాలకు 65,356క్యూసెక్కులు విడుదల చేశారు. డ్యాం 10గేట్లు 12అడుగులు ఎత్తి 3,12,260క్యూసెక్కుల వరద దిగువకు విడుదల చేస్తున్నారు. జలాశయం నుంచి మొత్తంగా 3,19,766క్యూసెక్కుల వరద నాగార్జున సాగర్‌కు విడుదల అవుతున్నది.

# వాట్సాప్ గవర్నెన్స్‌తో 751 పౌరసేవలు
## సాంకేతికతతో ప్రజలకు చేరువగా పాలన : సిఎం చంద్రబాబు




**విశాఖ, సెప్టెంబరు 22 ప్రభాతవార్త:** పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సాంకేతికతతోనే ప్రజలకు పాలను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఈ గవర్నెన్సు సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ సర్వీసెస్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ థీమ్ తో జరుగుతున్న 28వ జాతీయ ఈగవర్నెన్సు సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్ధంగా నిర్వహించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ గవర్నెన్సు అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈసేవ, మీసేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామని సీఎం అన్నారు. ఈఫైల్స్, ఈకేబినెట్ లాంటి అంశాలతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఏర్పడిందని అన్నారు. అలాగే ఈ వ్యవస్థలను అమలు చేసే సమయంలో సైబర్ సెక్యూరిటీ కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఐటీతో వచ్చిన విస్తృత ప్రయోజనాలను అందిపుచ్చు కోగలుగుతున్నామని అన్నారు. ఈ ప్రక్రియను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. మొత్తం 751 పౌరసేవల్ని వాట్సప్ ద్వారా పౌరులకు అందిస్తూ పాలనను వారి మొబైల్ ఫోన్ల వరకూ తీసుకెళ్లామని స్పష్టం చేశారు. మరోవైపు సాంకేతికత కారణంగా పొరుగు రాష్ట్రాలతోనూ పోటీ పెరిగిందని సీఎం అన్నారు. సంజీవని ప్రాజెక్టు దేశవ్యాప్తంగా అమలుకు అవకాశంఆంధ్రప్రదేశ్ లో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలతో కలిసి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ సేవలను ప్రభుత్వాలు, విద్య, వైద్య సంస్థలు వినియోగించుకునే అవకాశం ఉందని సీఎం సూచించారు. క్వాంటం వ్యాలీతో ఇక్కడ ఓ ఎకో సిస్టం ఏర్పాటు అవుతోందని సీఎం తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు, పరికరాల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులతో ముందుకు వచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. టెక్నాలజీ పరంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదన తదితర రంగాలు కూడా వేగంగా మారుతున్నాయని ఈ పరిస్థితుల మధ్య వచ్చే 10 ఏళ్ల కాలం మన దేశానికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ ఉత్పత్తుల నినాదాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపిన ముఖ్యమంత్రి.. దానికి అనుగుణంగా దేశంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్ గా మారాలన్నారు. ఏపీలో వైద్య సేవలను టెక్నాలజీతో అనుసంధానం చేసే సంజీవని ప్రాజెక్టు చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని త్వరలో ఈ వ్యవస్థను మొత్తం దేశానికీ అమలు చేసేందుకు అస్కారం ఉందని అన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు ఏమేరకు ఈజ్ ఆఫ్ లివింగ్ ను చేరువ చేశామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు.

# విజయవాడ ఉత్సవ్ ఎగ్జిబిషన్ ప్రారంభం
## - హెలికాప్టర్ రైడ్ ప్రారంభించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి



**విజయవాడ,సెప్టెంబరు 22,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో దసరా పండుగ సందర్భంగా ఉత్సవ్ ఎగ్జిబిషన్,హెలికాప్టర్ రైడ్‌ను రాష్ట్ర రవాణా,యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ఘనంగా ప్రారంభించారు. అనంతరం హెలికాప్టర్‌లో చక్కర్లు కొట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపి కేశినేని నాని,శాప్ చైర్మన్ రవినాయుడు పాల్గొన్నారు. సొసైటీ ఫర్ వైబ్రెంటగ్ విజయవాడ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ఎగ్జిబిషన్‌లో వినోదం,విజ్ఞానం,వాణిజ్యం సమ్మిళితమై ఉండి,కుటుంబాలందరికీ వినోదంతో పాటు విజ్ఞానాన్ని అందించే వేదికగా నిలవనుంది. మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ దసరా పండుగ ధర్మం అధర్మంపై,సత్యం అసత్యంపై సాధించిన విజయానికి ప్రతీక. ఈ పవిత్ర సందర్భంలో ప్రారంభమైన ఉత్సవ్ ఎగ్జిబిషన్ విజయవాడ ప్రజల ప్రతిభ,వ్యాపారాన్ని సంస్కృతిని దేశానికి చూపించే వేదిక అవుతుందని పేర్కొన్నారు. ఇక విజయవాడ ఉత్సవ్ ద్వారా ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవం దేశ వ్యాప్తంగా ప్రతిధ్వనిస్తుందని గౌరవ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు అన్నారు. ఆంధ్రప్రదేశ్ టూరిజం అధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో జరుగుతున్న ఈ మహోత్సవం ప్రపంచంలోనే అతి పెద్ద పండుగ కార్నివల్‌గా నిలుస్తుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. స్పీకర్ కార్యాలయంలో శాసనసభ్యులు బోండా ఉమా,గద్దె రామ్మోహన్,బోడె ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి విజయవాడ ఉత్సవానికి ఆహ్వానం అందచేశారు. ఈ సందర్భంగా స్పీకర్ మాట్లాడుతూ సెప్టెంబరు 22 నుండి అక్టోబరు 2 వరకు పున్నమిఘాట్,తుమ్మలపల్లి కళాక్షేత్రం,ఎంజీ రోడ్,ఘంటశాల సంగీత కళాశాల,విజయవాడ ఎక్స్పో వేదికలపై జరిగే ఈ ఉత్సవం విజయవాడ సాంస్కృతికంగా గౌరవాన్ని మరింతగా పెంచుతుందని తెలిపారు. అమ్మవారి దసరా శోభాయాత్రల నడుమ జరుగుతున్న ఈ వేడుకల్లో భాగంగా 'ఒక్క నగరం-ఒకే ఉత్సవం'అనే భావనతో నిర్వహణ జరుగుతుందని స్పీకర్ అన్నారు. ఈ ఉత్సవంలో రాష్ట్ర ప్రజలందరూ పాల్గొని ఉత్సవాలను జయప్రదం చేయాలని కోరారు. దేవి కనకదుర్గ అమ్మవారి దివ్య ఆశీస్సులు ఎల్లప్పుడూ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు. 'విజయవాడ ఉత్సవ్' తెచ్చిన శోభతో నగరం ప్రకాశం బ్యారేజీలా తొణికిసలాడుతోంది. ఏ కూడలి చూసినా 'ఉత్సవ్' ఉత్సాహమే ఉట్టిపడేలా ప్రభుత్వ యంత్రాంగం భారీ ఏర్పాట్లు చేసింది. 'ది వరల్డ్స్ బిగ్గెస్ట్ ఫెస్టివ్ కార్నివాల్ పేరుతో సోమవారం నుంచి అక్టోబరు 2 వరకు సినీ,కళా,సాంస్కృతిక,క్రీడా వైభవాన్ని చాటే ప్రదర్శనలు ప్రజలను అలరించనున్నాయి. సొసైటీ ఫర్ వైబ్రంట్ విజయవాడ అధ్వర్యంలో పర్యాటకశాఖ సహకారంతో ఈ వేడులకు నిర్వహిస్తున్నారు. మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు,మంత్రి లోకేష్ ముఖ్య అతిథులుగా హాజరై పున్నమి ఘాట్ వేదికపై వేడుకలు ప్రారంభించనున్నారు. గొల్లపూడి లోని ఎక్స్‌పో మైదానంలో అమ్యూజిమెంట్ పార్కులు,గ్లోబల్ విలేజ్,ఎక్స్‌పో,ఫుడ్ కోర్టులు,మార్కెట్స్,ఓపెన్ ఎయిర్ థియేటర్,ప్రముఖ గాయకుల లైవ్ మ్యూజిక్,సినీ వేడుకలు. తుమ్మలపల్లి కళాక్షేత్రం,ఘంటశాల సంగీత కళాశాలల్లో,కూచిపూడి భరతనాట్య ప్రదర్శనలు,నాటకాలు,హరికథలు,బుర్రకథలు, తోలు బొమ్మలాటలు కృష్ణా నది పక్కనే ఉన్న పున్నమి ఘాట్ వేదికపై దాండియా నృత్యాలు,లైవ్ బాండ్స్,క్లాసికల్ ఎంటర్‌టైన్‌మెంట్,ఫుడ్ కోర్టులు,లేజర్ షో,వాటర్ స్పోర్ట్స్,డ్రోన్ షో,బాణసంచా ప్రదర్శనలు ఉంటాయి.స్ అండ్ మిసెస్ క్రౌన్ విజయవాడ,బందరు రోడ్డులో కళాకారులతో మెగటా కార్నివాల్ వాక్,విజయవాడ ఐడల్ షో,అగ్ని సినీ అవార్డులు,సోషల్ మీడియా అవార్డులు, స్వచ్ఛథాన్ పరుగుల వేడుక,సిద్ధార్థ వైద్య కళాశాల వద్ద హెలికాప్టర్ రైడ్ ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి.

## మనీలాండరింగ్ కేసులో నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ పిటిషన్‌కు సుప్రీం తిరస్కృతి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** దర్జా మోసగాడు సుకేష్‌చంద్రశేఖర్‌కు సంబంధించిన 200 కోట్ల మనీలాండరింగ్‌కేసులో ఈడీ అధికారులు తనపై నమోదుచేసిన ఇసిఐఆర్‌ను రద్దుచేయాలంటూ బాలివుడ్‌నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ దాఖలుచేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు తిరస్కరించింది. ఢిల్లీ హైకోర్టు ఉత్తర్వుల్లో తాము జోక్యం చేసుకోలేమని ప్రకటించింది. ఈ స్థితిలో జోక్యంచేసుకోలేమన్నారు.


IN THE DEBTS RECOVERY TRIBUNAL AT VISAKHAPATNAM
Gr. & Floor, Sri Narayana Bhawan, Sai Baba Street, Dabagardens, VISAKHAPATNAM-530020

O.A. NO: 697 OF 2025

Summons under sub-section (4) of section 19 of the Act, read with sub-rule (2A) of rule 5 of the Debt Recovery Tribunal (Procedure) Rules, 1993.

Between:
BANK OF INDIA, Maddilapalem Branch, Visakhapatnam ... APPLICANT
And:
M/s. Guna's Dental Clinic & Implant Centre, being represented by its Proprietor Ms.Reddipalli Pujitha and another. ... DEFENDANTS
To,
DEFENDANTS
1. M/s. Guna's Dental Clinic & Implant Centre, represented by its Proprietor Ms. Reddipalli Pujitha; D/o. Sri Reddipalli Srinivasa Rao, # 58-1-336/1, Butchirajupalem Centre, Near NAD Kotha Road, Visakhapatnam - 530037.
2. Ms. Reddipalli Pujitha; D/o. Sri Reddipalli Srinivasa Rao, # 58-12-11/12, Flat No. 501, Srinivasam Apartment, Karasa, Visakhapatnam - 530009.

SUMMONS BY WAY OF PAPER PUBLICATION TO SHOW CAUSE WHY THE RELIEF SOUGHT SHOULD NOT BE GRANTED

Whereas, the Applicant Bank instituted an Application under Section 19 of THE RECOVERY OF DEBTS DUE TO BANKS AND FINANCIAL INSTITUTIONS ACT, 1993 against you for the recovery of amounts mentioned therein together with current and future interest and other reliefs. You are hereby summoned to appear and file your written statement before this Tribunal at 10.30 AM or at such time immediately thereafter according to the convenience of Tribunal on 14-10-2025 to answer the claim.
If you intend to file any documents, you may file the same with a list along with the written statement.
You should file your registered address and a memo of appearance when you enter appearance before the Tribunal either in person or by a Pleader/Advocate duly instructed.
Take notice that, in default of your appearance on the day mentioned herein before, the proceeding will be heard and determined in your absence.
Given under my hand and the seal of this Tribunal on this 04th day September, 2025
Sd/- Registrar
Debts Recovery Tribunal, Visakhapatnam.



ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY
Lenin Centre, Governorpet, Vijayawada - 520 002 (A.P.)
E PROCUREMENT SHORT TENDER NOTICE
1. NIT No. 90/proc /MAU61-USI0HB(BG)/16/2025-HB, Dt.22-09-2025
NAME OF WORK : "RFP for selection of Comprehensive Service Provider for Technical Facility Management services, House Keeping services, Security services and IT Operations & Maintenance services for APCRDA project office building at Rayapudi, Amaravati Capital City"
The bid can be downloaded on AP e-procurement portal from 23.09.2025 to 01.10.2025 up to 14.00 Hrs. Pre-Bid Meeting Date. 25.09.2025. Due date for submission of Bid 01.10.2025 up to 15.00 Hrs, Technical bid opening 01.10.2025 @ 16.00 Hrs. For further details please refer to www.apeprocurement.gov.in and www.crda.ap.gov.in
Sd/- Commissioner, APCRDA, Vijayawada

వార్త

రచయిత ఆవేశం రచన చేసేవరకే కాదు, సమాజం మారే వరకూ ఉండాలి.

- చార్లెస్ డీగాల్

# అడ కత్తెరలో 'ఆక్వాసాగు'!

ఆక్వాకు ఆయువుపట్టుగా ఉన్న తీర ప్రాంత జీవనోపాధిని అమెరికా దెబ్బకొడ్తోంది. తీరప్రాంతమేకాదు వివిధ జిల్లాల్లో రొయ్యల చెరువుల పెంపకందార్ల జీవన విధానం ఒక్కసారిగా కుదేలైపోయింది. భారతదేశంలో బలీయంగా ఉన్న రంగాలన్నిటినీ అమెరికా కొత్త సుంకాలు దెబ్బతీస్తున్నాయి. మళ్లీ తాజాగా ఆక్వా సుంకాలు పెంచేందుకు సిద్ధమవుతోంది. ఇది మరో కోలుకోలేని దెబ్బ. భారతదేశంలో విరివిగా లభించే వివిధ ఉత్పత్తులే కాకుండా మానవ వనరులపై ట్రంప్ మార్కుసుంకాలు, ఫీజులపెంపు ఆయా రంగాలను, రంగాల నిపుణులను ఊపిరి సల్పకుండా చేస్తోంది. ఈరెండు రంగాలు విశేషప్రతిభ కలిగిన వారిలో నిండి ఉన్నందున, ఉత్తమ ఉత్పత్తులు కారణంగా భారతదేశాన్ని సర్వోతోముఖాభివృద్ధికి దోహదపరుస్తోంది. కానీ ట్రంప్‌వేస్తున్న సుంకాలు, ఫీజులు మరింత బాధపెడ్తున్నాయి. తమతో భారతదేశ వాణిజ్య ఒడంబడికలు చేసుకోవడంలో జాప్యం వహిస్తోందన్న సాకుతో ట్రంప్ దూకుడు ప్రదర్శిస్తున్నారు. అమెరికా షరతులు భారతీయ వ్యవసాయ రంగాన్ని కుదేలు చేస్తుం దని, భారతీయ రైతు ఉత్పత్తులను కష్టాలు పాల్జేస్తుందనే అభిప్రాయంతోటే తాము ట్రంప్‌తో ఒప్పందాన్ని కాదనుకుంటున్నామని ప్రధాని మోడీ ఇంతక్రితమే తేటతెల్లం చేశారు. కానీ ట్రంప్ భారతదేశం మీద ఒత్తిడి పెంచుతున్నారు. తాజా పరిస్థితులను విశ్లేషించుకుంటే భారత్‌పై ట్రంప్ సుంకాల దాడి పెరిగిపోతోంది. దేశానికి రెండుకళ్లుగా ఉన్న మానవ వనరుల, వ్యవసాయరంగాల ఆధారిత జీవన విధానాలను సుంకాల సూదితో పొడవాలనుకోవడం ఏ విధమైన వాణిజ్య నీతో అర్థంకాని పరిస్థితిలో పాలకులు తలపట్టుకుని వేచిచూస్తున్నారు. భారతదేశాన్ని లక్ష్యంగా పెట్టుకొని ఆక్వారంగంపై విధించిన సుంకాల ప్రభావంతో ఆ రంగం బాగా కుంచించుకుపోయింది. ప్రస్తుతానికి ఆక్వా బహుళ ఉత్పత్తులపై 25 శాతం అదనపు టారిఫ్ విధించింది. కొన్ని ఉత్పత్తులపై 27శాతం వరకు ఉంటుంది. ప్రధానంగా ఆక్వారంగంపై మంచి ఆదాయం రాబట్టుకుంటూ జీవనోపాధి సాధించు కుంటున్న పెంపకందారులు ఎడాపెడా రెండు రకాల నష్టం చవి చూశారు. ఒక్క ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటికే 25వేల కోట్లమేరకు నష్టాలు వచ్చాయి. తొలినాటి సుంకాల వద్దనకే 50శాతం ఎగుమతి ఆర్డర్లు రద్దయ్యాయి. అప్పటికే పంపిన 2వేల కంటైనర్ల రొయ్యల ఎగుమతులపై రూ.600 కోట్లమేర అధిక సుంకం చెల్లించుకోవాల్సి వచ్చింది. ఆ మేరకు తీవ్రనష్టాన్ని ఎగుమతిదారులు నష్టపోవాల్సి వచ్చింది. దిగుబడులు బాగా పెరిగినా ఎగుమతులు బాగా తగ్గిపోయాయి. స్థానిక వినియోగదారులకు ధర పెరిగిపోవడంతో ఎన్నో ఉత్పత్తులు కుళ్లిపోయాయి. రెండోప్రత్యామ్నాయం లేక నష్టం భరించాల్సి వచ్చింది. స్థానిక ప్రభుత్వాలు రొయ్యల, చేపల పెంపకందారులకు తాత్కాలిక ఉపశమనం కోసం విద్యుత్ ధరల మినహాయింపు వంటి సౌకర్యాలు కల్పించినా రొయ్యల రైతుకు పెద్దగా ఒరిగిందేమీ లేదు. ఆక్వా కల్చర్ రంగానికి కేంద్రం తక్షణ ఉపశమనమేదీ కల్పించే పరిస్థితి లేదు. మన ఉత్పత్తులను వేరే దేశాలకు పంపే పరిస్థితి కూడా కానరావడం లేదు. ఈ రీత్యా రొయ్యల పెంపకం చేసే కౌలుదార్లు చెర్వులను వదిలివెళ్లిపోతున్నారు. దేశీయ సముద్ర ఆహార వినియోగాన్ని పెంచడం కూడా సాధ్యం కాని రీతిలో ఆక్వా పరిశ్రమ కొట్టుమిట్టాడుతోంది. దేశంలోని రొయ్యల ఎగుమతుల్లో 80 శాతం, సముద్రఆహార ఎగుమతుల్లో 34 శాతం ఆంధ్రప్రదేశ్ వాటా లోబడి రూ.21,246 కోట్లు ఉంటుంది. ఆక్వాపై జీవనోపాధి కల్పించుకునే కుటుంబాలు 25 లక్షలు కాగా అనుబంధ రంగాలలో 30 లక్షల మంది ఉన్నారు. ఆక్వా రైతుల్ని ఆదుకునేందుకు రూ.100 కోట్ల కార్పస్ నిధిని ఏర్పాటు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. అయినా ఇవన్నీ ఆక్వా పెంపకందారులకు ప్రత్యామ్నాయ ఉపాధి కాజాలదు. ఆక్వా రైతుల్ని ఆదుకునే దిశగా ఇంకా చెప్పుకోదగిన ఉపశమనాలు లభించనట్లే. అన్నీ ప్రతిపాదన దశలోనే ఉన్నాయి. రొయ్యల ఉత్పత్తులకు కోల్డ్‌స్టోరేజీ సౌకర్యాలు, స్వచ్ఛత కలిగిన చేపల మార్కెట్లు, ఆక్వా రవాణా సౌకర్యాలు మెరుగుపరచాల్సిన ఆవశ్యకత ఉంది. అమెరికా వంటి దేశాలు తమకు అవసరమున్నా తమకు దిగుబడి అయ్యే ఉత్పత్తులమీద సుంకాలు పెంచేసి ఒత్తిడి తెస్తున్న పరిస్థితుల్లో దేశీయ అవసరాల కోసం ఇక్కడి ఉత్పత్తులను పెంచుకునే దిశగా ఆలోచించాలి. చేపలు, రొయ్యల పెంపకందార్లకు కిసాన్ క్రెడిట్ కార్డులపై లక్ష రూపాయలు టాప్ అప్‌లోన్‌గా సమకూర్చాలన్న ప్రతిపాదనలు కార్యరూపం దాల్చలేదు. ఎన్నున్నా పొరుగు దేశాలకు ఆక్వా ఉత్పత్తులు ఎగుమతి చేయగల సౌకర్యం ఉంటేనే 'ఆక్వా' రంగం బతుకుతుంది. అమెరికాకు పంపే రొయ్యలపై అధిక డ్యూటీలు కారణంగా ఖర్చులు బోలెడు పెరిగిపోయి, స్వదేశీ వాణిజ్యంలో మోయలేని భారంగా మారింది. అమెరికాతో పోల్చి ఊస్తే ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్న రొయ్యలు, రొయ్యల ఉత్పత్తులు పరిమాణంలో తక్కువే. ప్రధాన దిగుమతిదారు అమెరికాయే అయినందున అమెరికా వాణిజ్యమే భారత్‌కు లాభసాటి. కానీ ట్రంప్ 'కొర్రీ'లుమనకు ఇబ్బందికరం. పైగా పోటీదేశాల ధరలు మనకన్నా తక్కువగా ఉండడంతో భారతీయ రొయ్యలకు మార్కెట్‌లో గిరాకీ తప్పింది. ఇండియా నుంచి దిగుమతి అయ్యే రొయ్యలఉత్పత్తుల కన్నా వియత్నాం, ఈక్వడార్, ఇండోనేషియా ఉత్పత్తుల ధరలే తక్కువ. ట్రంప్ ఎఫెక్ట్ కారణంగా 8నుంచి 10శాతం ఉత్పత్తులపై తగ్గుదలనమోదైంది. ఒడిషా, పశ్చిమబెంగాల్‌లోని రొయ్యల ఉత్పత్తిదారులూ బాగా నష్టపోయారు. ఇప్పటికిప్పుడు అమెరికాతో ఒప్పందాలు కుదిరినా ఇతరత్రా ప్రభావాల వలన 'ఆక్వా' రంగం కోలుకోవడానికి చాలా కాలం పట్టేట్లు ఉంది.

మన ఆలోచనలు నాణ్యమైనవైతే మన మానసిక ఆరోగ్యం చక్కగా ఉంటుంది.



సిసిరో

మౌనం ఒక గొప్ప గుణం. దానిలో ఎన్నో మహా విషయాలు, కార్యాలు, రూపుదిద్దుకుంటాయి.



డబ్ల్యు.ఎమర్సన్

# అమెరికా మోజుకు బూజు పట్టనుందా?

*డోనాల్డ్ ట్రంప్ అనాలోచిత అహంకార పూరిత దుందుడుకు చర్యలు, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు అమెరికా న్యాయస్థానాల్లో నిలబడే అవకాశాలు కూడా తక్కువ. ట్రంప్ చర్యలను స్వయంగా రిపబ్లికన్ పార్టీ నేతలే జీర్ణించుకోలేకపోతున్నారు. ఇక ప్రతిపక్షాల సంగతి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అమెరికాలో తక్కువ జీతాలకు పనిచేసే నిపుణులు దొరకడం కష్టం. కాబట్టి టెక్ దిగ్గజాలు ఎక్కువ జీతాలకే స్థానికులను నియమించుకోవడం వలన అమెరికా పౌరులకు లాభం. ఇదే సందర్భంలో ఆయా కంపెనీలు లాభాలు ఆర్జించలేక, దివాళాతీయడమో, భారత్, చైనాల నుంచి తమ కార్యక్రమాలను కొనసాగించడమో చేయక తప్పదు. ఏదిఏమైనప్పటికీ అమెరికాపై మనకున్న మోజుకు బూజు పట్టనుందా? అంటే అవుననే సమాధానమే వస్తుంది.*



సుంకవల్లి సత్తిరాజు

అమెరికా పెద్దరికం హాస్యాస్పదంగా మారింది. అమెరికా అధ్యక్షుని అహంకారం భారత్ వంటి దేశాల పాలిట అమర్యాదకరంగా మారింది. ఇటీవల డోనాల్డ్ ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల వలన భారత్ కొంతకాలం పాటు ఇబ్బందులకు గురికాక తప్పదు. విద్య కోసం, ఉపాధి కోసం, ఇతర దేశాల మీద ఆధారపడితే ఎంత అనర్థమో ఇటీవల అమెరికా తీసుకుంటున్న నిర్ణయాల వలన అవగతమవుతున్నది. ఎక్కడున్నా క్షణాల్లో అమెరికాకు వచ్చేయాలని మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాలు తమ సంస్థల్లో పని చేసే ఉద్యోగులకు హుకుం జారీ చేయడం, హెచ్1బి వీసాదారులపై ట్రంప్ కొరడా ఝుళిపించడం, అమెరికాలో ఎం.ఎస్ చేసి, ఉద్యోగాలు సంపాదించి, అక్కడే విలాసవంతమైన జీవితాలు గడపాలనుకునే ఆశావహులకు డోనాల్డ్ ట్రంప్ వీసా నిబంధనలు, గోల్డ్ కార్డు గొడవలు తీవ్రనిరాశను కలిగించాయి. 'మేక్ అమెరికా గ్రేట్ అగైన్' అనే ఎన్నికల నినాదాన్ని ట్రంప్ వివాదాస్పదం చేసి, భారత్ వంటి దేశాల శ్రమశక్తిని, మేధాసంపత్తిని మానవ వనరులను అడ్డగోలు విధానాల ద్వారా దోచుకుని, తన దేశ ఖజానా నింపుకోవడానికి నిర్లజ్జగా ప్రవర్తించడం సిగ్గుచేటు. శతాబ్దాల సుదీర్ఘ చరిత్రగల లిఖిత రాజ్యాంగంతో, దృఢమైన ప్రజాస్వామ్య దేశంగా ప్రపంచ చరిత్రలో స్థానం సంపాదించుకున్న అమెరికా ప్రతిష్ఠ నేడు డోనాల్డ్ ట్రంప్ చేష్టలతో మసకబారిపోతున్నది. ట్రంప్ చర్యలు అమెరికాలో ప్రజాస్వామ్యాన్ని పాతరేసి, నియంతృత్వం వైపు పయనింపచేస్తున్నాయి. గ్లోబల్ మైండ్ సెట్‌తో ప్రపంచానికి పెద్దన్నలా వ్యవహరించి, అగ్రరాజ్యమనే హోదాతో ప్రపంచంలో ఇప్పటి వరకు అమెరికా తనకున్న బ్రాండ్‌ను కాపాడుకుంటూ వచ్చింది. అయితే ఏ దుర్ముహుర్తాన డోనాల్డ్ ట్రంప్ రెండవసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టారో, అప్పటి నుంచే ప్రపంచ దేశాలకు వాణిజ్యపరమైన, దౌత్యపరమైన ఇబ్బందులు తలెత్తాయి. అసలే ఆర్థిక మాంద్యంతో అతలాకుతలమైపోతున్న ప్రపంచ దేశాలకు ట్రంప్ నిర్ణయాలు గోరుచుట్టుపై రోకలిపోటులా పరిణమించాయి. గత కొన్ని సంవత్సరాలుగా భారత్‌తో సన్నిహిత సంబంధాలు సాగించిన అమెరికా తన వైఖరిని మార్చుకుని భారత్ ఆర్థిక వ్యవస్థ పునాదులను పెకలించడానికి అనేక దుష్కృత్యాలకు ఒడిగట్టింది. రెసిప్రోకల్ టారిఫ్‌ల పేరుతో భారత్‌పై ట్రేడ్‌వార్ సాగిస్తూనే మరో వైపు భారతీయుల అమెరికా ప్రవేశానికి అడ్డుకట్ట వేయడానికి హెచ్‌వన్‌బి వీసాలను క్లిష్టతరం చేసింది. హెచ్ వన్‌బి వీసా నిబంధనలు కొత్తగా అమెరికాలో ప్రవేశించబోయే భారతీయులకు ఆశనిపాతంలా మారాయి. ఆస్ట్రేలియా, యు.కె, కెనడా, జర్మనీ వంటి దేశాల్లో వేల రూపాయల్లో లభించే వీసాలు అమెరికాలో మాత్రం అత్యంత భారంగా మారడం ఆక్షేపణీయం. 88లక్షల రూపాయలు పెట్టి హెచ్ 1 బి వీసా సాధించి, అమెరికా వెళ్లి, గొడ్డు చాకిరీ చేయడం కంటే భారత దేశంలోనే స్థిరబడి, ఇక్కడే టెకీలుగా తమ నైపుణ్యంతో దేశాభివృద్ధికి సహకరించడానికి ఒక మహత్తరమైన అవకాశం ఇప్పుడు భారతీయ యువతకు లభించింది. హెచ్ 1బి వీసాలపై అమెరికా వెళ్లిన భారతీయుల్లో అత్యధిక శాతం మంది తెలుగువారు కావడం విశేషం. అమెరికాలో హెచ్ 1బి వీసాలపై 71 శాతం భారతీయులుంటే, చైనాకు చెందిన వారు కేవలం 11.7 శాతం మంది కావడం గమనార్హం. మనం కూడా చైనా బాటలో నడవాలి. అమెరికా మీద





ఆధారపడే పరిస్థితి పోవాలి. ఎఫ్1 వీసా పై అమెరికా వెళ్లి, ఎం.ఎస్ పూర్తి చేసి ఉద్యోగాలు చేయడం ఇప్పటివరకు జరుగుతున్న ప్రక్రియ. వీసా నిబంధనలు, ఆప్షనల్ ప్రాక్టికల్ ట్రైనింగ్ వంటి కారణాలతో సుమారు 3 సంవత్సరాలు యు.ఎస్‌లో ఉండే అవకాశాలున్నాయి. హెచ్1బీ వీసాల విషయంలో భారీగా భారం మోపిన ట్రంప్ ప్రభుత్వం పాత వారికి ఈ విషయంలో వెసులుబాటు కల్పించడం కొంత ఉపశమనం కలిగించినట్టుగానే భావించాలి. అమెరికాలో శాశ్వత నివాసం కోసం మిలియన్ డాలర్లు చెల్లించి గోల్డ్ కార్డు తీసుకోవాలనే నిబంధన అమెరికాలో స్థిరపడాలనుకునే యువత ఆశలపై నీళ్లు చల్లినట్టే. ఏదిఏమైనప్పటికీ అమెరికా డాలర్ డ్రీమ్‌కు భారతీయ యువత స్వస్తి పలకక తప్పదు. ప్రతిభఉండి కూడా, అమెరికా మీద మోజుతో ఆశలు పెంచుకుంటున్న భారతీయులు, ముఖ్యంగా తెలుగు వారికి ట్రంప్ తత్వం ఇప్పటికైనా బోధపడాలి. అమెరికాలో ఆర్భాటాలెక్కువ. ఖర్చులు కూడా అధికం. అమెరికాలో నిరుద్యోగం ప్రబలిపోతున్న నేపథ్యంలో కేవలం తమ దేశానికి చెందిన వారికే ఉద్యోగాలు కల్పించాలన్న ట్రంప్ నిర్ణయం బెడిసికొట్టకతప్పదు. నైపుణ్యం, కష్టించే తత్వం, తక్కువ జీతాలకు ఎక్కువ పనిచేసే సహనం గల భారతీయులను కాదని టెక్ దిగ్గజాలు ట్రంప్ బెదిరింపులకు లొంగి పోయి, అమెరికన్లకే అగ్రతాంబూలమిస్తే, తాత్కాలికంగా అక్కడియువతకు స్వాంతన లభించవచ్చునేమో గాని, దీర్ఘకాలంలో అమెరికా ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే అవకాశాలే అధికం. స్కిల్డ్ వర్కర్ల కోసం భారతీయులపై ఆధారపడ్డ అమెరికా ఉన్నపళంగా, భారతీయుల ఉద్యోగాలకు గండి కొట్టి, నైపుణ్యం లేని స్థానికులను నియమించుకుంటే అక్కడి టెక్ కంపెనీలు ఆర్థికంగా నష్టపోక తప్పదు. భారత దేశ ఆర్థిక ఎదుగుదలను అడ్డుకుంటూ, అమెరికాలో భారతీయులకు స్థానం లేకుండా చేస్తున్న ట్రంప్ దుందుడుకు తనంతో అమెరికా ఆర్థిక వ్యవస్థ కకావికలం కావడానికి పరోక్షంగా దోహదం చేస్తున్నారన్న మాటవాస్తవం. అమెరికా దేశానికి చెందిన పలుతయారీ యూనిట్లు విదేశాల్లోను, భారత్‌లోను తమ కార్యకలాపాలను కొనసాగించడానికి కారణం అమెరికాలో ఖర్చులు ఇబ్బడి ముబ్బడిగా పెరిగిపోవడమే. ఆర్థిక భారాన్ని తట్టుకోలేక, నైపుణ్యం గల వర్క్‌ఫోర్స్ కోసం అమెరికా కంపెనీలు తమ తయారీ యూనిట్లను ఇండియాలో నెలకొల్పడానికిఉత్సుకత చూపుతున్నాయి. ఐఫోన్లకోసం క్యూలో నిలబడి కొట్టుకుంటున్నవారు వాటి తయారీ యూనిట్లు భారత్‌లో ఉన్నాయన్న సంగతి గుర్తుంచుకోవాలి. కారు చౌకగా లభించే భారతీయ నైపుణ్యాన్ని ట్రంప్ తన దురహంకారంతో కాలదన్నుకోవడం మూర్ఖత్వం. నోబెల్ శాంతిబహుమతి కోసం అర్రులుచాస్తూ, భారత్, పాక్ యుద్ధంతో సహా ఏడు యుద్ధాలను తానే ఆపానంటూ, తనకే నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలంటూట్రంప్ తాజాగా చేసిన హెచ్చరికతో కూడిన వేడుకోలు అత్యంత హాస్యాస్పదం. చిరకాల మిత్రదేశంగా కొనసాగుతున్న రష్యాతో ఆయుధ, వాణిజ్య సంబంధాలు తెంచుకోవాలని, రష్యా చమురు కొనుగోలు చేయవద్దని, భారత్‌ను హెచ్చరించడం అనుచితం. ఏ సార్వభౌమత్వ దేశం కూడా ఇలాంటి హెచ్చరికలను ఖాతరు చేయబో దనే సంగతి ట్రంప్ గుర్తించాలి. ఒక వైపు భారత్ గొప్పదేశమంటూ, మోడీ తన ప్రియ మిత్రుడంటూ పొగడ్తలు కురిపిస్తూనే, మరోవైపు ట్రేడ్ వార్ కొనసాగించడం, ఇంకోవైపు భారతీయులను అమెరికా నుండి గెంటేయడానికి, అమెరికాలో భారతీయుల విద్యా, ఉద్యోగ అవకాశాలకు గండికొట్టే చర్యలను వేగవంతం చేయడం క్రరు కాల్చి వాత పెట్టి, వెన్నపూయడం లాంటి ఘాతుకంగా భావించక తప్పదు. డోనాల్డ్ ట్రంప్ అనాలోచిత అహంకార పూరిత దుందుడుకు చర్యలు, ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు అమెరికా న్యాయస్థానాల్లో నిలబడే అవకాశాలు కూడా తక్కువ. ట్రంప్ చర్యలను స్వయంగా రిపబ్లికన్ పార్టీ నేతలే జీర్ణించుకోలేకపోతున్నారు. ఇక ప్రతిపక్షాల సంగతి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. అమెరికాలో తక్కువ జీతాలకు పనిచేసే నిపుణులు దొరకడంకష్టం. కాబట్టి టెక్ దిగ్గజాలు ఎక్కువ జీతాలకే స్థానికులను నియమించుకోవడం వలన అమెరికా పౌరులకు లాభం. ఇదే సందర్భంలో ఆయా కంపెనీలు లాభాలు ఆర్జించలేక, దివాళాతీయడమో, భారత్, చైనాల నుంచి తమ కార్యక్రమాలను కొనసాగించడమో చేయక తప్పదు. ఏదిఏమైనప్పటికీ అమెరికాపై మనకున్న మోజుకు బూజు పట్టనుందా? అంటే అవుననే సమాధానమే వస్తుంది. ●

# తరగతిగదిలోనే దేశ భవితకు పునాది


ఎస్.సీతారామయ్య

తరగతిగదిలో పాఠాలు చెప్పడమంటే ఒక తరం తలరాతను రాయడం. ఒక దేశ భవితకు పునాది వేయడం. చిన్నారులకు మంచేదో చెడేదో చెబుతూ విద్యార్థుల వ్యక్తిత్వానికి విలువల వన్నెలద్దడం గురువులు చేసే పని. పేద కుటుంబాల చిన్నారులకు ఫీజులు కట్టి పుస్తకాలు కొనిచ్చే మాస్టార్లు, వ్యక్తిగత శ్రద్ధతో వినూత్న బోధనా పద్ధతులతో విద్యార్థులను సానపట్టే టీచర్లూ గణనీయంగానే ఉన్నారు. సమానత్వం, లౌకికవాదం వంటి రాజ్యాంగ విలువల గురించి చెబుతూ పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సింది వారే. ఆరోగ్యకరంగా, గౌరవప్రదంగా, స్వేచ్ఛగా ఎదిగేందుకు చిన్నారులకు అన్ని అవకాశాలూ, సదుపాయాలూ కల్పించాల్సిందని రాజ్యమేనని 39(ఎస్) రాజ్యాంగ అధికరణ స్పష్టంగా చెబుతోంది. ఇందుకు అనుగుణంగా సర్కారు బడుల్లో పిల్లలకు అటువంటి సురక్షిత వాతావరణం కల్పించవలసింది ఉపాధ్యాయులు. ఓర్పుగా నేర్పుతో పాఠాలను పిల్లలకుఅర్థమయ్యేలా చెప్పడంఉపాధ్యాయుల విధ్యుక్తధర్మం. ఇందుకు ఒక్కో ఉపాధ్యాయుడిది ఒక్కోశైలిలో బోధన ఉంటుంది. ఆ శైలి విద్యార్థులకు అర్థమయ్యేలా ఉండాలి. శరవేగంగా మారుతున్న ప్రపంచ అవసరాలకు అనుగుణంగా పాఠశాలల స్వరూపం, ఉపాధ్యాయుల బోధనతీరును సంస్కరించవలసిన అవసరముంది. ప్రస్తుత విద్యావ్యవస్థ విద్యార్థులను ఏళ్ల తరబడి ఓ మూస విధానంలో నడిపిస్తూ అందరినీ ఒకే తరహాలో ఉండే నమూనాలుగా తయారు చేస్తోంది. తరగతిగది అనేది విద్యార్థులు ఏంనేర్చుకోవాలో బోధించేదికాదు. తమంతట తాము తెలుసుకోడానికి ప్రోత్సహిస్తూ తమ ఆసక్తులను గుర్తెరిగి వాటిని ఎలా పెంపొందించుకోవాలో తెలియజేసే మార్గదర్శిలా ఉండాలి. ఈమేరకు జాతీయ విద్యావిధానం 2020 ప్రతిపాదించినట్లుగా విద్యా సంస్కరణలు జరగాలి. పిల్లల మానసిక వికాసం పెంపొందించేలా మూడేళ్లలోపు చిన్నారుల విద్యపై ప్రత్యేక శ్రద్ధ కనబరచాలి. ప్రాథమిక స్థాయి తరగతుల బోధన ప్రధానంగా చదవడం, రాయడంపైన ఉంటుంది. పరిశీలన, అవగాహన, సృజనాత్మకత, ఆలోచనాత్మకత వంటి విషయాలు చదవడం, రాయడం ద్వారా అబ్బుతుంది. ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రధానంగా దోహదపడుతారు. తరగతి గదిలో లేదా ఇంటి వద్ద తగినన్ని కథల పుస్తకాలు, పోస్టర్లు, మ్యాగజైన్లు, వార్తా పత్రికలు, న్యూస్ లెటర్లు, బొమ్మలతో కూడిన వ్యాఖ్యానాలువంటి సామాగ్రి ద్వారా చదుకోవాలనే వాతావరణం కల్పించడం ఎంతో అవసరం. ఇదికాస్త అనుభవాత్మక అభ్యసన వైపు మళ్లిస్తుంది. వినడం, మాట్లాడం, చదవడం, రాయడం ప్రధానాంశంగా ప్రాథమిక విద్యా ప్రామాణికల పట్టికలో చేర్చిన విషయం తెలిసిందే. పిల్లల అభ్యసనా ప్రక్రియలో తల్లిదండ్రుల పాత్ర ప్రధానమైనది. చిన్నారులు తమ చుట్టూ ఉన్న పరిసరాలను గమనిస్తూ, ఎలా ప్రతిస్పందిస్తున్నారనే అంశాన్ని అధ్యయనం చేయాలి. ఈ సామర్థ్యం పెంపొందేలా విద్య ఉండాలి. ముఖ్యంగా దృశ్య శ్రవణ మాధ్యమాలకు స్పందన ఎలా ఉందనే విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. పర్యావరణానికి నష్టం కలిగించే పాలిథిన్ను పక్కనపెట్టి వస్త్రం, తోలు, కాగితంలో పిల్లల చెంతే ప్రయోగశాలను తలపించే బొమ్మలు రూపొందించాలి. రకరకాలైన తోలు బొమ్మలను తయారు చేస్తూ ఆహ్లాదకర వాతావరణంలో పాఠాలు బోధించాలి. చదువు పుస్తకాలకు పరిమితం కాకుండా, ఆటపాటల ద్వారా అక్షర జ్ఞానాన్ని, పరిసరాలపై అవగాహనను ఏర్పరచే ప్రయత్నం జరగాలి. ఇందుకు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలకు నిచ్చెనలా తోడ్పడాలి. ●

# 'బనకచర్ల'కు అవరోధాల ముడి?

వి. శంకరయ్య

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పోలవరం బనకచర్ల అనుసంధానానికి లెక్కలేనన్ని అవరోధాలు ఎదురైనవి. ఈ పథకం చేపట్టే సమయంలోనే రాష్ట్ర జల వనరుల శాఖ ఇంజినీరింగ్ అధికారులకు ముందుచూపు లేకపోవడం ఒకటైతే తెలంగాణ అభ్యంతరాలకన్నా కేంద్రం ప్రభుత్వం ప్రధాన కారణంగా వుంది. ఫలితంగా బనకచర్ల అనుసంధాన ప్రతిపాదన ప్రతిష్టంభనలో పడటమే కాకుండా రాయలసీమ తదితర మెట్ట ప్రాంతాలను పరోక్షంగా ఆదుకొనేందుకు 2014-19లో చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన గోదావరి పెన్నా అనుసంధానం కూడా చిక్కుల్లో పడింది. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆ దిశగా ఆలోచించునట్లుంది. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నుండి తరలించే 80 టియంసిలకు ఈ పథకాన్ని పరిమితంచేస్తే అంతర్ రాష్ట్ర జలవివాదాలు గాని అపెక్స్ కౌన్సిల్ ఆమోదం గాని అవసరముండదు. వాస్తవంలో బనకచర్ల అనుసంధానం పథకం జగన్మోహన్ రెడ్డి హయాంలోనే పురుడు పోసుకున్నా అప్పట్లో సాగునీటి రంగం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో లేకపోవడంతో మరుగునపడి ఉండిపోయింది. కూటమి ప్రభుత్వం అధికారంలో కొచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దస్త్రాన్ని దుమ్ము దులిపి తలకెత్తుకున్నారు. అయితే జగన్మోహన్ రెడ్డి హయాంకు నేటికీ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య జల వివాదాలు పూర్తిగా మారిపోవడం తెలంగాణలో బిఆర్ఎస్ పార్టీ ప్రతిపక్షం కావడంతో బనకచర్ల అనుసంధానం పెను వివాదమైంది. ఇంతకీ కూటమి ప్రభుత్వం బనకచర్ల అనుసంధానం తలపెట్టిన సమయంలో మున్ముందు ఎదురయ్యే సాంకేతిక క్లిష్ట పరిస్థితులను రాష్ట్ర ఇంజినీరింగ్ అధికారులు ముఖ్యమంత్రికి వివరించవలసి వుండాలి. ఇంజినీరింగ్ అధికారులు ముఖ్యమంత్రికి నివేదించలేదో లేక వివరించి చెబితే ముఖ్యమంత్రి పెడ చెవిన బెట్టారో తెలియదు. ప్రప్రథమంగా గోదావరి అంతర్ రాష్ట్ర నది. దానిపై కొత్తగా ఏ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టాలన్నా ఉమ్మడి రాష్ట్ర విభజన తర్వాత వైతరణీ నదిలాగా రాష్ట్ర విభజన చట్టం ముందుకువస్తుంది. రాష్ట్ర విభజన చట్టం సెక్షన్ 84 మేరకు కృష్ణ, గోదావరి నదులపై ఇరురాష్ట్రాలు కొత్త ప్రాజెక్టులు మొదలు పెట్టాలంటే అపెక్స్ కౌన్సిల్ విధిగా ఆమోదించాలి. మరి తెలంగాణలో కెసిఆర్ ఏం చేశారు? ఉమ్మడి రాష్ట్రంలో పరిపాలన అనుమతులు పొందిన పథకాలను రీ డిజైన్ పేరుతో తన పని నిరాఘాటంగా సాగించారు. మూడు పథకాలు రద్దు చేసి సీతారామ ఎత్తిపోతలు ప్రాణహిత చేవెళ్ల బదులు కాళేశ్వరం ఇలా చాలా పథకాలను కెసిఆర్ చేపట్టారు. దానికి తోడు జగన్మోహన్ రెడ్డిని మచ్చిక చేసుకోవడంతో ఆంధ్రప్రదేశ్ వైపు నుండి అడ్డే లేకుండా పోయింది. ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బనకచర్ల అనుసంధానం కోసం ఏమైనా మాట్లాడవచ్చు. గోదావరిలో ఎవరి వాటా ఎంతో తేలకుండా వివాదపడుతున్న సమయంలో బనకచర్ల అనుసంధానం కోసం మీరెన్ని ప్రాజెక్టులైనా కట్టుకోండని తెలంగాణకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయు



డు హామీ ఇవ్వడం చాలాఆశ్చర్యంగా వుంది. మరో అంశమేమంటే 2014-19 మధ్యకాలంలో టిడిపి ప్రభుత్వం తెలంగాణ 240 టియంసిలను గోదావరి బేసిన్ నుండి కృష్ణ బేసిన్ కు తరలించుతోందని గోదావరి యాజమాన్యం బోర్డు సమావేశాల్లో పలుమార్లు ఫిర్యాదు చేసింది. ఈ ఫిర్యాదు కేంద్ర జల సంఘం వరకు అప్పట్లో వెళ్లింది. తమాషా ఏమంటే జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి రాగానే ఈ ఫిర్యాదులు గాలికి పోయాయి. తదుపరి గోదావరి బోర్డు సమావేశంలో మన అధికారులు మౌనం పాటించారు. నేడు బనకచర్ల అనుసంధానం అటకెక్కడానికి మన ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యానికి తెలంగాణ బద్ద వ్యతిరేకత తోడైనది. వీటికి తోడు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేయవలసినదంతా చేసి తన చేతులకు మట్టి అంటకుండా ఉండే విధంగా వ్యవహరిస్తోంది. తెలంగాణలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లోనే గాక వచ్చే శాసన సభ ఎన్నికల్లో అటు కాంగ్రెస్ ఇటు బిఆర్ఎస్‌పార్టీలు బదనాం చేయవచ్చనే భయం కేంద్ర ప్రభుత్వానికి పట్టుకొంది. అంతవరకే ఆగకుండా కేంద్ర పర్యాటక శాఖతో సహా కేంద్ర జలశక్తిశాఖ అధీనంలో గల కేంద్ర జల సంఘం గోదావరి, కృష్ణ యాజమాన్య బోర్డులతో పాటు పోలవరం ప్రాజెక్టు అథారిటీలు అడ్డంగా కొర్రీలు వేశాయి. ప్రస్తుతం కేంద్రం ప్రభుత్వ సంస్థలు వేసిన కొర్రీలే తెలంగాణలోని అధికార ప్రతిపక్షాలకు బనకచర్ల అనుసంధానానికి వ్యతిరేకంగా బ్రహ్మాస్త్రాలుగా ఉంటున్నాయి. వాస్తవంలో జరిగింది వేరు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ పరిస్థితి ఏర్పడుతుందని ఊహించి ఉండరు. ముందుగా పర్యావరణ అనుమతులు సులభంగా లభిస్తాయని కేంద్రంలో అడ్డు వుండదని భావించారు. ఒక దశలో బనకచర్ల అనుసంధానం నిర్మాణం చేపట్టే కాంట్రాక్టు సంస్థకే కేంద్రం నుండి అనుమతులు పొందే బాధ్యత అప్పగిస్తామని కూడా ముఖ్యమంత్రి ప్రకటించారు. కేంద్రంలో తనకు అడ్డు వుండదని ముఖ్యమంత్రి భావించినట్లుంది. బహుశా రాష్ట్ర ఇంజినీరింగ్ అధికారులు కూడా సాంకేతిక ఇబ్బందులతో కేంద్రం నుండి అనుమతులు రావని భావించినా అంతా ముఖ్యమంత్రి పలుకుబడితో నెట్టుకువస్తారని భావించి అంతర్‌రాష్ట్ర జల వివాదాలను విస్మరించారు. కేంద్ర జల సంఘం వేసిన కొర్రీలు అంత సులభంగా పరిష్కరించే పరిస్థితి లేదు. గోదావరి బేసిన్‌లోని అన్ని రాష్ట్రాల్లో నిర్మాణంలో వున్న లేక ప్రతిపాదనలో వున్న ప్రాజెక్టుల అవసరాలకు 75 శాతం డిపెండబిలిటితో అవసరం తీరిన తరువాత మిగిలే వరద జలాలను లెక్కించడమే కాకుండా 75 శాతం డిపెండబిలిటితో గణాంకాలను సమర్పించమని కోరింది. ఇది నిజంగానే యక్ష ప్రశ్నే. కృష్ణ నదిలో నికర మిగులు వరద జలాలంటూ వర్గీకరణ జరిగింది. కాని గోదావరి ట్రిబ్యునల్ తీర్పులో ఎట్టి వర్గీకరణ లేదు. అందువలననే వరద జలాలంటూ వుంటే అన్ని రాష్ట్రాలు తమకు వాటా వుందని డిమాండ్ చేస్తున్నాయి. కృష్ణ గోదావరి యాజమాన్యం బోర్డులు గోదావరి ట్రిబ్యునల్ తీర్పుమేరకు గోదావరి నుండి 80 టియంసిలకు మించి తరలించితే ఆ రేషియోలో ఎగువ రాష్ట్రాలకు కృష్ణ జలా లను ఇవ్వవలసి వస్తుందని బాంబ్ పేల్చాయ్. అంతిమంగా పోలవరం ప్రాజెక్టు అథారిటీ అసలు ఇప్పట్లో ఈపథకం గురించి మాట్లాడటం కుదరదని 45.72 మీటర్లు ఎత్తుకు పోలవరం ప్రాజెక్టు నిర్మాణం జరిగిన తర్వాతనే ఆలోచన చేయాలంటూ అప్పుడు కూడా ఈపథకం అమలు చేయాలంటే పోలవరం ప్రాజెక్టు ఆపరేషన్ షెడ్యూల్ మార్చవలసి ఉంటుందని తేల్చివేసింది. ఇన్ని అననుకూల పరిస్థితులు ఏర్పడినందుననే ప్రస్తుత ప్రభుత్వం కూడా బనకచర్ల అనుసంధానం గురించి హడావుడి చేయడం లేదు. ●

# ప్రజావాక్కు



## హెచ్1బీ వీసా రుసుము పెంపు

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల హెచ్1బీ వీసా దరఖాస్తు రుసుమును గణనీయంగా పెంచారు. ఈ నిర్ణయం భారతదేశంపై ప్రత్యేక ప్రభావాన్ని చూపనుంది. అమెరికాకు అత్యధికంగా ఐటీ నిపుణులను పంపే దేశం భారతదేశమే. హెచ్1బీ వీసా ద్వారా వేలాది మంది భారతీయులు అమెరికాలో ఉపాధి అవకాశాలను పొందుతున్నారు. రుసుము పెంపుతో కంపెనీల ఖర్చులు పెరిగి, ముఖ్యంగా చిన్న ఐటీ సంస్థలకు భారం అవుతుంది. ఫలితంగా కొత్త ఉద్యోగావకాశాలు తగ్గే అవకాశం ఉంది. మరోవైపు, అమెరికా లోపలస్థానికుల నియామకాన్ని ప్రోత్సహించే అవకాశమూ ఉంది. ఇకపోతే, ఈ నిర్ణయం భారత ఐటీ రంగానికి ఒక సవాల్‌గా మారినా, ఇది కొత్త మార్గాలను అన్వేషించే అవసరాన్నికూడా గుర్తు చేస్తుంది. అమెరికాపై ఆధారపడకుండా యూరప్, ఆసియా, మధ్య ప్రాచ్యం వంటి ఇతర మార్కెట్లలో అవకాశాలను విస్తరించుకోవడంఇప్పుడుఅత్యవసరం. అలాగేవర్క్‌ఫ్రం ఇండియా విధానాన్ని బలపరచడం ద్వారా గ్లోబల్ ప్రాజెక్టులను ఇక్కడి నుంచే నిర్వహించే దిశగా అడుగులు వేయవచ్చు.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఆదాయ మార్గాలను సృష్టించాలి

ఇటీవల కాలంలో కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు విపరీతంగా ఖర్చు చేస్తున్నాయి. ఇది దీర్ఘకాలంలో ఆర్థిక అస్థిరతకు దారితీస్తుంది. వీలైనంత త్వరగా ప్రభుత్వాలు సంక్షేమ పథకాలకు కోత విధించి ఆదాయ మార్గాలను సృష్టించాలి. ఉచిత పథకాలను ఎత్తివేసి ఆదాయ మార్గాలను సృష్టించి ఉపాధి అవకాశాలు కల్పించాలి.

- టి.ముత్యం, సిద్ధిపేట జిల్లా

## ప్రభుత్వ ప్లే స్కూళ్లు అవసరం

భారత ప్రభుత్వం ప్రైవేటు పాఠశాలల్లో మాదిరిగా ప్లే స్కూళ్లు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వం ఇప్పటిలా ఒకటో తరగతి నుండి కాకుండా నర్సరీ, ఎల్‌కెజి, యుకె జితో ప్లే స్కూల్ లను ఏర్పాటు చేయాలి. అప్పుడే ప్రభుత్వ పాఠశాలల్లోఅడ్మిషన్‌లు పెరుగుతాయి. వీటిని ఆంగ్ల భాషతో పాటు ప్రాంతీయ భాషలో ఏర్పాటు చేయాలి. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు పెంచాలి.

- డి.చాంద్ బాషా, కర్నూలు

## పోలీసుల నిఘా అవసరం

హైదరాబాద్‌లోని వివిధ మెట్రోస్టేషన్‌లలో మెట్లదగ్గర యువత గుంపులుగా చేరి సెల్‌ఫోన్‌లో పేకాట, పబ్జీ లాంటి ఆటలు ఆడి చెడుమార్గంలో పయనిస్తున్నారు. మెట్రో ప్రయాణికులకు దారి ఇవ్వకుండా మెట్ల మీద కూర్చొని ధూమపానం, గంజాయి సేవిస్తున్నారు. కొన్ని మెట్రోస్టేషన్‌లలో వీరి ఆగడాలు శృతి మించిపోతున్నాయి. అమ్మాయిలను కూడా ర్యాగింగ్ చేస్తూ వికృత ఆనందం పొందుతూ వున్నారు. కాలేజీలకు వెళ్లి చదువుకోకుండా మెట్రో స్టేషన్‌లలో టైంపాస్ చేస్తూ వున్నారు. పోలీసుల నిఘాలేకపోవడంవల్ల వీరి ఆగడాలకు అంతులేదు. పోలీసు శాఖ మెట్రో అధికారులు స్పందించి వీరి ఆగడాలకు కళ్లెం వేయాలి.

-ఎన్. రాజేష్‌కుమార్, సికింద్రాబాద్

## రోడ్డు పనులలో వేగం పెంచాలి

హైదరాబాద్‌లోని వివిధప్రాంతాల్లో జరుగుతున్న రోడ్డు పనులు నత్తనడకన సాగడంతో వాహనదారులు అనేక ఇబ్బందులు పడుతూ వున్నారు. గుత్తేదారుపని ప్రారంభించి ఏడాదిగడిచి నెమ్మదిగా పనులు చేస్తుండంతో ఈ రహదారి గుండా వెళ్లే వారు దుమ్ము ధూళితో అవస్థలుపడుతూ వున్నారు. నిత్యం రోడ్డుప్రమాదాలు జరిగి వాహనదారులు మృత్యువాత పడుతూ వున్నారు. వివిధ ప్రాంతాలలో ఉద్యోగాలుచేసేవారు, కార్మికులు వివిధ పనుల నిమిత్తం వెళ్లే వారు ఆలస్యంగా పోతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందించి రోడ్డు మరమ్మతు పనులలో వేగం పెంచాలి.

-కె. సతీష్ రెడ్డి, భూపాల్ పల్లి జిల్లా

## ప్రత్యేక ప్రణాళిక అవసరం

గుజరాత్‌లో సముద్ర తీరా ప్రాంతం ఉంది కాబట్టి సముద్రుసే సమృద్ధి అనే కార్యక్రమం చేపట్టారు. ఈశాన్య రాష్ట్రాలకు అష్టాలక్ష్మి ప్రణాళిక అమలు చేస్తున్నారు. మరి తూర్పు వైపు రాష్ట్రాలకు పూర్వోదయా ప్రణాళిక అమలు చేస్తున్నారు. మధ్య భారత రాష్ట్రాలకు భూ పరివేష్టిత రాష్ట్రాలకు ఏమి ప్రణాళిక అమలు చేస్తారు అంటే సమాధానం చెప్పగలరా? నిజానికి హర్యానా తెలంగాణ, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాలలో సారవంతమైన ఎర్ర నెలలున్నాయి. వీటిలో కూరగాయల సాగు యోగ్యంగా ఉంటుంది. అలాగే వర్షపు నీటిని ఒడిసిపట్టి నీటిని తనలో ఒంపుకునే లేదా ఇముడ్చుకునే నేపథ్యం కూడా ఉంటుంది.

-భారత అవినాష్, జనగామ

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# దీపావళి తర్వాతే బీహార్ ఎన్నికలు



## మూడు దశల్లో నిర్వహించే యోచన

## షెడ్యూల్ ఖరారుపై ఇసి కసరత్తు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** బీహార్ ఎన్నికల నిర్వహణకు ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. దసరా(అక్టోబర్ 2) తర్వాత ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసే అవకాశముంది. ఈసీ వర్గాల సమాచారం ప్రకారం మూడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. 2020 అసెంబ్లీ ఎన్నికల్లో అక్టోబర్ 28, నవంబర్ 3, నవంబర్ 7 తేదీల్లో మూడు దశల్లో నిర్వహించారు. ఈసారి కూడా నవంబర్ 5 నుంచి 15 మధ్య ఎన్నికలు నిర్వహించే అవకాశముంది. అధికార వర్గాల సమాచారం ప్రకారం, కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్, ఇద్దరు కమిషనర్లు త్వరలో బీహార్‌లో పర్యటించి ఎన్నికల నిర్వహణ ప్రక్రియ ఏర్పాట్లపై సమీక్షించనున్నారు. ఛాత్ పూజ, దీపావళి పండుగ తర్వాత ఎన్నికల షెడ్యూల్‌ను ఈసీ విడుదల చేయనుంది. ప్రస్తుతం బీహార్ అసెంబ్లీ కాలపరిమితి నవంబర్ 22 వరకు ఉంది. ఆ లోపు ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసేలా కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది.

**ఎన్డీయే- మహాఘట్‌బంధన్‌ల మధ్యే పోటీ:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు ఈసారి అధికార బీజేపీ- జేడీయూ నేతృత్వంలోని ఎన్డీయేకు, కాంగ్రెస్- ఆర్జేడీ ఆధ్వర్యంలోని మహాఘట్‌బంధన్ కూటముల మధ్యనే గట్టి పోటీ ఉంటుందని సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే రెండు కూటములు ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. అటు ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన స్పెషల్ ఇన్‌టెన్సివ్ రివిజన్(సర్)పై రాజకీయ దుమారం చెలరేగింది. చివరకు సుప్రీంకోర్టు చెంతకు చేరిన విషయం తెలిసింతందే. 2020 ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి 125 స్థానాలు గెలుచుకొని అధికారం చేపట్టింది. బీజేపీ 74, జేడీయూ 43, ఇతరులు 8 సీట్లు గెలుపొందాయి. అటు మహాఘట్‌బంధన్‌లో ఆర్జేడీ 75, కాంగ్రెస్ 19, ఇతరులు 16 సీట్లు గెలవగా, మొత్తంగా 110 స్థానాలతో సరిపెట్టుకుని ప్రతిపక్షంలో కూర్చుంది. జేడీయూ అధినేత నితీశ్ కుమార్ వరుసగా ఏడోసారి ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టారు. అయితే, బీజేపీ నేతలతో మనస్పర్థలు రావడం, ఎన్డీయే నుంచి బయటకురావడం, కాంగ్రెస్-ఆర్జేడీలతో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశాడు. రెండేళ్ల పూర్తికాకుండా, ఆర్జేడీ నేతల అవినీతి, అక్రమాల తీరుతో తన ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తున్నదని పేర్కొంటూ ఆర్జేడీ- కాంగ్రెస్ కూటమి నుంచి బయటకొచ్చి, తిరిగి ఎన్డీయేలో చేరాడు. బీజేపీ- జేడీయూ నేతృత్వంలో ప్రభుత్వం కొలువుదీరింది. 2024 పార్లమెంట్ ఎన్నికల్లోనూ ఎన్డీయే భారీగా సీట్లు గెలుపొందింది. అదే ఊపుతో ఈసారి కూడా బీహార్‌లో తిరిగి అధికారాన్ని నిలబెట్టుకోవాలని జేడీయూ- బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే కూటమి వ్యూహాలు రచిస్తోంది. 2020లో తృటిలో అధికారం చేజార్చుకున్న ఆర్జేడీ-కాంగ్రెస్ నాయకత్వంలోని మహాఘట్‌బంధన్ ఈసారి ఎలాగైనా అధికారంలోకి రావాలని పకడ్బందీగా ప్రణాళికలు రచిస్తోంది. ఇప్పటికే ఇటు రాహుల్ గాంధీ, అటు తేజస్వి యాదవ్ యాత్రలు చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ వారానికోసాకి, పక్షానికోసారి బీహార్‌లో పర్యటిస్తూ, వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రారంభిస్తున్నారు. నితీశ్ కుమార్ కూడా ఓటర్లకు వరాలు కురిపిస్తున్నారు. నిరుద్యోగులకు నెలకు రూ.వెయ్యి చొప్పున రెండేళ్ల సొమ్ము రూ.24 వేల ఒకేసారి నిరుద్యోగుల ఖాతాల్లో వేస్తానని ఇటీవల ప్రకటించిన విషయం తెలిసిందే. బీహార్‌లో తాజా పరిస్థితిని చూస్తే, ఎన్డీయే- మహాఘట్‌బంధన్‌ల మధ్య హోరాహోరీ పోరు ఉంటుందని రాజకీయ పరిశీలకులు అభిప్రాయపడుతున్నారు.



# మైసూరు దసరా ఉత్సవాలు షురూ

**మైసూరు,సెప్టెంబరు 22:** మైసూరు దసరా ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇంటర్నేషనల్ బుకర్ ప్రైజ్ గ్రహీత, రచయిత బాను ముస్తాఖ్ ముఖ్యఅతిథిగా హాజరై, సీఎం సిద్ధరామయ్యతో కలిసి దసరా ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం చాముండేశ్వరికి ప్రత్యేక పూజలు చేశారు. మైసూరు దసరా ఉత్సవాలకు దేశం నలుమూలల నుంచి, వివిధ దేశాల నుంచి భక్తులు తరలివచ్చారు. 11 రోజులపాటు కొనసాగే ఉత్సవాలకు కర్ణాటక ప్రభుత్వం పకడ్బందీ ఏర్పాట్లు చేసింది. మైసూరు దసరా ఉత్సవాలకు అంతర్జాతీయ ఖ్యాతి ఉంది. 1610 నుంచి 'నాడ హబ్బా (రాష్ట్ర పండుగ)' పేరుతో ఏటా నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే.

# పిఒకె మనదే..సైనిక చర్య అవసరం లేదు


## మొరాకోలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్



**రాబట్(మొరాకో), సెప్టెంబరు 22:** పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్(పీవోకే)ను భారత్ తన నియంత్రణలోకి తీసుకుంటుందని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. పీవోకే కోసం ఎలాంటి చర్య తీసుకోవాల్సిన అవసరం లేదు, ఆ ప్రాంత ప్రజలే తమకు స్వేచ్ఛా స్వాతంత్రాలు కావా లని డిమాండ్ చేస్తున్నారన్నారు. మొరాకోలో ప్రవాస భారతీయులతో భేటీ అయిన సందర్భంగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ ఈ వ్యాఖ్యలు చేశారు. 'పీవోకే మనది. మన సొంతం. ఇప్పటికే తమకు విముక్తి కల్పించాలని పీవోకేలో నినదిస్తున్నారు' అని పేర్కొన్నారు. ఐదేళ్ల క్రితం జమ్మూకాశ్మీర్‌లో పర్య టించినప్పుడు చేసిన వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తుచేశారు. 'కాశ్మీర్ లోయలో ఐదేళ్ల కిందట భార త సైన్యం నుద్దేశించి మాట్లాడుతూ, పీవోకేను మన నియంత్రణలోకి తీసుకోవడానికి దాడి చేయాల్సిన అవసరం లేదు. ఏదేమైనా అది మనది. మొయిన్ భి భారత్ హూన్ అని పీవోకే ప్రజలే అనే రోజు వస్తుంది'త అని రక్షణ మంత్రి తెలిపారు. ఆపరేషన్ సిందూర్‌లో పీవోకే తమ నియంత్రణలోకి తెచ్చుకునే అవకాశాన్ని పోగొట్టుకున్నామని వివిధ రాజకీయ పార్టీలు కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి.

# ఈశాన్య రాష్ట్రాలను విస్మరించిన కాంగ్రెస్

## ఓట్లుపడకపోతే వదిలేయడం ఆపార్టీకి అలవాటే: అరుణాచల్‌ప్రదేశ్‌లో ప్రధాని మోడీ



**ఇటానగర్, సెప్టెంబరు 22:** సంక్లిష్టంగా భావించిన అభివృద్ధి పనులను వదిలేయడం కాంగ్రెస్ పార్టీకున్న స్వాభావికమైన అలవాటని, దీని వల్ల ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి కుంటుపడిందని ప్రధాని నరేంద్ర మోడీవిమర్శించారు. అరుణాచల్ ప్రదేశ్‌లోని ఇటానగర్‌లో రూ.5,100 కోట్లకుపైగా విలువైన అభివృద్ధి ప్రాజెక్టులు ప్రారంభించిన మోడీ, ఇందిరా గాంధీ పార్క్‌లో జరిగిన ర్యాలీలో ప్రసంగించారు. ఈ సందర్భంగా, నవరాత్రి మొదటి రోజు నుంచి జీఎస్టీ 2.0 అమల్లోకి రావడం, దైనందిన వస్తు, సేవల రేట్లు తగ్గడంతో, పండుగ సీజన్‌లో ప్రజలు డబుల్ బొనాంజా పొందుతారని మోడీ పేర్కొన్నారు. దిల్లీ నుంచి ఈశాన్య భారతదేశాన్ని అభివృద్ధి చేయలేమని నాకు తెలుసు. అందుకే నేను కేంద్ర మంత్రులను, అధికారులను ఈ ప్రాంతానికి తరచుగా పంపించా. నేను స్వయంగా 70 సార్లు ఇక్కడకు వచ్చాను. అయితే కాంగ్రెస్‌కు ఒక సహజమైన అలవాటు ఆపార్టీనేతలు ఎప్పుడూ అభివృద్ధి పనులు చేపట్టరు. ఒక వేళ ఏ పనైనా కష్టమని అనిపిస్తే, దానిని వదిలేస్తారు. కాంగ్రెస్ పార్టీకి ఉన్న ఈ అలవాటు వల్ల అరుణాచల్ ప్రదేశ్ తోపాటు ఈశాన్య రాష్టాలన్నింటికీ తీవ్రస్థాయిలో హాని కలిగిందని అన్నారు. కొండలు, లోయ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు చేపట్టడం సవాల్‌తో కూడుకున్న దని అందుకే కాంగ్రెస్ ఈశాన్యాన్ని వెనుకబడిన ప్రాంతంగా ప్రకటించి, దీని అభివృద్ధిని మరిచిపోయిందన్నారు. కానీ మా హయాంలో ఒకప్పుడు రోడ్లు నిర్మించడం అసాధ్యం అని భావించి ఈ ప్రాంతాల్లో ఇప్పుడు ఆధునిక రహదారులు నిర్మితమయ్యాయనిమోడీ అన్నారు. ఒకప్పుడు ఎవరూ ఊహించని సెలా సొరంగం ఇప్పుడు సాకారమైంది. హోలోంగి విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ నిర్మించాం. అందువల్ల నేరుగా ఇక్కడి నుంచి నేరుగా దిల్లీకి విమాన సర్వీసులు అందుబాటులోకి వచ్చాయి. విద్యార్థులు, పర్యాటకుల ప్రయాణం ఎంతో సులభతరం అయ్యింది. అంతేకాదు రైతులు తమ ఉత్పత్తులను పెద్ద మార్కెట్లకు తరలించడానికి ఇది ఎంతో సహాయపడుతుందని అన్నారు. అరుణాచల్‌ప్రదేశ్‌లో కాంగ్రెస్‌కు కేవలం 2 లోక్‌సభ స్థానాలు మాత్రమే ఉన్నాయి. అందుకే ఈ ప్రాంతాన్ని కాంగ్రెస్ పట్టించుకోలేదని మోడీ ఆరోపించారు. 2014లో మేము అధికారంలోకి వచ్చాక, దేశాన్ని కాంగ్రెస్ మనస్తత్వం నుంచి విముక్తి చేయాలని నేను సంకల్పించాను. ఏ రాష్ట్రంలోనైనా సరే ఓట్లు లేదా సీట్ల సంఖ్య అనేది మా ప్రభుత్వానికి ముఖ్యంకాదు. దేశంగా మాకు ఫస్ట్, మా ఏకైక మంత్రం నాగరిక్ దేవో భవ (పౌరుడే మాకు దేవుడు)" అని మోడీ అన్నారు. మా హయాంలో అరుణాచల్‌ప్రదేశ్ ముందుకు సాగుతోంది. ఈ రోజు ప్రకటించిన కొత్త విద్యుత్ ప్రాజెక్టులు రాష్ట్రాన్ని ప్రధాన విద్యుత్ ఉత్పత్తిదారుగా మారుస్తాయని మోడీ అన్నారు. వేలాది ఉద్యోగాలను సృష్టిస్తాయి. తక్కువ ధరకే విద్యుత్ సౌకర్యం అందిస్తాయని విద్య, వైద్యం, వ్యాపారం, ప్రయాణ సౌకర్యాలు ప్రతి పౌరుడికి అందుబాటులోకి తెచ్చి, వారి జీవితాన్ని సులభతరం చేయడానికి మా ప్రభుత్వం కృషి చేస్తోందని ప్రధాని పేర్కొన్నారు. సోమవారం అరుణాచల్‌ప్రదేశ్‌లోని షి యోమీ జిల్లాలోని యార్జెప్ నదిపై 2 జలవిద్యుత్ ప్రాజెక్టులకు, తవాంగ్‌లో ఒక కన్వెన్షన్ సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. వీటితోపాటు రాష్ట్రంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా 2030 నాటికి భారత్ 500 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని పెంపొందించుకోవడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు మోడీ తెలిపారు. ఇకపై దిల్లీ కేంద్ర ప్రభుత్వానికి ఈశాన్య ప్రాంతం దూరం కాదని, గత దశాబ్ద కాలంలో కేంద్ర మంత్రులు ఈ ప్రాంతాన్ని కనీసం 800 సార్లు సంద ర్శించా రని, తరచూ మారు మూల ప్రాం తాల్లో ఉంటు న్నారని మోడీ అన్నారు. "ప్రధానికి నేను ఈశాన్య రాష్ట్రాలకు 70 కంటే ఎక్కువ సార్లు వచ్చాను. గతవారమే, నేను మిజోరం, మణిపూర్, అసోంలలో పర్యటించాను. మేము డిల్లీని మీ ఇంటి ముందుకు తీసుకువచ్చాం. దేశంలో మొదటిసారిగా సూర్యోద యాన్ని చూసే రాష్ట్రం అరుణాచల్‌ప్రదేశ్. దశాబ్దాల నిరక్ష్యం తరువాత ఇది అభివృద్ధి అనే మొదటి కిరణాలను అందుకుం టోందని మోడీవ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఈశాన్య రాష్ట్రాల్లోని సరిహద్దు గ్రామాలను నిర్లక్ష్యం చేశాయని, అందువల్లే ఈ ప్రాంతాల నుంచి ప్రజలు వలస వెళ్లారని మోడీ ఆరోపించారు. "వైబ్రెంట్ విలేజ్ ప్రోగ్రామ్ ద్వారా అరుణాచల్‌లోని 450కి పైగా సరిహద్దు గ్రామాలకు రోడ్లు, విద్యుత్, ఇంటర్నెట్, పర్యాటక సౌకర్యాలను కలిగించాం. ఇవి కొత్త పర్యాటక కేంద్రాలుగా మారుతున్నాయి. అలాగే ఉడాన్ పథకం కింద మారుమూల ప్రాంతాల్లో హెలీపోర్టులను అభివృద్ధి చేస్తామని మోడీఅన్నారు.

# అస్సామీ గాయకుడు జుబిన్‌గార్గ్‌కు అశ్రునివాళి



**గువాహతి, సెప్టెంబరు 22:** అస్సామీ గాయకుడు జుబీన్ గార్గ్‌కు అభిమా నులు కన్నీళ్లతో నివాళులు అర్పించారు. ఆయన భౌతిక కాయాన్ని సందర్శిం చేందుకు లక్షలాదిమంది తరలివచ్చారు. గార్గ్ పార్థివ దేహాన్ని గువాహటి నుంచి ఆయన సొంతూరుకు తరలిస్తుండగా దారి పొడవునా అభిమానులు పూలవర్షం కురిపించారు. కన్నీళ్ల మధ్య ఆయనకు వీడ్కోలు చెబుతూ చేతులు జోడించి ప్రార్థించారు. గార్గ్‌ను కడసారి చూసేందుకు జనం పోటెత్త డంతో గువాహటి సిటీ స్తంభించింది. సుమారు 25 కిలోమీటర్ల మేర ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. నివాళు లర్పించడానికి భారీ సంఖ్యలో అభిమానులు తరలిరావడంతో అంత్యక్రియల కోసం మరో రోజు పొడిగిం చాల్సి వచ్చింది. ఇందుకు సంబంధించిన వీడియోలు వైరల్ కావడంతో ఇంటర్నెట్ షేక్ అవుతోంది. గార్గ్‌పై ఇంత ప్రేమాను రాగాలు ఉన్నాయా అంటూ నెటిజన్లు ఆశ్చర్యపోతున్నారు. గార్గ్‌మృతికి నివాళిగా రెండురోజులు సంతాప దానాలుగా ప్రభుత్వం ప్రకటించింది.

# సంక్షిప్తంగా..

## సభలకు వచ్చే జనమంతా ఓటేయరు: కమల్‌హాసన్



**చెన్నై, సెప్టెంబరు 22:** బహిరంగ సభలకు, సమావేశాలకు వచ్చే జనమంతా ఓట్లు వేయరని ఎంఎన్ఎం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యుడు కమల్‌హాసన్ అన్నారు. ఇది టివికె అధ్యక్షుడు విజయ్‌కు మాత్రమే కాదని, తనకూ వర్తిస్తుందన్నారు. వచ్చే ఏడాది తమిళనాడు అసెంబ్లీకి ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో విజయ్ నిర్వహిస్తోన్న ప్రచార సభలకు భారీ సంఖ్యలో ప్రజలు హాజరవుతున్నారు. దీనిపై రాష్ట్ర నేతలు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. దీనిపై తాజాగా కమల్‌హాసన్‌కు ప్రశ్న ఎదురైంది. సభలకు వచ్చే జనమంతా ఓటెయ్యరు. ఖచ్చితంగా అంతా ఓటింగ్‌గా మారదు. ఇది నాయ కులందరికీ వరిస్తుంది. ఇందుకు మినహాయింపేమీ కాదు. నాతో సహా భారత్‌లో ఉన్న నేతలం దరికీ ఈ మాట సరిపోతుంది అని అన్నారు. కొత్తగా రాజకీయాల్లోకి ప్రవేశించిన విజయ్‌కు ఏం సలహా ఇస్తారని అడగ్గా సన్మార్గంలో ధైర్యంగా ముందుకు సాగుతూ ప్రజలకు సేవ చేయాలని సూచించారు.

## ఖలిస్థానీ ఉగ్రవాది ఇంద్రజిత్‌సింగ్ కెనడాలో అరెస్టు



**ఒట్టావా, సెప్టెంబరు 22:** ఖలిస్థానీ ఉగ్రవాది ఇంద్రజీత్‌సింగ్ గోసల్ కెనడాలో అరెస్టయ్యాడు. సిఖ్స్ ఫర్ జస్టిస్ (ఎస్ఎఫ్‌జె) అనే వేర్పాటువాద సంస్థ వ్యవస్థాపకుల్లో ఒకడైన గుర్‌పత్వంత్‌సింగ్ పన్నూకు అతడు సన్నిహితుడు. 2023 నుంచి గోసల్ కెనడాలో ఎస్ఎఫ్‌జె కార్యకలాపాలు చూసుకుంటున్నాడు. ఆయుధాలు కలిగిఉండటం సహా పలు అభియోగాలపై గోసల్‌ను అట్టావాలో తాజాగా అదుపులోకి తీసుకున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొన్నాయి. గత నవంబరులోనూ కెనడా పోలీసులు అతడిని అరెస్టు చేశారు. గ్రేటర్ టొరంటో ఏరియాలోని ఒక హిందూ ఆలయం వద్ద చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలో ప్రమేయం ఉందని ఆ సమయంలో ఆరోపణలు వచ్చాయి. తర్వాత షరతులతో కూడిన బెయిల్ మంజూరు అయింది.

## కాక్‌పిట్‌లోకి ప్రవేశించేందుకు యత్నించిన ప్రయాణికుడు: అడ్డుకున్న సిబ్బంది



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** విమానంగాల్లో ప్రయాణిస్తున్న సమయంలో దాని కాక్‌పిట్‌లోకి చొరబడేందుకు ఓ ప్రయాణికుడు తీవ్రంగా యత్నించాడు. ఈ ఘటన బెంగళూరు నుంచి వారణాసికి ప్రయాణిస్తున్న ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ విమానంలో చోటు చేసుకొంది. ఉదయం 8 గంటల సమయంలో విమానంగాల్లో ఉండగా ఓ ప్రయాణికుడు పైలట్లు ఉండే కాక్‌పిట్‌లో చొరబడాలని తీవ్రంగా యత్నించాడు. కానీ సాధ్యం కాలేదు. వెంటనే స్పందించిన సిబ్బంది అతడిని సీటులో కూర్చోబెట్టారు. విమానం వారణాసిలో దిగిన తర్వాత సిఐఎస్ఎఫ్ సిబ్బందికి అతడిని అప్పచెప్పారు. వాస్తవానికి కాక్‌పిట్‌లో ప్రవేశించే డోర్‌ను తెరవాలంటే ఒప్రత్యేకమైన పాస్‌కోడ్ ఉంటుంది. దానిని ఎంటర్ చేశాక కూడా సదరువ్యక్తి కెప్టెన్ నిర్ణయం ఆధారంగానే లోపలికి ప్రవేశించగలడు. ఈ ఘటనపై ఎయిర్ ఇండియా ఎక్స్‌ప్రెస్ ప్రత్యేకంగా స్పందించలేదు.కాకపోతే ప్రయాణికుల భద్రత విషయంలో ఏ మాత్రం రాజీపడమని పేర్కొంది. సదరు ఘటనకు సంబంధించిన రిపోర్టులు తమ దృష్టికి వచ్చాయని పేర్కొంది.

# పరువు నష్టం కేసులు నేరచట్టాల నుంచి వేరుచేయాలి

## సుప్రీం బెంచ్ కీలక వ్యాఖ్యలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** పరువునష్టం కేసులను నేర చట్టాల నుంచి వేరుచేయాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. పరువునష్టం పేరుతో క్రిమినల్ కేసులు దాఖలు అవుతున్న సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో కోర్టు ఈ రకమైన వ్యాఖ్యలు చేసింది. పరువునష్టం కేసులను డీక్రిమినలైజ్ చేయాల్సిన సమయం ఆసన్నమైనట్లు సుప్రీం ధర్మాసనం అభిప్రాయపడింది. జస్టిస్ ఎంఎం సుంద్రేశ్, జస్టిస్ సతీష్ చంద్ర శర్మతో కూడిన ధర్మాసనం ఈ అభిప్రాయాన్ని వ్యక్తం చేసింది. ఆన్‌లైన్ పోర్టల్‌కు సమన్లు జారీ చేసిన కేసులో దాఖలైన పిటీషన్‌ను విచారిస్తూ కోర్టు ఈ రకంగా స్పందించింది. జవహర్‌లాల్ నెహ్రూ యూనివర్సిటీ ప్రొఫెసర్ అమితా సింగ్ ఆ వెబ్‌సైట్‌పై పరువునష్టం కేసును వేసింది. ఫౌండేషన్ ఫర ఇండిపెండెంట్ జర్నలిజం దాఖలు చేసిన కేసులో అమితా సింగ్‌కు కోర్టు నోటీసులు జారీ చేసింది. వాదనల సమయంలో పరువునష్టం కేసులను నేర చట్టాలనుంచి తొలగించాల్సిన సమ యం ఆసన్నమైందని జస్టిస్ సుంద్రేశ్ అన్నారు. వెబ్‌సైట్ తరపున వాదిస్తున్న సీని యర్ న్యాయవాది కపిల్‌సిబల్ కోర్టు చేసిన వ్యాఖ్యలను సమర్థిం చారు. భారతీయ న్యాయ సంహితలోని సెక్షన్ 356 ప్రకారం పరువునష్టం కేసులను నేర చట్టాల ప్రకారం పరిష్కరించనున్నారు. గతంలో ఐపీసీ సెక్షన్ 499 కింద ఈ చట్టాలను విచారించేవారు. జేఎన్‌యూ ప్రొఫెసర్ అమితా సింగ్ ఆధ్వరంలో 2016లో వర్సిటీపై ఓరిపోర్టు తయారైంది. వర్సిటీలో వ్యవస్థీకృత సెక్స్ రాకెట్ జరుగుతున్నట్లు ఆ రిపోర్టులో పేర్కొన్నారు. 200 పేజీలు ఉన్న ఆ రిపోర్టుపై వెబ్‌సైట్ కథనాన్ని రాసింది. జేఎన్‌యూ అడ్మి నిస్ట్రేషన్‌కు కూడా ఆ రిపోర్టును సమర్పించినట్లు కథనంలో పేర్కొ న్నారు. వర్సిటీపై రిపోర్టు తయారు చేయడంలో ప్రొఫెసర్ సింగ్ కీలక పాత్ర పోషించినట్లు కథనంలో రాశారు. దీంతో ఆ ప్రొఫెసర్ క్రిమినల్ డిఫమేషన్ కేసును దాఖలు చేశారు.



# సొంత ప్రజలపైనే పాక్ బాంబుల వర్షం: 30 మంది మృత్యువాత

**ఇస్లామాబాద్, సెప్టెంబరు 22:** పాకిస్థాన్ వాయుసేన యుద్ధ విమానాలు ఖైబర్ పఖ్తున్‌ఖ్వాలోని ఓ గ్రామంపై దాడి చేశాయి. తెల్లవారుజామున రెండు గంటల సమయంలో ఇక్కడి తిర్వా లోయలోని మాత్రె దారా గ్రామంపై ఫైటర్‌జెట్‌లు ఎల్ఎస్-6 రకం 8 బాంబులను జారవిడిచాయి. దీంతో కనీసం 30 మంది ప్రాణాలు కోల్పోయినట్లు సమాచారం. ఈ దాడిలో పెద్ద సంఖ్యలో ప్రజలు గాయపడినట్లు స్థానిక మీడియా చెబుతోంది. దీనికి సంబంధించిన ఫొటోలు. విడియోలు వైరల్‌గా మారాయి. మృతుల్లో పిల్లలు కూడా ఉన్నట్లు తెలుస్తోంది. సహాయక బృందాలు అక్కడికి చేరుకుని చర్యలు చేపట్టాయి. పాకిస్థాన్ చేపట్టిన ఉగ్రవాద వ్యతిరేక ఆపరేషన్లలో భాగంగా గతంలో ఈ ప్రావిన్స్‌లో దాడులు చేసింది. నాడు కూడా పెద్ద సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. ఈ యేడాది జనవరిలో అంతకుముందు నెలతో పోలిస్తే ఉగ్రదాడులు 42 శాతం పెరిగాయి. ఈ విషయాన్ని పాక్ ఇనిస్టిట్యూట్ ఫర్ కాన్‌ఫ్లిక్ట్ స్టడీస్ అండ్ సెక్యూరిటీ స్టడీస్ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. బలోచిస్థాన్ తర్వాత అత్యధికంగా ఉగ్రదాడులు జరిగేది ఈ ప్రావిన్స్‌లోనే.


**పంజాబ్ ప్రావిన్స్‌లో ఉగ్రవాదుల అరెస్టు:** అల్‌ఖైదా, ఐసిస్, టిటిపి సంస్థలకు చెందిన 89 మంది ఉగ్రవాదులను పంజాబ్ ప్రావిన్స్‌లో అరెస్టు చేసినట్లు చెప్పారు. ఈ విషయాన్ని ఆ రాష్ట్ర కౌంటర్ టెర్రరిజం డిపార్ట్‌మెంట్ సోమవారం వెల్లడించింది. గత మూడు నెలల్లో ఇంటెలిజెన్స్ ఆధారంగా 940 ఆపరేషన్లు చేసి వీరిని అరెస్టు చేశామంది. వారు ప్రావిన్స్‌లోని కీలక నగరాలు, భవనాలపై దాడులు చేసేందుకు ప్లాన్ చేసినట్లు ఆరోపించింది. 20 కేజీల పేలుడు పదార్థాలు, 85 డిటోనేటర్లు, ఫ్యూజ్‌వైర్‌ను స్వాధీనం చేసుకొన్నట్లు వెల్లడించింది.

# గ్లోబల్ టాలెంట్‌కు చైనా రెడ్ కార్పెట్

## 'కే వీసా' పేరుతో బంపర్ ఆఫర్

## అక్టోబర్ 1 నుంచి ప్రారంభించే యోచన

**బీజింగ్, సెప్టెంబరు 22:** హెచ్-1బీ వీసాపై ఆంక్షల నేపథ్యంలో చైనా విదేశీ నిపుణులకు ద్వారాలు తెరుస్తోంది. హెచ్-1బీకి పోటీగా 'కే వీసా'ను తీసుకొస్తున్నట్లు డ్రాగన్ కంట్రీ ప్రకటించింది. అక్టోబర్ 1 నుంచి దీన్ని ప్రారంభిస్తున్నట్లు ఆదివారంనాడు చైనా అధికారికంగా వెల్లడించింది. ప్రపంచవ్యాప్తంగా స్టెమ్ రంగాల యువ నిపుణులను ఆకర్షించేందుకు చైనా కొత్త వీసాను ప్రారంభించేందుకు సిద్ధమైంది. కే వీసా పేరిట అక్టోబర్ ఒకటి నుంచి దీన్ని లాంచ్ చేస్తున్నట్లు తెలిపింది. అయితే, హెచ్-1బీ వీసాపై ఆంక్షల నేపథ్యంలో చైనా కేవీసాను లాంచ్ చేసిందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. స్టెమ్ రంగాలకు చెందిన యువ నిపుణులను చైనాకు ఆకర్షించడమే ఈ వీసా లక్ష్యమని చెబుతున్నారు. ముఖ్యంగా దక్షిణాసియా వారిని దృష్టిలో పెట్టుకుని ఈ వీసాను చైనా ప్రారంభించిందన్న వాదన వినిపిస్తోంది. చైనా న్యాయ శాఖ ప్రకారం, సైన్స్, టెక్నాలజీ రం గాల్లోని యువ నిపుణుల కోసం ఈ 'కే వీసా'ను సిద్ధం చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ యూనివర్సిటీలు, రీసెర్చ్ సంస్థల్లో స్టెమ్ రంగాల్లో



బ్యాచ్‌లర్స్, ఆపై డిగ్రీలు చేసిన యువత ఈవీసాకు అర్హులు. ప్రముఖ సంస్థల్లో బోధన, పరిశోధన చేస్తున్న యువ నిపుణులకూ ఈ వీసాను జారీ చేస్తారు. ఈ వీసా కోసం కావాల్సిన ఇతర డాక్యుమెంట్స్ వివరా లను చైనా ప్రభుత్వం ఇంకా ప్రచురించాల్సి ఉంది. ప్రస్తుతం చైనా జారీ చేస్తున్న 12 రకాల వీసాల కంటే ఈ 'కే వీసా' నిబంధనలు మరింత సరళతరం. అంతేకాకుండా, చైనా సంస్థల నుంచి ఎటువంటి ముందస్తు ఉద్యోగ ఆఫర్‌లు లేకపోయినా ఈ వీసాను జారీ చేస్తారు. అంతర్జాతీయ నిపుణు లను ఆకర్షించే ప్రణాళికలో భాగంగా చైనా వలసల నిబంధ నలను మరింతగా సడలిస్తోంది. ఇందులో భాగంగానే 'కే వీసా'ను ప్రకటించింది. ఇప్పటికే 55 దేశాల పర్యాటకులకు చైనా 240 గంటల గడువుతో వీసా ఫ్రీ ట్రాన్సిట్ సదుపాయాన్ని ఆఫర్ చేస్తోంది. మరో 75 దేశాల వారికి వీసా నిబంధనల్లో ఇతర అనేక సడలింపులు కూడా ప్రకటించింది. అధికారిక డాటా ప్రకారం, ఈ ఏడాది ప్రథమార్థంలో దాదాపు 38 మిలియన్‌ల మంది విదేశీయులు చైనాలో పర్యటించారు.

## డిజిటల్ అరెస్టు పేరిట ఢిల్లీ, కర్ణాటకలో సైబర్ నేరగాళ్ల పంజా

# ఢిల్లీలో విశ్రాంత బ్యాంకు ఉద్యోగి నుంచి రూ.23 కోట్ల దోపిడి

# కర్ణాటకలో ఎంపి భార్యకు 14 లక్షల టోకరా

**హైదరాబాద్, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** సైబర్ నేరగాళ్ల ఆగడాలు మితిమిరాయి. డిజిటల్ అరెస్టుల పేరిట విశ్రాంత ఉద్యోగులను మహిళలను టార్గెట్ చేయడం పెరిగిపోయింది. దేశ రాజధాని ఢిల్లీతో పాటు కర్నాటకలో జరిగిన రెండుఘటనల్లో సైబర్ నేరగాళ్లు 23 కోట్ల 14 లక్షల రూపా యలను దోచుకున్నారు. ఇందులో ఒక్క ఢిల్లీలోనే 23 కోట్ల రూపాయలను విశ్రాంత బ్యాంకు అధికారి నుంచి కాజేయగా కర్నాటకలో ఎంపి సతీమ ణి నుంచి 14 లక్షల రూపాయలను దోచుకున్నారు. వివరాలు ఇలావున్నాయి. దక్షిణ ఢిల్లీలోని గుల్మోహర్ పార్క్‌లో నివసించే 78 ఏళ్ల నరేష్ మల్హోత్రా ఓ విశ్రాంత బ్యాంకు అధికారి. నెల రోజుల క్రితం ఆయనకు ఓ ఫోన్ వచ్చింది. ఈ ఫోన్ చేసిన మహిళ తాను ప్రముఖ టెలికాం కంపెనీ సీని యర్ అధికారినని పరిచయం చేసుకుని, మీ ఫోన్‌ను మీరు చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు వాడుతున్నారని బెదిరించింది. దీనిపై ముంబాయి పోలీసులు విచారణ చేస్తున్నారని హడలెత్తించింది. దీని తరువాత మరికొందరు వ్యక్తులు మల్హోత్రాకు ఫోన్ చేసి తాము ముంబాయి పోలీసులమని, ఈడీ అధికారులమని, సిబిఐ అధికారులమని బెదిరించారు. ఆగస్టు నాలుగవ తేదీ నుంచి సెప్టెంబర్ నాలుగవ తేదీ వరకు మల్హోత్రాను ఇంట్లోనే డిజిటల్ అరెస్టు పేరిట ఒకేచోట వుంచి వీడియో కాల్‌లో మాట్లాడుతూ అండర్ టేకింగ్ పత్రంపై సంతకం తీసుకున్నారు. దేశం విడిచిపెట్టి వెళ్లవద్దని బెదిరించారు. మీ బ్యాంకు ఖాతాలు టెర్రరిస్టు గ్రూపులతో సంబంధం వుందని బెదిరించి అన్ని వివరాలు తీసుకున్నారు. ఇలా మోసగాళ్ల మాటలను నమ్మిన మల్హోత్రా వారు చెప్పినట్లుగా తన బ్యాంకు ఖాతాల నుంచి 23 కోట్ల రూపాయ లను వారి ఖాతాలకు విడతల వారిగా బదిలీ చేశారు. దీని తరువా త రెండు వారాలకు తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు దీనిపై ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేయగా ఈ నెల 19వ తేదీన సైబర్ క్రైం పో లీసులు కేసు నమోదు చేశారు. ఈ ఫిర్యాదు అందిన వెంటనే రంగంలో దిగిన ఢిల్లీ పోలీసులు సైబర్ నేరగాళ్లు వాడిన బ్యాంకు ఖాతాలలో వున్న 2.3 కోట్ల రూపాయలను జప్తు చేశారు. నిందితుల కోసం గాలిస్తున్నారు.


ఇదిలావుండగా కర్ణాటకలో ఇటువంటిదే మరో ఘటన వెలుగు చూసింద. చిక్కబళ్లాపూర్ ఎంపి సుధాకర్ సతీమణి ప్రీతికి ఓ వ్యక్తి ఫోన్ చేసి సద బ్రత్ ఖాన్ అనే వ్యక్తి మీ పత్రాలు వాడి క్రెడిట్ కార్డు పొందాడని, దీనిద్వారా అతను చట్టవిరుద్ధమైన కార్యకలాపాలు చేశాడని బెదిరించాడు. తాము అతన్ని అరెస్టు చేశామని, అతను ఇచ్చిన స్టేట్‌మెంట్‌లో మీ పేరు వుందని, వెంటనే వీడియో కాల్ చేయాలని కోరాడు. ఈ కేసు నుంచి బయటప డాలంటే వెంటనే 14 లక్షల రూపాయలు తాను సూచించిన ఖాతాకు పంపాలని అతను కోరాడు. ఆర్‌బిఐ నిబంధనల ప్రకారం ఈ డబ్బులను తిరిగి ఇచ్చేస్తామని సదరు వ్యక్తి తెలిపాడు. ఈ ఫోన్ చేసిన సమయంలో సదరు సైబర్ నేరగాడు ఎంపి సతీమణిని డిజిటల్ అరెస్టు పేరిట బెదిరించి 14 లక్షల రూపాయలు వసూలు చేశాడు. డబ్బులు అందగానే అతను ఫోన్ కట్ చేశాడు. దీని తరువాత తాను మోసపోయానని ప్రీతి నిర్ధారణకు వచ్చి దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై పోలీసులు విచారణ చేబట్టారు.

## యుఎస్, కెనడా వెళ్లే విద్యార్థుల సంఖ్య తగ్గుదల




**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ఉన్నత విద్య, ఉద్యోగాల కోసం విదేశాలకు వెళ్లాలంటే అమెరికా, కెనడాలు భారతీయుల మొదటి ఎంపికగా ఉండేవి. భౌగోళిక రాజకీయ పరిస్థితులు, ఆ దేశాల నేతలు తీసుకొంటున్న పలు నిర్ణయాలు ఈ గణాంకాలను తారుమారు చేస్తున్నాయి. అమెరికా, కెనడాలకు వెళ్లే విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గడమే ఇందుకు నిదర్శనం. అమెరికాకు వెళ్లే వారి సంఖ్య యేడాది కాలంలోనే 46 శాతం, కెనడాకు ప్రయాణమయ్యే వారి సంఖ్య రెండేళ్లలో 75శాతం తగ్గింది. అంతర్జాతీయ విద్యా సేవలు అందించడంలో అగ్రగామిగా ఉన్న ఐడిపి ఎడ్యుకేషన్ సంస్థ ఆదివారం ఈ మేరకు వెల్లడించింది. ఆ సంస్థ దక్షిణాసియా, కెనడా, లాటిన్ అమెరికా ప్రాంతీయ డైరెక్టర్ పీయూష్‌కుమార్ ఈ తగ్గుదలకు గల పలు కారణాలను వివరించారు. 'గత 6 నుంచి 12 నెలల్లో అమెరికా వెళ్లాలనుకున్న విద్యార్థుల ప్రణా ళికపై ట్రంప్ నిర్ణయాలు, నిబంధనలతో తీవ్ర ప్రభావం పడింది. వీసా ఆమోద రేట్లు తగ్గాయి.

## అగ్నికీలల్లో సరకు రవాణా నౌక



**పోర్‌బందర్, సెప్టెంబరు 22:** గుజరాత్ పోర్‌బందర్ పోర్టు సమీపంలో సోమవారం సరుకు రవాణా నౌకలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. నౌకలో వెయ్యి టన్నుల బియ్యం, చక్కెర ఉన్నాయి. సరుకు నౌక సోమాలియాలోని బొసాసోకు వెళ్లాల్సి ఉంది. అగ్నికి ఆహుతయ్యాయి. విషయం తెలిసిన వెంటనే ఇండియన్ కోస్ట్ గార్డ్ (ఐసీజీ) నౌకలు, పోర్‌బందర్ పోర్టు అగ్నిమాపక దళం హుటాహుటిన ఘటనాస్థలికి చేరుకుని అగ్ని కీలలను అదుపు చేసే ప్రయత్నాలు విఫలం కాగా, నౌకను కొంతదూరం తీసుకెళ్లి వదిలేశారు. అగ్నికీలలు మరింత పెరిగితే, డీజిల్ ట్యాంక్‌లను తాకితే పెద్ద ప్రమాదం చోటు చేసుకుంటుందని అధికారులు పసిగట్టి ఈ చర్య తీసుకున్నట్లు పోర్టు అధికారులు తెలిపారు.

# కార్మికుల హక్కులను ఒక్క కలం పోటుతో కాలరాస్తారా?

**- శాసనమండలి ప్రతిపక్ష నేత బొత్స**

**సచివాలయం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఎంతోకాలంగా కార్మికులు పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను కాలరాస్తారా అంటూ శాసన మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్మికుల హక్కులను కూటమి సర్కార్ ఒక్క కలం పోటుతో కాలరాస్తుందని బొత్స మండిపడ్డారు. ఎన్నో ఏళ్ళ పోరాటాన్ని కాదని కార్మిక బిల్లు ఎలా పెడతారంటూ ప్రశ్నించారు. కార్మికుల పని గంటలు 8నుంచి 12గంటలకు పెంచడంపై తాము ప్రశ్నించా మన్నారు. అంత హడావుడిగా ఈ బిల్లు ఎందుకు పెట్టారో అర్థం కావడం లేదన్నారు. చేనేత కార్మికులకు అవసరమైన ముడి సరుకు మీద జీఎస్టీని తొలగించమని అడిగితే ప్రభుత్వం స్పందించలేదు. ప్రభుత్వం ఇచ్చిన నోటీసు మేము చదివి వెళ్ళి పోవాలన్నట్లుగా వారు చూస్తున్నారని బొత్స దుయ్యబట్టారు. జీఎస్టీపై మేము మాట్లాడుతుంటే మాట్లాడనివ్వడం లేదన్నారు. కనీసం మా సూచనలు, సలహాలు కూడా తీసుకోలేదు. చపాతి, రోటికి జీఎస్టీ లేదన్నారు. మరి ఇడ్లీ, దోశకు ఉందా? అని అడిగితే ప్రభుత్వం దగ్గర సమాధానం లేదు. ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ ఇస్తే 18శాతం అదనంగా వసూలు చేస్తున్నారు. దీనిపై జీఎస్టీ కౌన్సిల్లో మాట్లాడమని రాష్ట్ర ప్రభుత్వానికి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు సలహా ఇస్తున్నామన్నారు. మండలిలో తాము లేవనెత్తిన అంశాలపై ప్రభుత్వం సమాధానం ఇవ్వకుండా అడ్డుకుందని బొత్స ఆరోపించారు.



# మండలిలో 3 బిల్లులు ఆమోదం

**సచివాలయం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 48వ శాసనమండలి 3వ రోజు సోమవారం ఉదయం 10గంటలకు రాష్ట్ర శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేన్ రాజు అధ్యక్షతన ప్రారంభమైంది. ప్రశ్నోత్తరాల కార్యక్రమం మొదలవగానే వైకాపా ఎమ్మెల్సీలు మొండితోక అరుణ్‌కుమార్, సిపాయి సుబ్రహ్మణ్యం, డాక్టర్ కుంభా రవిబాబు ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటికరణ, పీపీపీ విధానంపై ఇచ్చిన వాయిదా తీర్మానం తిరస్కరించినట్లు మండలి చైర్మన్ తెలిపారు.

ప్రశ్నోత్తరాల సమయంలో పేరాబత్తుల రాజశేఖరం నిరుద్యోగ యువతకు 20లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ గురించి ప్రశ్నించగా పరిశ్రమలు, వాణిజ్య, ఆహార ప్రాసెసింగ్ శాఖ మంత్రి టి.జి.భరత్ మాట్లాడుతూ 2029 నాటికి 20లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు సృష్టించేందుకు వివిధ విధానాల పథక మార్గదర్శకాలను చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ఇప్పటికే మెగా డీఎస్సీ ద్వారా సుమారు 16వేల పోస్టులకు ప్రకటన జారీ చేయగా ఇప్పటికే 15వేల మందికి పైగా ఎంపిక పూర్తయిందని, తదుపరి జూన్ 2024 నుంచి వివిధ ప్రభుత్వ శాఖల్లో రెగ్యులర్ 4,179, ఒప్పంద పరమైన ఉద్యోగులు 2046, అవుట్‌సోర్సింగ్ ప్రాతిపదికన 2,868తో కలిపి 9,903మందికి ఉద్యోగ అవకాశలు కల్పించామన్నారు. అంతే కాకుండా వివిధ విభాగాల నుండి సేకరించిన సమాచారం ఆధారంగా జూన్ 2024 నుంచి రాష్ట్రంలో 3.48లక్షలకు పైగా ఉద్యోగ అవకాశాలు కల్పించామని, అదనంగా నైపుణ్యాభివృద్ధి శాఖ నిర్వహించిన జాబ్‌మేళాల ద్వారా దాదాపు 82,012మందికి ఉద్యోగాలు కల్పించామని తెలిపారు.

ఆంధ్రప్రదేశ్ భిక్షాటన నిరోధక చట్టం 1977, సవరణ బిల్లును ఆంధ్రప్రదేశ్ బిక్షాటన నిరోధక చట్టం 2025గా పేర్కొంటూ, ఆంధ్రప్రదేశ్ భిక్షాటన నిరోధక చట్టం 1977లోని క్లాస్(6)లో సబ్ క్లాస్(2)లో కుష్టురోగి లేదా పిచ్చివాడు అను పదములకు బదులుగా కుష్టువ్యాధి

- 20 లక్షల ఉద్యోగాల కల్పన ఏదీ?
- ప్రభుత్వాన్ని నిలదీసిన వైసీపీ ఎమ్మెల్సీలు
- 4 లక్షల ఉగ్యోగావకాశాలు కల్పించాం
- 25 వేలకు పైగా ఉద్యోగాలు భర్తీ చేశాం
- పరిశ్రమల మంత్రి టీజీ భరత్ వెల్లడి
- జీఎస్టీ 2.0పై అవవగాహన కల్పిస్తాం
- శాసనసభా వ్యవహారాల మంత్రి కేశవ్

బాధిత వ్యక్తి లేదా మానసిక అనారోగ్యం గల వ్యక్తిగా మారుస్తూ సవరణలను ప్రతిపాదించగా మండలి ఆమోదం తెలిపింది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర షెడ్యూల్డ్ తెగల కమీషన్ (సవరణ) చట్టం, 2025ను మహిళా మరియు శిశు సంక్షేమ, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం కమీషన్ చైర్మన్ లేదా సభ్యులు పదవీ బాధ్యతలు స్వీకరించిన తేది నుండి రెండు సంవత్సరాల పాటు పదవిలో కొనసాగడం, మరియు ఆ సభ్యుల వయోపరిమితిని సడలిస్తూ అంటే 65సంవత్సరాల వరకు వయోపరిమితిని పెంచుతూ చేసిన సవరణ బిల్లును శాసనమండలి ఆమోదించింది.

ఆంధ్రప్రదేశ్ దుకాణాలు మరియు స్థాపనల చట్టం, 1988ని సవరిస్తూ ఆంధ్రప్రదేశ్ షాప్స్ మరియు ఎస్టాబ్లిష్‌మెంట్స్(సవరణ) చట్టం 2025ని పరిశ్రమల శాఖమంత్రి వాసంశెట్టి సుభాష్ మండలిలో ప్రవేశపెట్టారు. ఈ చట్టం ప్రకారం ఏ దుకాణంలోని ఉద్యోగి అయినా ఏ రోజైన పది గంటలకు మించి మరియు ఏ వారంలోనైనా 48గంటలకు మించి పని చేయకూడదని లేదా అనుమతించకూడదని తెలిపారు. రాత్రిపూట మహిళలు పూర్తి భద్రతల నడుమ పనిచేయవచ్చు వంటి సవరణలతో ప్రవేశపెట్టిన ఈ బిల్లుకు విపక్ష నేతల నుండి కొంత వ్యతిరేకత ఎదురైనప్పటికీ మెజార్టీ సభ్యులు ఆమోదించడంతో మండలిలో బిల్లుకు ఆమోదం దక్కింది.

జీఎస్టీ 2.0పై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేందుకు ఈనెల 22వ తేది నుండి అక్టోబర్ 25వరకు నెలరోజులపాటు జిల్లా, గ్రామ స్థాయి వరకు బృహత్తరమై ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తునట్లు ఆయన తెలిపారు. రెవెన్యూ, వాణిజ్య పన్నులు, పంచాయతీరాజ్ శాఖాధికారులు ఈ బృహత్తరమైన ప్రత్యేక ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు.



శ్రీకాళహస్తిలో వాసవి అమ్మవారి విగ్రహాన్ని గ్రామోత్సవం

## కన్నులపండువగా వాసవి అమ్మవారి దసరా ఉత్సవాలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పట్టణంలోని బజారువీధి, ఉప్పువీధిలో వెలసిన వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవాలు సోమవారం నుంచి కన్నులపండువగా ప్రారంభమయ్యాయి. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి అలంకరణ చేశారు. అనంతరం గణపతి పూజ, స్వస్తివాచనం నిర్వహించారు. బజారు వీధిలోని ఆలయంలో కమిటీ అధ్యక్షులు జూలుగంటి మురళీకృష్ణ సాధర్యంలో ఉత్సవాలకు శ్రీకారం చుట్టారు. ఉదయం సంప్రదాయ బద్దంగా అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ఉభయదారులు పొట్టి భాస్కర్ గుప్తా, పొట్టి హరీష్‌లు వెంట రాగా సభ్యులతో కలసి గ్రామోత్సవం నిర్వహించారు. ఉప్పువీధిలోని ఆలయంలో ఉభయదారులు అమ్మవారికి సాంగ్యం తీసుకువచ్చారు. అయితా సాయిబాబా, అయితా చిరంజీవి అయితా శ్రీనివాసులు కుటుంబసభ్యులు అమ్మవారి పూజలకు శాస్రోక్తంగా పూజా ద్రవ్యాలను తీసుకువచ్చి సమర్పించారు. తొలిరోజు ఉప్పువీధిలోని అమ్మవారు బాల వసవీదేవి అలంకరణలో దర్శనమిచ్చారు. కార్యక్రమంలో రెండు ఆలయాల్లో వాసవీ ఆర్యవైశ్య సమాజం కమిటీ, మహిళా, యువజనసేవా సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## దక్షిణ కైలాసంలో వైభవంగా దసరా మహోత్సవాలు

### కనకదుర్గమ్మకు ప్రత్యేక పూజలు

**శ్రీకాళహస్తి, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త:** దక్షిణ కైలాసంగా ప్రఖ్యాతి చెందిన శ్రీకాళహస్తిలో ఆలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో దసరా ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయంలోనూ, అనుబంధ ఆలయాల్లో నవరాత్రి ఉత్సవాలు కన్నులపండువగా ప్రారంభమయ్యాయి. వివిధ అలంకారాలతో భక్తుల్ని ఆకట్టుకుంటున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలోని మూలవిరాట్టు జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారికి ఎదురుగా బొమ్మల కొలువు ఆకర్షణీయంగా మారింది. అనుబంధ ఆలయాలైన ముత్యాలమ్మ ఆలయం, ఏడుగంగమ్మల ఆలయాలకు మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరౌతున్నారు. పూజలు చేస్తున్నారు.



కనకాచలంపై మొక్కులు తీర్చుకొనుటకు పిండి దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

**శక్తి ఆలయాల్లో దసరా మహోత్సవాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయం నుంచి అమ్మవారికి సారెను కాసరం బాలాజి సారధ్యంలో సమర్పించారు. ఆలయ అర్చకులు, వేదపండితులు సారథ్యంలో అంకుర్పారణ కార్యక్రమాలను భక్తి శ్రద్దలతో నిర్వహించారు. కలశ స్థాపన గావించి పూజలు జరిపారు. తరువాత అమ్మవారికి షోడషాభిషేకాలు నిర్వహించారు. భక్తులు భక్తి పారవశ్యంతో పులికిస్తూ దుర్గమ్మ అమ్మవారి నామసర్మణ గావించారు. ఈ కార్యక్రమాల్లో ఉభయ కర్తలు కాసరం బాలాజి దేవస్థానం ఏఈవో హేమామాలిని, ఆలయ పౌరోహితులు అర్ధగిరి వేదమంత్రాలను పఠిస్తుండగా కలశ స్థాపన గావించారు. ఆలయ ఉప ప్రధానార్చకులు దక్షిణామూర్తి, అలయ అర్చకులు తులసీ శర్మ తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మూల విరాట్టు అమ్మవారికి రాజరాజేశ్వరి అలంకారం నిర్వహించారు.

# వచ్చే జూన్‌కి 2,61,640 టిడ్కో ఇళ్లు పూర్తి

- గత ప్రభుత్వం హయాంలో అక్రమాలు
- 4,39,841 ఇళ్ళను రద్దు చేసింది
- కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేదు
- ఇళ్లు ఇవ్వకుండానే లబ్ధిదారుల పేరు మీద బ్యాంకు లోన్‌లు తీసుకుంది
- అసెంబ్లీలో మంత్రి పొంగూరు నారాయణ

**విజయవాడ, సెప్టెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** గత ప్రభుత్వం టిడ్కో ఇళ్ళలో అనేక అవకతవకలకు పాల్పడిందని పురపాలక శాఖ మంత్రి నారాయణ ఆరోపించారు. వచ్చే జూన్ నెలాఖరు లోపు టిడ్కో ఇళ్ళను పూర్తి చేసేలా ముందుకెళ్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో టిడ్కో ఇళ్ళ పరిస్థితి లబ్ధిదారులకు ఇళ్ళ అప్పగింతపై పలువురు ఎమ్మెల్యేలు అడిగిన ప్రశ్నకు మంత్రి నారాయణ సమాచారమిచ్చారు. 2014-19లో కేంద్ర ప్రభుత్వం ఏపీకి 7,01,481 ఇళ్ళను కేటాయించిందన్నారు. వీటిలో 5 లక్షల ఇళ్ళ నిర్మాణానికి పాలనాపరమైన అనుమతులు జారీ చేయడంతో పాటు టెండర్లు కూడ పిలిచి పనులు ప్రారంభించామన్నారు. అయితే గత ప్రభుత్వం ఈ 5 లక్షల ఇళ్ళను 2,61,640కు తగ్గించేసింది. అంటే మొత్తంగా 4,39,841 ఇళ్ళను రద్దు చేసిందన్నారు. ఈ ఇళ్ళను కూడ పూర్తి చేయలేదు. అత్యాధునిక షీర్ వాల్ టెక్నాలజీ ఇంటి సామాగ్రి కూడ అత్యాధునికమైన నాణ్యమైనది వాడేలా అన్ని వసతులు, పార్కులు, డ్రైన్లు, కమ్యూనిటీ హాళ్ళు, ఆస్పత్రి వంటివి కూడ నిర్మించేలా డిజైన్ చేశాం. కానీ గత ప్రభుత్వం వాటన్నింటినీ నాశనం చేసింది. 2019 మే నాటికి 77,350 ఇళ్ళను 90 నుంచి 100 శాతం పూర్తి చేస్తాం... కానీ గత ప్రభుత్వం ఇళ్ళను పూర్తి చేసినా ఎక్కడా మౌలిక వసతులు మాత్రం కల్పించలేదన్నారు మంత్రి నారాయణ. 103 యూఎల్‌బీలలో పనులు ప్రారంభిస్తే గత ప్రభుత్వం 88 యూఎల్‌బీలకు పరిమితం చేసి 15 వేల ఇళ్ళను పూర్తిగా తొలగించేసింది. కేవలం1,07,546 ఇళ్ళు పూర్తి కాగా 84,094 ఇళ్ళు నిర్మాణం జరుగుతున్నాయి. గత ప్రభుత్వం నిధుల విషయంలో కూడా జీవోలు ఇచ్చింది తప్ప... డబ్బులు ఇవ్వలేదు. లబ్ధిదారులు వాటా తగ్గించామని చెప్పి జీవోలు ఇచ్చారు తప్ప నిధులు ఎక్కడా విడుదల చేయలేదు. కాంట్రాక్టర్లకు ఇవ్వాల్సిన రూ.3100 కోట్లు అవసరం అవుతుందని అంచనా వేసాం. ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి హడ్కో నుంచి రూ.4450 కోట్లు రుణం తీసుకున్నాం. లబ్ధిదారులకు ఇచ్చే ఇళ్ళ మీద రుణాలు రూ.1725 కోట్లు తీసుకుంటున్నాం. అమృత్ పథకం నిధులు రూ.225 కోట్లు ఖర్చు పెట్టేలా మొత్తం ప్రాజెక్ట్ డిజైన్ చేశాం. మరో రూ.818 కోట్లు వివిధ రూపాల్లో తీసుకునే ఆలోచనలో ఉన్నాం. 2014-19లో ఎంపిక చేసిన లబ్ధిదారుల్లో 52,192 మందిని అనర్హులుగా ప్రకటించి వారికి ఇళ్ళు ఇవ్వలేదు. గత ప్రభుత్వం ఇళ్ళు నిర్మించకుండానే లబ్ధిదారుల పేరు మీద లోన్‌లు తీసుకుందని మంత్రి చెప్పారు. దీంతో బ్యాంకుల నుంచి లబ్ధిదారులకు ఒత్తిడి రావడంతో రూ.140 కోట్లను ఈ ప్రభుత్వం చెల్లించింది. ఇళ్ళకు అప్పటికే రంగులు వేసినప్పటికీ గత ప్రభుత్వం పార్టీ రంగులు వేసుకుందని... దీనికి సంబంధించి కూడ కాంట్రాక్టర్లకు నిధులు ఇవ్వలేదన్నారు. ఇక ప్రతినెలా కట్టాల్సిన 6 కోట్ల రూపాయలను కూడ ప్రభుత్వమే భరిస్తుందన్నారు. మొత్తంగా వచ్చే జూన్ నాటికి 2,61,640 ఇళ్ళను పూర్తి చేసి అన్ని మౌలిక వసతులు



కల్పించేలా ముందుకెళ్తున్నట్లు మంత్రి నారాయణ తెలిపారు. ఈ లోగా ఇళ్ళు పూర్తయ్యే చోట ప్రతి శనివారం లబ్ధిదారులకు ఇళ్ళు కేటాయించాలని మున్సిపల్ కమీషనర్లకు ఆదేశాలు జారీ చేసినట్లు మంత్రి నారాయణ చెప్పారు. ఎమ్మెల్యేలు కూన రవికుమార్, విష్ణుకుమార్‌రాజు. పంచకర్ల రామకృష్ణ, రామకృష్ణ వెలగపూడి, దూళిపాళ నరేంద్ర కుమార్, పల్లా శ్రీనివాసరావు, కొణతాల రామకృష్ణ, ముత్తుముల అశోక్‌రెడ్డిలు ఈ స్వల్ప కాల వ్యవధిపై జరిగిన ప్రశ్నపై జరిగిన చర్చలో పాల్గొన్నారు.



తాడిపత్రిలోని అశోక్ పిల్లర్ వద్ద బైఠాయించిన నిరసన తెలుపుతున్న జేసీ ప్రభాకర్‌రెడ్డి పరామర్శిస్తున్న చల్లా లక్ష్మి

## నా ప్రశ్నలకు బదులేదీ?

**- పోలీసులు జవాబు ఇవ్వలేదంటూ జేసీ నిరసన**

**- డీఎస్పీ కార్యాలయం ఎదుట బైఠాయింపు**

**తాడిపత్రి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త:** తాడిపత్రి మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డికి ఏర్పాటు చేసిన బందోబస్తు వివరాలు అడిగితే పోలీసులు సరైన సమాధానం ఇవ్వలేదంటూ తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్‌రెడ్డి సోమవారం వినూత్న నిరసన వ్యక్తం చేశారు. కేతిరెడ్డి పెద్దారెడ్డి బందోబస్తుకు ఏర్పాటు చేసిన పోలీసుల వివరాలు, సదరు బందోబస్తుకు అయ్యే ఖర్చుల వివరాలు సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం కేతిరెడ్డి పెద్దారెడ్డి చెల్లిస్తున్నారా లేదా అంటూ తాను తమ న్యాయ వాదితో లిఖిత పూర్వకంగా కోరినా ఇంత వరకు సమాధానం లేదంటూ ఆయన ఆందోళనకు దిగారు. మొదట తన ప్రశ్నలకు సమాధానం కావాలంటూ ఎస్‌డీపీవో కార్యాలయం ఎదుట బైఠాయించారు. తమ అనుచరులపై కేసులు నమోదు చేయడాన్ని కూడా ఆయన పోలీసు అధికారులను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఏఎస్పీ రోహిత్ కుమార్ చౌదరి కార్యాలయం బయటకు వచ్చి లోనికి ఆహ్వానించినా జేసీ అంగీకరించక తన ప్రశ్నలకు సమాధానం కావాలని పట్టుపట్టారు. ఏఎస్పీ నుంచి సమాధానం లేకపోవడంతో అక్కడి నుంచి అశోక్ పిల్లర్ వరకు వచ్చి అక్కడ ఒక కుర్చీలో ఒంటరిగానే కూర్చొని మౌనంగా నిరసనకు దిగారు. క్రమంగా తన అనుచరులు కూడా మద్దతుగా జతచేరారు. ఈ సందర్భంగా అవుకు నుంచి అనంతపురానికి అటుగా వెళుతున్న దివంగత చల్లా భగీరథరెడ్డి భార్య చల్లా లక్ష్మి తన ఇద్దరు కుమారులతో కలసి వచ్చి నిరసనలో పాల్గొంటున్న జేసీని పరామర్శించారు. దాదాపు రెండు గంటలకు పైగా మౌనంగానే నిరసన తెలిపిన తర్వాత పోలీసు ఉన్నతాధికారులు ఫోన్‌లో సర్దిచెప్పిన తర్వాత ఆయన తన నిరసనను విరమించారు.

# బాలాత్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ

- మొదటిరోజే భక్తుల వెల్లువ
- పర్యవేక్షించిన మంత్రులు, అధికారులు

ఇంద్రకీలాద్రి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త: అమ్మల గన్న అమ్మ బెజవాడ దుర్గమ్మ దసరా ఉత్సవాల్లో మొదటిరజు బాలాత్రిపుర సుందరీ దేవిగా భక్తులను కటాక్షించారు. మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, కలెక్టర్ లక్ష్మీషా, కమీషనర్ రామచంద్రమోహన్, ఈవో వీకే శీనా నాయక్ ఏర్పాట్లు పరిశీలిస్తూ భక్తుల మన్ననలందుకున్నారు. మొదటిరోజు సాయంత్రం 5 గంటలకు 47,148 మంది భక్తులు దర్శించుకున్నట్లు మంత్రి ఆనం రామనారాయణరెడ్డి వెల్లడించారు. 14,844 మంది భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు. వృద్ధులకు, వికలాంగులకు బ్యాటరీ బండ్ల ద్వారా ఆలయానికి తీసుకొచ్చి శ్రీఅమ్మవారి దరశ్శన ఏర్పాటు చేశారు. మొదటిరోజు సాయంత్రం 5 గంటల వరకు టికెట్ల అమ్మకం, ప్రసాదాలు ద్వారా మొత్తం 22,79,264ల ఆదాయం లభించిందని మంత్రి ఆనం తెలిపారు.

### దుర్గమ్మ సేవలో వీఐపీలు

దుర్గమ్మవారిని మొదటిరోజు జస్టిస్ రఘునందన రావ్, మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు, హోమ్‌మంత్రి అనిత, మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్, మంత్రి నాదెండ్ల మనోహర్, సినిమా సంగీత దర్శకుడు మణిశర్మ, కలెక్టర్ లక్ష్మిషా, శ్రీకాళహస్తి ఈవో, ఎమ్మెల్యే సుజనా చౌదరి దర్శించుకున్నారు.

### భక్తులందరికి అన్నప్రసాదం ఏర్పాటు

దుర్గమ్మవారిని దసరా ఉత్సవాల్లో దర్శించుకోడానికి వచ్చే భక్తులందరికి అన్నప్రసాదం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ లక్ష్మిషా తెలిపారు. అన్నప్రసాదాన్ని ఆయన స్వయంగా స్వీకరించారు. నాణ్యత, రుచి బాగుందన్నారు.

దుర్గమ్మవారి ఆలయంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సాయంసంధ్యాకాలంలో శ్రీ గంగాభవాని సమేత మల్లేశ్వర స్వామివార్ల నగరోత్సవం వైభవంగా జరిగింది.

దసరా ఉత్సవాలకోసం ఏర్పాటు చేసిన కమాండ్ కంట్రోల్‌రూం ద్వారా భక్తుల రద్దీ, భద్రత, సౌకర్యాలపై కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ, మున్సిపల్ కమీషనర్ ధ్యాన్‌చంద్, ఈవోలు పరిశీలించి తగు చర్యలు తీసుకున్నారు. వైద్య శిబిరాల వద్ద సేవలందించే ఏర్పాటును వారు పరిశీలించారు.

### యాగశాల, పూజామండపం ప్రారంభం

మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నూతనంగా నిర్మించిన రాతి యాగశాల, పూజా మండపాలను సోమవారం ప్రారంభించారు. కార్యక్రమంలో



నగరోత్సవంలో శ్రీ స్వామి అమ్మవార్ల అనుగ్రహం



కమాండ్ కంట్రోల్‌రూం ద్వారా సౌకర్యాలు పరిశీలిస్తున్న కలెక్టర్



మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడుకు దుర్గమ్మవారి జ్ఞాపిక అందిస్తున్న కమీషనర్



డిప్యూటి సిఎం పవన్‌కల్యాణ్‌కు దుర్గమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఈవో

### 4500 మంది పోలీసులతో భద్రత

దసరా ఉత్సవాల్లో భక్తులకు సేవలందించేందుకు 4500 మంది పోలీసులను ఏర్పాటు చేసినట్లు హోమ్‌మంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా ఉత్సవాలు విజయవంతం చేయడానికి తగు చర్యలు తీసుకున్నామన్నారు. సోమవారం మంత్రి దుర్గమ్మవారిని దర్శించుకున్నారు.



అన్నప్రసాదం స్వీకరిస్తున్న కలెక్టర్

## దసరా ఉత్సవాల సందర్భంగా విజయవాడలో ట్రాఫిక్ మళ్ళింపు

**విజయవాడ, సెప్టెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** 'దసరా సందర్భంగా విజయవాడ ప్రజలకు, భక్తులకు ఇబ్బంది లేకుండా ట్రాఫిక్‌ను మళ్లిస్తున్నట్లు నగర పోలీస్ కమీషనర్ ఎస్వీ రాజశేఖరబాబు తెలిపారు. సోమవారం నుండి అక్టోబరు 2 వరకు ఈ మళ్ళింపులు ఉంటాయని తెలిపారు. హైదరాబాద్ వైపు నుంచి విశాఖపట్నం వైపునకు నల్లగుంట వద్ద నుంచి వెస్ట్ బైపాస్ మీదుగా చిన్న అవుటపల్లి హనుమాన్ జంక్షన్ వైపు వెళ్ళాలి. అటు నుంచి కూడా ఇదే మార్గంలో రావాల్సి ఉంటుంది. హైదరాబాద్ వైపు నుంచి మచిలీపట్నం వైపు వెళ్ళే వాహనాలు నల్లగుంట వద్ద వెస్ట్ బైపాస్ ఎక్కి చిన్న అవుటపల్లి, కేసరపల్లి మీదుగా వెళ్ళాలి. తిరుగు ప్రయాణంలో ఇదే మార్గంలో పయనమవ్వాలి. హైదరాబాద్ వైపు నుంచి గుంటూరు, చెన్నై వైపుకు నార్కెట్‌పల్లి, నల్గొండ, మిర్యాలగూడ, నడికూడి, పిడుగురాళ్ళ, అద్దంకి, మేదరమెట్ల మీదుగా రాకపోకలు సాగించాలి. చెన్నై వైపు నుంచి విశాఖపట్నం వైపు రాకపోకలకు ఒంగోలు, త్రోవగుంట, చీరాల, బాపట్ల, రేపల్లె, అవనిగడ్డ, పామర్రు, గుడివాడ, హనుమాన్ జంక్షన్ మీదుగా వెళ్ళాలి. నగరంలో భవానీ పురం వైపు నుంచి వచ్చే వాహనాలు కుమ్మరిపాలెంలోని తితిదే పార్కింగ్, ఎంవీరావు ఖాళీ స్థలం, పున్నమిఘాట్, భవానీఘాట్, సుబ్బారాయుడు పార్కింగ్, సెంట్రల్ వేర్ హౌస్ గ్రౌండ్, గొల్లపూడి మార్కెట్ యార్డ్ పార్కింగ్, భవానీపురం లారీ స్టాండ్, సోమా గ్రౌండ్, సితార సెంటరు, ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, గొల్లపూడి పంటలకాలువ రోడ్డులో నిలపాలి. గుంటూరు, మచిలీపట్నం, గుడివాడ, అవనిగడ్డ వైపు నుంచి వచ్చే వాహనాలు బీఆర్‌టీఎస్ రోడ్డు, సంగీత కళాశాల మైదానం, ఎఫ్ఐసీ మట్టి రోడ్డు పార్కింగ్, జింఖానా మైదానంలో పార్కింగ్ చేయాలి.

## ఉద్యోగులు, పెన్షనర్ల బకాయిలు చెల్లించాలి

**- ఎపి జేఏసీ అమరావతి ముఖ్య సంఘాల డిమాండ్**

**విజయవాడ,సెప్టెంబరు 22, ప్రభాతవార్త ప్రతినిధి:** ఉద్యోగుల ఆర్థికపరమైన సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని ఏపీ జెఏసీ అమరావతి చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు, సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావులు పేర్కొన్నారు. విజయవాడలోని రెవిన్యూ భవన్‌లో ఏపీ జేఏసీ అమరావతి స్టేట్ కార్యదర్శివర్గ సభ్యులు, ముఖ్య సంఘాల నాయకుల సమన్వయ సమావేశం జరిగింది. ప్రస్తుతం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిపై ఉద్యోగులు, పెన్షనర్లు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఉద్యోగులు, పెన్షనర్లకు చెల్లించాల్సిన బకాయిలు రూ.30 వేల కోట్ల వరకు ఉన్నాయని, కొంతమంది రిటైరైన ఉద్యోగుల బకాయిలు అందుకోకుండానే చనిపోతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. వీరికి న్యాయం జరగాలంటే గతంలో మాదిరిగా ఉద్యోగ విరమణ చేసిన రోజే... గ్యాట్యుటీ, లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ డబ్బులు చెల్లించేలా చూడాలని కోరారు. గత నెల 20న సీఎస్ అధ్వర్యంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశంలో ఈ అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళాలని కోరామన్నారు. దసరా కానుకగా కనీసం డీఏలు, పెన్షనర్ల బకాయిలు చెల్లించాలని, పీఆర్‌సీ కమీషనర్ నియామకం చేపట్టాలని కోరారు. ఏపీ జెఏసీ అమరావతి నాయకులు టీవీ ఫణిపేర్రాజు, కె.సంగీతరావు, శాస్త్రీజీ, శివానందరెడ్డి, ఎస్.మల్లేశ్వరరావు, అర్లయ్య, ఉద్యోగులు, పెన్షనర్లు తదితరులు పాల్గొన్నారు.

23- 9pg 9 Cheli.qxd OK:23- 9pg 9 Cheli.qxd 1/1/02 7:27 AM Page 1



# తియ్యటి విజయం ..




**అడవికి వెళ్లి కట్టెలు కొట్టడం, మైళ్ల కొద్దీ వాటిని మోసుకు వెళ్లడం.. అమ్మగా వచ్చిన మొత్తంతో రోజు గడపడం. ఇదే పని ముస్కనీ గ్రామ గిరిజన మహిళలకు దాన్ని మార్చాలి అనుకున్నారు స్థానిక వ్యవసాయ సంస్థ అధికారులు. అందుకు ఏం చేశారంటే..**

ఒడిశా సంబల్‌పుర్‌లోని ముస్కనీ గ్రామ ప్రకృతి సంపదకు పెట్టింది పేరు. చుట్టూ ఉండే కొండలు, అడవులే అక్కడివారికి జీవనాధారం. అభివృద్ధికి అవకాశాలు తక్కువ. అందుకే అక్కడి గమనించిన సబుజ్ సనాతనపాలి రైతు ఉత్పత్తి సంస్థ, వాళ్లకి ఉపాధి కల్పించడానికి ఏవైనా చేయాలి అనుకుంది. లఖ్‌నవూ కేంద్రంగా పనిచేస్తున్న కౌన్సిల్ ఫర్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రిసెర్చ్ (సిఎస్ఐఆర్), నేషనల్ బొటానికల్ రిసెర్చ్ ఇన్‌స్టిట్యూషన్ (ఎన్‌బిఆర్ఐ)కు విషయాన్ని వివరించింది. ఈ మూడు సంస్థలూ సంయుక్తంగా (ఫ్లోరికల్చర్ మిషన్ ప్రాజెక్టు'ను ప్రారంభించారు. ◻



# ఆమె ప్రతిభ అద్భుతం, అసమానం




ప్రాచ్యాత్య సంగీతానికి సంబంధించి అంతర్జాతీయ వేదికలపై జరిగే పోటీలలో, ఇది సాధారణంగా ఇతర దేశాల నుండి సంగీత కళాకారులు హవా! అయితే ఈ సారి ఈ చరిత్రను తిరగరాసింది.. 12 ఏళ్ల వన్షీ ముదలియార్. ముంబయికి చెందిన ఈ అమ్మాయి ఇటీవల టోక్యోలో జరిగిన 'గోల్డెన్ క్లాసికల్ అవార్డ్స్'లో అద్భుత ప్రదర్శన చేసి బంగారు పతకం ఒడిసిపట్టింది. తద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షించడమే కాదు. పాశ్చాత సంగీతంలో భారత్‌ను అగ్రస్థానాన నిలబెట్టింది. ఈ నేపథ్యంలో ఈ చిన్నారి మ్యూజికల్ జర్నీ తెలుసుకుందాం ..

ముంబయికి చెందిన వన్షీ 'ఓటిటిప్లే' సిఈఓ, సహ-వ్యవస్థాపకుడు అయినా అవినాష్ ముదలియార్ కుమార్తె ఈ అమ్మాయికి చిన్నతనం నుంచి సంగీతమంటే ప్రాణం. అందులోనూ పాశ్చాత్య సంగీతాన్ని ఇష్టపడిని వన్షీ.. గతఐదేళ్ల నుంచి ఇందులో మెలకువలు నేర్చుకుంటోంది.

**అప్పుడు వెండి.. ఇప్పుడు బంగారం!** పాక్, రాక్ వంటి పాశ్చాత్య సంగీత శైలుల్లో ప్రావీణ్యం సంపాదించిన వన్షీ తన ప్రతిభను నిరూపించుకునేందుకు అంతర్జాతీయ స్థాయిలో నిర్వహించే సంగీత పోటీల్లో పాల్గొంటుంటుంది. అలా గతేడాది 'వియన్నా ఇంటర్నేషనల్ ఆర్ట్స్ ఫెస్టివల్' తన కళను ప్రదర్శించి రజిత పతకం గెలుచుకున్న ఈ చిన్నారి. ఇటీవలే టోక్యోలో జరిగిన 'గోల్డెన్ క్లాసికల్ మ్యూజిక్ అవార్డ్స్'లో తన సంగీత ప్రతిభను మరోసారి ప్రదర్శించింది. టోక్యో ఒపేరా సిటీ కన్సర్ట్ హాల్‌లో జరిగిన ఈ క్యాక్రమంలో వివిధ దేశాలకు చెందిన 46 మంది సంగీత ప్రియులు పోటీపడ్డారు. మన దేశం తరఫున ఈ పోటీలో నిలిచిన వన్షీ.. తన సోలో పెర్ఫార్మెన్స్ తో సంగీత ప్రియులుమంత్రముగ్ధుల్ని చేసింది. తద్వారా బంగారు పతకం గెలుచుకుంది. ఈ విజయం తనకు వ్యక్తిగత గుర్తింపు సంపాదించి పెట్టడంతో పాటు మన దేశ ఖ్యాతిని ఖండాంతరాలు దాటించింది. పాశ్చాత్య సంగీత పటంలో భారత్‌ను అగ్రస్థానాన నెలబెట్టింది.

**ఇది ఆరంభం మాత్రమే !...** బంగారు పతకం నాకొచ్చిందన ప్రకటించగానే సంతోషం పట్టలేకపోయా. గత ఐదేళ్లుగా నేను పడిన శ్రమకు ప్రతిఫలం దక్కిందనిపించింది. టోక్యో వేదికపై భారత్‌కు ప్రాతినిథ్యం వహించడం గర్వంగా ఉంది ఈ విజయం ఆరంభం మాత్రమే. భవిష్యత్తులో ఇలాంటి అపురూప విజయాలు మరెన్నో సాధిస్తా అంటోంది చిన్నారి. గతంలో 'సింఫనీ ఆర్కెస్ట్రా ఆఫ్ ఇండియా' మ్యూజిక్ అకాడమీలో చైల్డ్ పోలోయిస్ట్‌లా ప్రదర్శనలిచ్చిన వన్షీ. సాక్సఫోన్ వాయించడంలో దిట్ట. ఈ క్రమంలోనే పలు అంతర్జాతీయ వేదికలపై ఈ నైపుణ్యాల్ని ప్రదర్శించి మ్యూజిక్ లవర్స్‌ని ఆకట్టుకుంది.

**అసలేంటి సంగీత పోటీ..** 'గోల్డెన్ క్లాసికల్ మ్యూజిక్ అవార్డ్స్'అనేది అంతర్జాతీయంగా నిర్వహించే సంగీత పోటీ. ఏటా టోక్యోలోని 'ఒపేరా సిటీ కన్సర్ట్ హాల్'లో జరిగే ఈ కాంపిటీషన్‌లో వివిధ దేశాలకు చెందిన సంగీత కళాకారులు పాల్గొంటారు. ఆయా అంశాలకు సంబంధించిన తమ పాటల ఆడియో/ వీడియా రికార్డింగ్స్‌ని కళాకారులు పోటీ ఎంట్రీ కోసం పంపించాల్సి ఉంటుంది. ఇందులో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి 'గోల్డెన్ క్లాసికల్ మ్యూజిక్ అవార్డ్స్' సంగీత పోటీకి ఎంపిక చేశారు. అక్కడ కళాకారులు తుది ప్రదర్శన ఇవ్వాల్సి ఉంటుంది. అందులో విజేతగా నిలిచిన వారికి బంగారు పతకం అందిస్తారు. ఈ సారి ఈ గోల్డ్ మెడల్ వన్షీ వశమైంది. సాధారణంగా అంతర్జాతీయ వేదికలపై నిర్వహించే ఈ తరహా పాశ్చాత్య సంగీత పోటీల్లో ఇతర దేశాలకు చెందిన కళాకారుల ఆధిపత్యం కొనసాగుతుంటుంది. అలాంటిది ఈసారి తన ప్రతిభతో ఈ చరిత్రను తిరగరాసి వార్తల్లోకెక్కింది వన్షీ. దీంతో దేశమంతా ఆమె సంగీత ప్రతిభను కొనయాడుతోంది. ◻

## నేటి అలంకరణ

# శ్రీగాయత్రిదేవి



"ముక్తా విద్రుమ హేమనీల ధవళచ్ఛాయై ముక్తైస్త్రీ క్షణైః
యుక్తామిందు నిబద్ధరత్న మకుటాం తత్త్వార్థ వర్ణాత్మికామ్
గాయత్రీం వరదాభయాంకుశకశాశ్శుభ్రం కపాలం గదాం
శంఖం చక్రమధారవింద యుగళం హస్తైర్వహంతీం భజే"

దసరా ఉత్సవాలలో మూడవ రోజున బుధవారం దుర్గమ్మ శ్రీ గాయత్రీదేవిగా భక్తులకు దర్శనమిస్తుంది. సకల వేద స్వరూపం గాయత్రీదేవి. అన్ని మంత్రాలకు మూలశక్తి ఆ మాత. ముక్త, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలు కలిగిన అయిదు ముఖాలతో శంఖం, చక్రం, గద, అంకుశం ధరించి దర్శనమిస్తుంది. ఆదిశంకరులు గాయత్రీదేవిని అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. ప్రాతఃకాలంలో గాయత్రీ దేవిగా, మధ్యాహ్నకాలం సావిత్రిగా, సాయంసంధ్యలో సరస్వతిగా ఈమె ఉపాసకులతో ఆరాధనలు అందుకుంటుంది. ముఖంలో అగ్ని, శిరస్సులో బ్రహ్మ, హృదయంలో విష్ణువు, శిఖపై రుద్రుడు కొలువు ఉంటారని పురాణాలు చెబుతున్నాయి. గాయత్రి మాతను ధ్యానిస్తే అనంత మంత్రశక్తి కలుగుతుంది. సకల దురిత ఉపద్రవాలు శాంతిస్తాయి. బ్రహ్మ జ్ఞానం కలుగుతుంది. గాయత్రీ ఉపాసన వల్ల బుద్ధి తేజోవంతం అవుతుంది. గాయత్రీ మంత్రజపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుంది.

**అలంకారం :** అమ్మవారిని మెరూన్ (వక్కపొడి) వర్ణంతో ఉన్న పట్టుచీరతో అలంకరిస్తారు.

**పుష్పాలు :** తామరపూలు, కలువ పూలు

**మంత్రం:** "ఓం భూర్భువస్సువః తత స్సవితుర్వరేణ్యం భర్గో దేవస్యధీమహి ధియో యోనః ప్రచోదయాత్" అనే మంత్రాన్ని 108 సార్లు జపిస్తూ అమ్మను ధ్యానించాలి.

**నైవేద్యం:** అల్లపు గారె నివేదన చేసి, గాయత్రీ స్తోత్రాలు పారాయణ చేయాలి. అలాగే గాయత్రీ స్వరూపంగా వేదం చదువుకున్న బ్రాహ్మణులకు అర్చన చేయాలి.

- భట్టిప్రోలు నటరాజకుమార్

# ఫ్రెండ్‌తో బ్రేకప్పా?

**కష్టా ల్లోనూ, సుఖాల్లోనూ తోడుండేది స్నేహమే అంటుంటారు. అలాంటి అను బంధం విడిపోవడా నికి ప్రత్యక్షంగా, పరోక్షంగా కొన్ని కారణాలున్నా యంటున్నారు నిపుణులు.**

◆ అసూయ.. ఎలాంటి బంధంలోనైనా చిచ్చు పెడుతుంది. ఒకసారి ఎదుటివారిపై ఆ ఫీలింగ్ మొదలైందంటే.. ఎలాంటి బంధంలోనైనా చిచ్చు పెడుతుంది. ఒకసారి ఎదుటివారిపై ఆఫీలింగ్ మొదలైందంటే.. వాళ్ల చేసే ప్రతి పనిలోనూ నెగెటివ్ అంశాలే కనిపిస్తాయి. తప్పు తెలుసుకొని మనసు మార్చుకుంటే సరే సరి. లేదంటే తెగే దాకా బంధాన్ని వదిలిపెట్టదిది.

◆ ఎలాంటి అనుబంధంలోనైనా మనస్పర్థలు, గొడవలు సహజం. ఎంత ప్రాణ స్నేహితుల మధ్యైనా అప్పుడప్పుడూ గొడవలు జరుగుతుంటాయి. అయితే కొంతమంది వీటిని తేలిగ్గా తీసుకొని తమ ఫ్రెండ్స్‌తో తిరిగి కలిసిపోతే.. మరికొందరు వీటిని పట్టుకొని వేలాడుతుంటారు. ఇలాంటి ఉడుం పట్టు ఇద్దరి మధ్య అనుబంధాన్ని దూరం చేస్తుందే తప్ప దగ్గర చేయదు.



◆ స్నేహమంటే ఇద్దరు వ్యక్తులకే పరిమితం కావాలని లేదు. ఇలా ఎక్కువ మంది స్నేహితులున్నప్పుడు ఒకరితోనే సమయం గడపడం కుదరచ్చు. కుదరక పోవచ్చు. ఇలాంటప్పుడు ఎదుటివారిని అపార్థం చేసుకొని విడిపోయే వారూ లేకపోలేదు.

◆. స్నేహమంటే జీవితంలో ఒక భాగం మాత్రమే! ప్రేమ, పెళ్లి పేరుతో స్నేహితురాలు మీకు దూరమైనంత మాత్రాన ఆమెను అపార్థం చేసుకోవడం, నాతో అంతకు ముందు లాగా సమయం గడపట్లేదని, మాట్లాడట్లేదని అనుకోవడం సరికాదు. ఇది కూడా అర్థం చేసుకోకుండా కొంతమంది తమ ఫ్రెండ్స్‌ని శాశ్వతంగా దూరం చేసుకుంటుంటారు.

◆ చాడీలు ఏ అనుబంధాన్నైనా విడదీస్తాయి. ఇద్దరి మధ్య వచ్చే మూడో వ్యక్తితోనే ఇవి అనుబంధంలో చిచ్చుపెడతాయి. ఒక్కోసారి ఈ మూడో వ్యక్తి కుటుంబ సభ్యులు/తల్లిదండ్రులు కూడా కావచ్చు. ఈ క్రమంలో మీ గురించి వారికి వారి గురించి మీకు చెడగా చెప్పడం, అవి నిజమే అనుకొని నమ్మి చేజేతులా తమ స్నేహాన్ని దూరం చేసుకునే వారూ కొందరుంటారు.

◆ నమ్మకం లేని చోట ప్రేమే కాదు.. స్నేహమూ ఉండదు. కారణమేదైనా ఒకరిపై మరొకరు నమ్మకం కోల్పోయిన మరు క్షణం నుంచేఇద్దరి మధ్యదూరం పెరగడం మొదలవుతుందం టున్నారు నిపుణులు. ఇది శాశ్వతంగా స్నేహాన్ని దూరం చేయ చ్చంటు న్నారు. ◻

# తెలుసుకుందాం..

ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యుత్పత్తి దశలో ఉన్న ప్రతి ముగ్గురు మహిళల్లో ఇద్దరు ఐరన్, బి12.. వంటి సూక్ష్మ ఖనిజాల లోపంతో బాధపడుతున్నారు. దీన్నే 'హిడెన్ హంగర్'గా పిలుస్తున్నారు. ఇది వాళ్ల రోగ నిరోధక వ్యవస్థను దెబ్బతీయడమే కాదు, పుట్ట బోయే పిల్లల శారీరక, మానసిక పెరుగుదలనీ దెబ్బతీస్తుంది. ◻



# నేడు ముద్దపప్ప బతుకమ్మ

బతుకమ్మ సంబురాల్లో మూడవ రోజు తంగేడు, గునుగు, బంతి, చెమంతి తదితర పూలను మూడు ఎత్తుల్లో పేర్చి గౌరమ్మను వాటిపై పెడతారు.



**ఈ రోజు నైవేద్యం :** శనగపప్పు, బెల్లం, పాలు


# దూద్‌పేడా సులువుగా !

సాయిబాబాకి నివేదించే నైవేద్యాల్లో 'దూద్ పేడా' ఒకటి. పిల్లలకి కూడా ఇదంటే మహా ఇష్టం.కానీ బయట అమ్మే పేడా పంచ దారతో చేస్తారు. అది ఆరోగ్యానికి మంచిది కాదు కాబట్టి కొందరు బెల్లంతో చేస్తారు. అది కూడా చాలా తేలికైన పద్ధతిలో. ఎలా చేయాలంటే కప్పు బెల్లంలో కప్పు వేడి పాలు పోసి కాసేపు పక్కనుంచాలి. బెల్లం కరిగిపోయాక.. వడకట్టి.. అందులో రెండు కప్పుల మిల్క్ పౌడర్ జతచేసి బాగా కలపాలి. దీన్ని సన్న సెగ మీద ఉడికిస్తూ ఇక స్పూన్ రోజ్ వాటర్, నాలుగు స్పూన్ల నెయ్యి జోడించి కలియ తిప్పుతుండాలి. దగ్గరగా అయ్యాక దించేసి చిన్న చిన్న పేడాలు చేసుకోవాలి. అంతే స్వీట్ షాపుల్లో దొరికే వాటికి ఎంతమాత్రం తీసిపోని మిఠాయితయారైపోతుంది. ఇంత సులువా అని ఆశ్చర్యపోతున్నారు కదూ.. మీరూ ప్రయత్నించి చూడండి మరి. ◻



# ఏ పేరు పెడుతున్నారు?

**పేరులో ఏముంది అనుకోవడం లేదు ఈ తరం తల్లిదండ్రులు. తమ పిల్లలకు ప్రత్యేకమైన పేర్లు ఉండాలనుకుంటు న్నారు. ఆ కారణంగానే కొన్నిసార్లు వాటి విషయంలో త్వరగా ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు కూడా. అలా కాకుండా ఉండాలంటే ఈ అంశాలపైన దృష్టి పెట్టండి.**



◷ మంచి అర్థం ఉండొచ్చు. కానీ పేరులో పాతదనం ఉండకూడదు. అలా ఉంటే 'ఆడ్ వన్ ఔట్' అయిపోతారు. అలాగే పేరు చెప్పినప్పుడల్లా అర్థం వివరించాల్సి వస్తుందనుకుంటే కూడా అలాంటి వాటికి దూరంగా ఉండడమే మంచిది.

◷ రాజ్,రామ్, కృష్ణ.. ఈ పేర్లు కాలాతీతమైనవి. కాకపోతే వాటికి ముందూ, వెనకా జోడించే పదాలతో ఆధునికత కనిపించాలి.

◷ కుటుంబం, వంశంలో కొన్ని పేర్లు వస్తుంటాయి. వాటిని గమనిస్తే పూర్వికులు ఎలాంటి సంప్రదాయాన్ని పాటించారో అర్థమవుతుంది. మీకూ నచ్చితే దాన్ని అనుసరించండి.

◷. కొన్ని పేర్లు వినేందుకు బావుంటాయి. కానీ వాటి అర్థంలో ఎంత తేడానో !

◷. మీరు ఆరాధించే వ్యక్తి, కుటుంబ సభ్యుల్లో ఇష్టమైన వ్యక్తి పేరు కూడా ఉండాలను కుంటే దాన్ని మిడిల్ నేమ్ (మధ్యలో) వచ్చేలా చూసుకోండి.

◷ పేరు లోని అక్షరాలు, పదాలు ఎక్కడ విడగొట్టాలి, స్పెల్లింగ్ వంటి విషయాల్నీ ముందే నిర్ధారించుకోండి.

◷ ఉచ్చారణ చాలా ముఖ్యం. ఒక పేరు అను కున్నాక పూర్తి పేరుని బయటకు పిలిచి చూడండి. అవసరమైతే హాజరు కోసం పిలిచినట్లు గట్టిగా పిలవండి. విన సొంపుగా, పలకడానికి సులభంగా ఉన్నదీ లేనిదీ మీకే అర్థం అవుతుంది. సంఘ విద్రోహులుగా, దొంగలుగా ప్రస్తుతం సమాజంలో నెగెటివిటీని మూటగట్టుకుననవారి పేర్ల జోలికి పోకుంటేనే మంచిది.

◷ చివరకు ఏవైనా రెండు పేర్ల మధ్య సందిగ్ధత తొలగకపోతే, ఒకటి రికార్డుల్లో పేరుగా ఇంకోదాన్ని ముద్దుపేరుగా ఎంచుకోండి.

◷ అమ్మాయిల విషయంలో ఎక్కువగా ఇతిహాసాలూ, పురాణాల్లోని పేర్లకు ప్రాధాననయం ఇస్తున్నారు. లక్ష్మీ, దుర్గ పేర్లకు ఉన్న ఇతర పదాల్ని చూసునతన్నారు. నావ్య, శాన్వి అంటే లక్ష్మీదేవి, ఆద్య, ఇషా అంటే దుర్గాదేవి. పేర్లతోపాటు వాటిలో శబ్దానికీ ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇప్పుడు ఎక్కువగా చివర 'య' శబ్దం వచ్చేట్టు చూస్తున్నారు. అనన్య, ◻

# అందంలో పువ్వులు

**బతుకమ్మలో ఎన్ని రకాల పూలను పేర్చినా.. అన్నింటికంటే బాగా హైలైట్ అయ్యి దాని అందాన్ని మరింత పెంచేవి బంతి పూలు మాత్రమే! ఈ క్రమంలో- అందమైన ముద్దబంతిలాంటి మోము కావాలంటే ముద్దబంతి రేకులను చర్మ సంరక్షణలో ఉపయోగిస్తే సరి.**

దీనికోసం కొన్ని బంతి పూల రేకులను తీసుకొని, ముందులో ఐదారు తేనె చుక్కలు, టీస్పూన్ క్రీమ్, అర టీస్పూన్ శెనగ పిండి వేసి మెత్తగా పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్నిముఖానికి అప్లై చేసుకోవాలి. కళ్లకింది భాగాన్ని మాత్రం విడిచిపెట్టాలి. అలా 15 నుంచి 20 నిమిషాల పాటు ఉంచి, తడి బట్టతో తుడిచేయాలి. దీనివల్ల సహజసిద్ధమైన కాంతి చర్మానికి అందుతుంది. ఇంతే కాదు.పాల పొడి, బంతి పూరేకులు, పెరుగు, తురిమిన క్యారట్‌ను కలిపి మెత్తగా చేసిన ప్యాక్‌ని కూడా చర్మానికి అప్లై చేసుకోవచ్చు. దీన్ని తరచూ వేసుకొని పావు గంట తర్వాత చల్లని నీటితో కడిగేస్తూ ఉండడం వల్ల చర్మంపై ఉన్న మృత చర్మం పోయి చర్మఛాయ పెరుగుతుంది.



చక్కటి సౌందర్యానికి చామంతి. చామంతి కూడా అందాన్ని ఇనుమడింపజేయడంలో చక్కగా ఉపయోగపడుతుంది. ఇవి చర్మాన్ని మెత్తగా, పట్టులా మెరిసేలా చేస్తాయి. చర్మపు రంధ్రాల నుంచి మలినాలను తొలగించి, చర్మాన్ని ప్రకాశవంతంగా మార్చుతాయి. దీనికోసం కొన్ని చామంతి రేకులనుతీసుకొని నీళ్లలో వేసి మెత్తగా తయారుచేసుకోవాలి. దీనికి టీస్పూన్ తేనె, కొన్ని పాలు కలిపి ఆ మిశ్రమాన్ని చర్మానికి పట్టించాలి. పదిహేను నిమిషాల తర్వాత కడిగేస్తే చర్మంలోని మృత కణాలన్నీ తొలగిపోతాయి. దీంతో పాటు చామంతి రేకులు, తేనె, శెనగపిండి కలిపి చర్మానికి పట్టించి, పదిహేను నిమిషాల తర్వాత తడి బట్టతో తుడిచేస్తే సరి.మెరిసే చర్మం సొంతమవుతుంది.


**గులాబీ మెరుపులతో...** గులాబీ మన చర్మానికి ఎంత బాగా ఉపయోగపడుతుందో అందరికీ తెలిసిందే. అందుకే చర్మం సంరక్షణలో భాగంగా మనం



రోజ్‌వాటర్‌ని కూడా ఉపయోగిస్తూ ఉంటాం. ప్రకాశవంతమైన చర్మం కోసం గులాబీ రేకల పొడిలో కొన్ని పాలు, కొన్ని గోధుమ ఫ్లేక్స్ వేసి దానిన బాగా రుబ్బి చర్మానికి పట్టించాలి. పూర్తిగా ఆరిన తర్వాత తుడుచుకొని గోరువెచ్చని నీటితో కడివగేసుకుంటే సరినపోతుంది. అంతేకాదు.రెండు టేబుల్ స్పూన్ల చందనం, రెండు టేబుల్‌స్పూన్ల గులాబీ రెక్కల పొడి తీసుకొని నీళ్ల కలుపుతూ మెత్తని పేస్ట్‌లా చేసుకోవాలి. ఈపేస్ట్‌ని ముఖానికి అప్లై చేసి, అరగంట పాటు అలాగే ఉంచుకొని.. ఆ తర్వాత కడిగేసుకుంటే సరి. గులాబీ లాంటి మెరుపు సొంతమవుతుంది. ◻


# గ్యాస్‌స్టౌతోనూ సమస్యే..

ఉదయం లేచిన దగ్గర నుంచీ సాయంత్రం వరకూ మన ఇంట్లో గ్యాస్‌స్టౌవ్ వెలుగుతూ ఉండాల్సిందే. అయితే గ్యాస్ స్టవ్ వెలిగించి, వంటచేసేటప్పుడు దాన్నుంచి వెలువడే నానో పార్టికల్స్ మనకు శ్వాసకోశ సంబంధిత వ్యాధులను కలిగించే ప్రమాదం ఉందని పర్‌డ్యూ యూనివర్సిటీ చేసిన తాజా అధ్యయనంలో తేలింది. అధిక సంఖ్యలో గాల్లోకి విడుదలయ్యే ఈ నానో పార్టికల్స్ మనలో, ముఖనయంగా పిల్లల్లో ఆస్తమా లాంటి అనేక రకాల జబ్బులకు కారణమవుతు న్నాయట. ఈ ప్రయోగం కోసం ఓ చిన్న ఇంటిని ఏర్పాటు చేసుకుని, అందులో రోజు వారీ పనలు చేశారట. ఇంట్లో సెన్సార్లను అమర్చి, గాలి నాణ్యతను నిశితంగా పరిశీలిం చారట. కారు పొగగొట్టం నుంచి విడుదలయ్యే కాలుష్యం కంటే 10-100 రెట్లు ఎక్కువగా ఏరోసాల్ నానో క్లస్టర్స్ ఈ మంట వల్ల విడుదలవు తాయట. కంటికి కనిపించని ఇవి, శ్వాసకోశ వ్యవస్థలోకి తేలిగా చేరి, వాటి పనితీరుని దెబ్బతీస్తాయట. కేవలం 20 నిమిషాలు నీళ్ళు చాలు.. ట్రిలియన్ల కొద్దీ పరమాణువులు బహిర్గతమవుతాయట. అందుకే వంట చేసేటప్పుడు ఎగ్జాస్ట్ ఫ్యాన్‌ను తప్పనిసరిగా ఆన్ చేసుకోవాలని పరిశోధకులు సూచిస్తున్నారు. అది లేని సమయంలో వంట గదిలోకి గాలీ, వెలుతురూ వచ్చేలా చూసుకోవాలి. లేదా విండో ఫ్యాన్, ఎయిర్ ఫిల్టర్ లాంటివి ఉపయోగిస్తే మేలు. ◻



# తడి స్పాంజితో ఫ్రెష్‌గా..

**మేకప్ సరిగా** వేసుకోకపోతే ముఖంపై గీతలు కనిపిస్తాయి. మేకప్ త్వరగానూ పోతుంది. అలాకాకుండా ఉండాలంటే ఈ చిట్కాలు పాటించ మంటున్నారు నిపుణులు.



ముందు నిర్జీవంగా మారిన చర్మానికి తగిన తేమ అందించి మేకప్‌కి అనువుగా మార్చుకోవాలి. ఇందుకోసం పావుకప్పు పెసరపిండిలో కాసిని పాలు పోసి ఈ మిశ్రమంతో ముఖాన్ని స్క్రబ్ చేసుకోవాలి. పావుగంటయ్యాక చల్లటి నీళ్లతో ముఖం కడిగి మాయిశ్చరైజర్ రాస్తే సరి. మృత కణాలు తొలగి చర్మం తాజాగా, ఆరోగ్యంగా కనిసిస్తుంది. మేకప్ వేస్తే నిండుగా ఉంటుంది. ముఖంపై ప్యాచులూ, గీతలూ, మచ్చలూ కనిపించకూడదంటే పౌడర్ ఆధారిత కీన్సలర్లు, మ్యాటిఫైయింగ్ సౌందర్య ఉత్పత్తులకు దూరంగా ఉండండి. బదులుగా ద్రవరూపంలో ఉన్నవాటిని మాత్రమే వాడండి. కన్సీలర్, ప్రైమర్‌లని వాడేందుకు తడి స్పాంజిని వినియోగించడం వల్ల సరిగ్గా పరచుకుంటాయి. నీటి ఆధారిత మస్కారా, కాజల్ వంటివి వాడటం వల్ల అవి ఎక్కువ సేపు పాడవకుండా ఉంటాయి. ఐషాడో కోసం వీడియం కలర్స్‌నే వాడండి. అవి మీకు కొత్త లుక్‌ని తెచ్చిపెడతాయి. ఈ కాలంలో పెదాలు పొడిబారి పగులుతుంటాయి. ఆ ఇబ్బంది లేకుండా తరచూ లిప్‌బామ్ రాసుకోవాలి. పంచదార, తేనె కలిపిరుద్దితే మృతచర్మం పోతుంది. ఆపై వేసే లిప్‌స్టిక్. మీ అందాన్ని రెట్టింపు చేస్తుంది. ◻

## శాఫ్ అండర్ 17 ఛాంపియన్‌షిప్‌లో
# భారత్ చేతిలో పాక్ చావు దెబ్బ
### 3-2 తేడాతో మరోసారి ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 గ్రూప్ దశలోను, సూపర్ 4లోనూ రెండు సార్లు భారత్ చేతిలో మట్టి



కరచిన పాకిస్తాన్ మరోసారి పరాభవం చెందింది. ఇప్పుడు పాక్‌ను భారత్ ఫుట్‌బాల్ జట్టు కోలుకోలేని దెబ్బ కొట్టింది. శాఫ్ అండర్17 ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్–2025లో పాకిస్తాన్‌పై భారత్ ఫుట్‌బాల్ జట్టు ఉత్కంఠభరితమైన పోరులో విజయాన్ని నమోదు చేసింది. ఈ మ్యాచ్‌లో 3–2 తేడాతో భారత్ చేతిలో పాక్ ఓటమిపాలైంది. కొలంబోలో సోమవారం జరిగిన హైఆక్టేన్ మ్యాచ్‌లో యువ బ్లూ కోల్ట్స్ (భారత్ ప్లేయర్లు) తమ చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ జట్టును ఓడించడానికి దృఢత్వం మరియు నైపుణ్యాన్ని ప్రదర్శించింది.

గ్రూప్ బి పోరులో వేగాన్ని నిర్దేశించడానికి ప్రయత్నిస్తూ, రెండు జట్లు మిడ్‌ఫీల్డ్‌లో నియంత్రణ కోసం పోటీ పడ్డాయి. తొలుత పాకిస్తాన్ ఒక కార్నర్ గెలిచినా భారత గోల్ కీపర్ దానిని క్లియర్ చేశాడు. డల్లాల్మున్ గాంగ్టే భారత్‌కు ఒక గోల్ చేశాడు. బ్లూ కోల్ట్స్ పతిష్టంభనను ఛేదించి, భారత్‌ను 1–0 పాకిస్తాన్‌తో ముగించింది. అయితే, పాకిస్తాన్ బలంగా పోరాడి, ముహమ్మద్ అబ్దుల్లా ద్వారా గోల్‌ను సమం చేసింది. అతను 43వ నిమిషంలో పెనాల్టీని మలిచి విరామానికి ముందు 1–1తో స్కోరును సమం చేశాడు. రెండవ అర్ధభాగంలో ఇరు జట్లు తీవ్రంగా ఒత్తిడి చేయడంతో ఎండ్‌టుఎండ్ ఫుట్‌బాల్ కనిపించింది. 63వ నిమిషంలో గున్లీబా వాంగ్కెరక్‌పామ్ కచ్చితమైన గోల్ చేయడంతో భారత్ తిరిగి ఆధిక్యాన్ని పొందింది.

కానీ కేవలం 7నిమిషాల తర్వాత, హంజాయాసిర్ 70వ నిమిషంలో పాకిస్థాన్‌ను మళ్లీ సమం చేశాడు. ఆట 2–2తో సమంగా ఉండగా, 73వ నిమిషంలో రహాన్‌అహ్మద్ నిర్ణయాత్మక దెబ్బ కొట్టి, ఆధి క్యాన్ని పునరుద్ధరించి, నాటకీయ రీతిలో భారత్‌కు విజయాన్ని నిర్ధారించాడు. ఈ విజయంతో, యువ కోల్ట్స్ ఇప్పుడు ఈ ఛాంపియన్‌షిప్‌లో వరుసగా 3మ్యాచ్‌లను గెలిచి, తమఆధిపత్యాన్ని కొనసాగిస్తున్నారు.



## ఆసియా మహిళల రగ్బీలో కజికిస్థాన్ చేతిలో భారత్ ఓటమి

**న్యూఢిల్లీ:** ఆసియా మహిళల రగ్బీ ఎమిరేట్స్ సెవెన్స్ సిరీస్–2025లో భారత సీనియర్ మహిళల రగ్బీ సెవెన్స్ జట్టు కజికిస్తాన్ చేతిలో ఓటమిచెందింది. చైనాలోని హాంగ్‌జౌలో 10వ సీడ్‌గా టోర్నమెంట్‌లోకి అడుగుపెట్టిన భారత జట్టు, ఫిలిప్పీన్స్ (24–5), యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (19–12) పై గణనీయమైన విజయాలు సాధించింది. అయితే ఐదవ స్థానం కోసం జరిగిన ప్లేఆఫ్‌లో కజకిస్తాన్‌తో జరిగిన పోరులో 10–17 తేడాతో పరాజయం చెంది భారత్ జట్టు ప్రచారం ముగిసింది. అయినా కెప్టెన్ శిఖా యాదవ్ నాయకత్వంలోని జట్టులో సంధ్యారాణి అత్యుత్తమ ప్రదర్శన చేసింది. నాలుగు ప్రయత్నాలు మరియు రెండు ఛేంజింగ్‌లతో భారతదేశపు టాప్ స్కోరర్‌గా నిలిచింది. ఈ టోర్నమెంట్ లెగ్ 1లో ఇండియా 5 మ్యాచ్‌లను ఆడగా, రెండింటిలో విజయం సాధించింది. 0–29 తేడాతో హాంకాంగ్ చైనాతోను, 0–27 తేడాతో థాయ్‌లాండ్‌తోను 10–17 తేడాతో కజకిస్తాన్‌తోను జరిగిన మ్యాచ్‌ల్లో భారత్ ఓడిపోగా, ఫిలిప్పిన్స్‌పై 24–5 తేడాతో, యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 19–12తో విజయం సాధించింది. భారత్ తదుపరి అక్టోబర్ 18–19 తేదీలలో కొలంబోలో జరిగే ఎఆర్ఇఎస్ఎస్ 2025 యొక్క రెండవ మరియు చివరి లెగ్‌లో పోటీపడుతుంది, ఇక్కడ రెండు లెగ్‌ల నుండి వచ్చే సంచిత పాయింట్లు మొత్తం స్టాండింగ్‌లను నిర్ణయిస్తాయి.

## సూపర్ 4లో పాక్‌పై గెలిచినా
# భారత్‌కు జీరో పాయింట్స్

**న్యూఢిల్లీ:** ఆసియా కప్ 2025 సూపర్ 4లో పాకిస్తాన్‌పై భారత్ విక్టరీ సాధించింది. అయితే పాయింట్స్ టేబుల్ మాత్రం భారత్‌కు జీరో పాయింట్స్ తప్పలేదు. మరోసారి భారత్, పాకిస్తాన్ జట్లు సూపర్4లో తలపడనున్నాయి. గత గ్రూప్ మ్యాచ్‌లో పాకిస్తాన్‌ను భారత్ 7 వికెట్ల తేడాతో ఓడించింది. కానీ, సూపర్4 ప్రారంభమయ్యేటప్పుడు భారత్ పాయింట్స్ టేబుల్‌లో జీరో పాయింట్స్‌తో ఉంది. గ్రూప్ మ్యాచ్‌లో గెలిచిన పాయింట్లు ఎందుకు పరిగణనలోకి తీసుకోరు? దీని వెనుక ఉన్న కారణం ఏంటనేది క్రికెట్ వర్గాల్లో ఇప్పుడు హాట్ చర్చ అయింది. ఆసియా కప్ 2025లో గ్రూప్ దశలో



పాకిస్తాన్‌పై ఘన విజయం సాధించినప్పటికీ, సూపర్4 దశ ప్రారంభమయ్యేటప్పుడు భారత్‌కు పాయింట్స్ టేబుల్‌లో జీరో పాయింట్స్ ఉన్నాయి. ఈ టోర్నమెంట్ ఫార్మాట్ ప్రకారం గ్రూప్ దశలో గెలిచిన పాయింట్లను సూపర్4కు పరిగణనలోకి తీసుకోరు. సూపర్4లో ఉన్న అన్ని జట్లు (భారత్, పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంక) జీరో పాయింట్స్‌తోనే తమ ప్రయాణాన్ని మొదలుపెడతాయి. గ్రూప్ దశలో జట్ల మధ్య జరిగిన మ్యాచ్ ఫలితాలు సూపర్4 పాయింట్స్ టేబుల్‌పై ఎలాంటి ప్రభావం చూపవు. 2003, 2007 ప్రపంచ కప్‌లలో ఉన్న రౌండ్ రాబిన్ ఫార్మాట్ (సూపర్ 8) లా కాకుండా, ఆసియా కప్‌లో పాయింట్లు ముందుకు తీసుకెళ్లరు. ప్రపంచ కప్ టోర్నమెంట్‌లలో ఒకే గ్రూప్‌లోని జట్లు సూపర్8 దశలో మళ్ళీ ఆడవు, కానీ ఆసియా కప్‌లో గ్రూప్ దశలో ఒకరినొకరు ఎదుర్కొన్న జట్లు మళ్లీ సూపర్4లో పోటీపడతాయి. 2018 నుంచి ఈ ఫార్మాట్‌ను ఆసియా కప్‌లో అనుసరిస్తున్నారు. ఇక ఈ ఫార్మాట్ శ్రీలంకకు కొంత నష్టాన్ని కలిగించింది. గ్రూప్ దశలో బంగ్లాదేశ్‌ను ఓడించిన శ్రీలంక, సూపర్4లో అదే బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో ఓడిపోయింది. దీంతో శ్రీలంకకు ఇప్పటికీ జీరో పాయింట్స్ ఉన్నాయి, ఫైనల్‌కు అర్హత సాధించాలంటే రాబోయే రెండు మ్యాచ్‌లలో తప్పనిసరిగా గెలవాల్సి ఉంటుంది. ఈ ఫార్మాట్ వల్ల ప్రతీ మ్యాచ్ గెలవడం చాలా ముఖ్యం. ఈ నిబంధనల ప్రకారం భారత్, పాకిస్తాన్ రెండూ కూడా జీరో పాయింట్స్‌తోనే తమ సూపర్4 మ్యాచ్‌లను ప్రారంభించాయి. ఆసియా కప్ ఫైనల్‌కు చేరాలంటే, సూపర్4లో మంచి ప్రదర్శన చేసి పాయింట్స్ టేబుల్‌లో టాప్ 2లో నిలవాలి.

## కొరియా ఓపెన్ ఛాంపియన్‌గా స్వియాటెక్




**న్యూఢిల్లీ:** కొరియా ఓపెన్ ఫైనల్‌లో పోలాండ్‌కు చెందిన టాప్ సీడ్ ఇగా ఇగా స్వియాటెక్ టైటిల్‌ను సాధించి ఛాంపియన్‌గా నిలిచింది. దాదాపు ప్రతి గణాంక విభాగంలోనూ ఆమె వెనుకబడి ఉన్నా, తదుపరి పుంజుకుని 2 గంటల 41 నిమిషాల్లో 2వ సీడ్ ఎకటెరినా అలెగ్జాండ్రోవాను 1-6, 7-6 (3), 7-5 తేడాతో ఓడించి డబ్ల్యూటిఎ టూర్‌లో మరో టైటిల్‌ను గెలుచుకుంది. ఈ విజయం ఆమె సీజన్‌లో మూడవ టైటిల్ కాగా, ఆమె కెరీర్‌లో 25వ టైటిల్‌గా నిలిచింది. ఆమె ఇప్పుడు డబ్ల్యూటిఎ ఫైనల్స్‌లో 255తో ఆల్‌టైమ్ స్థానంలో ఉంది. ఆ మ్యాచ్‌లో తొలి సెట్ ఓడిపోయినప్పటికీ స్వల్ప తేడాతో ముగిసింది. మొదటి సెట్‌ను కైవసం చేసుకోవడానికి కేవలం 30 నిమిషాలు మాత్రమే పట్టింది. ప్రారంభ గేమ్‌లో స్వియాటెక్‌ను బ్రేక్ చేసి వెనక్కి తిరిగి చూడలేదు. 24 ఏళ్ల స్వియాటెక్ రెండవ సెట్‌ను ప్రారంభించడానికి స్క్రిప్ట్‌ను తిప్పికొట్టి అలెగ్జాండ్రోవాను వెంటనే బ్రేక్ చేసింది. కానీ తదుపరి గేమ్‌లో అలెగ్జాండ్రోవా బ్రేక్ చేయడంతో జోరు మళ్లీ మారిపోయింది. టైబ్రేక్ కోసం సమయం వచ్చే వరకు ఇద్దరూ హోల్డ్స్‌ను మార్చుకున్నారు. మాజీ ప్రపంచ నంబర్ 1 మరియు ఏడుసార్లు గ్రాండ్ స్లామ్ సింగిల్స్ విజేత అయిన ఈ టెన్నిస్ ప్లేయర్ 3–0 ఆధిక్యంలోకి దూసుకెళ్లి, దానిని 5–2కి పెంచి, టైబ్రేక్‌ను 7–3తో ముగించి ఆధిక్యం సంపాదించింది. మూడవ ఆట ప్రారంభంలో, స్వియాటెక్ అలెగ్జాండ్రోవాకు ఒక ఆటలో మూడు డబుల్ ఫాల్ట్‌లతో బ్రేక్ ఇవ్వడంతో 2–1తో వెనుకబడింది. కానీ ఆమె కోలుకుని, సెట్‌ను 3ఆల్‌తో సమం చేసి, తదుపరి ఆటలో మ్యాచ్‌లో కేవలం రెండవసారి ఆధిక్యాన్ని సాధించింది. అక్కడి నుంచి స్కోరుబోర్డు ఒత్తిడి స్వియాటెక్‌కు అనుకూలంగా పనిచేసి టైటిల్ విజేతగా నిలిచింది.

## టీమ్ వరల్డ్‌కు టైటిల్




**న్యూఢిల్లీ:** లావర్ కప్ 2025, చివరి రోజున టేలర్ ఫ్రిట్జ్ అదరగొట్టడంతో గ్రూప్ టీమ్ వరల్డ్ విజయాన్ని సాధించింది. దీంతో టీమ్ వరల్డ్ మూడవ టైటిల్‌ను దక్కించుకుంది. లావర్ కప్‌లో టేలర్ ఫ్రిట్జ్ 6–3, 7–6(4) తేడాతో అలెగ్జాండర్ జ్వెరెవ్‌ను ఓడించి నిర్ణయాత్మక దెబ్బ కొట్టాడు. టీమ్ వరల్డ్ శాన్ ఫ్రాన్సిస్కోలో పురుషుల టీమ్ కాంపిటీషన్ టైటిల్‌ను తిరిగి పొందేందుకు టీమ్ యూరప్‌పై 15–9 తేడాతో విజయం సాధించింది. ఈ విజయం 2022 మరియు 2023లో వరుసగా రెండు విజయాలు సాధించిన తర్వాత, ఎనిమిది ఎడిషన్ల పోటీలో టీమ్ వరల్డ్‌కు ఇది మూడవ విజయంగా నిలిచింది. అంతకు ముందు జరిగిన మ్యాచ్‌లో క్లీన్ స్వీప్ తర్వాత టీమ్ వరల్డ్ 9–3 ఆధిక్యంలో నిలిచింది. కానీ చివరి రోజు మూడు పాయింట్లు లభించడంతో, విజయం సాధించడానికి అవసరమైన 13 పాయింట్లను చేరుకోవడానికి మార్గం సుగమమైంది. ఇక కార్లోస్ అల్కరాజ్ నార్వేకు చెందిన కాస్పర్ రూడ్‌తో జతకట్టి, అమెరికన్ జంట అలెక్స్ మిచెల్సెన్ మరియు రీల్లీ ఒపెల్కాపై 7–6(4), 6–1 తేడాతో విజయం సాధించి అంతరాన్ని తగ్గించాడు.

## వజ్రాల పరిశ్రమపై సుంకాల ఎఫెక్ట్!
### 20% వరకూ క్షీణత ఉందన్న ట్రేడర్లు



**న్యూఢిల్లీ,సెప్టెంబరు 22:** అమెరికా అధ్యక్షుడు ట్రంప్ జారీచేసిన సుంకాల ప్రభావం శుద్ధిచేసిన, ముడి వజ్రాల ఎగుమతులపై చూపిస్తోంది. దీనివల్ల వజ్రాల ధరలు కూడా పెరుగుతున్నట్లు కేర్‌ఎడ్జ్ రేటింగ్స్ తెలిపింది. అత్యధిక సుంకాలు మొత్తం ఈ భారంకస్టమర్లపైకే కంపెనీలు నెట్టివేస్తున్నట్లు తెలుస్తోంది. దీనితో అమెరికాలో వజ్రాల ధరలు కూడా భారీగాపెరుగుతుండటంతో కస్టమర్లు విముఖత చూపిస్తున్నారు. దీనివల్ల కట్‌అండ్‌పాలిష్డ్ డైమండ్స్ (సిపిడి) ఎగుమతులపై తీవ్ర ప్రభావంచూపిస్తోంది. 2026 సంవత్సరంలో సుమారు 11 బిలియన్‌డాలర్ల ఎగుమతులు జరుగుతాయని అంచనావేస్తే 17 ఉంచి 20శాతం వరకూ క్షీణించవచ్చన్న అంచనాలున్నాయి. అమెరికా అధ్యక్షుడు భారత్‌నుంచి వచ్చే దిగుమతులపై 50శాతం సుంకాలు విధించిన సంగతి తెలిసిందే. రష్యాచమురు కొనుగోలుచేస్తున్నందుకు ఈ సుంకాల్లోనే 25శాతం అదనంగా విధించారు. ఈ సుంకాల వల్ల భారత్‌లోని డైమండ్ బిజినెస్‌కు తీవ్ర విఘాతం కలుగుతున్నట్లు తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా అమెరికా వాసులే ఎక్కువగా వజ్రాలను కొనుగోలుచేస్తుంటారు. ప్రపంచంలోని మొత్తం వజ్రాలవ్యాపారంలో 90 శాతం శుద్ధిచేస్తున్న వజ్రాలు భారత్‌లోనే ఉన్నాయి. ఎగుమతులు కూడా సుమారు 47శాతం వరకూ ఉంటాయి. వజ్రాభరణాల్లో అత్యధిక వాటా వజ్రాలదే. ఎగుమతులద్వారానే ఈపరిశ్రమకు 80% రాబడులు ఉంటాయి. అమెరికా ఒక్కటే 40శాతం పాలిష్ డైమండ్లను దిగుమతిచేసుకుంటున్న దేశంగా ఉంది. భారత్‌నుంచి నేరుగా ఎగుమతులు 2025లో 37శాతం అమెరికాకే వెళ్లాయి. ఇపుడు సుంకాలవల్ల ఎగుమతులు 17.5శాతం క్షీణించి 13.3 బిలియన్ డాలర్లకు చేరాయి. అయితే భారత్‌లో గనులనుంచి తవ్వకాల్లో తీసివికాకుండా ఎల్జీడీ అంటే ల్యాబ్‌గ్రోన్ డైమండ్లు ఇపుడు వేగంగా మార్కెట్ అవుతున్నాయి. దేశీయంగా వజ్రాల డిమాండ్ స్థిరంగానే ఉంది. సుంకాలప్రభావం అమెరికా ఎగుమతులపైనే ఉన్నా చైనాకు మాత్రం యధాతథంగా వెళుతుందని తెలుస్తోంది.

# ఫోన్‌పే రాబడులు రూ.7115 కోట్లు



**ముంబయి, సెప్టెంబరు 22:** ఐపిఒకు వస్తున్న ఆర్థికసేవలసంస్థ ఫోన్‌పే 7115 కోట్ల రాబడులు సాధించింది. వార్షిక పద్ధతిలో చూస్తే గత ఏడాదికంటే 40శాతం వ1ద్ధిని నమోదుచేసినట్లు కంపెనీల రిజిస్ట్రారుకు ఇచ్చిన నివేదికలో తెలిపింది. కంపెనీకి ఉన్న నగదు లభ్యత సానుకూలంగానే ఉంది. లావాదేవీలద్వారా వచ్చిన రాబడులు 1202 కోట్లవరకూ ఉన్నాయి. ఫోన్‌పై క్షేత్రస్థాయిని మరింత పటిష్టంచేసుకుంటున్నది. పన్నులచెల్లింపులకు ముందు రాబడులు రూ.1477 కోట్లుగా ఉన్నాయి. అదే గత ఏడాది ఇదే కాలంలో 652 కోట్లుమాత్రమే రాగా సర్దుబాటుచేసిన నికరలాభం 630 కోట్లకుపైగా ఉంది. అదే గత ఏడాది 197 కోట్లుమాత్రమే ఉన్నట్లు కంపనీ ప్రకటించింది. కంపెనీ ఇబిఐటి కూడా మొదటిసారిగా 117 కోట్లమేర సర్దుబాటు చేసింది. గడచిన రెండేళ్లలో కస్టమర్లకు ఫోన్‌పే అనేక సదుపాయాలు ప్రకటిస్తూ వస్తోంది. అంతేకాకుండా రుణపంపిణీ వ్యవస్థ, స్టాక్‌బ్రోకింగ్‌లోకి కూడా వస్తోంది. ప్రస్తుతం ఉన్న చెల్లింపులు, ఆర్తికసేవల వ్యవస్థనుంచి మరింతగా విస్తరిస్తోంది. కంపెనీ ఐపిఒకు వచ్చేందుకుగాను సెబీ వద్ద డిఆర్‌హెచ్‌పి దాఖలుచేసేందుకు కసరత్తులుచేస్తోంది.

## స్మాల్, మిడ్‌క్యాప్ ఫండ్స్‌లో ఐదేళ్లకే 25% రిటర్నులు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** స్మాల్ అండ్ మిడ్‌క్యాప్ మూచువల్‌ఫండ్స్ ఇపుడు ఇన్వెస్టర్లను ఎక్కువ ఆకర్షిస్తున్నాయి. ఐదేళ్లకాలంలోనే 25శాతం రిటర్నులు ఇస్తున్నట్లు నిపుణులు చెపుతున్నారు. ప్రభుత్వ విధానాలు కూడా ఇందుకు మద్దతుగా నిలుస్తుండటంతో లార్జ్‌క్యాప్ ఫండ్స్‌కంటే మిడ్, స్మాల్‌క్యాప్‌ఫండ్స్ ఎక్కువ రిటర్నులు ఇస్తున్నట్లు ఇక్రా విశ్లేషణచేసింది. మ్యూచువల్‌ఫండ్స్ అసోసియేషన్ గణాంకాలప్రకారంచూస్తే లార్జ్‌క్యాప్ ఫండ్స్ స్థిరత్వంతో ఉన్నాయి. చిన్న,మిడ్‌క్యాప్ కేటగిరీలు పటిష్టమైన రాబడులను ఇస్తున్నట్లు ఇక్రా పరిశీలనలో తేలింది. అలాగే వాటి నిర్వహణ ఆస్తులు కూడా పెరుగుతున్నట్లు గుర్తించింది. ఇక లార్జ్‌క్యాప్‌ఫండ్స్ అయితే స్థిరత్వం, తక్కువ అనిశ్చితి, దీర్ఘకాలిక మూలధన సంరక్షణ ఉంటుందని అంచనా. చిన్న,మధ్య తరహా సంస్థలు ఇదేమార్గంలో విస్తరణకు కూడా అవకాశం ఉంది. మార్కెట్లను ఆకర్షించేందుకు సృజనాత్మక ఆలోచనలతో ముందుకువస్తున్నందున స్మాల్,మిడ్‌క్యాప్ ఫండ్స్‌పై ఇన్వెస్టర్లు, రిటైల్ ఇన్వెస్టర్లు ఎక్కువ ఫోకస్ పెడుతున్నారు. మిడ్‌క్యాప్ ఫండ్స్ నిర్వహణ ఆస్తులు ఈవార్షిక పద్ధతిలోచూస్తే 10.9శాతం పెరిగి 4.27 లక్షలకోట్లకు చేరాయి. అదే స్మాల్‌క్యాప్‌ఫండ్స్ నిర్వహణ ఆస్తులు 9.56శాతంపెరిగి రూ.3.51 లక్షలకోట్లుగా ఉన్నట్లు ఆంఫీ నివేదికలు చెపుతున్నాయి. వీటికి భిన్నంగా లార్జ్‌క్యాప్ఫండ్స్ నిర్వహణ ఆస్తులు 5.86శాతం పెరిగి 3.90 లక్షలకోట్లకు చేరినట్లు తేలింది. ఇక ఫండ్స్‌లోకి పెట్టుబడులుకూడా అదేవిధంగా ఉన్నాయి. మిడ్‌క్యాప్‌ఫండ్స్‌లో 5331 కోట్లు ఆగస్టులో వచ్చాయి. 74.51శాతంపెరిగింది. స్మాల్‌క్యాప్‌ఫండ్స్ 4993 కోట్లు నికర పెట్టుబడులు ఆకర్షించాయి. అదేవిధంగా లార్జ్‌క్యాప్‌ఫండ్స్‌కు 2835 కోట్లవరకూ నికరరాబడులు అందాయి. 2025 ప్రారంభంనుంచి నికరంగా మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్‌ఫండ్స్‌లోకి పెట్టుబడులు వరుసగా 55.01, 22.01శాతం చొప్పున పెరిగాయి. ఇక రిటర్నులపరంగా కూడా మిడ్, స్మాల్‌క్యాప్స్ మూడేళ్లు, ఐదేళ్లకే రిటర్నులు అధికంగా ఇస్తున్నట్లు తెలుస్తోంది.



# మార్కెట్లకు ఐటి, ఫార్మా సూచీల ఎఫెక్ట్
### నష్టాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ




**ముంబయి, సెప్టెంబరు 22:** బెంచ్‌మార్క్ సూచీలు సోమవారం ప్రారంభనుంచే కొంతమేర నత్తనడకన కొనుగోళ్లుజరిగాయి. ఎస్‌అండ్‌పి బిఎస్‌ఇ సెన్సెక్స్ 466.26 పాయింట్లు క్షీణించి 82,159.97 పాయింట్లవద్ద స్థిరపడింది. అలాగే ఎన్ఎస్ఇ నిఫ్టీ సూచీ కూడా 124.70 పాయింట్లక్షీణించి 25,202.35 పాయింట్లవద్ద ట్రేడింగ్‌ముగిచింది. మార్కెట్లలో సుంకాల ఆందోళన పెరిగి ఆద్యంతం అనిశ్చితి నెలకొన్నది. హెచ్1బి వీసా ఫీజును లక్ష డాలర్లకు పెంచడం వల్ల భారత్‌లోని 283 బిలిన్ డాలర్ల ఐటి ఔట్‌సోర్సింగ్ రంగంపై తీవ్రప్రభావంచూపించింది. ఫార్మాస్టాక్స్ కూడా కొంతమేర క్షీణించాయి. రెండురోజుల లాభాలనుంచి ఐటి, ఫార్మారంగాలు సోమవారం దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. దీనికితోడు డాలరుతో రూపాయి మారకం విలువలు కూడా కొంత తోడయినట్లు సెబి రిజిస్టరు వెల్త్‌టెక్‌ఫండ్ సంస్థ ఎన్‌రిచ్‌మనీ సిఇఒ పోన్ముడి అంచనావేసారు. నిఫ్టీసూచీ 25,206వద్దప్రారంభం అయి స్వల్పమాత్రమే పెరిగి చివరకు 25,150వద్ద ముగిసింది. ఒకదశలో 25,330వరకూ కూడా వెళ్లి ఆ తర్వాతప్రతిఘటన ఎదుర్కొంది. మిడ్‌సెషన్‌లో 25,350కిపైబడినా అమ్మకాల ఒత్తిడి నిఫ్టీని కిందకు నెట్టింది. ఇంట్రాడేలోనే 25,151 పాయింట్లుగా నమోదయింది. బ్యాంకు నిఫ్టీ కొంతమేర ఎగిసిపడింది 55,431 పాయింట్లవరకూ వెళ్లింది. ఒకదశలో 56,350 పాయింట్లను కూడా తాకింది. ఇక సానుకూలంగా సాగిన కంపెనీల్లో ఆదానిగ్రూప్, ఆదానిపవర్, ఆదాని టోటల్‌గ్యాస్, ఆదాని గ్రీన్ ఎనర్జీలు ఇన్వెస్టర్లను ఆకర్షించాయి. ఆదానిగ్రూప్‌పై ఆరోపణలను సెబీ క్లియర్‌చేయడంతో గ్రూప్ కంపెనీలకు మహర్దశ పట్టింది. ఇక జీఎస్టీ కొత్తశ్లాబ్‌లు అమలులోకి వచ్చాయి. 5,18శాతం శ్లాబ్‌లు కొత్తగా 40శాతం శ్లాబ్ లగ్జరీ ఉత్పత్తులకు అమలుచేస్తుండటంతో ఎఫ్ఎంసిజి ఇతర కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాల రంగాల కంపెనీల షేర్లలో భారీ ర్యాలీ కనిపించింది. ఇక మిడ్‌క్యాప్‌సూచీ 0.78శాతం క్షీణిస్తే స్మాల్‌క్యాప్‌కూడా 0.71శాతం క్షీణించింది. వివిధ సూచీలపరంగాచూస్తే నిఫ్టీలో మీడియా 0.48శాతం, మెటల్‌సూచీ 0.39శాతం, ఆయిల్ అండ్ గ్యాస్‌సూచీ 0.06శాతం పెరిగాయి. మరోపక్క ఐటిసూచీ 2.95శాతం, ఫార్మా సూచీ 1.41శాతం, హెల్త్‌కేర్‌సూచి 1.07శాతం క్షీణించాయి. ఎంసిఎక్స్‌లో గోల్డ్ ఫ్యూచర్స్ అక్టోబరు 3వ తేదీనాటికి 1.59శాతంపెరిగి 1,11,611 రూపాయలకు పెరిగాయి. బ్రెంట్‌ముడిచమురు ధరలు నవంబరుకు గాను 24 సెంట్లు తగ్గిబ్యారెల్‌కు 66.44 డాలర్లుగా నడిచింది.

# ఐటి రంగంపై వీసా ఫీజు ఎఫెక్ట్ తక్కువే!



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ఐటి రంగ సంస్థల సమాఖ్య నాస్కామ్ అమెరికా వీసా ఫీజుల పెంపుపై స్పందించింది. భారత్‌కంపెనీలు ఇకపై హెచ్‌వన్‌బి వీసాలపై ఆధారపడటం తగ్గిస్తాయని అంచనావేసింది. హెచ్‌వన్‌బి వీసాలు భారీ కంపెనీలు ఈ కేటగిరీలో 14,792నుంచి 2024లో 10,162కి తగ్గాయని వివరించింది. పది టాప్ భారత కంపెనీలలో హెచ్‌వన్‌బి వర్కర్లు ఒకటిశాతం కంటే తక్కువమందే ఉన్నట్లు అంచనావేసింది. ట్రంప్ విధించిన సుంకాలు, వీసా ఫీజుల పెంపు భారత ఐటిరంగంపై తక్కువేనని నాస్కామ్ వెల్లడించింది. వైట్‌హౌస్ ఈ వీసాపెంపు వన్‌టైమ్ ఫీజు మాత్రమే అని క్లారిటీ ఇవ్వడంవల్లకూడా ఐటి కంపెనీల్లో ఆందోళన సద్దుమణిగింది. అందులోనూ కేవలం కొత్త దరఖాస్తులకు మాత్రమేనని, ప్రస్తుత వీసా హోల్డర్లకు, రెన్యువల్ వీసా హోల్డర్లకు వర్తించదని స్పష్టంచేయడంతో ఐటిరంగంలోని వర్కర్లకు కొండంత ఊరట లభించినట్లయింది. అంతేకాకుండా ఈ వీసా పెంపు 2026 నుంచి ప్రారంభం అవుతుందన్న స్పష్టత రావడంతో కార్పొరేట్లు వారి వ్యూహాలను సర్దుబాటు చేసుకునేందుకు వీలవుతున్నది. నాస్కామ్ అంచనాల ప్రకారం కంపెనీలు ఇపుడు స్థానిక స్కిల్ వర్కర్లను నియమించుకునేందుకు కొంత వెసులుబాటు వచ్చిందని అమెరికా గ్రేట్ అన్న నినాదానికి అనుగుణంగా కంపెనీలు కూడా మార్పులుచేసుకుంటాయని నాస్కామ్ చెపుతోంది. హెచ్‌వన్‌బి వీసాలు నాన్ ఇమ్మిగ్రెంట్ వీసాగా మంచి నైపుణ్యం ఉన్న వారి కొరతను ఇప్పటివరకూ తీరుస్తూ వచ్చాయి. స్థానికంగా వర్కర్లకు ఇచ్చే జీతాలకు సమాంతరంగానే నైపుణ్య వర్కర్లకు ఇస్తుండటంతో హెచ్‌వన్‌బి వీసాలకు భారీ డిమాండ్ వచ్చింది.

## వాణిజ్యం




## టాక్స్ ఆడిట్ ఐటిఆర్‌లకు
# గడువు పెంపు!

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 22:** ఆదాయపు పన్నుశాఖ ట్యాక్స్ పేయర్లకు గుడ్‌న్యూస్‌ప్రకటించింది. తమ అధికారిక ఇఫైలింగ్ వెబ్‌సైట్లో ఐటీఆర్ 5, ఐటీఆర్7 ఆన్‌లైన్ ఫామ్స్ అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపింది. ఈ రెండు ఫారాల్లో ముందస్తుగా నింపిన డేటా ఉంటుందని పేర్కొంది. అయితే ఐటీఆర్ ఫైలింగ్ గడువు సెప్టెంబర్ 16తోనే ముగిసింది కదా ఇదేంటి మళ్లీ అనే ప్రశ్న తలెత్తవచ్చు. ట్యాక్స్ ఆడిట్ అవసరమైన ట్యాక్స్ పేయర్లకు గడువు అక్టోబర్ 31, వరకు ఉంటుంది. ఈ ఐటీఆర్ 5, 7 ఫామ్స్ సైతం స్పెషల్ కేటగిరీ ట్యాక్స్ పేయర్లకే వర్తిస్తాయి. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులు, హిందూ అవిభాజ్య కుటుంబాలకు ఇది వర్తించదు. ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్ వెబ్‌సైట్ ప్రకారం ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫామ్ ఐటీఆర్5, ఐటీఆర్7 అందుబాటులోకి వచ్చింది. ముందస్తుగా నింపిన డేటాతో ఆన్‌లైన్ విధానంలో ఈ ఫామ్స్ దాఖలు చేయవచ్చని తెలిపింది. వ్యక్తిగత, హిందూ అవిభాజ్య కుటుంబానికి చెందిన వారు కాకుండా మిగితా వారు ఈ ఫామ్స్ ఉపయోగించుకోవచ్చు. ట్యాక్స్ ఫామ్ ఐటీఆర్5ని సంస్థలు, ఎల్ఎల్‌పీ (లిమిటెడ్ లియబిలిటీ పార్ట్నర్‌షిప్స్)లు, ఏఓపీలు, ఏజేపీలు, అసోసియేషన్ పర్సన్స్, బిజినెస్ ట్రస్టులు, ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్స్, కోఆపరేటివ్ సొసైటీలు వంటి ట్యాక్స్ పేయర్లు ఉపయోగించాల్సి ఉంటుంది. ఐటీఆర్7 ఫామ్ ప్రత్యేక ట్యాక్స్ పేయర్లు ఉపయోగించాల్సి ఉంటుంది. అందులో ఛారిటబుల్, రెలిజియస్ ట్రస్టులు, రాజకీయ పార్టీలు, రీసర్చ్ ఆర్గనైజేషన్లు, న్యూస్ ఏజెన్సీలు, కాలేజీలు, యూనివర్సిటీలు, ఇన్‌స్టిట్యూషన్ల వంటి ఇతర ప్రత్యేక కేటగిరీలో ఉన్న ట్యాక్స్ పేయర్లు ఐటీఆర్7 ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139(4ఎ), 139(4బీ), 139(4సి), 139(4డి) పరిధిలోకి వచ్చే వారు ఉపయోగించాలి. ఈ ట్యాక్స్ పేయర్లకు ట్యాక్స్ ఆడిట్ అవసరం అవుతుంది. ఐటీఆర్5, ఐటీఆర్7 ఫామ్స్ ఫైల్ చేసేందుకు అసెస్సీల అకౌంట్లు ఆడిట్ చేయాల్సి ఉంటుంది. వీరు ఐటీఆర్ ఫైల్ చేసేందుకు మదింపు సంవత్సరం 2025–26కి గానూ అక్టోబర్ 31 వరకు గడువు ఉంటుంది. ఇది ట్యాక్స్ ఆడిట్ అవసరమైన కంపెనీలు, ఇన్‌స్టిట్యూషన్లకు మాత్రమే వర్తిస్తుంది. వ్యక్తిగత పన్ను చెల్లింపుదారులకు ఈ గడువు వర్తించదు. ఇప్పటికే ఐటీఆర్ ఫైల్ చేయవచ్చు. అయితే, పెనాల్టీ, వడ్డీలు చెల్లించాల్సి ఉంటుంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.



## సీఎం చంద్రబాబుకు చిత్రపటాన్ని అందజేసిన ప్రణవ్ గోపాల్

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

చిరుధాన్యాలతో తయారుచేసిననారా చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని సీఎంకు వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ గోపాల్ సోమవారం అందజేశారు. విశాఖపట్నం 10వ పేజీలో


10లో

## సీఎం చంద్రబాబుకి స్వాగతం పలికిన మళ్ళ సురేంద్ర

# రైతులకు అండగా ప్రభుత్వం

**త్వరితగతిన గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుకు భూసేకరణ**
**: భీమిలి ఎమ్మెల్యే గంటాతో సీఎం చంద్రబాబు**



విశాఖపట్నం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

గూగుల్ డేటా సెంటర్ కోసం తర్లువాడలో భూములిచ్చిన రైతులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నగరానికి వచ్చిన ఆయనకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాస రావు, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ కోస్టల్ బ్యాటరీ హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. ప్రతిష్టాత్మకమైన డేటా సెంటర్ కోసం రైతులు భూములిచ్చి ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నారని గంటా చెప్పారు. అదనపు పరిహారం గురించి కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులు చేసిన విజ్ఞప్తిని సీఎం దగ్గర ప్రస్తావించారు. రివిజన్‌లో చుట్టుపక్కల అన్ని గ్రామాల్లో ప్రభుత్వ మార్కెట్ రేటు పెంచినప్పటికీ.. తర్లువాడ గ్రామంలో మార్కెట్ రేటు పెంపును వర్తింపజేయలేదని.. ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. దీనిపై చంద్ర బాబు స్పందిస్తూ. రైతుల విజ్ఞప్తిని పరిశీలించి పరిహారం పెంపుపై ఆమోదయోగ్యమైన నిర్ణయం తీసుకుంటామన్నారు. అలాగే రైతుల కుటుంబాలకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి.. జీవనోపాధి కోసం వారికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి షాపులు ఇవ్వడానికి.. సుముఖత వ్యక్తం చేశారు. 2014- 29లో భూ సేకరణ పరిహారం చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిన గంభీరం ఐ.ఐ.ఎం. మాదిరి సెటిల్మెంట్ కావాలని తర్లువాడ రైతులు కోరుకుంటున్నారని వెల్లడించారు. గూగుల్ డేటా సెంటర్ కోసం త్వరితగతిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు.

## సాంకేతికతతోనే
# మెరుగైన పాలన

పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్
-అమరావతిలో క్వాంటమ్ కంప్యూటరింగ్ ఏర్పాటు
-వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ఏపీలో 751 పౌరసేవలు
-విశాఖలో 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో సీఎం చంద్రబాబు వెల్లడి



10లో

## ప్రజా సమస్యల పరిష్కారం సాంకేతికతతోనే..

**విశాఖ ఎంపీ శ్రీ భరత్**



10లో

## దేవాదాయ భూ సమస్య పరిష్కారానికి మార్గం చూపాలి


10లో

'దక్షిణం'తో పాటు నగర పరిధిలో సమస్యలపై అసెంబ్లీలో ప్రస్తావించిన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్
-వందేళ్లు నివాసితులుగా వున్నా.. సమస్య పరిష్కారం కాలేదని తెలిపిన ఎమ్మెల్యే
-దక్షిణ నియోజకవర్గంలో ప్రధాన సమస్యగా 22ఎ భూ సమస్య

## మార్కెట్ యార్డ్ అభివృద్ధి, భూసార పరీక్షా కేంద్రం పునఃప్రారంభంపై స్పీకర్ సమీక్ష


10లో

### కన్యకా పరమేశ్వరి ఆలయంలో
## శరన్నవరాత్రులు ప్రారంభం


10లో

బాలాత్రిపుర సుందరి దేవి అలంకరణలో కన్యకా పరమేశ్వరి అమ్మవారు
-మహిళా భక్తులచే కోటి కుంకుమార్చన ప్రారంభం
-బాలాలయంలో అమ్మవారికి భక్తులచే స్వయంగా క్షీరాభిషేకం

## బ్యాంకులపై విద్యార్థులకు అవగాహన



10లో

## నవరాత్రి ఉత్సవాలకు పద్మావతి కలశ స్థాపన


10లో

## ఉత్సవ కావిడితో ఉపమాక వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం


10లో

**ఘనంగా ఏర్పాట్లు..**



### చంద్రబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపిన
## టీటీడీ లోకల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్షుడు పట్టాభి



విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

నగరంలో పర్యటిస్తున్న ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడును తిరుమల తిరుపతి దేవస్థానం లోకల్ అడ్వైజరీ కమిటీ అధ్యక్షులుగా నియమించబడ్డ టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చోడే వెంకట పట్టాభి రామ్ కలసి కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకం ఉంచి శ్రీ వెంకటేశ్వర స్వామి సేవలో తనను భాగస్వామ్యం చేసినందుకు పార్టీకి ప్రభుత్వానికి కృతజ్ఞతగా ఉంటూ మంచి పేరు తెస్తానని ఆయన సిఎం చంద్రబాబు నాయుడుతో చెప్పారు. సిఎంకు ఆయన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి విగ్రహాన్ని వారికి అందచేశారు.

# సీఎం చంద్రబాబుకు చిత్రపటాన్ని..

9వ పేజీ తరువాయి ..

పర్యటన నిమిత్తం కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ వద్దకు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వి.ఎం.ఆర్.డి.ఏ చైర్మన్ ఎం.వి.ప్రణవ్ గోపాల్ స్వాగతం పలికారు. చిరు ధాన్యాలతో తీర్చిదిద్దిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటాన్ని వారికి అందజేశారు.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన మళ్ళ సురేంద్ర

విశాఖపట్నం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గవర కార్పొరేషన్ చైర్మన్ మళ్ళ సురేంద్ర స్వాగతం పలికారు. సోమవారం నేవీ కోస్టల్ బ్యాటరీ వద్ద హృదయపూర్వకంగా పుష్పం అందించి ఆహ్వానం పలికి మర్యాదపూర్వకంగా కలిశారు.

# సాంకేతికతతోనే..

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సాంకేతికతతోనే ప్రజలకు పాలను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు విశాఖ లో నోవోటెల్ లో నిర్వహించనున్న జాతీయ ఈ-గవర్నెన్సు సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ సర్వీసెస్ -డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ థీమ్‌తో జరుగుతున్న 28వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్ధంగా నిర్వహించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ- గవర్నెన్సు అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈ-సేవ, మీ-సేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామని సీఎం అన్నారు. ఈ-ఫైల్స్, ఈ-కేబినెట్ లాంటి అంశాలతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఏర్పడిందని అన్నారు. అలాగే ఈ వ్యవస్థలు అమలు చేసే సమయంలో సైబర్ సెక్యూరిటీ కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఐటీతో వచ్చిన విస్తృత ప్రయోజనాలను అందిపుచ్చుకోగలుగుతున్నామని అన్నారు. ఈ ప్రక్రియను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. మొత్తం 751 పౌరసేవల్ని వాట్సప్ ద్వారా పౌరులకు అందిస్తూ పాలనను వారి మొబైల్ ఫోన్ల వరకూ తీసుకెళ్లామని స్పష్టం చేశారు. మరోవైపు సాంకేతికత కారణంగా పొరుగు రాష్ట్రాలతోనూ పోటీ పెరిగిందని సీఎం అన్నారు. అమరావతిలో క్వాంటమ్ కంప్యూటరింగ్ ఏర్పాటు చేస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

**సంజీవని ప్రాజెక్టు దేశవ్యాప్తంగా అమలుకు అవకాశం..**

ఆంధ్రప్రదేశ్‌లో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలతో కలిసి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ సేవలను ప్రభుత్వాలు, విద్య, వైద్య సంస్థలు వినియోగించుకునే అవకాశం ఉందని సీఎం సూచించారు. క్వాంటం వ్యాలీతో ఇక్కడ ఓ ఎకో సిస్టం ఏర్పాటు అవుతోందని సీఎం తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు, పరికరాల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులతో ముందుకు వచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. టెక్నాలజీ పరంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదన తదితర రంగాలు కూడా వేగంగా మారుతున్నాయని ఈ పరిస్థితిని మధ్య వచ్చే 10 ఏళ్ల కాలం మన దేశానికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ ఉత్పత్తుల నినాదాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపిన ముఖ్యమంత్రి.. దానికి అనుగుణంగా దేశంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్ గా మారాలన్నారు. ఏపీలో వైద్య సేవలను టెక్నాలజీతో అనుసంధానం చేసే సంజీవని ప్రాజెక్టు చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని త్వరలో ఈ వ్యవస్థను మొత్తం దేశానికే అమలు చేసేందుకు అస్కారం ఉందని అన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు ఏమేరకు ఈజ్ ఆఫ్ లివింగ్ ను చేరువ చేశామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గతంలో బీపీఓ విధానాన్ని అందిపుచ్చుకోవటం ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉపాధి అవకాశాలు లభించాయని ఇప్పుడు కూడా వర్క్ ఫ్రమ్ హోమ్ ద్వారా వచ్చే ప్రయోజనాలు విదేశాలకు వెళ్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. టెక్నాలజీతో మరో కీలకమైన అంశంగా సెమికండక్టర్ల పరిశ్రమ పైనా దృష్టి పెట్టాలని అన్నారు. ఓ సెమీ కండక్టర్ పరిశ్రమను ఏపీకి కేటాయించినట్టు ప్రధానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. సమీప భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్కుల ద్వారా జాతీయ అభివృద్ధిలో ఏపీ కూడా ప్రధాన భాగస్వామి అవుతుందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ ఏపీ సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. సీఎస్ కె.విజయానంద్ తో పాటు కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# కన్యకా పరమేశ్వరి ఆలయంలో..

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

కురుపాం మార్కెట్ ప్రాంతంలో కొలువైయున్న 148 సంవత్సరాల చరిత్ర కలిగిన కన్యకాపరమేశ్వరి ఆలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల ప్రారంభ సూచికగా అమ్మవారి ఉత్సవ విగ్రహానికి కనకమహాలక్ష్మి ఆలయంలో ప్రత్యేక పూజలు గావించి అక్కడనుండి కన్యకాపరమేశ్వరి ఆలయం వరకు 108 మంది మహిళలు ఏకరూప వస్త్రధారణతో అమ్మవారి శోభా యాత్ర నిర్వహించారు. అమ్మవారి ఆలయంలో తెల్లవారుఝామున మూలవిరాట్‌కు పాలు, పెరుగు, గంధం, పసుపు, కుంకుమ, సుగంధ ద్రవ్యములు, వివిధ రకాల పండ్ల రసములతో కలిసి మొత్తం108 ద్రవ్యాలతో ప్రత్యేక అభిషేకం నిర్వహించిన అనంతరం అమ్మవారిని వివిధ రకాల పూలతో సుందరంగా బాలాత్రిపురసుందరి అవతార రూపంలో అలంకరించి భక్తులకు దర్శనం కలిగించారు. ఆలయ మండపంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన దుర్గాదేవికి విగ్రహ ప్రదాత శ్రీమతి అండ్ శ్రీ పాలారి వర్దన బాబు దంపతులు కంకణ ధారణ గావించి ప్రథమ పూజ చేసి దసరా ఉత్సవాలను ప్రారంభించారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్లు పూసర్ల సురేష్ కుమార్, సుగ్గుశివ, కంకటాల సతీష్ పాల్గొన్నారు. అనంతరం దేవాలయ సంఘ మహిళా సభ్యులచే బాలా త్రిపుర సుందరి దేవి జపం, దేవి పారాయణం ఆలయ ప్రధాన అర్చకులు ఆర్‌బిబి కుమార్ శర్మ సామూహికంగా నిర్వహించారు.

# నవరాత్రి ఉత్సవాలకు పద్మావతి కలశ స్థాపన

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వరి అమ్మవారి నవరాత్రి ఉత్సవాలను స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు సతీమణి, కౌన్సిలర్ చింతకాయల పద్మావతి కలశ స్థాపన చేసి ప్రారంభించారు. పద్మావతి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం కలశ స్థాపన చేశారు. ఈ సందర్భంగా పద్మావతి మాట్లాడుతూ దసరా మహోత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు దేవదాయ శాఖ ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. నూతన ఆలయ కమిటీకి శుభాకాంక్షలు తెలియజేశారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని కమిటీ కి సూచించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆంపా నాగేంద్ర రాజు మాట్లాడుతూ శ్రీ శ్రీ దుర్గా మల్లేశ్వరి అమ్మవారి దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్టు తెలిపారు. సోమవారం మొదలుకొని అక్టోబర్ 4వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం సూర్యనమస్కారాలు, మహాన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సహస్రలింగార్చన, సోమవారం జ్యోతిర్లింగార్చన, మంగళవారం అభయాంజనేయ స్వామి పంచామృత భిషేకం జరుగును నట్లు తెలిపారు. అమ్మవారి మూల నక్షత్రం రోజున విద్యార్థులకు ప్రత్యేక పూజలు నిర్వహణ చెస్తున్నట్లు చెప్పారు. అలాగే ప్రతిరోజూ అన్న ప్రసాదం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయశాఖ జిల్లా ఇన్స్పెక్టర్ ఉమాదేవి, ఈవో సాంబశివరావు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రధాన అర్చకులు పివిఎస్ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డ్ అభివృద్ధి...

విశాఖపట్నం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మార్కెట్ యార్డ్ అభివృద్ధి, బూసారా పరీక్షా కేంద్రం పునఃప్రారంభంపై స్పీకర్ సోమవారం సమీక్ష నిర్వహించారు. నర్సీపట్నం మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ అమరావతిలో అసెంబ్లీ స్పీకర్ కార్యాలయంలో స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం మార్కెట్ యార్డ్‌లో రూ.95 లక్షల వ్యయంతో రైతు బజారు ఆధునీకరణ, కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్సులు, రూ.43 లక్షలతో గోదాములు, షాపుల నిర్మాణం వంటి అంశాలపై వ్యవసాయ శాఖా కార్యదర్శి రాజశేఖర్, వ్యవసాయ శాఖ మంత్రి ఓఎస్డీ పోలినాయుడు సమక్షంలో స్పీకర్ అయ్యన్నపాత్రుడు చర్చించారు. అదేవిధంగా గత ప్రభుత్వ కాలంలో నిర్వీర్యం చేసిన నర్సీపట్నం భూసారా పరీక్షా కేంద్రాన్ని తిరిగి పునఃప్రారంభించేందుకు కూడా చర్చలు జరిపారు.

# బ్యాంకులపై విద్యార్థులకు అవగాహన

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

అంతర్జాతీయ సహకార సంవత్సరం 2025 సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వహించే కార్యక్రమాలను పురస్కరించుకుని ది కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకు, జిల్లా సహకార శాఖ సంయుక్త ఆధ్వర్యంలో రాంనగర్ లోని పైడా డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు సోమవారం నిర్వహించారు. బ్యాంకు చైర్మన్ కొమ్మరెడ్డి రాంబాబు పాల్గొని మాట్లాడుతూ బ్యాంకులో పొదుపు ఖాతాలు, వాటి నిర్వహణ విద్యా రుణములపై అవగాహన కలిగించారు. కనకమహాలక్ష్మి కో-ఆపరేటివ్ బ్యాంకులో ఖాతాదారులకు అందజేస్తున్న వివిధ సేవలు, రుణసదుపాయాలు గురించి వివరించారు. బ్యాంకు సేవలను వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉన్నత చదువులను అభ్యసించేందుకు గాను వారికి సహకారం అందించేందుకు గాను ప్రత్యేక రుణసదుపాయాన్ని విద్యా రుణాలను కలిగిస్తుందని తెలిపారు. పైడా విద్యాసంస్థల చైర్మన్ పైడా కృష్ణ ప్రసాద్, సహకార జిల్లా అధికారిణి సత్యశ్రీ, ప్రిన్సిపాల్ డాక్టర్ సరోజిని, కనకమహాలక్ష్మి కోఆపరేటివ్ బ్యాంకు ముఖ్య కార్యనిర్వాహాధికారి శ్యామ్‌కిషోర్, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

# సాంకేతికతతోనే ప్రజా సమస్యల పరిష్కారం

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ప్రజా జీవితంలోకి వచ్చిన తర్వాత ప్రజల నుండి అనేక అర్జీలు, వినతులు వస్తున్నాయని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించడం ప్రజాప్రతినిధిగా తన ప్రధాన బాధ్యతగా భావిస్తున్నానని ఆయన చెప్పారు. ఆంధ్రప్రదేశ్ సాంకేతికతలో ఎల్లప్పుడూ ముందంజలో ఉండేలా కృషి చేస్తున్నామని ఎంపీ శ్రీభరత్ తెలిపారు. ప్రజల దగ్గర ఏమైనా మంచి ఆలోచనలు లేదా పద్ధతులు ఉంటే వాటిని స్వీకరించడానికి ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని, అలాగే దేశంలో ఎక్కడ మంచి సాంకేతిక పరిజ్ఞానం ఉన్నా దాన్ని రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రయత్నిస్తామని పేర్కొన్నారు. గ్రీవెన్స్ పరిష్కారం కోసం కొత్త ప్రణాళికలు రూపొందించడం, సమస్యలను త్వరితగతిన పరిష్కరించడానికి కొత్త ఇన్నోవేషన్లు తీసుకురావడం చాలా అవసరమని ఎంపీ అన్నారు. ఈ దిశగా నిరంతరం కొత్త మార్గాలను అన్వేషించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సాంకేతికతను వినియోగించి ప్రజలకు సేవలను చేరవేయడంలో ఆంధ్రప్రదేశ్ ఎప్పటికప్పుడు ముందే ఉందని, గతంలో ఉమ్మడి రాష్ట్రంలో ప్రారంభించిన ఈ-సేవ, మీ-సేవ పద్ధతుల ద్వారా పౌరసేవలను ప్రజల గడప దాకా చేర్చిన విషయాన్ని ఎంపీ గుర్తు చేశారు. కేంద్ర ఐటీ, సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న రెండు రోజుల జాతీయ ఈ-గవర్నెన్స్ సభలో ఎంపీ శ్రీభరత్ పాల్గొని మాట్లాడారు.

# ఆరోగ్య జీవిత బీమా ప్రీమియంలపై జీఎస్టీ ఉపసంహరణ

## ఏఐఐఈఏ యూనియన్ గొప్ప విజయం




విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా బీమా ఉద్యోగుల సంఘం ఏఐఐఈఏ చేసిన నిరంతర పోరాటం ప్రజాభిప్రాయం సమీకరణ ఫలితంగా కేంద్ర ప్రభుత్వం ఆరోగ్య, జీవిత, భీమా ప్రీమియంలపై అమలులో ఉన్న 18శాతం జీఎస్టీని కౌన్సిల్ 56వ సమావేశం లో నిర్ణయం తీసుకుందని సంఘం జనరల్ సెక్రటరీ జి.వరప్రసాద్ విలేకరుల కు వివరించారు. సోమవారం ఎల్ ఐ సీ ప్రధాన కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024 లోకసభ ఎన్నికల్లో పోటీ చేసిన వందలాది అభ్యర్థులను కలిసి ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశం చేర్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఎంపీలను ప్రత్యక్షంగా కలిసి జీఎస్టీ వసూలు అన్యాయం అని వివరించిందన్నారు. ఈ పిలుపు మేరకు ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ విశాఖ డివిజన్‌గా ఉత్తరాంధ్ర పార్లమెంట్ సభ్యులను కలిసి గత ఏడాది మెమెఆరాండం సమర్పించామని తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమా పన్ను మినాహింపు ప్రజల మౌలిక హక్కు అని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం ప్రజలకు కొంత ఉపశమనం కలిగిందన్నారు.ప్రజలకు జీఎస్టీ ఉపసంహరణ మంచి శుభసూచకం అని కొనియాడారు. ఈకార్యక్రమంలో ప్రెసిడెంట్ కామేశ్వరి, హరనాధ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జియాలజీ మ్యూజియంను సందర్శించిన విద్యార్థులు

విశాఖపట్నం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



ఆంధ్ర విశ్వవిద్యాలయం జియాలజీ విభాగాన్ని గుంటూరు కు చెందిన ఇంటెల్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సందర్శించారు ఈ సందర్భంగా విభాగంలో ఉన్న మ్యూజియంను ప్రత్యేకంగా వారికి సందర్శించే అవకాశాన్ని కల్పించారు. అక్కడ ఉన్న వివిధ అరుదైన శిలలను గురించి వారికి విభాగ ఆచార్యులు వివరించారు. భూ విజ్ఞానానికి సంబంధించిన విభిన్న అంశాలను విద్యార్థుల ఆసక్తిగా తెలుసుకున్నారు. విశ్వవిద్యాలయం ప్రయోగశాలలను విద్యార్థులు ప్రత్యక్షంగా సందర్శించే అవకాశాన్ని ఆంధ్ర విశ్వవిద్యాలయం కల్పించడంతో నగరం నుంచే కాకుండా సుదూర ప్రాంతాల నుంచి కూడా పాఠశాల విద్యార్థులు అధికంగా విచ్చేసి వీటిని సందర్శిస్తున్నారు.

# సమ్మిళితం చేస్తూ సాధికార దిశగా కృషి జరగాలి

## దివ్యాంగులలో ప్రతిభను గుర్తించి ప్రోత్సహించాలి-సాధారణ విద్యార్థులతో సమానంగా వీరిని తీర్చిదిద్దాలి




విశాఖపట్నం, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

సమ్మిళితం చేస్తూ దివ్యాంగ చిన్నారులను సాధికారత దిశగా నడిపించే ప్రయత్నం జరగాలని ఆంధ్ర విశ్వవిద్యాలయం రెక్టార్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు అన్నారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజనీరింగ్ కళాశాల గౌతమ బుద్ధ డా.బి.ఆర్ అంబేద్కర్ ఆడిటోరియంలో సోమవారం నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ ద ఎంపవర్మెంట్ ఆఫ్ పర్సన్స్ విత్ ఇంటలెక్చువల్ డిజేబులిటీస్, ఆంధ్ర విశ్వవిద్యాలయం విద్యా విభాగం సంయుక్తంగా నిర్వహించిన పర్పుల్ ఫెయిర్ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆచార్య కిషోర్ బాబు మాట్లాడుతూ దివ్యాంగులలో ఉన్న ప్రత్యేక నైపుణ్యాలను గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. సాధారణ విద్యార్థులతో సమానంగా వీరిని తీర్చిదిద్దే దిశగా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. దివ్యాంగులలో ఉన్న నైపుణ్యాలను, సృజనాత్మకతను ప్రదర్శించే వేదికగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సమానత్వం మానవ హక్కు అని దీనిలో అందరినీ భాగం చేయడం ముందుకు తీసుకువెళ్లడం అభివృద్ధిలో భాగం చేయడం అవసరమని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సాధికారత మంత్రత్వ శాఖ డైరెక్టర్ వినీత్ సింఘాల్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020లో భాగంగా విద్యలో అందరిని భాగం చేయడం లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని చెప్పారు. దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఆంధ్ర విశ్వ విద్యాలయం శతాబ్ది ఉత్సవాలను నిర్వహిస్తున్న శుభసమయంలో ఇటువంటి కార్యక్రమానికి ఏయూ తోడ్పాటును అందించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. సభాధ్యక్షులు, విద్యావిభాగాధిపతి ఆచార్య టి.షారోన్ రాజు మాట్లాడుతూ దివ్యాంగులు తమ సామర్థ్యాలను ప్రదర్శించడానికి, వారి నైపుణ్యాన్ని ప్రపంచానికి తెలియజేయడానికి ఈ వేదిక ఎంతో ఉపయోగంగా నిలిచిందని అన్నారు. మనోవైకల్యాన్ని అధిగమిస్తూ వారు తమ ప్రతిభతో ఉన్నతంగా ఎదగడానికి అవసరమైన మార్గాలను చూపడం, వారికి దిశా నిర్దేశం చేయడం ఎంతో అవసరమని చెప్పారు. ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తు ప్రణాళికలకు ఒక నూతన శక్తిని, స్ఫూర్తిని అందిస్తాయని అన్నారు. ఇటువంటి చిన్నారులను తీర్చిదిద్దడానికి పనిచేస్తున్న విద్యాసంస్థలు, అధ్యాపకులు ఎంతో అభినందనీయులని చెప్పారు. అదే సమయంలో దివ్యాంగ చిన్నారులను సాధారణ పౌరులుగా నిలపడానికి వారి తల్లిదండ్రులు చూపిస్తున్న చొరవ, తపనను అభినందించాలని అన్నారు. కార్యక్రమంలో భాగంగా దివ్యాంగ చిన్నారులు తయారుచేసిన వస్తువులతో ఏర్పాటు చేసిన స్టాల్స్ ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ స్టాల్స్‌లో దివ్యాంగ చిన్నారులు తయారుచేసిన వివిధ వస్తువులు, కళారూపాలను ప్రదర్శించారు. అనంతరం దివ్యాంగ చిన్నారులు ప్రదర్శించిన దశావతార రూపకం శాస్త్రీయ నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో విద్యావిభాగం ఆచార్యులు డాక్టర్ ప్రకాష్, డాక్టర్ ఆలీ, డాక్టర్ హేమలత, డాక్టర్ రాము పాల్గొన్నారు.

# ఉత్సవ కావిడితో ఉపమాక వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం

(నక్కపల్లి, ప్రభాతవార్త)

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న శ్రీ కల్కి వేంకటేశ్వర స్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవములు మంగళవారం ముహూర్తమును అనుసరించి ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ఉత్సవ కావిడితో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు ప్రారంభం కానున్నాయి అందుకు సంబంధించి ఆలయ వర్గాలు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు ఈ ఉత్సవాల్లో వివరాలను దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు తెలిపారు. 23వ తేదీ మంగళవారం నుండి అక్టోబర్ 2 వరకు పది రోజులు పాటు తిరుమల, తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు సంబంధించి వివరాలను తెలియజేశారు. మంగళవారం ఉదయం ఉత్సవ కావిడితో గ్రామ తిరువీధి సేవ సాయంత్రం 6 గంటలకు ఆలయంలో విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకీలో అదిష్ఠింప చేసి మృత్స్యగ్రహణ (పుట్టమన్ను) సేవతో గ్రామ తిరువీధి సేవ రాత్రి అశ్వ వాహనంపై ఉభయనాంచారులతో కూడిన శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులను అధిష్ఠింప చేసి గ్రామ తిరువీధి సేవ అనంతరం నిత్య సేవాకాలములు ప్రసాద నివేదనలు, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ గోష్ఠి తాత్కాలిక యాగశాలలో విశేష హోమాలు చతుస్థాన అర్చనలతో మొదటి రోజు కార్యక్రమాలు పూర్తి అవుతాయని చెప్పారు. 24వ తేదీ బుధవారం ఉదయం బేరి పూజ పెద్ద పల్లకిలో స్వామివారి తిరువీధి సేవతో మాడవీధులలో అష్టదిక్పాలకుల ఆవాహన ఉదయం 11:30 గంటలకు ఆలయంలో ధ్వజారోహణ నిర్వహిస్తారు. రాత్రి శేష తల్ప వాహనంపై స్వామివారి తెలివిది సేవ జరుగుతుంది. 25 వ తేదీ గురువారం ఉదయం రాజాధిరాజ వాహనము పైన రాత్రి హంస వాహనము పైన స్వామివారి తిరువీధి సేవ నిర్వహిస్తాను చెప్పారు. 26వ తేదీ శుక్రవారం ఉదయం సప్పరం వాహనము పైన రాత్రి పెద్ద పల్లకి వాహనం పైన స్వామి వారి తిరువీధి సేవలు జరిగేటట్లు ఏర్పాటు చేశారు. 27వ తేదీ శనివారం ఉదయం ఆంజనేయ వాహనము పైన రాత్రి లక్క గరుడ వాహనము పైన స్వామివారి తిరువీధి సేవలు నిర్వహిస్తామని చెప్పారు. 28వ తేదీ ఆదివారం ఉదయం సప్పరం వాహనము పైన రాత్రి రాజాధిరాజ వాహనము పైన స్వామివారి తిరువీధి సేవలో ఉంటుంది భక్తులు సహకరించాలని కోరారు. 29వ తేదీ సోమవారం సాయంత్రం విశేషంగా గరుడవాహన సేవతో వసంతోత్సవ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. 30వ తేదీ మంగళవారం రాత్రి రథోత్సవ కార్యక్రమంలో భాగంగా పుణ్యకోటి వాహనము పై స్వామివారి తిరువీధి సేవ జరుగుతుందని చెప్పారు. ఒకటవ తేదీ బుధవారం సాయంత్రం మృగ వేట కార్యక్రమంలో భాగంగా స్వామివారిని బంధుర సరస్సు ( పుష్కరిణి) వద్దకు తీసుకుని వెళ్లి మృగ వేట కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం గజ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ ఉంటుందని ప్రసాద్ ఆచార్యులు తెలిపారు. రెండవ తేదీ గురువారం ఉదయం సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో అధిష్ఠింపజేసి గ్రామ బలి విసర్జనలు పూర్తి చేసిన తర్వాత ఆలయంలో గల తాత్కాలిక యాగశాలలో మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. అనంతరం వినోదోత్సవము లక్ష్మీ సంవాదము కంకణ విసర్జనలు అనంతరం స్వామివారి పుష్కరిణిలో శ్రీ సుదర్శన పెరుమాళ్ వారితో చక్రవారి స్నానము (అవబృథం) అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజన సేవా కార్యక్రమం (అభిషేకం) విశేష ప్రసాద నివేదనలు నీరాజనా మంత్రపుష్పములు తీర్థ గోష్ఠి ప్రసాద వినియోగము ఉంటుందన్నారు. సాయంత్రం ఆలయంలో గల అష్టదిక్పాలకు బలి విసర్జన ధ్వజ అవరోహణ కార్యక్రమం స్వామివారి ఆస్థాన మండపంలో ద్వాదశ తిరువారాధన, విశేష ప్రసాద నివేదనలు నీరాజన మంత్రం పుష్పములు తీర్థ గోష్ఠి ప్రసాదం వినియోగము నిర్వహించి. అనంతరం రాత్రి పవళింప సేవ నిర్వహించడంతో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు పూర్తవుతాయని అన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా 24వ తేదీ రాత్రి నుండి అక్టోబరు రెండవ తేదీ ఉదయం వరకు శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపు చేసి గ్రామ బలిహరణలు జరగనుంది. శరన్నవరాత్రి మహోత్సవములు సందర్భముగా పది రోజులు పాటు సాయంత్రం 6 గంటలకు గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద లక్ష్మీ సహస్ర కుంకుమ పూజలు ఉంటాయని చెప్పారు. స్వామివారి ఉత్సవములకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిర్లు మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు.

# దేవాదాయ భూ సమస్య పరిష్కారానికి మార్గం చూపాలి

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త:

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో సుమారు 20 ఎకరాలు భూమి దేవాదాయ భూమి పెట్టేసారని, సుమారుగా వందేళ్లగా అక్కడ ప్రజలు అపార్ట్మెంట్‌లు, వివిధ రకాల ఇళ్లలో నివసిస్తున్నారని సోమవారం అసెంబ్లీలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ప్రస్తావించారు. జగదాంబ జంక్షన్, రంగారీజు వీధి, వెంకటేశ్వర మెట్ట, మహారాణిపేట, ఎల్లమ్మ తోటతో పాటు నగరంలో ఎక్కువ జనాభా నివసిస్తున్న ప్రాంతాల్లో 22ఏలో పెట్టడం జరిగిందన్నారు. ఇంతకుముందు కూడా ఈ విషయాన్ని అసెంబ్లీ ప్రస్తావించడం జరిగిందని, అదేవిధంగా డిఆర్సి మీటింగ్‌లో కూడా చెప్పడం జరిగిందన్నారు. అయినప్పటికీ ఈ సమస్యకు పరిష్కారానికి నోచుకోలేదని, ప్రస్తుత పరిస్థితుల్లో వారు అనేక ఇబ్బందులకు గురవుతున్న నేపథ్యంలో వారికి బ్యాంకు రుణ సదుపాయం లేదని వివరించారు. వారి ఇళ్లను రిపేరు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని సభ దృష్టికి తీసుకువచ్చారు. ఎండోమెంట్ ల్యాండ్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో వారికి పరిష్కారం చూపాలని, ఎండోమెంట్ వారికి 20 ఎకరాలకు తగిన ల్యాండ్ వేరొక చోట కేటాయించినట్లయితే వారికి ఎటువంటి అభ్యంతరం లేదని ఎండోమెంట్ వారు తెలిపారని సభ దృష్టికి తీసుకువెళ్లారు. ఈ ఎండోమెంట్ సమస్య, ప్రధాన సమస్యగా తరతరాలుగా కొనసాగుతుందని దీనిని కూటమి ప్రభుత్వం తగిన మార్గం చూపి, స్థానిక ప్రజలకు పట్టాలు ఇప్పించాలని కోరారు.


**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

**అమ్మకము కొరకు ముందస్తు ప్రకటన**

SARFAESI చట్టం 2002 యొక్క సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 లోని రూల్ 8 (6) నిబంధనల అనుసరించి జారీ చేయడమైనది.

టు,

ఋణగ్రహీత చిరునామా: 1) మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజెస్, డోర్ నెం.50-121-54/1/ఎ, డబుల్ రోడ్డు, బాలయ్య శాస్త్రి లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. 2) మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజెస్, డోర్ నెం.25-40/1/ఎ-ఎ, ప్లాటు నెం.21, సోమ హౌస్, వీధి నెం.1, అనంత సరస్వతి నగర్, ఈస్ట్ ఆనందభాగ్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500047. 3) శ్రీ ఎ.ఎల్.ఎస్.వర్మ, తండ్రి: ఎ.సీతారామచంద్రరాజు, డోర్ నెం.49-54-16/3, ఫ్లాట్ నెం.502, మాధురి రెసిడెన్సీ, బాలయ్య శాస్త్రి లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజెస్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్), 4) శ్రీ ఎ.ఎల్.ఎస్.వర్మ, తండ్రి: శ్రీ ఎ.సీతారామచంద్రరాజు, డోర్ నెం.49-54-15/53/1, ఫ్లాట్ నెం.101, వినాయక రెసిడెన్సీ, బి.ఎస్.లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజెస్ యొక్క మేనేజింగ్ పార్ట్‌నర్ మరియు హామీదారు), 5) శ్రీమతి ఎ.సువర్ణ, భర్త : శ్రీ ఎ.ఎల్.ఎస్.వర్మ, డోర్ నెం.49-54-16/3, ఎఫ్.502, మాధురి రెసిడెన్సీ, బాలయ్య శాస్త్రి లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజెస్ యొక్క పార్ట్‌నర్ మరియు హామీదారు), 6) శ్రీమతి ఎ.సువర్ణ, భర్త : శ్రీ ఎ.ఎల్.ఎస్.వర్మ, డోర్ నెం.49-54-15/53/1, ఫ్లాట్ నెం.101, వినాయక రెసిడెన్సీ, బి.ఎస్.లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజెస్ యొక్క పార్ట్‌నర్ మరియు హామీదారు), 7) శ్రీ ఎ.సీతారామచంద్రరాజు, తండ్రి: గోపాల కృష్ణంరాజు, డోర్ నెం.8-54, అంతర్వేదిపాలెం, చిన్నపాలెం, వి.వి.మెరక, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి జిల్లా-533251. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజెస్ యొక్క పార్ట్‌నర్ మరియు హామీదారు), 8) శ్రీమతి అల్లూరు రంగ వర ప్రసాద్ రమాదేవి, భర్త : శ్రీ ఎ.సీతారామచంద్రరాజు, డోర్ నెం.8-54, అంతర్వేదిపాలెం, చిన్నపాలెం, వి.వి.మెరక, సఖినేటిపల్లి, తూర్పు గోదావరి జిల్లా-533251. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజెస్ యొక్క పార్ట్‌నర్ మరియు హామీదారు), 9) శ్రీమతి జి.వి.యస్.పద్మావతి, భర్త : శ్రీ జి.వి.వి.ఆర్.పి.వర్మ, డోర్ నెం.25-40/1/1ఎ-ఎ1, సోమ హౌస్, యస్‌టి-1, అనంత సరస్వతి నగర్, ఆనందభాగ్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500047 (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజెస్ యొక్క పార్ట్‌నర్ మరియు హామీదారు అలాగే లేట్ శ్రీ జివివిఆర్‌పి వర్మ, హామీదారు గారి లీగల్ వారసులు). 10) శ్రీమతి జి.సురేఖ, భర్త: శ్రీ.జి.స్వజన్, 25-40/1/1ఎ-ఎ1, సోమ హౌస్, మల్కాజ్‌గిరి, హైదరాబాద్, తెలంగాణ-500047. (మెస్సర్స్ తాన్యా ఎనర్జీ ఎంటర్‌ప్రైజెస్ యొక్క హామీదారు లేట్ శ్రీ జివివిఆర్‌పి వర్మ గారి లీగల్ వారసులు).

సర్ / మేడమ్

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 లోని సెక్షన్ 13(12) దీనితో చదువుకోలసిన సదరు రూల్స్‌లోని రూల్ 3 ప్రకారం ఋణగ్రహీతలకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి **తేది.05-08-2017**న జారీచేసిన డిమాండ్ నోటీసులో తెలిపిన విధంగా **తేది.30-07-2017** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తం **రూ.7,67,79,435/-** (అక్షరాల ఏడు కోట్ల అరవై ఏడు లక్షల డెబ్బై తొమ్మిది వేల నాలుగు వందల ముప్పై అయిదు రూపాయలు మాత్రమే) + **తేది.30.07.2017** నుండి కాంట్రాక్చువల్ రేటు ప్రకారం తదుపరి వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఇతర ఖర్చులు వసూలు నిమిత్తం పైన తెలిపినట్లు 60 రోజులలోగా చెల్లించవలసినదిగా తెలియజేయడమైనది.

మీరు మొత్తం ఋణాలను తిరిగి చెల్లించడంలో విఫలమైనందున మీరు తనఖా పెట్టిన సదరు ఆస్తులను సెక్షన్ 13(4) దీనితో సదరు రూల్స్‌లోని రూలు 8(1) ప్రకారం అధీకృత అధికారి సదరు తనఖా ఆస్తిని **దిగువ తెలిపిన తేదీలలో** స్వాధీనం చేసుకున్నారు. సదరు స్వాధీనత నోటీసును **తేది.18-02-2018**న (సాక్షి : హైదరాబాద్, విశాఖపట్నం, తూర్పుగోదావరి జిల్లాల ఎడిషన్‌లో (తెలుగు) మరియు ది న్యూ ఇండియన్ ఎక్స్‌ప్రెస్ : హైద్రాబాద్, విశాఖపట్నం మరియు తాడేపల్లిగూడెం ఎడిషన్ (ఇంగ్లీష్)) దినపత్రికలలో రూలు 8(2) ప్రకారము ప్రచురించడమైనది.

**తేది.05-08-2017** నాటి డిమాండ్ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తమును ఈ నోటీసు తేదీ నుండి 30 రోజులలోగా చెల్లించవలెను. లేని యెడల బ్యాంక్‌నకు తనఖా ఉంచిన దిగువ తెలిపిన ఆస్తులను విక్రయించుటకు ఇ-వేలం/బహిరంగ వేలం కొరకు టెండర్లు / కొటేషన్లు సాధారణ ప్రజానీకం నుండి ఆహ్వానించబడును.

స్థిరాస్తి వివరములు

**ఆస్తి నెం.1 (స్వాధీనత తీసుకున్న తేది:12.02.2018):** రంగారెడ్డి జిల్లా, మల్కాజిగిరి మండలం, ఈస్ట్ ఆనంద్‌భాగ్, అనంత సరస్వతి నగర్, సర్వే నెం.574, ప్లాట్ నెం.21లోని 242 చ॥గ॥లు లేదా 202.0 చ॥మీ॥ల ప్లింత్ ఏరియాలో 3540 చ॥అ॥లు (క్రింద అంతస్తు 1770.0 చ॥అ॥లు మరియు మొదటి అంతస్తు 1770 చ॥అ॥లు) ప్లింత్ ఏరియాతో డి.నెం.25-40/1/1/ఎ-ఎ (పాత నెం.45-132/21) ఆర్‌సిసి రూఫ్ నివాస ఇల్లు **రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.3514/2010, తేది.19.10.2010** ప్రకారం **శ్రీ వి.వి.ఆర్.పి.వర్మ గారికి చెందినది. హద్దులు: తూర్పు:** 30 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం:** పొరుగువారి ఇల్లు, **పడమర :** హెచ్ నెం.45-132/20, **ఉత్తరం:** 20 అ॥ల వెడల్పు రోడ్డు.

**ఆస్తి నెం.2 (స్వాధీనత తీసుకున్న తేది:15.02.2018):** తూర్పు గోదావరి జిల్లా, సఖినేటపల్లి మండలం, వివి మెరక పంచాయితీ, అంతర్వేదిపాలెం, గవర్నమెంట్ హైస్కూల్ దగ్గర, ఆర్ సర్వే నెం.382/1, 383/4 & 383/6లోని 4840 చ॥గ॥ల విస్తీర్ణంలో డోర్ నెం.8-54/ఎతో గల 332.29 చ॥మీ॥లు + 95.31 చ॥మీ॥లు మండువా లోగిల్లు, 295 చ॥అ॥ల ఎసి షీట్ రూఫ్‌తో కూడిన యావధాస్తి **సేల్ డీడ్ నెం.1689/2007, తేది:08.08.2007** ప్రకారం **శ్రీ ఎ.సీతారామచంద్రరాజు, తండ్రి: లేట్ ఎ.గోపాలకృష్ణంరాజు గారి పేరున కలదు. హద్దులు: తూర్పు:** ఎన్.డి.వరప్రసాద్ & ఇతరుల భూమి, **దక్షిణం:** సర్వే నెం.383/6లోని భూమి, **పడమర :** సర్వే నెం.383/1, 2, 3 & 4 మరియు 382/1లోని భూమి, **ఉత్తరం:** ఎయుఎంవివిఎస్‌ఎస్‌ఎన్ రాజు గారి భూమి.

**ఆస్తి నెం.3 (స్వాధీనత తీసుకున్న తేది:15.02.2018):** తూర్పు గోదావరి జిల్లా, సఖినేటపల్లి మండలం, వివి మెరక పంచాయితీ, అంతర్వేదిపాలెం, గవర్నమెంట్ హైస్కూల్ దగ్గర, ఆర్ సర్వే నెం.383/1,2 & 382/1 లోని 2.04 సెంట్ల విస్తీర్ణంలో డోర్ నెం.8-51, 8-52 & 8-53తో గల రైస్ మిల్ షెడ్ (695.59 చ॥మీ॥లు) మరియు క్యాటిల్ షెడ్ (220.52 చ॥మీ॥లు)లతో కూడిన ఖాళీ స్థలం యావధాస్తి **గిఫ్ట్ డీడ్ నెం.1688/2007, తేది:08.08.2007 మరియు 1699/2007** ప్రకారం **శ్రీ ఎ.సీతారామచంద్రరాజు, తండ్రి: లేట్ ఎ.గోపాలకృష్ణంరాజు గారి పేరున కలదు. సర్వే నెం.382/1 ఎ.1.00కు హద్దులు: తూర్పు:** ఎన్. దేవ వరప్రసాద్ గారి భూమి, **దక్షిణం:** సర్వే నెం.383/4లోని భూమి, **పడమర :** మొండూరి చినవెంకటేశ్వర్లు గారిభూమి, **ఉత్తరం:** ఎ.సీతారామచంద్ర రాజు గారి భూమి. **సర్వే నెం.383/4 ఎ.0.40కు హద్దులు: తూర్పు:** సర్వే నెం.383/4లోని భూమి, **దక్షిణం:** పంట బోదె, **పడమర :** సర్వే నెం.383/6లోని భూమి, **ఉత్తరం:** ఈ సర్వే నెం.లోని భూమి.

**ఆస్తి నెం.4 (స్వాధీనత తీసుకున్న తేది:14.02.2018):** విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యస్‌ఆర్‌ఓ, భీమునిపట్నం మండలం, చేపల ఉప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.16/2ఎలోని మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లులో ఎ.0.26 సెంట్లు లేదా 0.104 హెక్టార్ల ఖాళీ ప్లాటు యావధాస్తి **సేల్ డీడ్ నెం.4161/2014, తేది:23.08.2014** ప్రకారం **శ్రీ అల్లూరి లక్ష్మీనరసింహవర్మ, తండ్రి: సీతారామచంద్ర రాజుగారికి చెందినది. హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** శ్రీమతి ఎఆర్‌విపి రమాదేవిగారి భూమి, **పడమర :** రాస్తా మరియు టి.సూకన్న మరియు ఇతరుల డ్రై భూమి, **ఉత్తరం:** డా॥ఎ.సువర్ణ గారి భూమి.

**ఆస్తి నెం.5 (స్వాధీనత తీసుకున్న తేది:14.02.2018):** విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యస్‌ఆర్‌ఓ, భీమునిపట్నం మండలం, చేపల ఉప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.16/2ఎలోని మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లులో ఎ.0.26 సెంట్లు లేదా 0.104 హెక్టార్ల ఖాళీ ప్లాటు యావధాస్తి **సేల్ డీడ్ నెం.4159/2014, తేది:23.08.2014** ప్రకారం **శ్రీమతి అల్లూరు సువర్ణ, భర్త: అల్లూరి లక్ష్మీనరసింహవర్మగారికి చెందినది. హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** డా॥ఎ.ఎల్.ఎస్.వర్మగారి భూమి, **పడమర :** రాస్తా మరియు టి.సూకన్న మరియు ఇతరుల డ్రై భూమి, **ఉత్తరం:** రోడ్డు.

**ఆస్తి నెం.6 (స్వాధీనత తీసుకున్న తేది:14.02.2018):** విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యస్‌ఆర్‌ఓ, భీమునిపట్నం మండలం, చేపల ఉప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.16/2ఎలోని మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లులో ఎ.0.26 సెంట్లు లేదా 0.104 హెక్టార్ల ఖాళీ ప్లాటు యావధాస్తి **సేల్ డీడ్ నెం.4157/2014, తేది:23.08.2014** ప్రకారం **శ్రీ అల్లూరి సీతారామచంద్ర రాజుగారికి చెందినది. హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** రోడ్డు, **పడమర :** జివివిఆర్‌పి వర్మ & పద్మావతి గార్ల డ్రై భూమి, **ఉత్తరం:** శ్రీమతి ఎఆర్‌విపి రమాదేవిగారి భూమి

**ఆస్తి నెం.7 (స్వాధీనత తీసుకున్న తేది:14.02.2018):** విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం యస్‌ఆర్‌ఓ, భీమునిపట్నం మండలం, చేపల ఉప్పాడ గ్రామం మరియు పంచాయితీ, సర్వే నెం.16/2ఎలోని మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లులో ఎ.0.26 సెంట్లు లేదా 0.104 హెక్టార్ల ఖాళీ ప్లాటు యావధాస్తి **సేల్ డీడ్ నెం.4156/2014, తేది:23.08.2014** ప్రకారం **శ్రీమతి అల్లూరి రంగా వర ప్రసాద్ రమాదేవి, భర్త: అల్లూరు సీతారామచంద్ర రాజుగారికి చెందినది. హద్దులు: తూర్పు:** రోడ్డు, **దక్షిణం:** శ్రీ ఎ.ఎస్.రాజు గారి భూమి, **పడమర :** టి.సూకన్న & నాగరత్నం గార్ల డ్రై భూమి, **ఉత్తరం:** శ్రీ ఎఎల్ఎస్ వర్మగారి భూమి.

తేది: 19-09-2025
ప్రదేశం: విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి,
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

# సింహాచలంలో ఘనంగా దుర్గా దేవి శరన్నవరాత్రులు వేడుకలు ప్రారంభం

## బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారికి పూజలు



సింహాచలం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

అడవివరం, ఆయిల్ మిల్లు, శ్రీ గణేష్ యువజన సేవా సంఘం, హనుమాన్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో సోమవారం దుర్గాదేవి శరన్నవ రాత్రులు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. శుభ ముహూర్తాన అర్చకులు సిహెచ్ రామకృష్ణ ఆధ్వర్యంలో తొలుత దుర్గాదేవి అమ్మవారి ని అందంగా తీర్చిదిద్దిన వేదికపై ఆసీనులను చేశారు. అనంతరం గణపతి పూజ,పుణ్యాహవచనం పూర్తి చేశారు. ఆ తర్వాత అమ్మవారి అష్టోత్తర శతనామావళి గావించారు. ఆయా పూజల్లో భక్తులంతా పెద్ద ఎత్తున పాల్గొని బాల త్రిపుర సుందరి దేవిగా అమ్మవారిని దర్శించుకుని తరించారు. వచ్చే నెల నాలుగున అమ్మవారు నిమజ్జనోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు శ్రీ గణేష్ యువజన సేవా సంఘం అధ్యక్షులు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు తెలిపారు. 42 ఏళ్లుగా క్రమం తప్పకుండా ఇక్కడ వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తున్నామని, అలాగే గత కొంతకాలంగా దుర్గాదేవి శరన్నవరాత్రులు మహోత్సవాలు జరిపిస్తున్నామన్నారు. ప్రతి ఏటా మాదిరిగానే బోనాలు, అగ్నిగుండం, కుంకుమ పూజలు తదితర కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.ఆయా కార్యక్రమాల్లో భక్తులంతా పాల్గొని అమ్మవారిని దర్శించుకుని తరించాలని గంట్ల శ్రీనుబాబు కోరారు. ఆయా కార్యక్రమాల్లో గణేష్ యువజన సేవా సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం : అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ భరత్

మాధవధార, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



స్థానిక 51వ వార్డు సీతన గార్డెన్లో వెలసిన కనకమహాలక్ష్మి, గాయత్రీ దేవి, దుర్గాదేవి ఆలయంలో సోమవారం నుండి కనక దుర్గాదేవి శరన్నవ రాత్రులు ఘనంగా ప్రారంభమయ్యాయని కీర్తి తెలిపారు. సోమవారం బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. అమ్మవారిని దర్శించుకోవడానికి వచ్చిన ఎంపీ భరతను ఆలయ ధర్మకర్త ననపల కీర్తి సత్కరించారు. ఆలయానికి పలువురు తెదేపా నాయకులు, భక్తులు విచ్చేశారు. పెద్ద ఎత్తున మహిళలు సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు. సాయంత్రం అమ్మవారికి క్షీరాభిషేకం నిర్వహించారు. పాల్గొన్న భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు. మంగళవారం అమ్మవారు గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.

# వాడవాడలా వైభవంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం

గాజువాక,సెప్టెంబర్ 21,ప్రభాతవార్త



నియోజకవర్గంలో దేవీ నవరాత్రుల ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. ఇందులో భాగంగా గాజువాక నియోజకవర్గంలో ఉన్న దసరా ఉత్సవ కమిటీల ఆహ్వానం మేరకు గాజువాక బీజేపీ సమన్వయ కర్త కర్ణంరెడ్డి నరసింగరావు అఫీషియల్ కోలనీ, పాతకర్నవానిపాలెం, బాలచెరువు, సీతానగరం, హెచ్.బి కాలనీ, కొత్తగాజువాక హైస్కూల్ రోడ్డు పెంటయ్య నగర్, దుర్గా నగర్, గోపాలరెడ్డి నగర్, చినగంట్యాడ వంటి పలు మండపాలను సందర్శించి దుర్గాదేవి అమ్మవారి పూజలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కర్ణంరెడ్డి నర్సింగరావు మాట్లాడుతూ దసరా నవరాత్రుల్లో భాగంగా సోమవారం అమ్మవారు బాల త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారని ఈ అమ్మవారిని దర్శించుకుంటే సకల సౌభాగ్యాలు ఆయురారోగ్యాలు కలుగుతాయన్నారు. చెడు పై మంచి గెలుపుకి ప్రతీకగా విజయదశమి జరుపుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు,భవాని భక్తులు బీజేపీనాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిగ్రామంలో వైభవంగా దుర్గా శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం



పద్మనాభం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త

మండలంలో మద్దిగ్రామంలో కొలువుదీరిన సాగరదుర్గ ఆలయం, గ్రామ ప్రారంభంలో ఉన్న పైడితల్లి అమ్మవారి ఆలయాలలో దుర్గాదేవి శరన్నవ రాత్ర ఉత్సవాలు సోమవారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గ్రామ అర్చకులు సామవేదం బదిరకా వాసు, బాలసుబ్రహ్మణ్యం, సీతారామయ్యల వేద మంత్రాలతో అమ్మవారి విగ్రహాలను ఎంపీపీ కె.రాంబాబు, బుగత సత్య నారాయణ, కంటుబోతు గోవిందలు ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులకు అమ్మవారు బాల త్రిపుర సుందరి అలంకరణలో దర్శనమిచ్చారు. దుర్గాదేవి మండపాలను మామిడి, వేపకొమ్మలు, రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. నాయకులు బుగత ఎర్రినాయుడు, బుగత శ్రీను, కె ప్రకాష్, పాల్గొన్నారు.

# ప్రతిభా క్రీడాకారుల సహాయార్థం - ప్రత్యేక క్రీడా సంక్షేమ నిధి


## వెటరన్ అథ్లెటిక్స్ అసోసిషన్ ట్రస్ట్ "లోగో" ఆవిష్కరించిన విశాఖ నగర పోలీస్ కమీషనర్ డా. శంఖ బ్రత బాగ్చి!



విశాఖపట్నం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త

సంఘసేవకులు,"వావ్" చీఫ్ పేటర్న్ డా. కమల్ బయిద్ నేతృత్వంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతున్న నగర క్రీడాకారుల సహాయార్థం "ప్రత్యేక క్రీడా సంక్షేమ నిధి"ని ఏర్పాటు చేస్తూ నూతనంగా ఆవిర్భవించిన "వెటరన్ అథ్లెటిక్స్ అసోసియేషన్ ట్రస్ట్ " విశాఖపట్నం "లోగో ను పోలీస్ బేరక్స్ కాన్ఫరెన్స్ హాల్ ప్రాంగణం లో సోమవారం నగర పోలీస్ కమిషనర్ డా.శంఖ బ్రత బాగ్చి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రస్ట్ వ్యవస్థాపక మేనేజింగ్ ట్రస్టీ కమల్ బయిద్ నిస్వార్ధ సేవలను కొనియాడారు. ఎందరో నిరుపేద క్రీడాకారులు జిల్లా నుండీ అంతర్జాతీయ స్థాయలో తమ ప్రతిభతో విశాఖ కీర్తి ప్రతిష్టలు పెంచుతార న్నారని, వారిని సామాజిక సేవాసంస్థలు తమ వంతు ఆర్థిక సహకారమందించి ప్రోత్సాహమందిస్తే క్రీడాభి వృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు. వెటరన్ అథ్లెటిక్స్ అసోసిషన్ ట్రస్ట్ వ్యవస్థాపక, మేనేజంగ్ ట్రస్టీ డా.కమల్ బయిద్‌ను, ట్రస్టీలు నండూరి రామకృష్ణ, శుభోద్ కుమార్ రాకేచ, డా.మంగ వరప్రసాద్, చింతలపాటి శ్రీనివాసరాజు, కపిల్ అగర్వాల్‌లను కమీషనర్ అభినందించారు. కార్యక్రమంలో వావ్ కార్యదర్శి ఎల్.సుధాకర్, కోశాధికారి ఎం. రామారావు పాల్గొన్నారు.

# నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న గాజువాక మాజీ ఎమ్మెల్యే చింతలపూడి



గాజువాక,సెప్టెంబర్ 22,ప్రభాతవార్త

జీవీఎంసీ 87వ వార్డు వడ్లపూడి ఆర్ హెచ్ కాలనీలో దుర్గమ్మ నవరాత్రి ఉత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో గాజువాక మొదటి ఎమ్మెల్యే చింతలపూడి వెంకట రామయ్య పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో 87వ వైస్సార్సీపీ సీనియర్ నాయకులు ప్రగాఢ వేణుబాబు, ఇల్లపు రాము, కర్రి నాగేశ్వరావు, పారిపల్లి, సన్యాసిరావు, మురళి, సురేష్, పాపారావు, అముజుల వెంకట్రావు, ప్రగాఢ రాము, మార్పు శేషు, కర్ణం లక్ష్మి, సోమునాయుడు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వైఎస్సార్సీపీ కార్యదర్శిగా నియమితులైన చింతలపూడికి అభినందనలు

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



జీవీఎంసీ 86వ వార్డు వైఎస్ఆర్సీపీ అధ్యక్షులు చేగొండి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, విశాఖకు చెందిన దక్షిణ, పశ్చిమ నియోఆజకవర్గం పరిశీలకలుగా నియమితుల్కైన చింతల పూడి వెంకటరామయ్యని మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పుష్ప గుచ్ఛంతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. చింతలపూడి వెంకటరామయ్య మాట్లాడుతూ ఇంత పెద్ద బాధ్యత ఇచ్చిన వైయస్సార్సీపీ పార్టీ అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ వారునాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకొని వైయస్ఆర్‌సపీ బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో 86వ వార్డు ఉపాధ్య క్షులు భూపతిరాజు శ్రీనివాసరాజు, చిట్టి బాలకృష్ణ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ పట్నాయక్ పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాలమ ఆలయానికి శరన్నవరాత్రి శోభ



విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి ఆలయానికి శరన్నవరాత్రి శోభ వచ్చింది సోమవారం నుండి అక్టోబర్ రెండో తేదీ వరకు శరన్నవరాత్రి మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పైలా శేఖర్ బాబు చెప్పారు.శ్రీ దుర్గాలమ్మ అమ్మవారు సోమవారం శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి అమ్మవారికి కుంకుమార్చనలు, విశేష పూజలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో శ్రీ అమ్మవారి దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. భక్తులు దేవస్థానంలో 200రూపాయలు చెల్లించి గోత్రనామాలు తెలియజేసి తగు రసీదు పొందాలని రెండవ. తేదీ సాయంత్రం నాలుగు గంటలకు దేవస్థానంను సందర్శించి ప్రసాదంను స్వీకరించాలని ఈఓ శేఖర్ బాబు తెలిపారు.మంగళవారం శ్రీ అమ్మవారు శ్రీ గాయత్రీ దేవిగా భక్తులకు దర్శమిస్తారు.

# స్వశక్తినారీ పరివార్ అభియాన్‌పై గ్రామాలలో ముందస్తుగా ప్రచారం చేయాలి

పద్మనాభం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త



మండలంలో పలు గ్రామాలలో నిర్వహిస్తున్న సశక్తి నారీ పరివార్ అభియాన్ పై ముందస్తుగా గ్రామాలలో ప్రచారం చేస్తే ప్రజలు వైద్యశిబిరాలకు రానున్నారని ఎంపీపీ కె.రాంబాబు వైద్యాధికారులను కోరారు. సోమవారం మద్దిగ్రామ కళ్యాణ మండపంలో రేవిడి ప్రాధమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి లీలాప్రసాదు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ వైద్య శిబిరాలపై దండోరా, ర్యాలీలు గ్రామాలలో చేస్తే ప్రచారం చేస్తే ప్రజలు తరలివస్తారని, అపుడే ప్రభుత్వాల లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. ఆహార ప్రదర్శన ఏర్పాటు చేసిన అంగనవాడీ సిబ్బందిని ఆయన అభినందించారు. నాయకులు ఎర్రినాయుడు, నారాయణరావు, సత్యనారాయణ, శ్రీను,ప్రకాష్ పాల్గొన్నారు.

# యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు




మాధవధార, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దేవి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా సోమవారం ఎంపీ శ్రీ భరత్ అమ్మవారిని దర్శించుకున్నారు..మురళీ నగర్ వారి ఆధ్వర్యంలో ప్రారంభమైన దుర్గా దేవి నవరాత్రులు ఉ స్తవాలలో భాగంగా ఎర్పాటు చేసిన దుర్గా దేవి పూజా మండపంకు 50వ వార్డ్ టీ డీ పీ అధ్యక్షులు ననపల.వర ప్రసాద్ బి టెక్. ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసిన విశాఖ పార్లమెంట్ సభ్యులు శ్రీ భారత్‌ని...వేద పండితులు ఆశీర్వచ నాలతో ఆహ్వానం పలికి .దుర్గా అమ్మవారి పూజా కారయక్రమాలు నిర్వహించారు ఈ కాయక్రమంలో పలువురు తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కూటమి నాయకులు కూడా పాల్గొని ..కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది ..


# వైభవంగా విజయదుర్గాదేవి శరన్నవరాత్రులు ప్రారంభం

ఆరిలోవ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



స్థానిక 9వ వార్డ్ హనుమంతువాక, విజయ దుర్గ కాలనీ ప్రజల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ విజయ దుర్గా దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం నుండి అక్టోబర్ 2వ తేదీ దసరా రోజు వరకు అంగరంగ వైభవంగా జరగనున్నట్లు ఆలయ అధ్యక్షులు ఎస్ ఎస్ ఎన్ రాజు తెలిపారు. ఆలయంలో ప్రతిరోజు అమ్మవారికి సుప్రభాత సేవ, అభిషేకములు ప్రత్యేక పూజలు, 30న దుర్గాష్టమి, 1వ తేదీన మహార్నావమి, అదేవిధంగా ఆలయ ప్రధాన అర్చకులు సంపత్ కుమార్ శర్మ పర్యవేక్షణలో వేద పండితులచే సామూహిక లక్ష కుంకుమార్చన లు జరగనున్నట్లు తెలిపారు. అదే రోజున ఆలయ ప్రాంగణం నందు మహా అన్న సమారాధన ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

# ఆరోగ్యం కోసం ఆయుర్వేద శిబిరం



విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఆరోగ్యమే మహాభాగ్యం అని ఆరోగ్యంగా ఉన్నందుకు ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ ఉన్నికృష్ణన్ నాయర్ ఆధ్వర్యంలో ఈనెల 23, 24 (మంగళ, బుధ వారాల్లో) తేదీలలో మెగా ఆయుర్వేద శిబిరం నిర్వహిస్తు న్నట్టు మేనేజర్ దినుప్ తెలిపారు. ఈ మేరకు పోస్టర్ను ఆవిష్కరిం చారు. దీర్ఘకాల రోగాలైన స్పాండిలైటిస్, రుమాటిజం, వెన్నునొప్పి, కీళ్ల నొప్పులు, నిద్రలేమి, వత్తిడి, పక్ష వాతం, ఆస్మా, ఊబకాయర దీర్ఘకాల వ్యాధులకు ఆయుర్వేదం ద్వారా చికిత్స అందిస్తున్నట్టు చెప్పారు. జీవీఎంసీ అవుట్ గేట్ ఎదురుగా లైన్లో వైద్యరాజ్ ఔషధాలయ నందు నేరుగా కూడా సంప్రదించవచ్చునని పేర్కొన్నారు.

# విశాఖ సిటీ పోలీస్ కమిషనర్ పీజిఆర్ఎస్‌కు 80 వినతులు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగర పోలీసు కాన్ఫరెన్స్ హాల్లో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక(పి జిఆర్ ఎస్)కు 80 ఫిర్యాదులు వచ్చాయి. నగర పోలీసు కమిషనర్ డా.శంఖ బ్రత భాగ్చి ప్రత్యక్షముగా పోలీసు కాన్ఫరెన్స్ హాల్ నందు ఉండి, నగర సబ్-డివిజన్ ఏ.సి.పి లు మరియు పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్లు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనీ, ఫిర్యాదులు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి 80 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ తమ సమస్యలను రిపోర్టులు ద్వారా పోలీసు కమిషనర్‌కి అందజేశారు అందజేశారు. సిపి ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయముగా మాట్లాడి, వారి వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా తగిన చర్యలు తీసుకోవాలని, ఫిర్యాదిదారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరిం చవలసినదిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ఫిర్యాదుదారులు ఇచ్చిన ఫిర్యాదులలో కుటుంబ కలహాలు, భూ వివాదాలు, భార్య భర్తల గొడవలు, మోసానికి సంబంధించినవి మరియు సివిల్ కేసుల విషయం సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయి.

# నగరంలో తొలగించిన తోపుడు బండ్లను యధావిధిగా కొనసాగించాలి..

## తోపుడు బండ్లు కార్మికులపై దాడులు ఆపాలి... జీవీఎంసీ కమిషనర్‌కి వీధి వ్యాపారులు హెచ్చరిక... జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద ఆందోళన....సీఎం పర్యటన నేపథ్యంలో భారీ పోలీసు బందోబస్తు..



విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

నగరంలో వీధి వ్యాపారుల బడ్డీల తొలగింపుకు నిరసనగా జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద సోమవారం ఉదయం 10 గంటలకు విశాఖ లో ఉన్న వీధి వ్యాపారులంతా ఏఐటీయూసీ, సిఐటియు నాయకత్వం లో మహాధర్న జరిగింది. విశాఖలో ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటన నేపథ్యంలో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. జీవీఎంసీ కార్యాలయానికి వెళ్ళకుండా వారిని అడ్డుకోవడంతో వారంతా అక్కడే మహా ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె. ఎస్.వి.కుమార్ లు మాట్లాడుతూ విశాఖ నగరవ్యాప్తంగా 8 జోన్లు పరిధిలో సుమారుగా 2500 తోపుడుబండ్లు,బడ్డీలు తొలగించడం అన్యాయమని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఉపాధి అవకాశాలు లేక స్వయం ఉపాధిగా తోపుడు బండ్లు,వీధి విక్రయ దారులుగా వ్యాపారాలు చేసుకుని కుటుంబాలను పోషించుకుంటున్నారు. వీరిపై ఏ రకమైన నోటీసులు లేకుండా తోపుడుబండ్లను బడ్డీలను తొలగించి ఈ కుటుంబాలను రోడ్డు మీదకు తోయడం సిగ్గుచేటని అన్నారు. తోపుడు బండ్లు, వీధివిక్రయదారులపై దాడులు ఆపాలని, పగలగొట్టిన తోపుడుబండ్లకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. తొలగించిన తోపుడుబండ్లను అదే స్థానంలో కొనసాగించాలని జీవీఎంసీ కమిషనర్ ని డిమాండ్ చేశారు. 2014 వీధి విక్రయదారుల చట్టం ప్రకారం రోడ్డు ప్రక్కన ఎక్కడ వ్యాపారం చేసుకునే చిల్లర వర్తుకులను అక్కడే వారికి ఉపాధి రక్షణ కల్పించి, కొనసాగించాలని అన్నారు. నగరవ్యాప్తంగా తొలగించిన తోపుడుబండ్లు, బడ్డీలను యధావిధిగా కొనసాగించాలని,వీధి విక్రయదారులపై దాడులు ఆపాలని జీవీఎంసీ కమిషనర్‌కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వీధి విక్రయదారుల సంక్షేమ సంఘం (ఏఐటీయూసీ ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెడ్డు వెంకటేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు కసిరెడ్డి సత్యనారాయణ, పడాల గోవింద్, నాగభూషణం, ఎం మన్మథరావు, భీంపల్లి రాము, పిల్లి వీర్రాజు, గాయత్రి, సత్యవేణి, తోపుడుబండ్ల సంఘం జిల్లా అధ్యక్షులు మూర్తి, సిఐటియు నాయకులు పి. వెంకట్రావు, ఓ.అప్పారావు, ఎం.సుబ్బారావు, అనసూయ, పి.రాజ్ కుమార్, తోపుడ బండ్ల, చిల్లర వర్తక కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు పి.వెంకట రెడ్డి, విశాఖ పట్నం తోపుడుబండ్లు, చిల్లర వర్తక కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంగుడు సింహాచలం తో పాటు పలువురు నాయకులు ,జీవీఎంసీ పరిధిలో 1500 మంది తోపుడుబండ్లు కార్మికులు ఈ ధార్నాలో పాల్గొన్నారు.

# యువకుడిపై మైనర్లు దాడి




(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

మద్యం దుకాణం వద్ద చోటు చేసుకున్న తగాదా చిలికి చిలికి గాలివానలా మారింది. దీంతో ఒక యువకుడిపై మైనర్లు దాడి చేసి గాయపర్చారు. బాధితుడు పీఎంపాలెం పోలీసులకు ఫిర్యాది చేశాడు. స్థానికుల సమాచారం మేరకు మారికవలసకు చెందిన మహ్మద్ నిజాముద్దీన్ తన స్నేహితుడు రవితో కలిసి ఈ నెల 21న సాయంత్రం అక్కడి హర్ష వైన్స్ అనే మద్యం దుకాణానికి వెళ్లాడు. అయితే అప్పటికే పూటుగా మద్యం సేవించి ఉన్న ఇద్దరు మైనర్లు నిజాముద్దీన్‌తో గొడవ పడ్డారు. అయితే మైనర్లు దుకాణం వద్ద ఉండొద్దని రవి హితవు పలికాడు. దీంతో నిందితులు నువ్వెవరివి చెప్పడానికి, మా ఇష్టం ఇక్కడే ఉంటాం అంటూ రెచ్చిపోయారు. అందులో ఒక మైనర్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ మా నాన్న ఎవరో తెలుసా. శారదానగర్ వచ్చాడంటే చంపేస్తాడంటూ మరింతగా దుర్భాషలాడాడు. వెంటనే ఆ తండ్రి అప్పన్న కూడా వచ్చి వీరిపట్ల దురుసుగా వ్యవహరించారు. ఆయన వెంట 20 మంది వరకు వచ్చి కొట్టండి, చంపేయం డంటూ పలు చోట్ల గాయపర్చారు. వదిలేయండని చెబుతున్నా వదల్లేదు. దీంతో అక్కడివారు కొందరు సహకరించడంతో నిజాముద్దీన్ బయటపడ్డాడు. గాయాల్కైన నిజాముద్దీన్‌ను స్థానికులు సమీప ప్రైవేట్ ఆస్పత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. అప్పన్నతో పాటు మైనర్ల వల్ల తమకు ప్రాణహాని ఉందంటూ బాధితుడు నిజాముద్దీన్ పీఎం పాలెం పోలీసులకు ఫిర్యాదు ఇచ్చాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం, శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శరన్నవరాత్రులు ప్రారంభం

## పాల్గొన్న సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ సతీమణి పద్మజ

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



బురుజుపేటలో వేంచేసిన శ్రీకనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానం, పూర్ణామార్కెట్ శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి దేవస్థానంలో శరన్నవవ రాత్రుల ఉత్సవాల ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈసందర్భంగా దక్షిణ నియోజక వర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్, సతీమణి పద్మజ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి స్వర్ణ అలంకరణతో కొలువుతీరగా అమ్మవారికి స్వర్ణ పుష్పాలతో ప్రత్యేక పూజ నిర్వహించారు అనంతరం ఈవో శోభారాణి ప్రసాదాలు అందజేయగా అర్చకులు ఆశీర్వాదం చేశారు. అదేవిధంగా పూర్ణమార్కెట్ శ్రీ దుర్గాలమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం ఈవో శేఖర్ బాబు ప్రసాదాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో జనసేన, బిజెపి, టీడీపీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు. తదనంతరం శ్రీ దుర్గాదేవి యూత్ అసోసియేషన్ వారి ఆదోనిలో నిర్వహించిన నవరాత్రి వేడుకలు పాల్గొని అమ్మవారిని దర్శించు కున్నారు. స్థానిక వార్డు అధ్యక్షులు అరుణ్, పార్టీ పెద్దలు సత్యనారాయణ, శ్రీకాంత్, హరికృష్ణనాయుడు బిల్ల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం ఆధిపత్యం పోరుకు పేద దుకాణాల జీవితాలు బలి

## వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి డా.తుళ్ళి చంద్రశేఖర్



విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

ఆపరేషన్ లంగ్స్ ద్వారా చిరు వ్యాపారులు బడ్డీలను తొలగించడం వారి జీవితాలను నాశనం చేయటం తగదని వైఎస్ఆర్‌సీపీ స్టేట్ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్ ఆందోళన వ్యక్తం చేశారు. డాక్టర్ తుళ్ళి చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ ఏళ్ల తరబడి రోడ్డు ప్రక్కన వ్యాపారులను తొపుడు బండ్లు తొలగించి ఆ వ్యాపారులను రోడ్డు పడేయటం దుర్మార్గం అన్నారు. చిరు వ్యాపారుల జీవితాలను నాశనం చేస్తున్న కూటమి ప్రభుత్వం ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని మండిపడ్డారు. దక్షిణ నియోఆజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కు తెలియకుండా టీడీపీ నేతలు మేయర్లు నిర్ణయం తీసుకున్నారు. వైసీపీ నాయకులు బాధితులు కమిషనర్ నీ అడిగితే ఆయన నాకు తెలియదు అంటారు. పోలీస్ కమిషనర్ దగ్గరికి వెళ్తే ఒకటి రెండు బండ్లలో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయి అని వాటిని తొలగించాలని నేను చెప్పానని అంటారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కు తెలియకుండా కమిషనర్లు కలెక్టర్లు అడ్మినిస్ట్రేషన్ వింగ్స్ పనిచేస్తాయా అని ప్రశ్నించారు. ప్రజలంతా అమాయకుల అనుకుంటుంది కూటమి ప్రభుత్వం. ఈ జిల్లాలో మనం చూస్తునే ఉన్నాం టీడీపీ నాయకులు జనసేన నాయకులు మధ్యన సమన్వయం లోపం నడుస్తునే ఉంది ప్రతిరోజు ఇది మనం పేపర్‌లలో చూస్తూనే వున్నాము. విశాఖలోనే కాదు రాష్ట్ర మెఉత్తం జనసేన తెలుగుదేశం పార్టీ నేతల మధ్య విభేదాలు అయితే వున్నాయన్నారు. ఈ ఆదిపత్య పోరులో పేదల జీవితాలునాశనం చేయడం సరికాదు ఏదన్నా దుకాణాలు తొలగించాలి అంటే ముందుగా నోటీసులు ఇవ్వాలి ఏ నోటీసు ఇవ్వకుండా వచ్చి కూల్ చేయటం అన్యాయం. దీనికి కూటమి ప్రభుత్వం పూర్తి బాధ్యత వహిం చాలి వాళ్ల నష్టపోయిందానికి నష్టపరిహారం చెల్లించి తిరిగి దుకాణాలను యాధాస్థాయిగా నిర్మించాలి చిరు వ్యాపారులు చిరు దుకాణదారులు విశాఖలో ఆత్యధికంగా బడుగు బలహీన వర్గాలు, బీసీలు ఎస్సీలు ఎస్టీలు మైనార్టీలు జీవనోపాధికి ఎల్ల తరబడి లైసెన్స్‌లు తీసుకుని దుకాణాలు నడుపుతూ వుంటే నోటీసులు లేకుండా కూల్చి వేయడం అన్యాయం దుర్మార్గం అన్నారు. బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు మొత్తం ఓట్లు వేసి కూటమి ప్రభుత్వాన్ని గెలిపిస్తే ప్రతిఫలంగా పేదవాళ్ల జీవితాలు మీద భస్మాసుర హస్తం వేయడం ఎంతవరకు సమంజసం కూటమి ప్రభుత్వానికి బీసీలు ఎస్టీలు ఎస్టీలు మైనార్టీలు అంటే ద్వేషమా ఇదేనా ఉత్తరాంధ్ర ప్రజ లకు చూపించే అభివృద్ధి జీవితాలు నాశనం చేయటమే అభివృద్ధి ఇది సమంజసం కాదని అన్నారు. అధికారు లు వెంటనే స్పందించి చిరు వ్యాపారులు తోపుడు బండ్లను ఆదే స్థలంలో ఉండేటట్టు తక్షణ చర్యలు తీసుకోవా లని డిమాండ్ చేసున్నాం లేదంటే పేదల పట్ల న్యాయం కోసం పోరాటాలకు సిద్ధమని హెచ్చరించారు.

# రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య కార్యదర్శికి స్వాగతం పలికన జీవీఎంసీ కమిషనర్



విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

విశాఖలో 2025 సెప్టెంబర్ 22, 23 తేదీల లో జరుగుచున్న 28వ జాతీయ ఈ గవర్నెన్స్ సదస్సుకు విచ్చేయు సందర్భంలో సోమవారం విశాఖ విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్ర ముఖ్య కార్యదర్శి కె. విజయనంద్‌కు జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ పుష్పగుచ్చాన్ని అందించి ఆత్మీయ సాదర స్వాగతం పలికారు.

## విశాఖపట్నం పోర్టు అథారిటీ సెక్రటరీ టి.వేణుగోపాల్‌కు


# ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్‌లో కీలక పదోన్నతి

విశాఖపట్నం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

విశాఖపట్నం పోర్టు అథారిటీ (వీపీఏ) సెక్రటరీగా పనిచేస్తున్న టి.వేణుగోపాల్‌ను ఇండియన్ పోర్ట్స్ అసోసియేషన్ (ఐపీఏ)లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (జనరల్)గా నియమించారు. ఇది డెప్యూటేషన్ ఆధారంగా మూడేళ్ల కాలానికి లేదా మరిన్ని ఆదేశాలు వచ్చేవరకు ఉంటుంది. ఐపీఏ గవర్నింగ్ బాడీ 212వ సమావేశంలో ఈ నియామకానికి అనుమతి ఇచ్చింది. వేణుగోపాల్ రూ.1,60,000 - 2,90,000 (ఐడీఏ స్కేల్) పే స్కేల్‌లో ఈ పదవిని చేపట్టనున్నారు. ఈ నియామకం ఆయన చేరిక తేదీ నుంచి అమలులోకి వస్తుంది. ఈ ఆర్డర్‌ను ఐపీఏ మేనేజింగ్ డైరెక్టర్ వికాస్ నర్వాల్ సంతకం చేశారు. వేణుగోపాల్ ప్రస్తుతం వీపీఏ సెక్రటరీగా పనిచేస్తున్నారు. ఈ నియామకం పోర్టు రంగంలో ఆయన అనుభవాన్ని మరింత విస్తరించే అవకాశంగా భావిస్తున్నారు. ఐపీఏ చైర్మన్, వీపీఏ చైర్మన్, మోప్ఎస్‌డబ్ల్యూ అధికారులు సహా సంబంధిత వ్యక్తులకు ఈ ఆర్డర్ కాపీలు పంపించారు.

# ప్రభుత్వాలు సూచించిన పలు సర్వేలను సత్వరమే పూర్తి చేయాలి..

పద్మనాభం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సూచించిన పలు సర్వేలను సత్వరమే పూర్తి చేయడానికి కృషి చేయాలని ఇనచార్జి ఈఒఆర్‌డి కె.రమేష నాయుడు గ్రామ కార్యదర్శులు, సచివాలయ సిబ్బందిని కోరారు. మండల పరిషత్ కార్యాల యంలో కార్యదర్శులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామాలలో పారిశుధ్య పనులను ప్రతిరోజు నిర్వహించాలని, అలాగే ఇంటిపన్నులను త్వరిత గతిన పూర్తి చేయాలని ఆయన కోరారు. మురికినీరు రోడ్లపై నిల్వలేకుండా చూడాలని అన్నారు.

Main tab page 12_Main tab page 12.qxd 9/22/2025 11:12 PM Page 1






# వచ్చే వనమహోత్సవానికి 46 లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్**

**పాడేరు,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**

అల్లూరిజిల్లాలో వచ్చే ఏడాది వన మహోత్సవానికి 46 లక్షల మొక్కలను నాటడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్ కుమార్ అధికారులకు తెలిపారు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది లక్ష్యం రెట్టింపు అయిందని పేర్కొన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఫారెస్ట్, విద్య, ఇంజనీరింగ్, డ్వామా, గ్రామ వార్డు సచివాలయం శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రైతుల డిమాండ్, అవసరం, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన మొక్కలను నివేదికలో పొందుపరిచాలని సూచించారు. ఐటీడీఏ మండలాల వారీగా మొక్కలు నాటడంకు సంబంధించిన డేటాను సిద్ధం చేయాలన్నారు. గతంలో నాటిన మొక్కల వలన రైతులకు ఉపయోగకరంగా ఉన్నది, లేనిది పరిశీలించాలని ఐటీడీఏ పిఒలను కలెక్టర్ ఆదేశించారు. గత సంవత్సరం డేటాను మేరీ లైఫ్ అనే యాప్‌లో అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆన్లైన్ డేటాను మూడు ఐటీడీఏ పిఒలు పర్యవేక్షించాలని సూచించారు. 2026 సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి నివేదికలు సమర్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ విధానంలో పాడేరు, రంపచోడవరం, చింతూరు ఐటిడిఏ పిఒ లు తిరుమణి శ్రీ పూజ, బి.స్మరణ్ రాజ్, శుభం నోక్వాల్, పాడేరు డిఎఫ్ఓ పీవీ సందీప్ రెడ్డి, విద్యాశాఖ అధికారి పి బ్రహ్మాజీ, సమగ్ర శిక్షణ అధికారి స్వామి నాయుడు, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్బిఎస్ నందు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి కె.బాలకర్ణ, జిల్లా గ్రామ వార్డు సచివాలయం మోడల్ ఆఫీసర్ పి.ఎస్. కుమార్, డ్వామా పిడి విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.



## మంచినీటి వాటర్ ట్యాంక్ మరమ్మతులు చేయండి

**చింతపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



మండలంలోని వొడపల్లి పంచాయతీ గెంజిగెడ్డ గ్రామంలో ఉన్న మంచినీటి ట్యాంక్ మరమ్మతులకు గురైందని దానిని వెంటనే బాగు చేసి నీటిని సరఫరా చేయాలని గంజిగెడ్డ గ్రామస్తులు కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ వాటర్ ట్యాంక్ కారిపోతూ ఉండడంతో నీరు నిలువ ఉండటం లేదని ఈ కారణంగా గ్రామంలో నీటి సరఫరా జరగడం లేదన్నారు. ప్రత్యామ్నాయ మార్గంగా మోటారు పెద్ద దగ్గరే నీళ్లు ఇవ్వడం జరుగుతుందని, గ్రామస్తులందరూ అక్కడికి వచ్చి నీటిని గృహాలకు తీసుకు వెళుతున్నారు. సంబంధిత అధికారులు సమస్యను గుర్తించి తక్షణమే మరమ్మతులు చేసి సమస్యను పరిష్కరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కొర్ర బాలు, ఖుషువతి, మధు కన్నబాబు, నారాయణ గ్రామస్తులు పాల్గొన్నారు.

## విశాఖపట్నం రైల్వే ఈస్ట్ కోస్ట్ జోన్ అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు

**- చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం. విజయభారతి**

**చింతపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



చింతపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు విజ్ఞాన విహార యాత్రలో భాగంగా విశాఖపట్నం రైల్వే ఈస్ట్ కోస్ట్ జోన్ అధికారులు టికెట్ కన్సిషేషన్ ఫామ్స్ ఇవ్వడం జరిగిందని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. ఎం. విజయభారతి తెలిపారు. సోమవారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ విశాఖపట్నం రైల్వే పోస్ట్ జోన్ అధికారులు ఇచ్చిన కన్సిషేషన్ ఫామ్స్‌తో విద్యార్థులు భారతదేశం అంతట విజ్ఞాన విహారయాత్రలు చేయ వచ్చునన్నారు. విద్యార్థులు విజ్ఞానాన్ని పెంపుకునే క్రమంలో ఈ కన్సిషేషన్ ఫామ్స్ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విశాఖపట్నం రైల్వే ఈస్ట్ కోస్ట్ జోన్ అధికారులకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.అలాగే పోటీ పరీక్షలకు ఉపయోగపడే విధంగా ఎస్వీఆర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ ఎల్. వెంకట రామిరెడ్డి 30 వేల రూపాయల విలువగల పోటీ పరీక్షల సంబంధించిన పుస్తకాలను కళాశాలకు అందజేసినారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే విద్యార్థినీ విద్యార్థులు ఈ పుస్తకాలను ఉపయోగించుకునేవిధంగా పోటీ పరీక్షలకు సిద్ధం కావాల్సిందిగా కోరడం జరిగిందన్నారు. ఈ పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను లైబ్రరీలో పెట్టడం జరిగిందన్నారు. సొంత నిధులతో పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను అందించిన ఎస్వీఆర్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ సుబ్బిరామిరెడ్డికి ఈ సందర్భంగా ఆమె కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు డాక్టర్ కేజియ, శ్రీనివాస్,నాగేశ్వరరావు,మయూరి, జగత్ రాయి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రావెల్ రోడ్డు పనులను ప్రారంభించిన సర్పంచ్ నర్సమ్మ

**వి.ఆర్.పురం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



మండల కేంద్రం వి.ఆర్.పురం (వడ్డిగూడెం) గ్రామ పంచాయతీ పరిధిలోని వి.ఆర్.పురం బిసి కాలని గ్రావెల్ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం స్థానిక సర్పంచ్ సోడి.నర్సమ్మ కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వడ్డిగూడెం ఉప సర్పంచ్ కొట్ల.శ్రీనివాస్, పలివెల.నాగేశ్వరరావు, ముత్యాల.పోసి గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఇద్దరు పేద గిరి విద్యార్థినీలను దత్తత తీసుకున్న ప్రిన్సిపాల్ చలపతిరావు


**అరకులోయ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



ఆర్థికపరమైన సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు కారణంగా చదువు కు తప్పనిసరి పరిస్థితుల్లో దూరమవుదామనుకున్న ఇద్దరు గిరిజన పేద విద్యార్థినీలకు అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు, సునీత ( దుంబ్రిగుడ, జి టి డబ్ల్యూ ఏ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ) దంపతులు అండగా నిలిచి వారి విద్యను కొనసాగించేలా తమ సహాయ, సహకారాలు అందించడమే కాకుండా, ఇరువురి విద్యార్థినీల కుటుంబాలను బంగారు కుటుంబా లుగా గుర్తించి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి 4 పథకంలో భాగంగా ఆ కుటుంబాలను కూడా దత్తత తీసుకున్నారు. అరకులోయ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో హుకుంపేట మండలం ఉప్ప దిగువ ఊరు గ్రామానికి చెందిన మత్స్య కొండమ్మ కుమార్తె వనబరంగి పూజ ద్వితీయ సంవత్సరం విద్యనభ్యసిస్తుంది. అయితే పూజ సికిల్ సెల్ ఎనీ మియాతో బాధపడుతూ , ఫీజు కట్టడానికి డబ్బులు లేక డ్రాప్ అవుట్ అవుతున్నట్లు కళాశాల అధ్యాపకులు, వైస్ ప్రిన్సిపల్ గుర్తించారు. అలాగే కళాశాలలో మొదటి సంవత్సరం లో చేరాలనుకున్న దుంబ్రిగూడ మండలం, సాగర పంచాయతీ బలియాగూడ గ్రామానికి చెందిన భరత్ కుమార్తె పాంగి కవిత కూడా ఆర్థికపరమైన ఇబ్బందులు కారణంగా డ్రాప్ అవుట్ అవుతున్నట్లు గుర్తించి విషయాన్ని కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో స్పందించిన ప్రిన్సిపల్ దంపతులు ఇద్దరు విద్యార్థినీలను దత్తత తీసుకొని వారి ఫీజులను చెల్లించారు. అంతేకాకుండా ఇద్దరు విద్యార్థినీల కుటుంబాలను బంగారు కుటుంబాలుగా దత్తత తీస్తుసుని తమ మంచి హృదయాన్ని చాటుకున్నారు. కాగా ఇప్పటికే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో విద్యాభి వృద్ధికి నిరంతరం కృషి చేస్తూ, మరోవైపు కళాశాల ప్రాంగణమును నందనవనంగా తీర్చిదిద్దిన ప్రిన్సిపల్, నేడు ఇద్దరు పేద విద్యార్థినీలను దత్తత తీసుకోవడంతో అందరి మన్ననలను అందుకుంటున్నారు. కళాశాల ప్రిన్సిపల్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన పట్టాసి చలపతిరావు నాటి నుండి నేటి వరకు విద్యార్థినీలకు మెరుగైన విద్య నందించేందుకు విశేషంగా కృషి చేస్తున్నారు. దీనికి తోడు డ్రాపౌట్ అవుదామనుకున్న విద్యార్థులను దత్తత తీసుకోవడంతో విద్యార్థినీలకు మెరుగైన చదువును అందించాలన్న ఆయన లక్ష్యాన్ని, ఆ దంపతుల మంచితనాన్ని తెలియపరుస్తుంది. ఇదిలా ఉండగా ఇద్దరు పేద విద్యార్థినీలను దత్తత తీసుకొని వారి విద్యాభివృద్ధికి కృషిచేసిన ప్రిన్సిపాల్ అటాసి చలపతిరావు దంపతులను స్థానికులు అభినందించిగా ఇద్దరు విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులు ప్రిన్సిపాల్ దంపతులకు తమ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ శశి కుమార్, అధ్యాపకులు డాక్టర్ బలరాం, డాక్టర్ స్వర్ణలత అన్నపూర్ణ, డాక్టర్ సుభాన్, డాక్టర్ లక్ష్మి, కుమారి, కొర్రా సునీల్ కుమార్, అధ్యాపకేతర సిబ్బంది గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఏటపాకలో స్వస్థనారి సశక్త పరివార్ అభియాన్ కార్యక్రమం

**ఏటపాక, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఎటపాక గ్రామం లో డాక్టర్ దుర్గాప్రసాద్ ఆద్వర్యం లో స్వస్థ్ నారీ స శక్త్ పరివార అభియాన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.దీనిలో భాగంగా గ్రామం లో వైద్య శిబిరం నిర్వహించి మహిళలు గర్భిణీ బాలింత లకు వైద్య పరీక్షలు చేశారు. అలాగే ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు ఆరోగ్యం పై పలు సూచనలు ఇచ్చారు మహిళలకు వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు ఆరోగ్యవంతమైన మహిళలతో ఆ కుటుంబం బలమైనది గా ఎదుగుతుంది అని అన్నారు గర్భిణీ లో క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. గర్భిణులు తప్పనిసరిగా ఆసుపత్రిలో పరీక్షలు చేయించుకోవాలని దీంతో తల్లి బిడ్డ సురక్షితంగా ఉంటారన్నారు అని అన్నారు.గర్భిణీలు వ్యాక్సినేషన్ వేయించుకోవాలని సూచించారు క్యాన్సర్ వంటి వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలన్నారు మూడు వారాలకు దగ్గు ఉంటే తప్పకుండా క్షయపరీక్ష చేయించుకోవాలనీ సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ వెంకటేశ్వర్లు , జడ్పీటీసీ సుస్మిత టీడీపీ నాయకులు సంపత్ బీజేపీ రాష్ట్ర నాయకులు సతీష్ నవీన్ గ్రామ కమిటీ అధ్యక్షులు వెంకన్న బీజు సత్యవాణి లీలిబీశి లు తివిల్బీ హెల్త్ అసిస్టెంట్ లు ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులు సమస్యలు కోసం సీఐటీయూ ధర్నా

**మోతుగూడెం ప్రభాతవార్త**



అల్లూరు జిల్లా చింతూరు మండలం మోతుగూడెం గ్రామంలో ఉన్న ఏపి జెన్ కో సంస్థ నందు పనిచేస్తున్న సుమారుగా 120 మంది కాంట్రాక్టు కార్మికులుని పర్మినెంట్ చేయాలనీ నెలకి 46000 వేతనం ఇవ్వాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కింద పది లక్షల రూపాయలు ఇవ్వాలని తెలంగాణ గవర్నమెంట్ ఇచ్చిన విధంగా కాంట్రాక్ట్ కార్మికులకు కోటి రూపాయలు ఇన్సూరెన్స్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ కూడా అమల పరచాలని మరియు అన్లిమిటెడ్ మెడికల్ పాలసీని అమలపరిచి హెల్త్ కార్డు ఇవ్వాలని డిమేండ్ చేసారు యాజమాన్యం స్పందించి న్యాయమైన కోరికలు తీర్చకపోతే, ఆందోళన చేయుటకు యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ సిద్ధంగా ఉన్నది. ఈ కార్యక్రమంలో యునైటెడ్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ కమిటీ సభ్యులు చింతా రాంబాబు రీజనల్ ఒక్కోసాధికారి బీవీ రమణ కాంట్రాక్ట్ కార్మికులు రీజనల్ ట్రజరర్ న్యాసిరావు బ్రాంచ్ ప్రెసిడెంట్ ప్రేమ్ సన్ తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు వెంటనే పరిష్కరించాలి?

**మోతుగూడెం, ప్రభాతవార్త**



విద్యుత్ ఉద్యోగుల న్యాయమైన దీర్ఘ కాలిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఈ రోజు మోతుగూడెంలో లోయర్ సీలేరు జేఏసి సభ్యులు శాంతి ర్యాలీ నిర్వహించి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.బాలకృష్ణ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏపీ జెన్ కో యాజమాన్యం నికి వివేదిస్తామని చెప్పారు. ఈ శాంతి ర్యాలీ లో వేమగిరి.కిరణ్ పర్సా.ఆనంద్ బాబు, ప్రసాదు రామారావు నాగిరెడ్డి.నాగేశ్వరరావు రాంప్రసాద్ తదితరులు సుమారు 50 మంది ఉద్యోగులు కార్మికులు కాంట్రాక్ట్ కార్మికులు, ఇంజనీర్లు పాల్గొన్నారు.

## గిరి కైలాస క్షేత్రంలో ఘనంగా ప్రారంభం

**ఐనా దుర్గా దేవి నవరాత్రి ఉత్సవాలు**

**పాడేరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త**



అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు ప్రసిద్ధ గిరి కైలాస క్షేత్రంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా దుర్గా దేవి నవరాత్రి ప్రారంభోత్సవ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. దుర్గ నవరాత్రుల్లో భాగంగా ఏర్పాటు చేసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి శక్తి ఈస్వరూపం, తొలి రోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిస్తున్నారు. భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఆలయ చైర్ పర్సన్ కొట్టగుల్లి భాగ్యలక్ష్మి, డాక్టర్ తమర్భ నర్సింగరావు దంపతులు, ధర్మకర్త మండలి సభ్యులు కొట్టగుల్లి రమాదేవి , కొట్టగుల్లి సుబ్బారావు, ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామశాస్త్రి, ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకటరత్నం, వంజంగి కాంతమ్మ, పాడేరు సిఐ దీనబంధు,ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు, కొమ్మాజి వెంకటరమణ, యాదగిరి శ్రీనివాసరావు, కీముడు ప్రభాకర్ రావు, వాంతినభ రాజబాబు పోతురాజు రమేష్ నాయుడు,బాబురావు , కోనే శివ, పత్తి మూర్తి గురు స్వామి గారు వియ్యపు ఏడుకొండలస్వామి, మధు కుమార్, రాజు క్రాంతి లిఖిత్ కుమార్ కొండబాబు వెంకటరమణ సింహాద్రి, జాను, సురేష్ తదితరులు పాల్గొన్నారు

## టిడిపి సీనియర్ నాయకుడుని ఏ. ఐ. సి సి డైరెక్టర్ పరామర్శ

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**



దొనెలపాలెం గ్రామ సీనియర్ నాయకుడు, 88 బూత్ ఇన్ ఛార్జి నమ్మి అప్పారావు కిడ్నీ సమస్య వైద్య సేవలు పొంది ఇంటి వద్దే ఉంటున్నారు. సోమవారం ఆప్పారావు వారి నివాసానికి మండల టిడిపి అధ్యక్షులు, లబ్బర్తి ఎంపిటిసి, ఏ. ఐ. సి. సి డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరామర్శించారు. ఎమ్మెల్యే దృష్టికి సమస్యను తీసుకొని వెళ్లి సహకారం అందేలా చూస్తానని అన్నారు. ధైర్యంగా ఉండాలన్నారు. ఈకార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, గడుఒకుర్తి పంచాయితీ టిడిపి ఇన్ చార్జి ముర్ల వీరబాబు, టిడిపి సీనియర్ నాయకులు రెడ్డి రమణ, వెలిశెట్టి భద్రం, మరిచర్ల శ్రీను,జెట్టి మధుశేఖర్, పెదిరెడ్ల సత్యనార్దాయణ, పాల్గొన్నారు.

## మూడు నెలల్లో మ్యూజియం నిర్మాణం పూర్తి చేయండి

**- మండలంలో విస్తృతంగా పర్యటఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీ పూజ**

**చింతపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణం పనులు మూడు నెలల్లో పూర్తి చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి తిరుమణి శ్రీ పూజ ఆదేశించారు. మండలంలోని లంబసింగి వద్ద రూ 35 కోట్ల నిర్మిస్తున్న స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం పనులను సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా పిఓ మాట్లాడుతూ గిరిజన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పర్యాటకులను ఆకర్షించే విధంగా స్వాతంత్ర సమరయోధుల మ్యూజియం నిర్మాణ పనులు పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులనుఆదేశించారు. నిర్మాణ పనుల్లో పటిష్టమైన నాణ్యతలను పాటించాలని స్పష్టం చేశారు. ప్రహరీ నిర్మాణానికి ఏర్పడిన భూ సమస్యను రైతులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రహరీ గోడకు భూములు కేటాయించిన రైతులకు ప్రత్యామ్నాయంగా భూములు అందిస్తామని చెప్పారు. రాజు బంద గ్రామంలో నిర్మించిన మల్టీపర్పస్ సామాజిక భవనాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. భవనాన్ని సంబంధిత శాఖలకు అప్పగించి వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. గ్రామంలో ఉన్న అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. చిన్నారులకు నాణ్యమైన పోషకాహారాలను అందించాలని ఆదేశించారు. అంగన్వాడీ కేంద్రం రికార్డులను తనిఖీ చేశారు.లంబసింగి జంక్షన్లో ఐటీడీఏ నిర్మించిన అతిథి గృహాన్ని ఆమె పరిశీలించారు. అన్ని వసతులు సమకూర్చి ఈ పర్యాటక సీజన్లో పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొని వస్తామని పేర్కొన్నారు. అనంతరం చింతపల్లి కాఫీ పల్పింగ్ యూనిట్ పరిశీలించారు. మ్యాక్స్ సొసైటీ సభ్యులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మళ్లీ వచ్చి సొసైటీ సభ్యులు కాఫీ రైతులతో సమావేశం నిర్వహిస్తామని చెప్పారు. మ్యాక్స్ సంస్థ సమస్యలను పరిష్కరిస్తామని కాఫీ రైతులకు గిట్టుబాటు ధర అందిస్తామని స్పష్టం చేశారు. కాఫీ పల్పిన్ యూనిట్ నిర్వహణను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఎ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి. డేవిడ్ రాజు, టి.సి.ఆర్.ఎం.టి. ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మందా రాణి, ఏ ఈ యాద కిషోర్, ట్రైకార్ సహాయకులు ఎన్ సీతారామయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉర్లాకులపాడు పంచాయతీ ఏర్పాటు చేయండి..

**- మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ**

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**



మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడు గ్రామాన్ని కోసూరివారివీధి, జి శరభవరం గ్రామాలతో కలిపి కొత్త పంచాయతీ ఏర్పాటు చేయాలని సోమవారం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ ను 200 మంది గిరిజనులతో కలిసి మాజీ జడ్పీటీసీ కోసూరి బుజ్జి చిన్నాలమ్మ, మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు వినతి పత్రం అందజేశారు. మారేడుబాక పంచాయితీ కేంద్రానికి వెళ్ళాలంటే 30 కి. మీ ఒక వైపు ప్రయాణం చేయాలని గిరిజనులు పి. ఓ కు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొచ్చా కాసులమ్మ కోసూరి మల్లిరెడ్డి, కోసూరి వీరబాబు, జోగిరెడ్డి, కాకూరి నూకాలమ్మ, రామిశెట్టి గంగ, కుమారి, కోసూరి విజయశాంతి, జిగటాపు దొంగబ్బాయి 200 మంది పాల్గొన్నారు.

## రండి... రహదారిని చూద్దాం.. ఎమ్మెల్యేలు కలెక్టర్లకు ఆహ్వానం..

**- వాస్తవం లేకపోతే ఏ చర్యలు కైనా సిద్ధం.. గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎల్. రామారావు**

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా ప్రజలకు నిత్యం వినియోగించే జె. అన్నవరం.. ఏలేశ్వరం ఆర్ అండ్ బి. రహదారిని రెండు జిల్లా ప్రజలు కోసం ఒక్కసారి వచ్చి చూడాలని అల్లూరి, కాకినాడ కలెక్టర్లు, ప్రత్తిపాడు, రంపచోడవరం ఎమ్మెల్యే లను గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు లోతా రామారావు ఆహ్వానిస్తున్నారు. ఆరోడ్డు కోసం ఈ నెల 12 తేదీన ధర్నా, వంటావార్పు తో రాత్రి 8 గంటల వరకూ ధర్నా కొనసాగిందన్నారు. నాతో పాటు ధర్నా పాల్గొన్న వారిపై అడ్డతీగల పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేశారని రామారావు వెల్లడించారు.. ఆరోడ్డును చూసి వాస్తవం లేకపోతే నన్ను, నాతో పోరాటం చేసిన వారిపై ఏ చర్యలు తీసుకొన్నా సిద్ధంగా ఉన్నానని అన్నారు. రోడ్డులు గుంత లు పూడ్చాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించడం హర్షణీయమన్నారు. ఆదేశాలు ఇచ్చి వారం రోజులు అవుతున్న 500 మీటర్లు కుడా గుంతలు పూడ్చలేదన్నారు. కాని రోడ్డు సమస్య శాశ్వత పరిస్కారం కాకపోతే వచ్చే నెల 10 తేదీన మరో ధర్నా చేయనున్నామని పత్రికా ప్రకటనలో రామారావు పేర్కొన్నారు.

## కొమరాపురం..పాకవెల్తీ బి.టి రహదారికి మరమ్మతులను చేయించండి

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**



వాతంగి పంచాయితీ కొమరాపురం నుండి లోదొడ్డి పంచాయితీ పాకవెల్తీ గ్రామం వరకూ 2014..15 సం గిరిజన సంక్షేమ ఇంజనీరింగ్ శాఖ పర్యవేక్షణలో వేసిన బి.టి.రహదారి నేడు గోతులు మయంగా మారిందని వాతంగి పంచాయితీ ఉపసర్పంచ్ రాళ్లగడ్డ అర్జున్ సోమవారం రంపచోడవరం ఐ.టి.డి.ఏలో జరిగిన ప్రజావాణి లో ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ కు అర్జీని ఇచ్చారు.వాతంగి, లోదొడ్డి పంచాయితీల్లో గల వాతంగి, ఒకుర్తి, ఒగిపాలెం, బట్టావారి వీధి, లోదొడ్డి, పూదేడు, కొత్త పూదేడు, కిండంగి, పాకవెల్తీ, కేశవరం గ్రామాల్లో గల గిరిజన ప్రజనీకానికి విద్య, వైద్యం, నిత్యవసర వస్తువులు, మండల కేంద్రానికి వెళ్ళాలన్నా రహదారి కీలకమని పి. ఓ కు అర్జున్ సమస్యను వివరించారు. బి. టి. రహదారి గోతులు పడటంతో ద్విచక్ర వాహన దారులు కూడా ప్రమాదాలకు గురవుతున్నారని అర్జీలో పేర్కొన్నారు.రహదారి పరిస్థితిని ఇఇ పి. ఓ కు తెలిపారు. రహదారి మరమ్మత్తుల పట్ల సానుకూలంగా పి. ఓ స్పందించారని అర్జున్ వెల్లడించారు.

## కార్మికుల పని గంటల పెంపుపై సిఐటియు ధర్నా

**అరకులోయ, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**




కార్మికుల పని గంటలను పెంచే ప్రభుత్వ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ సోమవారం సిఐటియు అల్లూరి జిల్లా యూనిట్ అరకు లోయలో ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ "ప్రభుత్వం కార్మికుల సమస్యలను పట్టించుకోకుండా, పెట్టుబడిదారుల కోసమే పనిచేస్తోందన్నారు. ఎనిమిది గంటల పని సమయాన్ని 13 గంటలకు పెంచడం అన్యాయమని విమర్శించారు. రోజంతా పనిలో గడిపి రాత్రి ఇళ్లకు చేరే సమయంలో మహిళా కార్మికులకు భద్రతా సమస్యలు పెరుగుతాయని చెప్పారు. పని గంటలు పెంచడం ఉన్న కార్మికులకు తమ కుటుంబాలను చూసుకునే పరిస్థితి కూడా ఉండదని ఆయన అన్నారు. కనీస వేతన చట్టం, అలవెన్సులు, మౌలిక సదుపాయాలు, ఉద్యోగాల శాశ్వతీకరణ, ఈ ఎస్ ఐ, పి ఎఫ్ వంటి అంశాలను పట్టించుకోని ప్రభుత్వం, పని గంటల పెంపు పై అసెంబ్లీలో తీర్మానం చేయడం దుర్మార్గమని ఆయన తీవ్రంగా ధ్వజమెత్తారు. కార్మికులను ఉద్దేశపూర్వకంగా హింసించే విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోందని మండిపడ్డారు. ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోకపోతే రాష్ట్రవ్యాప్తంగా కార్మికుల సమ్మెలో భాగంగా అల్లూరి జిల్లాలో ఉధృతమైన పోరాటాలు తప్పవని ఉమామహేశ్వరరావు హెచ్చరించారు. అరకులోయలో పర్యాటక సీజన్ ప్రారంభమవుతున్న నేపథ్యంలో వందలాది టూరిజం కార్మికులు సమ్మెలోకి వస్తే, ప్రభుత్వానికే భారమవుతుందని ఆయన తెలిపారు.

## విభజించకండి ఒకేచోట పునరావాసం కల్పించండి

**వి.ఆర్.పురం,సెప్టెంబర్22, ప్రభాతవార్త**



పోలవరం ప్రాజక్ట్ ముంపు గ్రామాలైన చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని, గుండుగూడెం, చింతరేవుపల్లి గ్రామాల్లోని నిర్వాసిత గిరిజనులను పునరావాసం కల్పించే విషయంలో విభజించ కుండా, తమకు ఒకేచోట పునరావాసం కల్పించాలని బాధిత గ్రామాల గిరిజనులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ మేరకు సోమవారం చింతరేవుపల్లి గ్రామానికి చెందిన స్థానిక సర్పంచ్ పిట్టా.రామారావు, పిసా కమిటి ఉపాధ్యక్షులు కోటం. జయరాజులు చింతూరు ఐటిడిఎ కార్యాలయంలో ఎస్.టి.సి బాలకృష్ణ రెడ్డిని కలిసి వినతి పత్రం అందించారు. అనంతరం వారు ప్రభాతవార్తతో మాట్లాడారు. ఇందుకు సంభందించిన వివరాలిలా ఉన్నాయి. చిన్నమట్టపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గుండుగూడెం, చింతరేవుపల్లి రెండు గ్రామాలు, ఊర్లు ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు గ్రామాన్ని అంటుకొని గ్రామం రెండు గ్రామాలు కలిసే ఉన్నాయి. ఈ రెండు గ్రామాల్లో మొత్తం పిడిఎఫ్ కుటుంబాలు 160 ఉండగా, అధికారులు గుండుగూడెం క్రింద 55, చింతరేవుపల్లి క్రింద 105 కుటుంబాల చొప్పున విభజించి, వీరికి వేర్వేరు చోట్ల పునరావాసం కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారు. పునరావాసం వేర్వేరుగా ఇవ్వాలని చూస్తున్న అధికారులు, వారికి భూమికి బదులుగా కల్పించనున్న 149 ఎకరాల సాగు భూమి మాత్రం ఒకేచోట కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. దీంతో ముత్తాతల కాలం నుండి ఇప్పటి వరకు కలిసున్న తమను ప్రభుత్వం పునరావాసం పేరిట వేరు చేయవద్దని, వారు వేడుకుంటున్నారు. ఐటిడిఎ కార్యాలయంలో ఎస్.టి.సికి వినతి పత్రం అందజేసిన వారిలో చింతరేవుపల్లి, గుండుగూడెం గ్రామస్తులు మడివి.బాలరాజు, పాయం.సత్యనారాయణ, సోడి.రవి, కుంజా.రామారావు తదితరులు ఉన్నారు.




## ప్రధాని మోడీ, ఆర్థిక మంత్రికి పాలాభిషేకం

**చోడవరం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ స్లాబులను నాలుగు నుంచి రెండు శాతానికి తగ్గించడం ద్వారా సుమారు 400 రకాల వస్తువులకు పన్నులు తగ్గించడం కారణంగా చోడవరం మండలం బిజెపి కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కి పాలాభిషేకం నిర్వహించి ప్రజల తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు దేవరపల్లి లక్ష్మీనరసింహరావు, చంటి, బుద్ధ అమర్నాథ్,భూపతి జనార్ధన్, నల్ల తాతాజీ , సదరం సూర్యనారాయణ, నాయకులు దాడి వెంకటలక్ష్మి, పసుమర్తి సతీష్ పోతల శ్రీనివాస్ మలురోతు భాస్కరరావు, రావి వరప్రసాద్, బైన కామేశ్వరరావు, డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బాలికల ఆత్మరక్షణ విద్యలో ఉచిత శిక్షణ

**చోడవరం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



చోడవరం గణేష్ డిఫెన్స్ అకాడమీ, క్రీడా భారతి ఆధ్వర్యంలో దసరా సెలవులు సందర్భంగా బాలికల ఆత్మరక్షణ విద్యలో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని గణేష్ డిఫెన్స్ అకాడమీ డైరెక్టర్ ఎన్ ఐ ఎస్ కోచ్ పుల్లేటి గణేష్ సోమవారం తెలిపారు.ఆసక్తి గల అభ్యర్థులు గణేష్ అకాడమీని సంప్రదించాలన్నారు. ఈ శిక్షణ తరగతులు ఉదయం 6 గంటల నుండి 7:30 వరకు సాయంత్రం నాలుగున్నర నుండి 6 గంటల వరకు. గణేష్ డిఫెన్స్ అకాడమీ ప్రాంగణంలో నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. అభ్యర్థులు ఈ క్రింది నెంబర్ కు తెలపాలన్నారు. 9642081090

## శరన్నవాత్రులు ప్రారంభం

**కశింకోట, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**



కశింకోట ధరి పిసినికాడ ఏరియా శ్రీ కనకదుర్గ ఆలయంలో సోమవారం నుండి దసరా ఉత్సవాలలో భాగంగా శరన్నవ రాత్రులు ఘనంగా ప్రారంభం అయ్యాయి. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మాలధారణ స్వీకరించారు.ఈ సందర్భంగా అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీబాల త్రిపుర సుందరిగా దర్శన మిచ్చిన అమ్మవారు అనకాపల్లి మండలం పిడినికాడ ఏరియా శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో సోమవారం శ్రీబాల త్రిపుర సుందరిగా శ్రీ కనక దుర్గ అమ్మవారు దర్శనమిచ్చారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.భక్తులకు అసౌకర్యం కలుగకుండా ఆలయ నిర్మాణ కర్త నడిగట్ల ప్రసాద్ ఏర్పాట్లు చేశారు.

## ముఖ్యమంత్రిని కలిసిన బుద్ద

**అనకాపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు ఈ గవర్నెన్స్ సదస్సు కి సోమవారం విశాఖపట్నం నేవెల్ పోస్టల్ బ్యాటరీ హెలిప్యాడ్ వద్దకు విచ్చేసిన సందర్భంగా మాజీ శాసన మండలి సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాక కార్యదర్శి బుద్ద నాగ జగదీశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్టీ విషయాలు జగదీశ్ ని అడిగి తెలుసుకున్నారు.

## శరన్నవ ఉత్సవాలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్

**అనకాపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్స వాలు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మండపంలో శ్రీ గణపతి పూజ పుణ్యా వచనం దీక్ష సంకల్పం కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, హోమాలు అమ్మవారు కుంకుమ పూజలు ప్రారంభించారు. దసరా శరన్నవరాత్రి ఉత్స వాలను జిల్లా కలెక్టర్ విజయకృష్ణన్ ప్రారంభించారు. ముందుగా ఆలయానికి వచ్చిన ఆయన కు ఆలయ సహాయ కమిషనర్ సుధారాణి, ఉత్స వ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగశ్రీను ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు మొదటి రోజు ఉచిత భోజనం విరాళ దాత దాడి ఆది శివ నూకరాజు, కాండ్రేగుల యోగ వినోద్ కుమార్ అన్న సమారాదాన్ని ప్రారంభించారు.కార్యక్రమంలో. ఆలయ ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు.

## శ్రీవారి హుండీ ఆదాయం లెక్కింపు

**అనకాపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



స్థానిక దేవుని గుమ్మం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో సోమవారం హుండీ లెక్కింపు జరిగింది. శ్రీవారి హుండీ ఆదాయం 52 రోజులకు 3,58,978/ లు నగదు, వెండి మొత్తం కాటా వేయించగా 004,580, 000 (నాలుగు కేజీల 580 గ్రాములు) బంగారం 9 గ్రాములు, గీలీతి 20 డాలర్ ఒక నోటు, స్వామివారికి భక్తులు సమర్పించుకు న్నారని దేవాలయం మాజీ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, బి మురళి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అధికారులు, ధర్మకర్తలు అర్చకులు పాల్గొన్నారు.

## కామాక్షిదేవి ఆలయంలో దేవినవరాత్రులు ప్రారంభం

**అనకాపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



నిదానదొడ్డిలో వేంచేసియున్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రి మహోత్స వాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారి ఉత్స వ విగ్రహాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాల నిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపులు ప్రారంభించారు. వేల్పుల వీధి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు పొన్నాడ వెంకట సత్యనరసింహ ఆచారి (పెదబాబు), ప్రధాన కార్యదర్శి యండపల్లి మోహన్ బ్రహ్మజీ, కోశాధికారి కిల్లాడ శ్రీనివాసరావు, పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వెదురుపాటి సుందరయ్య (బాబి), పట్టణ కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు కోరుకొండ వెంకటరావు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యలపై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు

### - కలెక్టర్ విజయ క్రిష్ణన్

**అనకాపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డిఆర్ఓ వై.సత్యనారాయణ రావు, ప్రత్యేక ఉప కలెక్టర్ (ఏ పీ ఐ ఐ సి) అనిత లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమే చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించారు. అనంతరం పరిష్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా



మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా, తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్ళి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణీత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. సోమవారం జరిగిన పి.జి.అర్.ఎస్.లో 241 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి మనందరి లక్ష్యం..

### - అందుకోసం ప్రతి ఒక్కరితో మాట్లాడాలి: టిడిపి నేత "కొప్పిసెట్టి"

**నక్కపల్లి,ప్రభాతవార్త**



ఆర్సిల్ మిట్టల్ స్టీల్‌ప్లాంట్ ప్రజాభిప్రాయ సేకరణకు మన ప్రాంతంలో ఉన్న ప్రజలందరూ సహకరించే విధంగా అభివృద్ధికి మనందరం ఒకటే అనే విధంగా వారిని చైతన్య పరచాల్సి న అవసరం మనందరి పైన ఉందని టిడిపి పాయకరావుపేట నియోజకవర్గం కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ సోమవారం రాష్ట్ర హోం మంత్రి ఆదేశాల మేరకు క్యాంప్ కార్యాలయం వద్ద నియోజవర్గ కూటమి పార్టీల ముఖ్య నాయకులతో కలిసి సుదీర్ఘంగా చర్చించారు. ఈ నెల 27వ తేదీన నక్కపల్లి లో జరగబోయే అర్సెర్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కర్మాగారం నిర్మాణంపై ప్రజాభిప్రాయ సేకరణ నేపథ్యంలో ముందస్తుగా సమన్వయ కమిటీ సభ్యులతో రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఆదేశాల మేరకు మాట్లాడారు. ఈ సమావేశంలో నియోజకవర్గ కన్వీనర్ కొప్పిశెట్టి వెంకటేష్ ముందుగా నాయకులతో చర్చిస్తూ పలు విషయాలు మాట్లాడారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ లు కలసి పాయకృపటి నియోజకవర్గ నక్కపల్లి ప్రాంతాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత ఆధ్వర్యంలో పారిశ్రామికంగా అభివృద్ధి చేయాలని ఏకైక ఆలోచనతో సహకరిస్తున్నందుకు ఈ సందర్భంగా వారికి ఈ ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా మన ప్రాంతం అభివృద్ధికి అందరూ మంచి ఆలోచనతో ఉన్నారని తెలియజేసేటట్లు ఈ కార్యక్రమం జరగడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ప్రాంత అభివృద్ధి విషయమై రైతులకు ప్రజలకు వాస్తవాలను తెలియజేసేటట్లు పరిశ్రమ వస్తే ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయనేది వారందరికీ తెలియజేయాల్సి న అవసరం ఉందని, 27వ తేదీ లోపల ప్రతి ఒక్కరిని కలిసి ఈ విషయాన్ని తెలియచేయాలని, అందర్నీ అన్ని వర్గాలని సమయత్వం చేయాల్సి న అవసరం అందరిపైన ఉందని అన్నారు. ఈ సమావేశంలో నాలుగు మండలాల అధ్యక్షులు చించలపు ప్రదీప్, అమలకంటి అబద్ధం, గింజాల లక్ష్మణరావు, పెట్ల లింగం నాయుడు, పాయకరా వుపేట పట్టణ పార్టీ అధ్యక్షులు యాల్ల వరహాలబాబు, మార్కెట్ యార్డ్ చైర్మన్ దేవర సత్యనారాయణ, సీనియర్ రాష్ట్ర నాయకులు ఏజర్ల వినోద్ రాజు, కురందాసు నూకరాజు, మజ్జూరి నారాయణరావు, నాటక రంగా రాష్ట్ర డైరెక్టర్ పల్లా విలియం కేరి, అల్లు నరసింహుర్తి, పిఏసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి, గుర్రం రామకృష్ణ, చిక్కాల శ్రీనివాస్, జానకి శ్రీను, కలిగట్ల శ్రీను, గూటురు శ్రీను, పెదిరెడ్డి శ్రీను, వెలగ శ్రీను, వైబోయిన రమణ, గొల్లపల్లి నాగు, పెద్దిరెడ్డి పండు, రాజన ఆది, పడాల కోటి, బోడపాటి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పది విద్యార్థులకు ఒకేషనల్ కోర్సుపై అవగాహన

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని గొడిచెర్ల గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఒకేషనల్ కోర్సు ల్లో భాగంగా ఎలక్ట్రానిక్స్ ఐటి/ఐటి ఈయస్ అభ్యసిస్తున్న విద్యార్థులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దొంకాడ నందుగల దొరబాబు సెల్ పాయింట్ ను, దోసలపాడు నందుగల కంప్యూటర్ ఇంటర్నెట్ షాప్ ను సందర్శించారు. కంప్యూటర్ ఆపరేటర్ మాట్లాడుతూ ఒకేషనల్ టెక్నికల్ కోర్సె స్ ద్వారా ఉన్నత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు త్వరగా లభిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో వృత్తి విద్యా ఉపాధ్యాయులు యం. సాయి చందు, బి. లలిత ఉన్నారు.

## గ్రామాల్లో ఎంపీడీవో పర్యటన.!


**నక్కపల్లి, ప్రభాతవార్త**



ఎస్. రాయవరం. ఎంపిడిఓ పి.మీనాకుమారి,డిప్యూటీ ఎంపిడిఓ బంగారు సత్యనారాయణ మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో పర్యటించి స్వామిత్వ సర్వే అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు. పెనుగోళ్లు,ధర్మవరం, పెదగుమ్మ లూరు గ్రామాలలో ఇంటింటికి శానిటేషన్ కార్యక్రమాలు అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు. తడి పొడి చెత్త లను వేరుచేసి పంచాయతీ పారిశుధ్య సిబ్బందికి ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పించారు.

## బాధిత కుటుంబ సభ్యులకు ముఖ్యమంత్రి సహాయనిది అందజేత

**కసింకోట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



మండలంలోని నరసింగబిల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవుశాత్తు మరణించిన కరణం సత్యరావు ఇంటికి అనకాపల్లి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పీల గోవింద సత్యనారాయణ, టీడీపీ శ్రేణులతో కలిసి వెళ్లి సోమవారం భాదిత కుటుంబ సభ్యులను పరామర్శిం చారు. ఈ సందర్భంగా ఆయన గ్రామానికి చెందిన ఇటీవల ప్రమాదవుశాత్తు మరణిం చిన టీడీపీ కార్యకర్త కరణం సత్యరావు ఇంటికి వెళ్లి పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ నుండి మంజూరు అయిన ఐదు లక్షల రూపాయిల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతకుముందు గ్రామంలోని పర్యటించిన ఆయన టీడీపీ శ్రేణులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## పలు దేవాలయాల్లో ప్రారంభమైన దేవినవరాత్రులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పలుచోట్ల పలు దేవాలయాలు దసరా నవరాత్రి మహోత్స వాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారి ఉత్స వ విగ్రహాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండలంలోని పలుచోట్ల అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ఏర్పాటు చేశారు. మండలంలోని వేంపాడు తోపాటు కాగిత, నక్కపల్లి ,ఉపమాక, బంగారమ్మపేట గ్రామాల్లో అమ్మవారిని ప్రత్యేక ఆకర్షణతో ఏర్పాటు చేశారు వేంపాడు సెంటర్ వద్ద ఏర్పాటుచేసిన అమ్మవారి విగ్రహం వద్ద కల్లేపల్లి చిన్న అప్పలరాజు (బాబ్జి రాజు) చంద్రావతి, దంపతుల కుటుంబీకులు ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. గోసల శ్రీకాంత్ తో పాటు పలువురు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారి మాల ధారణ ధరించి బోనాలతో ఊరేగింపులు నిర్వహించారు.

## అంధకారంలో పట్టణం.. గాలి వాన బీభత్సం సృష్టించింది..

### - మున్సిపాలిటీ, విద్యుత్ శాఖ, రెవిన్యూ శాఖ, శ్రమిస్తున్న సిబ్బంది..

**ఎలమంచిలి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



పట్టణంలో ఆదివారం మధ్యాహ్నం సృష్టించిన గాలి వాన పట్టణములోని చాలా ప్రాంతాలలో చెట్లు నేలకొరిగాయి విద్యుత్ స్తంభాలు విరిగిపోయాయి జనజీవనం స్తంభించిపోయింది. ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ తక్షణం స్పందించి అధికారులను అపరిమతం చేసి అవసరమైతే పక్కనున్న మండలాల నుండి సిబ్బందిని రప్పించి యుద్ధ ప్రాతిపది మీద పనులను చేపట్టే విధంగా చర్యలు తీసుకున్నారు. ఒక ప్రక్కన మున్సి పల్ చైర్ పర్స న్ పిల్లా రమాకుమారి సోమవారం ఉదయం నుండి చెట్లు తొలగింపు విద్యుత్ పునరుద్దించే దిశగా చర్యలు చేపట్టే విధంగా అన్ని శాఖల సిబ్బందిని సమన్వయం చేస్తూ ముందుకు తీసుకెళుతున్నారు.మున్సి పాలిటీ, విద్యుత్ శాఖ, రెవెన్యూ సిబ్బంది అధికారుల పర్యవేక్షణలో ఆదివారం సాయంత్రం నాలుగు గంటల నుండి సోమవారం సాయంత్రం వరకు శ్రమిస్తున్న పూర్తిస్థాయిలో విద్యుత్తును సరఫరా చేయాలని శ్రమిస్తున్నారు, కానీ కొన్ని ప్రాంతాలలో ట్రాన్స్ఫారాలు, విద్యుత్ స్తంభాలు, చెట్లు పడిపోవడంతో వాటిని తొలగించి కొత్త విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికీ పట్టణంలో చాలా వీధుల్లో విద్యుత్ సరఫరా లేదు, 24 గంటలు గడుస్తున్న కరెంటు లేక ప్రజలు నానా వస్తువులు పడుతున్నారు, ఓ పక్క నీరు లేక కరెంటు లేక పిల్లలతో పడుతున్నా అవస్థలు వర్ణాన్నితం. సిబ్బంది అధికారులు కరెంటు సరఫరా చేయడానికి వారు చేపడుతున్న కృషి ప్రశంసలను అందుకుంటుంది.

## సిఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన ప్రగడ నాగేశ్వరరావు

**ఎలమంచిలి,సెప్టెంబర్ 22 ,ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం విశాఖపట్నం నావెల్ కోస్టల్ బ్యాటరీ వద్ద రాష్ట్ర రహదారుల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్, ఎలమంచిలి తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు.

## జాతీయ రహదారిపై బ్లాక్‌స్పాట్స్ పరిశీలన సిఐ అల్లు స్వామినాయుడు

**కసింకోట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



రోడ్డు భద్రతా కార్యక్రమం లో భాగంగా సోమవారం కశింకోట, బయ్యవరం,తాల్లపాలెం జంక్షన్, నర్సి ంగిబిల్లి, ఎన్.జీ.పాలెం ప్రాంతాలలో గుర్తించబడిన బ్లాక్ స్పాట్స్ ను సీఐ ఏ. స్వామి నాయుడు, అనకాపల్లి మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ లీలాప్రసాద్, హైవే అధికారులు కలిసి పరిశీలించారు.ఈ సందర్శనలో సంబంధిత ప్రాంతాల్లో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాల కారణాలను విపులంగా పరిశీలించి, వాటిని నివారించడానికి తీసుకోవలసిన చర్యలను గుర్తించి సంబంధిత శాఖలకు సూచనలు చేశారు. ప్రత్యేకంగా ప్రమాదాలు జరుగుతున్న రహదారి మలుపులు, స్పీడ్ బ్రేకర్లు, లైటింగ్ సదుపాయాలు, ట్రాఫిక్ సైన్ బోర్డులు,రోడ్డు విస్తరణ వంటి అంశాలను సమీక్షించారు.ప్రజల ప్రాణ భద్రత దృష్ట్యా ఇలాంటి ప్రమాద ప్రాంతాలలో తక్షణమే తగిన మార్పులు చేయడం అత్యవసరమని పేర్కొంటూ, ప్రజలు కూడా రోడ్డు నియమాలను కచ్చితంగా పాటించాలనే విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీఐ అల్లు స్వామి నాయుడు గారు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ లీలాప్రసాద్, హైవే అధికారులు పాల్గొన్నారు.

## సిఎం చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన పప్పల చలపతిరావు

**ఎలమంచిలి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సోమవారం విశాఖపట్నం నావెల్ కోస్టల్ బ్యాటరీ హెలిప్యాడ్ సీనియర్ తెలుగుదేశం నాయకులు మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ఘనస్వాగతం పలికారు..

## వైభవంగా శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు ప్రారంభం

**అగనంపూడి ప్రభాతవార్త**



అగనంపూడి నిర్వాసిత గ్రామంలో శ్రీ దుర్గాదేవి నవరాత్రి ఉత్స వాలు ఘనంగా ప్రారంభమైంది. బీసీ కాలనీ, దొంకాడ, పి నమడక, అండమాన్ కొండయ్య వలస, పాతఅ గనంపూడి,అగనంపూడి జంక్షన్ లో వున్న శ్రీ దుర్గాలమ్మ ఆలయంలో శ్రీ శ్రీ శ్రీ దుర్గాదేవి నవరాత్రులు శ్రీ బొర్రమాంబ ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు నుండి మొదలయ్యాయి, దీనిలో భాగంగా మొదటి రోజైన ఈరోజు అమ్మవారు శ్రీ బాలా త్రిపుర సుందరి దేవిగా భక్తులకు దర్శనమిస్తున్నారు.ప్రతిరోజూ విజయవాడ కనకదుర్గ అమ్మవారి ఆలయంలో మాదిరిగానే ఇక్కడ కూడా అవతారాలు అలంకరణ జరుగుతుందని కమిటీ చైర్మన్ చిత్తా గణేష్ తెలియజేసారు. ఈరోజు అమ్మవారిని చాక్లెట్స్ తో అలంకరించడం జరిగింది. పెదమడకలో శ్రీ మాత దుర్గా భవాని అమ్మవారి ఆలయం పెదమడక గ్రామంలో దసరా నవరాత్రుల పది రోజులు శ్రీ మాతా దుర్గా భవాని ఆలయం వారు భవానీలకు పది రోజులు భిక్ష ఏర్పాటు చేశారు ఈ బిక్ష అన్నదానం కార్యక్రమాన్ని జనని వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ విందుల వెంకటరమణ గారు ప్రారంభించారు ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త బల్ల పైడ్రాజు మడగల నూకరాజు వంగలి శేఖర్ కోసూరు నాయుడు మడగల జగదీష్ బల్ రెడ్డి తరుణ్ సాయి బల్లా దేవి సాయి భవాని పలక వరలక్ష్మి పాల్గొన్నారు.

## ప్రారంభమైన దేవి నవరాత్రుల మహోత్సవాలు..

**ఎలమంచిలి ,సెప్టెంబర్ 22 ,ప్రభాతవార్త**



పట్టణంలోని మండలం పరిధిలోని సోమవారం తెల్లవారుజాము నుండి దేవి నవరాత్రులు ప్రారంభమయ్యాయి. భక్తులు పలుచోట్ల మండపాలు ఏర్పాటు చేసి అమ్మవారి నెలకొల్పి తొమ్మిది రోజులు ఘనమైన పూజలు చేయడానికి సిద్ధమయ్యారు. పట్టణంలోని మిలటరీ కాలనీ, హరిజన పేట, ధర్మవరం, మండలంలోని పలు గ్రామాలలో అమ్మవారిని నెలకొల్పారు. మిలటరీ కాలనీలో గత 43 సంవత్స రాల నుండి అమ్మవారి నవరాత్రులు నిర్వహిస్తున్నారు. పండితులు భాగవతుల సాయికుమార్ శర్మ ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. కమిటీ సభ్యులు గౌరవ అధ్యక్షులు ఆదాడి శంకర్రావు, బోదేపు ఆది వెంకటరమణ, సుందరపు బాబ్జి, అప్పికొండ శివరామకృష్ణ, పిల్లా త్రినాథ్, బోదేపు శ్రీనివాస్, సాయిబాబా పాల్గొన్నారు

## ఘనంగా అమ్మవారి బోనాలు..తరలివచ్చిన అమ్మవారి భక్తులు

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని ఎన్. నరసాపురం గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారి బోనాలు ఊరేగింపు సోమవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ ఉత్సా హాన్ని గ్రామ ప్రజలు పెద్దలు యూత్ అందరూ కలిసి బోనాల ప్రదర్శన ఏర్పాటు చేసి మంత్రం 300 మంది భవానీ లకు భిక్ష ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా గురుభవాని దవర్సి ంగు రాంబాబు తో పాటు పలువురు భవానీలను గ్రామ సర్పంచ్ పళ్ళ నాగరత్నం, చిన్నబ్బాయి దంపతులు సత్కరించారు.

## గ్రామాల్లో మంచినీటి సమస్య.. స్పందించిన రాష్ట్ర హోం మంత్రి "అనిత"

**నక్కపల్లి, ప్రభాతవార్త**



మండలంలోని పలు గ్రామాల్లో మంచినీటి సమస్య తో గత నాలుగు రోజులుగా ఇబ్బంది పడుతున్నారు. తరచు ఈ పరిస్థితి వస్తుందని, కానీ ఇళ్ల వద్ద బోర్లు ఏర్పాటు చేసుకుందామంటే ఉప్పునీరు తప్ప ఎక్కడ కూడా మంచినీటి బోరు పడే పరిస్థితి లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటువంటి పరిస్థితుల్లో త్రాగునీరు ఒక్కరోజు నిలిచిపోయిన చాలా అవస్థలు పడాల్సి న పరిస్థితిని పలువురు మహిళలు స్థానిక విలేకరులు ఎదుట వాపోయారు. ఈ విషయంపై పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ గత నాలుగు రోజుల నుంచి త్రాగునీటికి ఇబ్బంది పడుతున్నామని, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు చెప్పినప్పటికీ ఏ ఒక్కరు పట్టించుకోలేదని అన్నారు. ఇటువంటి పరిస్థితి ఉంటే ఏ విధంగా ప్రజలకు సమాధానం చెప్పాలని ఆయన అన్నారు. ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో పాటు డీఈ పనితీరుపై బుజ్జి మండిపడ్డారు. ఇదే కాకుండా మండలంలోని డిఎల్ పురం గ్రామంలో త్రాగునీటి సమస్య అధికం కావడంతో ఆర్డబ్ల్యూఎస్ అధికారులు పనితీరుపై మండిపడుతున్నారు. తరచూ త్రాగునీటి సమస్య గ్రామంలో ఉత్పన్నమవుతుందని, ఈ విషయం ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకుండా వ్యవహరిస్తున్నారని ,నేరుగా ఆ గ్రామ మాజీ ఎంపీటీసీ గింజల వెంకటరమణ సోమవారం జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశారు. ప్రతిష్టాత్మకంగా ప్రారంభమైన జలజీవన్ మిషన్ పనులు ఎక్కడ కూడా సక్రమంగా జరగలేదని అటు డిఎల్ పురం గ్రామంతో పాటు ఇటు ఉపమాక గ్రామంలో కూడా అదే పరిస్థితి అని కొప్పిశెట్టి బుజ్జి తో పాటు వెంకటరమణ కూడా స్థానిక విలేకరులు తెలిపారు. ఉపమాక గ్రామంలో నాలుగు రోజుల నుంచి ఉన్న మంచినీటి సమస్యను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత దృష్టికి వెళ్లడంతో తక్షణమే స్పందించిన ఆమె జిల్లా అధికారులతో మాట్లాడారు. మంచినీటి విషయంలో ఏ ఒక్కరు నిర్లక్ష్యంగా ఉన్నా సంబంధిత అధికారులపై చర్యలు తప్పు అని, ఇదే కాకుండా ఏ గ్రామం నుంచి ఫిర్యాదు వచ్చిన ఊరుకునేది లేదని హెచ్చరించారు. గ్రామంలో మంచినీటి సరఫరా తక్షణమే జరిగేటట్లు చూడాలని సూచించారు. స్పందించిన రాష్ట్ర హోం మంత్రి అనిత పని తీరుపట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

## గాయత్రి దేవి అవతారంలో దర్శనమిచ్చిన వాసవి మాత

**చోడవరం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



దసరా సందర్భంగా చోడవరం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు ఆలయంలో సోమవారం నుంచి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తొలిరోజు అమ్మవారు గాయత్రీ దేవి అలంకరణలో భక్తులకు ఆలయ చిగురు అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకం నిర్వహించారు. అనేకమంది భక్తులు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదల స్వీకరించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## డిగ్రీ కళాశాల లో రెండో విడత అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**చోడవరం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మొదటి విడత అడ్మిషన్లు పూర్తయ్యాయని రెండో విడత అడ్మిషన్ రిజిస్ట్రేషన్ కొరకు కళాశాలలో సంప్రదించాలని కళాశాల ప్రిన్సిపాల్ పీ కిరణ్ కుమార్ సోమవారం తెలిపారు. మొదటి విడత లో రిజిస్ట్రేషన్ చేసుకోకుండా మిగిలిపోయిన విద్యార్థులు ఈ క్రింది గ్రూపులలో దరఖాస్తులు చేసుకోవాలని ఆయన సూచించారు. బీఎస్సీ జువాలజీ హానర్స్, బీఎస్సీ కెమిస్ట్రీ హానర్స్, బీఎస్సీ ఫిజిక్స్ విత్ కంప్యూటర్ సైన్స్ , బీఎస్సీ కంప్యూటర్ సైన్స్ హానర్స్, బిఏ ఎకనామిక్స్ హానర్స్, బీకాం కంప్యూటర్ అప్లికేషన్ హానర్స్, గ్రూపులలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర సమాచ్చార కొరకు అడ్మిషన్ల కన్వీనర్ డాక్టర్ నారాయణ మూర్తి 8247470250, ఇతర కన్వీనర్స్ డాక్టర్ మలి బాబు 9966545448, డాక్టర్ రాధాకృష్ణ లను 8143848280 ఫోన్ నెంబర్ల ద్వారా సంప్రదించాలన్నారు.

## అనారోగ్య బాధితునికి రూ.1.01 లక్షల సీఎం సహాయ నిధి ఉత్తర్వులు జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి

**పాయకరావుపేట,సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



సీఎం సహాయనిధి పేద బడుగు బలహీన వర్గాలకు ఓ వరం లాంటిదని జనసేన పార్టీ సీనియర్ నాయకులు గెడ్డం బుజ్జి అన్నారు. మండలంలోని గుంటుపల్లి లో సోమవారం జరిగిన ఒక కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులతో కలిసి ఆయ నమాసాహెబ్ పేట గ్రామానికి చెందిన అనారోగ్య బాధితుడు గెడ్డమూరి నాగేశ్వరరావుకు 101595 రూపాయల సీఎం సహాయనిధి మంజూరి ఉత్తర్వులను అందజేశారు.అనారోగ్యంతో బాధపడుతున్న నాగేశ్వరరావు ఇటీవల శస్త్రచికిత్స చేయించుకున్నారు.నిరుపేద కుటుంబానికి చెందిన నాగేశ్వరావు శస్త్రచికిత్సకు లక్షలాది రూపాయలు ఖర్చు కావడంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న విషయాన్ని ఆయన జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జికి వివరించిన మీదట ప్రభుత్వం ద్వారా తనను ఆదుకోవాలని కోరారు.దీనిపై స్పందించిన జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి ఈ విషయాన్ని రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత దృష్టికి తీసుకెళ్లారు.దీనిపై సానుకూలంగా స్పందించిన హోమ్ మంత్రి అనిత సీఎం సహాయ నిధి నుంచి నిధులు మంజూరుకు కృషి చేశారు. సీఎం సహాయనిధి నుంచి 101595 రూపాయలు మంజూరు చేస్తూ ముందస్తుగా ఉత్తర్వులు జారీచేశారు. ఆ ఉత్తర్వులను జనసేన పార్టీ నాయకులు గెడ్డం బుజ్జి బాధిత నాగేశ్వరావు కుటుంబానికి అందజేశారు.ఈ కార్యక్రమంలో నామవరం పిఏసిఎస్ చైర్మన్ గెడ్డం కన్నబాబు, జనసేన పార్టీ ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు, కూటమి పార్టీ నాయకులు సుంకర సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## పప్పుశెట్టిపాలెంలో స్వస్థి నారి.. సశక్త్ పరివార్..

**గొలుగొండ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**





శక్తివంతమైన మహిళ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్వస్థ్ నారి.. సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిందని డాక్టర్ శ్యాం కుమార్ అన్నారు. పప్పుశెట్టిపాలెం గ్రామం లో డాక్టర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మహిళలు దృఢంగా ఉంటే కుటుంబం ఆర్థికంగా బలేపేతంగా ఉంటుందని అన్నారు. బాలింతలు గర్భిణీలకు పౌష్టికాహారం అందించడమే కాకుండా వారికి తగిన ఆరోగ్య పరిరక్షణ ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రతి మహిళకు ఆరోగ్యం పట్ల అవగాహనతో పాటు సౌకర్యాలు కూడా కల్పించడం జరుగుతుందన్నారు. పాతకృష్ణాదేవిపేటలో సర్పంచ్ పందిరి సత్యంనాయుడు డాక్టర్ గాయత్రి వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆరోగ్య పరిరక్షణకు పాటించవలసిన అంశాలపై వివరించారు. మహిళల్లో ఇమ్యూనిటీ పవర్ పెరిగి రక్తహీనత నుండి రక్షణ పొందాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మాకిరెడ్డి విజయలక్ష్మి, హెచ్ వి సూపర్వైజర్ అంగన్వాడీ కార్యకర్తలు, ఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజారోగ్యంకు పెద్ద పీట

**అనకాపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంలో ప్రజా ఆరోగ్యానికి పెద్ద పీట వేయడం జరిగిందని అనకాపల్లి మండల టీడీపీ అధ్యక్షుడు కర్రి వెంకట సన్యాసి నాయుడు (బాబీ) అన్నారు. ఇటీవల అనకాపల్లి మండలం, తుమ్మపాల మేజయ్ పంచాయితీ కి ఆయుష్మాన్ భారత్ పథకంలో భాగంగా కొత్త పీ.హెచ్.సీ. నిర్మాణానికి 45లక్షల రూపాయిలు మంజూరు అయ్యాయని అన్నారు. శాసన సభ్యులు కొణతాల రామకృష్ణ, పార్లమెంటు సభ్యులు సీఎం రమేష్ ఆదేశాలు ప్రకారం పీ.హెచ్.సీ. నిర్మాణానికి అనువైన స్థలం కోసం సోమవారం మెడికల్ ఆఫీసర్ డా వాణి, ఈవో ఈశ్వరరావు, వీఆర్వో ఎరుకు నాయుడు, సర్వేయర్ తో కలిసి పలు ప్రభుత్వ స్థలాలను పరిశీలించారు. స్థలాల పరిస్థితులను ఉన్నత అధికారులు దృష్టికి తీసుకువెళ్లి అందులో ఆసుపత్రి నిర్మాణానికి అనువైన స్థలాన్ని ఎంపిక చేస్తామని అన్నారు. త్వరలోనే సీ.హెచ్.సీ. నిర్మాణం పనులు ప్రారంభం అవుతాయని, పరిసర ప్రాంత గ్రామాల ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నడిపల్లి బోసుబాబు, తదితరులు పాల్గొన్నారు.

## దసరా భవాని దీక్షలు ప్రారంభం

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**



దసరా ఉత్సవాల్లో భాగంగా జడ్డంగి దుర్గాదేవి ఆలయం వద్ద విజయదుర్గ భజన మండలి కాళ్ళకూరి వెంకట నాగలక్ష్మి వారి ఆధ్వర్యంలో దసరా భవానీదీక్ష వారితో పండితులు జలసూత్రం సాంబశివరావు పూజలను చేయించి మాలదారణ చేసి దీక్ష నియమాలను వివరించారు. దేవి నవ రాత్రులు సందర్భంగా మండలంలో గల శరభవరం, రాజవొమ్మంగి, దూసరపాము, కిర్రాబు, లబ్బర్తి, తంటికొండ, వట్టిగడ్డ, జడ్డంగి, అమినాబాద్ కాలనీ, వాతంగి, చికిలింత, ఊర్లకులపాడు, చెరుకుంపాలెం, వైకుంఠపురం, ఏ. వనకరాయి గ్రామాల్లో గల దుర్గాదేవి ఆలయాల్లో భక్తులు ఉదయం నుండే పూజలను ప్రారంభించారు. జడ్డంగి ఆలయంలో ముందుగా పురోహితులు సాంబశివరావు కలశస్థాపన చేసి నవరాత్రులు మొదటి రోజు బాలత్రిపుర సుందరిదేవి అవతారంలో అమ్మవారిని అలంకరించి నైవేద్యం పెట్టి పూజలను చేయడం జరిగింది.

## 25న పాడేరులో గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా సర్వసభ్య సమావేశం

**పాడేరు,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

అఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం అల్లూరి జిల్లా కమిటీ కాలపరిమితి పూర్తయిన సందర్భంగా ఈ నెల 25వ తేదిన జిల్లా సర్వసభ్య కార్యవర్గ సమావేశం నిర్వహించానున్నామనిఅఖిల భారత గిరిజన ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,ప్రధాన కార్యదర్శి బోయపల్లి సింహాచలం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావునా సంఘ జిల్లా కమిటీ, మండల కమిటీ భాధ్యులు మరియు సంఘ సభ్యులు ఈ వాయిదాను గమనించి 25 వ తేదీన పాడేరు గిరిజన్ భవన్ జరగనున్న సమావేశానికి విడిగా ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని జిల్లా అధ్యక్షులు ముఖి శేషాద్రి,జిల్లా ప్రధాన కార్యదర్శి బొయపల్లి సింహాచలం కోరారు.

## దసరా శరన్నవరాత్రులలో నిత్యాన్నదానం

**చోడవరం, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**



చోడవరం మండలం దామునాపల్లి గ్రామంలో శ్రీ పరదేశమ్మ తల్లి దేవాలయం వద్ద దసరా శరన్నవరాత్రులు ప్రారంభమయ్యాయి. ఈ పదిరోజులు నిత్య అన్నదానం కార్యక్రమం ఏర్పాటు చేశారు. దానిలో భాగంగా సోమవారం సర్పంచ్ బలిరెడ్డి వసుంధర నాగేశ్వరరావు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.శ్రీ పరదేశమ్మ దేవాలయంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా సోమవ్వార వేకువ జామునే కలశ స్థాపన, దుర్గామాత విగ్రహ ప్రతిష్ట శ్రీ సూక్త విధానాల్లో పంచామృత హరిద్ర, కుంకుమ అభిషేకాలతో జరిపించినట్లు ఆలయ అర్చకులు పారుపూడి వెంకట సత్యనారాయణ మూర్తి తెలిపారు. గ్రామంలోని భవాని దీక్షపరులే కాక ఇతరులకు కూడా అమ్మవారు అన్నప్రసాదాన్ని సంతృప్తిగా స్వీకరించినట్లు ఉత్సవ కమిటీ తెలియజేశారు. మైచర్లపాలెంలో గ్రామ దేవత శ్రీ కనకదుర్గ అమ్మవారు సన్నిధిలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రుల సందర్భంగా నిత్య అన్నదానం ను మాజీ సర్పంచ్ బూరె కనక నరసింహం ప్రారంభించారు. వేకువజామునే అమ్మవారు కలశ స్థాపన దుర్గామాత విగ్రహ ప్రతిష్ట జరిపించి భక్తులచే సామూహికంగా పసుపు కుంకుమ అభిషేకములు నిర్వహించారు.

## గంజాయి పై డ్రోన్ ద్వారా విస్తృత తనిఖీలు

**గొలుగొండ సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



గంజాయి అక్రమ రవాణా అరికట్టడంలో భాగంగా డ్రోన్ ద్వారా నిఘా ఏర్పాటు చేసి విస్తృత తనిఖీలు నిర్వహించినట్లు ఎస్ ఐ పి. రామారావు తెలిపారు. మండలంలో కృష్ణా దేవి పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గల భీమవరం చెక్ పోస్టు వద్ద తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాలతో గంజాయి అక్రమ రవాణా నిరోధానికి పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారన్నారు. భీమవరం చెక్‌పోస్ట్ సందర్శించి సిబ్బందిని అప్రమత్తం చేసి గంజాయి రవాణా నిరోధక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ వద్దా ప్రతి వాహనంపై సమగ్ర తనిఖీలు చేస్తూ అనుమానాస్పద కదలికలపై డ్రోన్ ద్వారా పరిశీలించారు. అదనంగా, అక్రమ రవాణా మార్గాలను గుర్తించేందుకు డ్రోన్ సర్వైలెన్స్ ను ఉపయోగించమన్నారు.

## నవరాత్రి మహోత్సవాలు అమ్మవారి పల్లకి ఊరేగింపులో పాల్గొన్న జనసేన నాయకులు గెడ్డం బుజ్జి

**పాయకరావుపేట,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**



శ్రీ కనకదుర్గ అమ్మవారి నవరాత్రి మహోత్సవాల సందర్భంగా మండలం లోని గుంటపల్లిలో జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో శ్రీ కనకదుర్గ అమ్మవారి విజయ దశమి మహోత్సవాలు సోమవారం ఘనంగా ఆరంభమయ్యాయి. ఆ గ్రామంలో గల శెట్టిబలిజ వీధి ప్రాం తంలో కొలువైన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఉత్సవాలు అశేష భక్త జనాల శ్రీ దుర్గా గీతా పారాయణంతో వైభవంగా జరిగాయి. అమ్మవారి ఉత్సవాల్లో భాగంగా ప్రతి ఏటా మాదిరిగానే ఈ ఏడాది కూడా గెడ్డం బుజ్జి ఇంటి వద్ద నుండి అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని భారీ ఎత్తున పాల్గొన్న భక్త జనాలతో ఊరేగింపుగా అమ్మవారి ఆలయం వద్దకు తీసుకొచ్చారు. అమ్మవారి విగ్రహాన్ని పల్లకిలో వేంచేయింపచేసి దారి పొడవునా విగ్రహానికి పూలు వేస్తూ బాణాసంచా సామగ్రితో ఆలయం వద్దకు చేరుకున్న తర్వా తపండితులు ప్రత్యేక పూజలు చేశారు. గత తొమ్మిదేళ్ల క్రితం ఆ స్థలంలో నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ గెడ్డం బుజ్జి శ్రీ కనకదుర్గ అమ్మవారి విగ్రహం ఏర్పాటు చేసి అమ్మవారి ఆలయ నిర్మాణం చేపట్టారు.గత తొమ్మిదేళ్ల నుండి కనకదుర్గ అమ్మవారి ఆలయానికి అనునిత్యం విశేషంగా భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహిస్తున్నారు. విజయదశమి నవరాత్రి మహోత్సవాల భాగంగా అమ్మవారిని జనసేన నాయకులు గెడ్డం బుజ్జి ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ గెడ్డం సుజాత, పిఏసిఎస్ చైర్మన్ కన్నబాబు, చైతన్య, ఆకాష్, జనసేన ఉమ్మడి జిల్లాల సంయుక్త కార్యదర్శి పల్లి దుర్గారావు, కరెడ్ల దొరబాబు, సుంకర సూరిబాబు,కక్కల శ్రీను, వార్డు సభ్యులు లింగంపల్లి రాంబాబు, పబ్బు సూరిబాబు, గట్టెం కృష్ణ సహా అత్యధిక సంఖ్యలో మహిళలు గ్రామస్తులు పాల్గొని ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## నేడు పేట పంచాయతీలో 15 షాపుల బహిరంగ వేలం

**పాయకరావుపేట, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

మండల కేంద్రం పాయకరావుపేట పంచాయతీలో గ లఇక్కడి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న 15 వాణిజ్య దుఖానాలకు మంగళవారం ఉదయం 10 గంటలకు బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు డిప్యూటీ ఎంపీడీవో ఇన్చార్జి ఈవో కె డేవిడ్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పట్టణంలో బస్టాండ్ పరిసర ప్రాంతంలో ఉన్న 14 షాపులు సహ ఒక కాఫీ హోటల్ ను (1.10.25 నుంచి 31.3.2028) వరకు రెండున్నర సంవత్సరాల కాల పరిమితి విధిస్తూ బహిరంగ వేలం పాట నిర్వహిస్తారని తెలిపారు. షాపుల బహిరంగ వేసినలంలో పాల్గొనదలచిన సాల్వెన్సీ ఉన్న వ్యాపారస్తులు ఒక్కో షాపుకు లక్ష రూపాయలు, సాల్వెన్సీ లేనియెడల రెండు లక్షల రూపాయలు చొప్పున, కాఫీ హోటల్ కు సాల్వెన్సీ వర్తకులు రెండు లక్షలు, సాల్వెన్సీ లేని యెడల 3 లక్షల రూపాయలు ధరావత్తు చెల్లించాలని ఇన్చార్జి ఈవో డేవిడ్ వివరించారు. ఆసక్తి ఉన్నవారు ఎవరైనా పంచాయతీ షాపుల వేలంపాటలో పాల్గొనవచ్చని తెలిపారు.వేలంపాట ఖరారైన తర్వాత ఈ ఏడాది అక్టోబర్ 1వ తేదీన వర్తకులకు షాపులను స్వాధీనం చేయడం జరుగుతుందని ఇన్చార్జి ఈవో డేవిడ్ తెలిపారు

## చిత్తడి నేలను పరిరక్షించే బాధ్యత మనందరిదీ: కలెక్టర్

**పాడేరు,సెప్టెంబర్22, ప్రభాతవార్త**



చిత్తడి నేలను పరిరక్షించే బాధ్యత అందరిపైనా ఉందని జిల్లా కలెక్టర్ ఎఎస్.దినేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం వీడియో కాన్ఫరెన్స్ సమావేశం మందిరంలో జిల్లాలోని వివిధ శాఖలతో జిల్లా స్థాయి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు వెట్ ల్యాండ్స్ రూల్స్ 2017 ప్రకారం చిత్తడి నేల గుర్తింపు, సరిహద్దులు, నోటిఫికేషన్ చెయ్యాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఎపిఎస్ఎసి ద్వారా రంపచోడవరం డివిజన్లో 71 వెట్ లాండ్స్ గుర్తించామని అన్నారు. వాటిలో త్రాగునీరు, ఎకో కల్చర్ , వ్యవసాయం, హార్టికల్చర్, ఫిషింగ్, రిక్రియేషన్, ఇరిగేషన్ వంటివి ఉన్నది, లేనిది సర్వే చేసి రెండు రోజుల్లోగా నివేదికలు సమర్పించాలని సంబంధిత అధికారులు కలెక్టర్ ఆదేశించారు. దీనికి సంబంధించి సబ్ డివిజన్ సిబ్బందితో సమావేశం నిర్వహించాలని సూచించారు. సర్వేకి కేటాయించిన సిబ్బందికి వెట్ లాండ్స్ పై అవగాహన కొరకు శిక్షణా తరగతులు నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.

## దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలకు పట్టు వస్త్రాలు సమర్పణ

**పాడేరు,సెప్టెంబర్22,ప్రభాతవార్త**



అల్లూరి జిల్లా కేంద్రం పాడేరు ప్రసిద్ధ గిరి కైలాస క్షేత్రంలో శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా దుర్గా దేవి నవరాత్రి ప్రారంభోత్సవ ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. దుర్గ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి,ధర్మకర్త మండలి సభ్యులు కొట్టగుల్లి సుబ్బారావు అమ్మవారికి పట్టు వస్త్రాలను ఆలయ ప్రధాన అర్చకులు ఉప్పల సీతారామ శాస్త్రి,ఉత్సవ నిర్వాహకులకు అందజేశారు.అలాగే అమ్మవారి పేరిట ప్రత్యేక పూజలను సుబ్బారావు నిర్వహించగా తీ ర్థప్రసాదాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్త మండలి సభ్యులు రమాదేవి, ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొట్టగుల్లి రామారావు,ఆలయ ప్రధాన కార్యదర్శి ఉప్పల వెంకట రత్నం, సాయి లాడ్జి యజమాని పేరూరు రామకృష్ణ,ఆలయ నిర్వాహకులు వంతినిభ రాజబాబు, . కొమ్మాజి,వెంకటరమణ, యాదగిరి శ్రీనివాసరావు, కిముడు ప్రభాకర్ రావు,పోతురాజు రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## ఆదివాసీలను జల సమాధి చేయొద్దు

### - సిపిఎం మండల కార్యదర్శి పి ధనుంజయ్

**చింతపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు హైడ్రోపవర్ ప్రాజెక్టు పేరుతో ఆదివాసీ హక్కులను ఉల్లంఘించడానికి వ్యతిరేకిస్తూ ఈ నెల 22 నుండి 27 వరకు జీపు జాత యాత్రను ప్రారంభించి ఏజెన్సీ వ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని చింతపల్లి సిపిఎం మండల కార్యదర్శి పి ధనుంజయ్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ జీపు జాత కార్యక్రమాన్ని ఏజెన్సీ వ్యాప్తంగా ఏడు రోజులపాటు 400 కిలోమీటర్ల సందర్శిస్తూ ఈ నెల 27వ తేదీన హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ మజ్జివలస గ్రామంలో అరణ్య గర్జన సభను నిర్వహిస్తున్నామన్నారు. ఈ సభకు భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఎం పార్టీ హైడ్రో ప్రాజెక్టు వ్యతిరేకంగా జిల్లా కమిటీలకు పిలుపునిస్తుందన్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ఒప్పందాలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసుకోవాలని డిమాండ్ చేస్తున్నమన్నారు. ఒకవైపు మెగా డీఎస్సీ దగా డిఎస్సీగా మారిందని ఏజెన్సీలో ఉన్న 5000 టీచర్ పోస్టులు గిరిజనేతరులకు కేటాయించి ఆదివాసి యువతకు కూటమి ప్రభుత్వం ద్రోహం చేసిందని దిగబడ్డారు. అలాగే తక్షణమే ప్రభుత్వం నోరు శాతం ఉద్యోగ ఉపాధ్యాయ అవకాశాలు ఆదివాసి స్పెషల్ డీఎస్సీ ద్వారా భర్తీ చేయాలని ఆకాంక్షించారు. పి వి టి జి గ్రామాలకు పీఎం జర్మన్ స్కీమ్ లో ఇళ్ల నిర్మాణానికి ఇస్తున్న సొమ్మును పదిదులక్షల రూపాయలకు పెంచాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది అన్నారు. అలాగే పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని ఆయన కోరారు. ఈనెల 22న ప్రారంభం అయిన జీపు జాత కార్యక్రమం ఈ నెల 27న హుకుంపేట మండలం బూర్జ పంచాయతీ మద్య వలస గ్రామంలో ముగుస్తుంది అన్నారు. ఈ అరణ్య గర్జన సభను ప్రతి ఒక్క గిరిజనులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వాతంగిలో 300 మంది సామూహిక కుంకుమ పూజలు

**రాజవొమ్మంగి, సెప్టెంబరు 22, ప్రభాతవార్త**



దసరా దేవీ నవరాత్రులు సందర్భంగా వాతంగి నాగులకొండ ప్రాంతాన్ని చేరి ఉన్న వనదుర్గా శివాలయం వద్ద సోమవారం సామూహిక కుంకుమ పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా జరిగాయి. రాజమండ్రి వనవాసీ ధర్మ రక్షాసమితి చిలుకూరి రాధాకృష్ణ, పద్మావతి లు పూజకు అవసరమయిన పసుపు, కుంకుమ, నూతన వస్త్రం, గాజులు, దుర్గాదేవి ఫోటో, సామాగ్రిని ఇచ్చారు. భక్తులుతో వేదపండితులు ఈమని సత్యనారాయణ పూజలను చేయించారు. పూజా సమాచారాన్ని గ్రామాల్లో వారికి తెలియజేసీ భక్తులందరినీ ఆలయం వద్ద చేరడానికి కృషి చేసిన సమరసత సేవా పౌండేషన్ కన్వీనర్ చలుమర్తి విశ్వనాథ్ రెడ్డి, పలువురిని రాదాకృష్ణ, పద్మావతిలు అభినందించారు. అనంతరం ఐక్యంగా ఏర్పాటు చేసిన అన్నదానంలో పాల్గొని భోజనాలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బీమిరెడ్డి సుబ్బలక్ష్మి, వైస్ ఎంపిపి జుర్రా రాజేశ్వరి, మాజీ ఎంపిపి రెడ్డి రమణ, మాజీ సర్పంచ్ జుర్రా జాన్ బాబు, చలుమర్తి విశ్వనాద్ రెడ్డి, చోడి శివకృష్ణ, కోసూరి పండబ్బాయి, కాకర శంకురమయ్య, రెడ్డి బాలురెడ్డి , విశ్వహిందూ పరిషత్ పాలుబాబు, వనవాసీ ఆర్ రామకృష్ణ, పూసం మల్లుదొర, కాకూరి వీర్రాజు, 15 గ్రామాలు నుండి 300 మంది పాల్గొన్నారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికై పాడేరులో ర్యాలీ

**పాడేరు, సెప్టెంబర్22, ప్రభాతవార్త**



ఆంధ్రప్రదేశ్ స్టేట్ విద్యుత్ ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు సోమవారం అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు సర్కిల్ ఆఫీసు నుండి విద్యుత్ ఉద్యోగులు శాంతి యుత ర్యాలీ చేస్తూ పాతబస్టాండ్ కూడలిలో అంబేద్కర్ విగ్రహానికి జేఏసీ నాయకులు పూలమాల వేసి, ఉద్యోగుల సమస్యలతో కూడిన ప్లకారడ్లు ప్రదర్శిస్తూ నినాదాలు చేస్తూ కలెక్టర్ ఆఫీసు వరకు ర్యాలీ గా వెళ్లారు.జిల్లా కలెక్టర్ ఆఫీసులో ఉన్నా అల్లూరి సీతరామరాజు విగ్రహానికి జేఏసీ నాయకులు పూలమాల వేసి అనంతరం జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ను కలిసి విద్యుత్ ఉద్యోగులు సమస్యలకు సంబంధించి మెమొరాండం జే ఏ సి నాయకులు అందజేశారు. జిల్లా కలెక్టర్ మెమొరాండం పరిశీలించి మెమొరాండం లో జేఏసీ పొందుపరిచిన తమ సమస్యలను ప్రభుత్వానికి పంపిస్తానుని కలెక్టర్ హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జే ఎ సి ప్రతినిధులు,ఉద్యోగులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు

### - పశు సంవర్ధక శాఖ ఏడి డాక్టర్ చంద్రశేఖర్

**చింతపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త**



చింతపల్లి సబ్ డివిజన్ పరిధిలోని 21, 231 పశువులకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేసామని పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని అంతర్ల గ్రామంలో ప్రత్యేక బస్సు వైద్య శిబిరం టీకాల కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పశుసంవర్ధక శాఖ ఏడి మాట్లాడుతూ పశువుల్లో గాలి కుంటి వ్యాధి నిరోధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా 6 నెలలు పైబడిన పశువులకు అక్టోబర్ 15 వరకు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. ఈ వ్యాధి సోకిన పశువుల్లో తీవ్రమైన జ్వరం అలసట వస్తుందన్నారు. మేత మేయడం మందగించి, బలంగా ఉన్న పశువులు నిరసించిపోయి క్షీణించి పోతాయి అన్నారు. పాల దిగుబడి తగ్గుతుందని పెయ్యని పారవేయడం జరుగుతుందన్నారు. ఇప్పటివరకు చింతపల్లిలో 7754, జీకే వీధిలో 55 93 కొయ్యూరులో 784 పశువులకు టీకాలు వేశామన్నారు. అలాగే కోళ్ల ఆరోగ్య సంరక్షణలో భాగంగా ప్రతి గురువారం పశు వైద్యశాలలో కొక్కిరి తెగులు టీకాలు వేయడం జరుగుతుందన్నారు. కోళ్ల పెంపకం దారులు కచ్చితంగా టీకాలు వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎల్ ఎస్ ఏ నాగరాజు హెచ్ ఏ కృష్ణ కూటమి నాయకుడు గాంధీ పడాల్ పాల్గొన్నారు.

## బస్సులో పోయిన 10వ తరగతి విద్యార్థి నవీన్ ఒరిజినల్ మార్క్ లిస్ట్

**అరకు రూరల్, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

అరకులోయ మండలం సుంకరమెట్ట పంచాయతీ కేంద్రం నుండి అరకులోయ కు బస్సులో ప్రయాణిస్తున్న సమయంలో తన పదవ తరగతి ఒరిజినల్ మార్క్ లిస్ట్ పడిపోయిందని, ఎవరికైనా దొరికితే మానవతా దృక్పథంతో తనకు చేరవేసి, తన విద్యాభివృద్ధికి సహకరించాలని, సుంకరమెట్ట పంచాయతీ కేంద్రానికి చెందిన రాము కుమారుడు, విద్యార్థి పాంగి నవీన్ కోరాడు. సోమవారం విలేకరులతో విద్యార్థి నవీన్ మాట్లాడుతూ బస్సులో తన ఒరిజినల్ 10వ తరగతి మార్క్ లిస్ట్ పోయిందని, దాని పైనే తన భవిష్యత్తు ఆధారపడి ఉందని,ఎవరికైనా దొరికితే సమాచారం ఇవ్వగల రని విజ్ఞప్తి చేశాడు. వివరాలకు 8309780180 అనే నెంబర్లను సంప్రదించాలని కోరాడు.

## ఆధార్ కార్డుల సవరణల కొరకు ప్రత్యేక ఆధార్ గ్రీవెన్స్ శిబిరాలు

### - గ్రామసచివాలయాల జిల్లా నోడల్ అధికారి పీఎస్ కుమార్

**పాడేరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త**

అల్లూరి జిల్లాలోని ప్రజలందరకూ తెలియజేయునది ఏమనగా యునిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఆధార్ కార్డులో పేరు, తల్లిదండ్రుల పేరు, భార్య/భర్త పేరు, జనన తేదీ, లింగం వంటి డెమోగ్రాఫిక్ వివరాలు గరిష్టంగా రెండు సార్లు మాత్రమే సవరించుకోవచ్చును. అయితే జిల్లా పరిధిలో అనేక మంది గిరిజనులు ఈ పరిమితి దాటిన కారణంగా మళ్లీ సవరణలు చేయించుకోవలసిన పరిస్థితులు ఏర్పడినవి. సదరు సమస్య పరిష్కారం కోసం ప్రత్యేక ఆధార్ గ్రీవెన్స్ శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు గ్రామసచివాలయాల జిల్లా నోడల్ అధికారి పీ ఎస్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బెల్ట్ షాపులు, నాటుసారా అమ్మకాలపై ఉక్కుపాదం

**ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డిపద్మావతి వెల్లడి అనధికార మద్యం విక్రయాలపై సమాచారం అందించాలి సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతాం...సి ఐ పద్మావతి**



గరుగుబిల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

గ్రామాల్లో అనధికార బెల్ట్ షాపులు నిర్వహణ మరియు నాటు సారా విక్రయాల పై ఉక్కుపాదం మోపనున్నామని సీతానగరం ప్రొహి బిషన్ మరియు ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ డి పద్మావతి వెల్లడించారు. ప్రొహిబిషన్, ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పద్మావతి మాట్లాడుతూ మద్యం షాపుల యజమానులు చట్టంలో గల నియమ నిబంధనలకు అనుగుణంగా మద్యం విక్రయాలను చేయాల్సి ఉందని తెలిపారు. అదే విధంగా మద్యమును గరిష్ట చిల్లర ధర(ఎంఆర్పి) ధరలకే విక్రయించాల్సి ఉందని ఎంఆర్పి ధరలకంటే అధికంగా విక్రయిస్తే తగు చర్యలు తప్పవని మద్యం షాపుల యజమానులకు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం విక్రయాలు చేపడితే ప్రభుత్వ నిబంధనలకు అనుగుణముగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుం దని ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ పద్మావతి హెచ్చరించారు. గరుగుబిల్లి మండల పరిధిలో మండల ఎగ్జిక్యూ టివ్ మెజి స్ట్రేట్ వద్ద అక్రమ మద్యం కేసుల్లో పట్టుబడిన 8 మంది ముద్దా యిలను బైండోవర్ చేయడం జరిగిం దన్నారు. ఒక సంవత్సరం కాలంలో మరలా అక్రమ మద్యం కేసుల్లో పట్టు బడిన యెడల ఒక లక్ష రూపాయలు జరిమానాతో పాటు ఒక సంవత్సరం జైలు శిక్ష ఉంటుందని పేర్కొన్నారు. ఎక్కడైనా గొలుసు దుకాణాలు, నాటు సారా అమ్మకాలు జరిపినచో కఠిన చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు. గ్రామాల్లో అనధి కారికంగా మధ్యము, నాటు సారా విక్రయాలు జరిపితే టోల్ ఫ్రీ నెంబర్ 14405కి లేదా సర్కిల్ ఇన్స్పెక్టర్ మొబైల్ నెంబర్‌కు (9440902373) తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరములు గోప్యంగా ఉంచుతామని సర్కిల్ ఇన్స్పెక్టర్ పద్మావతి తెలిపారు.

## ప్రతి ఒక్కరూ స్వచ్ఛఆంధ్ర- స్వర్ణ ఆంధ్రలో భాగస్వాములు కావాలి

**జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి - వెలుగు ఏపిఎం అప్పలనాయుడు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

గరుగుబిల్లి,సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



స్వచ్ఛ ఆంధ్ర-స్వర్ణాంధ్ర కార్య క్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని పార్వతిపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి అన్నారు. మండల కేంద్రంలో వెలుగు ఏబీఎన్ పెదిరెడ్ల అప్పలనాయుడు, క్లస్టర్ కోఆర్డినేటర్లు చందాన తిరుపతి రావు, బొంగు రామినాయుడు, వడిసాపు లక్ష్మణరావు, తోయక చంద్ర మోహన్, కోటిపల్లి మరియుదాసుల ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర కార్యక్రమమును నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమం ఆవశ్యకతను తెలియ జేసేందుకు ర్యాలీ నిర్వహించడంతోపాటు బస్టాండ్ ఆవరణలో మాన వహారం కార్యక్రమంను నిర్వహిం చారు. అదే విధంగా పర్యావరణం పరిరక్షణలో భాగముగా ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి, సర్పంచ్ ఇందుమతి, ఎంపీడీవో జి పైడితల్లి తదితరులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి మాట్లాడుతూ పరిసరాలు పరిశు భ్రంగా ఉంటే ఎటువంటి వ్యాధులు ప్రబలవని పేర్కొన్నారు. స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయితీల పరిధిలో వరిస రాలు పరిశు భ్రం చేయడం జరుగు తుందన్నారు. గ్రామ పంచాయతీ సర్పంచ్ కలిశెట్టి ఇందుమతి మాట్లా డుతూ రక్షిత మంచినీటి పథకాలు, మంచినీటి బోరుబావులు సమీపంలో మురుగు నీరు నిలవకుండా ఉండేలా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి మాట్లాడుతూ స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్ర మంలో ప్రతి ఒక్కరూ భాగస్వాము లు కావాలని కోరారు. మండల ఈ వో పీ ఆర్ డి ఎల్ గోపాలరావు, వెలుగు ఏపీఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరు పతిరావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణ రావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, అంగన్వాడి కార్యకర్తలు పల్ల కృష్ణవేణి, మహంతి పద్మావతి, మూడడ్ల స్వాతి, వెలుగు సిబ్బంది కొప్పల రమేష్, ఉడమల శాంతికుమారి, వివోఏ లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ శిక్షణ నైపుణ్యంపై బెల్ట్ టెస్ట్

చీపురుపల్లి సెప్టెంబర్ 22, ప్రభాతవార్త




ఉత్తరాంధ్ర బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ ఫంక్షన్ హాల్‌లో విద్యార్థుల నైపుణ్యం బట్టి రిఫారిలచే గుర్తించి వారికి తగిన యూనివర్సల్ మార్షల్ ఆర్ట్స్ కరాటి పోటిల్లో బెల్ట్, సర్టిఫికెట్ కరాటే శిక్షకుడు బి సిద్దు శనివారం నాడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు తమను తాము కాపాడకునేందుకు కరాటే నేర్చుకోవాలని ముఖ్యంగా బాలికలు నేర్చుకోవాలని తెలియజేశారు. యూనివర్సిటీ మార్షల్ ఆర్ట్స్ ,బెల్ట్ టెస్ట్ ,అనేది ఒక యూనివర్సిటీ లేదా కళాశాల అందించే మార్షల్ ఆర్ట్స్ ప్రోగ్రామ్‌లో విద్యార్థులు తమ నైపుణ్య స్థాయిని ప్రదర్శించి, ఉన్నత స్థాయి బెల్ట్ పొందడానికి నిర్వహించే ఒక పరీక్ష అని అన్నారు. ఈ పరీక్షలో వార్మప్, కిక్స్, బ్లాక్స్, కటాలు (ఫారమ్స్), కొన్నిసార్లు బోర్డ్ బ్రేకింగ్ వంటివి ఉంటాయి అని వివరించారు. పరీక్ష సమయంలో ప్రశాంతంగా ఉండండి అని విద్యార్థులకు తెలియజేసారు.

## బిల్లలవలసలో స్వస్థ నారీ స్వశక్తి పరివార్ అభియాన్



మెరకముడిదాం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

స్వస్థనారీ శాసక్త పరివార్ కార్యక్రమం బిల్లలవలస గ్రామంలో జరిగినది. ఈ కార్యక్రమం సందర్భంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ మెడికల్ క్యాంపులో దాదాపు 110 మంది కి తనిఖీ చేసి తగిన మందులు ఇవ్వడం జరిగినది. ఈ 110 మందిలో 19 మంది కౌమరదశలో ఉన్న పిల్లలకు మరియు 91 మందికి మహిళలకి వైద్యపరంగా తనిఖీ చేసి తగినమందులు ఇవ్వడం జరిగింది. మరియు కౌమరదశలో ఉన్న పిల్లలకు హెచ్.బి. టెస్టులు చేసి హెల్త్ ఎడ్యుకేషన్ ఇవ్వడం జరిగింది. మరియు మహిళల కు పోషకహారం గురించి, వ్యాధులు రాకుండా తీసువలసి న జాగ్రత్తలు గురించి వారికి తెలపడం జరిగింది. తిరుమల రాజు నారాయణమూర్తి రాజు, టీడీపీ నాయకులు, తిరుమలరాజు అప్పలనరసింహారాజు. సర్పంచ్ ప్రతినిధి, బుద్దరాజు అప్పన్న బాబు, స్థానిక నాయకులు, తిరుమలరాజు అప్పన్న బాబు. స్కూల్ చైర్మన్ సాగి శివాజీ, ఇంకా నాయకులు కొత్తంటి సత్యనారాయణ మరియు మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి, డాక్టర్‌ఓ.అజయ్ కుమార్, ఎంపిహెచ్ఈఓ ఎ.మురళీకృష్ణ, పిహెచ్ ఎన్ వి రాధా భాయ్, ఎం ఐ హెచ్ పి కె. రామలక్ష్మి ఏఎన్ఎం ఎం.తౌడమ్మ, ఆశా కార్యకర్తలు, 104 సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి లబ్ది పొందండి : ఎయి వెంకటేష్

రామభద్రపురం, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



అదనపు ప్రభుత్వం వారిచ్చిన రూ.50 వేలు ఇచ్చిన లబ్దిదారులకు వివిధ స్థాయిలో ఉండిపోయిన ఇళ్లను త్వరగా పూర్తి చేయమని ఇంటింటికి తిరిగి స్థానిక సర్పంచ్ శంకర్ రావు తో ఏఈ వెంకటేష్ .. వర్క్ ఇన్స్పెక్టర్ సురేష్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ చైతన్య.. రొంపిల్లి గ్రామ సచివాలయంలో చెప్పడం జరిగింది ఇంతవరకు మన మండలంలో కొత్త ఇండ్లకు 1360 లబ్దిదారులు దరఖాస్తు చేయడం జరిగింది.



## ఘనంగా విశ్వకర్మ జయంతి ముగింపు ఉత్సవాలు

చీపురుపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

చీపురుపల్లి పట్టణంలో ఘనంగా విశ్వకర్మ జయంతి ఉత్సవాలు సోమవారం ముగిసాయి. ఈనెల 17వ తేదీన ప్రారంభమైన విశ్వకర్మ జయంతి ఉత్సవాలు సోమవారంతో ముగింపు చేశారు.ఈ సందర్భంగా స్థానిక వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం వద్ద భారీ ఎత్తున అన్న ప్రసాద వితరణను విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం విశ్వకర్మ విగ్రహాన్ని చీపురుపల్లి పురవీధులలో మేళ తాళాల మధ్య ఊరేగించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 4000 మంది వరకు భక్తులు పాల్గొన్నారు. విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు మారోజు చక్రధర్, కార్యదర్శి పట్నాని ఈశ్వరరావు, ఉపాధ్యక్షుడు, గౌరవాధ్యక్షుడు బోనుమద్ది ఆచారితో పాటు విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## నాబార్డ్ ఆర్థ్స్ ద్వారా టార్పలిన్ల పంపిణీ

పాచిపెంట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



నాబార్డ్, ఆర్థ్ సంస్థ ద్వారా పెద్దగెడ్డ ఎఫ్‌పిఓ బద్యాయకునివలసలో టార్పలిన్లను పంపిణీ చేసినట్లు మండల వ్యవసాయ అధికారి కొల్లి తిరుపతిరావు తెలిపారు. 24\30 అడుగుల టార్పాలిన్ రూ.2600, 18\16 టార్పాలిన్ 1600 రూపాయలు అని తెలిపారు. ఆయన మాట్లాడుతూ పెద్ద గెడ్డ ఎఫ్‌పిఓ సభ్యులు కాని రైతులకు కూడా తార్పలిన్లను అందిస్తుందని బయట ధర కంటే తక్కువ రేటులో నాణ్యమైన టార్పాలిన్ లను అందిస్తుంది కావలసిన రైతులు వ్యవసాయ శాఖను సంప్రదిస్తే పెద్దగెడ్డ ఎఫ్ పి ఓ కు తెలియజేసి టార్పాలిన్ లను అందిస్తుందని తెలిపారు. వీటితోపాటు స్ప్రేయర్లను కూడా తక్కువ ధరకు అందిస్తామని ఎఫ్ పి ఓ సాలూరు డివిజన్ కోఆర్డినేటర్ ప్రకాష్ తెలిపారు. డబుల్ బ్యాటరీ స్ప్రేయర్‌ను 3600 రూపాయలకు మాత్రమే అందిస్తున్నామని కావలసిన రైతులు ఎఫ్‌పిఓను కానీ వ్యవసాయ శాఖ ద్వారా తెలియజేయాలని సూచించారు. ఎఫ్ పి ఓ లో రూ.2వేలు కట్టి సభ్యత్వం తీసుకుంటే సంస్థ లాభాలను కూడా డివిడెంట్ రూపంలో సభ్యులకు అందజేస్తామని అలాగే ప్రకృతి సేద్యం ఉత్పత్తులకు నాణ్యమైన ధర అందేటట్లు చూస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్థ్ ప్రతినిధి లతీఫ్ ఎఫ్ పి ఓ డైరెక్టర్ రామారావు డైరెక్టర్ లక్ష్మణరావు పాల్గొన్నారు.

## కోటికి పెంట పంచాయతీ కొత్తవలసలో జోరుగా సాగుతున్న పారిశుద్ధ్య పనులు

పాచిపెంట, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



కోటి పెంట పంచాయతీ కొత్తవలస గ్రామంలో సర్పంచ్ ఇజ్జాడ అప్పల నాయుడు పారిశుద్ధ్య పనులను దగ్గరుండి వీధి కాలువలో పూడికలను కార్మికులతో తొలగిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో మార్పు వలన అంటు రోగాలు ప్రబల కుండా ముందు జాగ్రత్త వీధి కాలువలలో పూడికలను తీస్తున్నట్టు ఆయన తెలిపారు. తొలగించిన చెత్తను పారిశుద్ధ్య కార్మికులు ద్వారా ఊరు బయట దూరంగా పారవేస్తున్నారు. గ్రామస్తులు కూడా ఆయన తమ తమ ఇంటి ముందు కాలువల్లో చెత్తను వేయకుండా దూరంగా పారవేయాలని మురికి కాలువల్లో చెత్త వేయడం వలన మురికి నీరు నిలవ ఉండి దోమలు కు నిలయంగా మారి పలు రోగాలు కు గురి అవుతారని అందరూ ఈ విషయాన్ని గమనించి ఎవరి ఇంటి ముందు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఇంటిలో చెత్తను కాల్వలో వేయకుండా దూరంగా పారవేయాలని సూచించారు.

## పేదరిక నిర్మూలనే ప్రధాన ధ్యేయంగా కృషి జరపాలి : ఎంపీడీవో సురేష్



చీపురుపల్లి సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పంచాయతీ వారీగా ప్రతి ఒక్కరూ పేదరిక నిర్మూలనకు కృషి జరపాలని ఎంపీడీవో సురేష్ అన్నారు. సోమవారం చీపురుపల్లి మండల పరిషత్ కార్యాలయంలో గొర్ల చీపురుపల్లి మండలాలకు సంబంధించిన సర్పంచులు కార్యదర్శులతో శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ 2047 పి ఫోర్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల వారీగా శాశ్వత అభివృద్ధి కార్యక్రమాలను ఏర్పాటు చేయాలన్నారు. పేదరికాన్ని నిర్మూలన తోపాటు అణగారిన కుటుంబాల ఆర్థిక, సామాజిక స్థితిని పెంచడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఆయన వివరించారు. గ్రామాల వరీగా అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో ప్రజా ప్రతినిధులు సచివాలయ అధికారులు సంయుక్తంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రెండు రోజులపాటు జరగనున్న శిక్షణా తరగతులను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని గ్రామాల అభివృద్ధికి కృషి జరపాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై పక్కాగా మహిళా సంఘాల ఆర్థిక కార్యకలాపాలు

**మన్యం జిల్లా డి.ఆర్.డి.ఏ పిడి ఎం.సుధారాణి వెల్లడి ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు ఆధ్వర్యంలో సమావేశం -మహిళా సంఘాల లావాదేవీలు సరళతరం... పిడి సుధారాణి సిసిలు తిరుపతిరావు, రామి నాయుడు, చంద్రమోహన్, లక్ష్మణరావు, మరియదాసులు**



గరుగుబిల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన ఆర్థిక కార్యకలాపాలు ఇకపై పక్కాగా ఉండనున్నా యని... ఈనేపథ్యంలో కూటమి ప్రభుత్వం మన డబ్బులు- మన లెక్కలు పేరిట ప్రత్యేక యాప్ ను తీసుకురావడం జరిగిందని పార్వతీ పురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఏ) ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి వెల్లడించారు. మన డబ్బులు- మన లెక్కల యాప్‌పై మరింత అవగాహన కల్పించేందుకు వివోఏలతో మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో ఏపిఎం పెదిరెడ్ల అప్పల నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ ఎం.సుధారాణి మాట్లాడారు. మండల వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయుడు, సీసీలు చందాన తిరుపతి రావు,బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియదాసు, కొప్పర రమేష్, ఉడమల శాంతికుమారి (శాంతి), వివోఏలు ఇజ్జురోతు గౌరీ, వావిలపల్లి స్వాతి, గొట్టాపు జ్యోతి, బొబ్బిలి జ్యోతి, పిల్లి విజయ, కైంకర్యం కిరణ్మయి, బంటు రాజేశ్వరి, మండల కళ్యాణి, యేగిరెడ్డి భవాని, చదురు వరలక్ష్మి, అల్లు ఉషారాణి, ఓలేటి పావని, గంట యశోధ, భేత సరస్వతి, గొట్టాపు సుజాత, గంట శ్రీదేవి, చింత ఉషారాణి, బలగ మంగమ్మ, గులిపల్లి అనూరాధ,గంట క్రాంతికుమారి, పెనుగంటి తులసి, వెలగాడ శ్రీదేవి, గుంట కల్పన, నెల్లి లీలాకుమారి, ఎన్ తనూజ, అల్లు యశోద, బోను విజయలక్ష్మి, బడే సుధారాణి, మంత్రబుద్ది సుజాత, బొబ్బిలి సుశీల, డోళ్ళు మానస, బలగ పద్మ, దాసరి సీతారాం, జామి సువర్ణ, ధనలక్ష్మి, గుల్ల రాజేశ్వరి పాల్గొన్నారు.

## రావుపల్లి గ్రామ పంచాయతీలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర

గరుగుబిల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త

మండల పరిధిలోని రావుపల్లి గ్రామ పంచాయతీలో సోమవారం గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు ఆధ్వర్యంలో స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమం ఆవశ్య "తను తెలియజేసేందుకు గ్రామపంచాయతీ సర్పంచ్ మహేశ్వర రావు మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి.పైడితల్లి. ఈఓపి ఆర్‌డి ఎల్ గోపాలరావు, మండల జనసేన అధ్యక్షులు బోను శివ, తెలుగుదేశం పార్టీ నాయ కులు నగిరెడ్డి సింహాచలంనాయుడు ర్యాలీ నిర్వహించారు. అదే విధంగా గ్రామ పంచాయతీ పరిధిలో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమంను చేపట్టారు. అనంతరం జరిగిన సమావేశంలో పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేష్ మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతతో వ్యాధులు దూరం అని ఈ మేరకు ప్రతి ఒక్క రూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఎంపీడీ వో జి పైడితల్లి మాట్లా డుతూ స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావా లని కోరారు ఈ ఓ పి ఆర్ డి ఎల్ గోపాలరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ వస్తువులు, పాలథిన్ కవర్లు, బ్యాగులు వాడకం వలన కలిగే అనర్ధాలను ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## లైబ్రరీ ప్రహార గోడను ప్రారంభోత్సవం చేసిన "ఎంపీపీ ప్రమీల"



గుర్ల, సెప్టెంబర్22, ప్రభాతవార్త

మండల కేంద్రమైన గుర్లలో లైబ్రరీ ప్రహరీ గోడను ఎంపీపీ ప్రమీల సోమవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ పెద్దలు లైబ్రరీ ప్రహరీ గోడ సమస్య ఉందని తెలపడంతో మండల పరిషత్ నిధులు నుండి రెండు లక్షల రూపాయలతో ప్రహరీ గోడను నిర్మించడం జరిగిందన్నారు. మండల అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఇప్పటికే పలు గ్రామాల్లో అక్కడ ప్రజా ప్రతినిధులు తెలిపిన సమస్యల మేరకు కొన్ని పనులను మంజూరు చేసి పూర్తి చేయడం జరిగిందన్నారు.ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడు వైసీపీ పార్టీ ముందుంటుందని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్ పార్టీ మండల అధ్యక్షులు పొట్నూరు సన్యాసినాయుడు, వైకాపా రాష్ట్ర కార్యదర్శి కెవి.వి సూర్యనారాయణ రాజు, జడ్పీటీసీ శీర అప్పలనాయుడు గ్రంథాలయాధికారి, పి.రామారావు సర్పంచ్ ఇజ్జరోతు ప్రసాద్, ఎంపీటీసీ పతివాడ సీతారాం, మంత్రి వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు..


**భక్తులతో కిక్కిరిసిన అమ్మవారి ఆలయాలు.. భవానీ మాలలు ధరించిన భక్తులు..**

శృంగవరపుకోట,సెప్టెంబర్22,ప్రభాతవార్త



జగన్మాత శ్రీదుర్గమ్మతల్లి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాలు సోమ వారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు శ్రీ బాల త్రిపుర సుందరిదేవి అవతారంతో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. మం డలంలో ఉన్న అన్ని అమ్మవారి ఆలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి.ముఖ్యంగా ఎస్.కోట దుర్గాదేవి, గాయత్రీ మాత అలాగే మండల పరిధిలో భవానీ నగర్‌లోని భవానీ మాత ఆలయాలకు అధిక సంఖ్యలో భక్తులు పోటెత్తారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇక శరన్నవరాత్రి ఉత్సవాల ప్రారంభం నేపధ్యంలో అధిక సంఖ్యలో భక్తులు భవానీ మాలలు ధరించారు. ఈఏడాది ఎక్కువగా మహిళలు భవానీ మాలలు ధరించడం విశేషం. తాటిపూడి శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు దొంతుకుర్తి సాయి కుమార్ శర్మ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి.మొత్తం మీద శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

## కాలువల్లో పూడిక తీసి సమస్యను పరిష్కరించండి : మాజీ ఎంపీ బెల్లాన




చీపురుపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త


చీపురుపల్లి గ్రామపంచాయతీ ఏరియా డైలీ మార్కెట్ కాలువ పూడిక తీసి ఆ ప్రాంత వాసుల సమస్యలను తీర్చాలని మాజీ పార్ల మెంటు సభ్యులు బెల్లాన చంద్రశేఖర్ పంచాయతీ సిబ్బందికి సోమవారం పట్టణ పరిధిలోని డైలీ మార్కెట్లో వర్షపు నీరు రోడ్డుపైకి వచ్చి బురద మయం కావడంతో స్థానికులు స్థానిక ఉపసర్పంచ్కు గోడు వివరించారు. ఈ మేరకు ఎంపీ బెలాన్ చంద్రశేఖర్ పంచాయితీ సిబ్బందిని సంఘటన స్థలానికి రప్పించి త్వరితగతిన పూడికతీతలు తీసి ఆ ప్రాంతవాసులకు ఇబ్బందులు లేకుండా చూడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక పంచాయతీ సిబ్బంది అధికారులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల ప్రదర్శన

మక్కువ సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



అలనాడుగ్రామాలలో, పాఠశాలలోఉండేజ్ఞాపకాలను, సంస్కృ తులను గుర్తుచేస్తూ మక్కువలో దసరా పాటలు పాడుతూ చిన్నా రులు చేసిన ప్రదర్శన అందర్నీ ఆకట్టుకుంది. మక్కువలో తారక రామా పాఠశాల యాజమాన్యం నవరాత్రులు ప్రారంభం రోజు కావడంతో దసరా సంబరాలను పిల్లలతో నిర్వహించారు. బాణాలు పువ్వులతో గ్రామంలో విద్యార్థులు తిరిగారు. విద్యార్థులు గ్రామంలో తిరగడంతో పెద్దవారు తమ బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ అలనాటి జ్ఞాపకాలను మరల గుర్తు చేశారని పాఠశాల సిబ్బందికి ప్రశంసించారు. పాఠశాల యజమాని ధనలక్ష్మి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.



## పని గంటలు పెంచడంపై కార్మిక లోకం కన్నెర్ర

గరివిడి సెప్టెంబర్,22 ప్రభాతవార్త

పని గంటలు పెంచడం పై కార్మిక లోకం కన్నెర్ర చేసింది. ప్రస్తుతం ఉన్న ఎనిమిది గంటలు పనిని పది గంటలకు పెంచుతూ అసెంబ్లీ లో ఆమోదించడం పై సీఐటీయూ తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసింది. శాసన మండలి లో అయినా వ్యతిరేకించాలని సీఐటీయూ నాయకులు కోరారు. ఈ మేరకు సీఐటీయూ నాయకులు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన గళం విప్పారు. 8 గంటలు పని 10 గంటలకు పెంచడం దుర్మార్గపు చర్యగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు అంబల్ల గౌరినాయుడు అభివర్ణించారు. ప్రభుత్వ విధానం పై ఆయన ధ్వజమెత్తారు. నిరశన లో సీఐటీయూ సీనియర్ నాయకులు జె విశ్వనాధ రాజు,వైకాపా నాయకుడు కంది రామారావు, కాంట్రాక్టు యూనియన్ ప్రధాన కార్యదర్శి చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా దుర్గా శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

గరివిడి సెప్టెంబర్,22 ప్రభాత వార్త

దుర్గాదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఉత్సవాలను ప్రారంభించారు. భక్త కోటి జనావళి అమ్మవారికి పూజలు నిర్వహించారు. మహిళలు, చిన్నారులు నూతన వస్త్రాలు ధరించి అమ్మవారిని కొలుచుకున్నారు. మండలంలోని అన్ని పంచాయతీల్లోనూ దుర్గాదేవి నవరాత్రి ఉత్సవాలు వేడుకగా ప్రారంభమయ్యాయి. కోనూరు దుర్గా లక్ష్మీ బంగారమ్మ దేవస్థానం ప్రాంగణంలో నెలకొల్పిన దుర్గాదేవి అమ్మవారు,ఫేకర్ దుర్గా పెండల్ వద్ద, గరివిడి( రైల్వే గేటుకి) రైల్వే వంతెనకు ఎడ్ల సూర్యారావు ఇంటికి సమీపం, బి పి కాలనీ ,ఫేకర్ రోడ్డు తదితర ప్రాంతాల్లో కొలువైన అమ్మవారి ఉత్సవ మూర్తులు భక్తలను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి.

విజయనగరం పార్వతీపురం మన్యం వార్త 25

## ఆరోగ్య పథకాలు సద్వినియోగం చేసుకోవాలి : మాజీ ఎంపీపీ

శృంగవరపుకోట,సెప్టెంబర్22, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఆరోగ్య పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ రెడ్డి వెంకన్న తెలిపారు. సోమవారం మండలంలోని తలారి గ్రామంలో కొట్టాం పిహెచ్‌సీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మహిళలు బాలికలు భద్రత కోసం ఆరోగ్య పథకాలు అమలు చేశారని తెలిపారు.పిహెచ్ సీ వైద్యాధికారి డాక్టర్ లావణ్య మాట్లాడుతూ శిబిరానికి వచ్చిన 160 మంది మహిళలు బాలికలకు 14 రకాల పరీక్షలు చేయడం జరిగిందన్నారు. సర్పంచ్ అరుంధతి గ్రామ పెద్దలు వెంకట్రావు, ఎంఎల్ హెచ్ పీ, ఎఎన్ఎం, ఆశా, కార్యకర్తలు పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.

## స్వస్తినారి స్వశక్తి పరివార్ మహిళలకు ఉపయోగకరం:జిల్లా వైసీపీ ప్రచార అధ్యక్షులు వలిరెడ్డి

చీపురుపల్లి, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తినారి స్వశక్తి పరివార్ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వైసీపీ జిల్లా ప్రచార అధ్యక్షులు వలే రెడ్డి శ్రీనివాస్ నాయుడు అన్నారు. సోమవారం నాడు చీపురుపల్లి పట్టణ పరిధిలోని విజయ కాలనీలో జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. చీపురుపల్లి పట్టణం విజయకాలనీలో కూరాకుల కమ్యూనిటీ హాల్ వద్ద కర్లాం ప్రైమరీ హెల్త్ సెంటర్ ఐసిడిఎస్ సంయుక్తంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు కార్యక్రమంలో స్టాళ్లను సందర్శించి అక్కడికి వచ్చిన మహిళలతో మాట్లాడుతూ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్తి నారి స్వసక్తి పరివార్ కార్యక్రమం మహిళలకు ఎంతో ఉపయోగపడుతుంది అందరూ దీన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. అలాగే కర్లాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి అయిన శ్రీలక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలకు తనిఖీలు,అలాగే బీపీ,షుగర్ ఉన్న వారికి కూడా తనిఖీలు క్యాన్సర్ స్క్రీనింగ్లు చేసి వారికి మొత్తానికి మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుంది అని చెప్పారు ఈ ఆరోగ్య శిబిరానికి పెద్ద ఎత్తున మహిళలు హాజరయ్యారు వారి యొక్క ఆరోగ్య తనిఖీలు చేయించుకుని మందులు తీసుకొని ఆనందంగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ప్రతినిధి వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, ఎంపీటీసీ ప్రతినిధి కోరుకొండ దాలయ్య, కర్రోతు ప్రసాద్, మాజీ వార్డ్ మెంబెర్ మల్లెంపూడి శ్రీను, ప్రభాత్ కుమార్, యమ్. శ్రీహరి, దబ్బాడ ఆనంద్, వెంకీ, ఐసిడిఎస్ పి. ఓ. మరియు సూపర్వైజర్ మరియు సిబ్బంది, కర్లాం పి. హెచ్.సి. డాక్టర్స్ వైద్య బృందం, సిబ్బంది ఆశా వర్కర్స్, అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆరోగ్యంపై జాగ్రత్తలు పాటించాలి

దత్తిరాజేరు, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

మహిళలు ఆరోగ్యం పట్ల దృష్టి సారించాలని ఆరోగ్య కే రఘు అన్నారు షికారు గింజి ఆరోగ్య శిబిరం వద్ద సర్పంచ్ సుంకర వెంకటరమణ ఆధ్వర్యంలో సస్తున్నారు స్వస్థనారి సశ క్త్ పరివారం అభియాన్ కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ మహిళలు బాగుంటే కుటుంబ కుటుంబ%శీ% బాగుంటుందని మహిళలకు 14 రకాల వైద్య సేవలు వినియోగించుకొని తెలిపారు ముఖ్యంగా మధుమేహం నోటి క్యాన్సర్ వక్షోజాల క్యాన్సర్, గర్భాశయ కాన్సర్ వంటివి ప్రిఫర్ చేస్తామన్నారు 110 మందికి ఆరోగ్య తనిఖీలు చేసి కిషోర్ బాలికలు గర్భిణీ స్త్రీలు బాలింతలు ఆరోగ్య పట్ల ఆరోగ్య విద్యను నిర్వహించడం జరిగిందన్నారు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ డి.వి గిరిబాబు ఎం పి హెచ్ ఓ డి మురళి శ్రీనివాసరావు ఆరోగ్య సిబ్బంది అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్.సీ.ఎం.స్కూల్‌లో స్వచ్ఛతా హీ సేవ - 2025 ప్రోగ్రామ్ : శానిటరీ ఇన్స్పెక్టర్ ఎల్.బాలకృష్ణ

సాలూరు, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు స్వచ్ఛోత్సవ్ కార్యక్రమంలో భాగంగా కమీషనర్ టిటి రత్నకుమార్ ఆదే శాలు మేరకు స్వచ్ఛత హీ సేవ 2025 ప్రోగ్రమ్ శానిటరీ ఇన్స్పెక్టర్ లావేట బాలకృష్ణ ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించారు. సోమ వారం పట్టణ ఆర్‌సిఎం స్కూల్‌లో స్కూలు విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛత, ప్రాముఖ్యతను పరిశుభ్రత ఆవశ్యకతను తెలియజేశారు. అనంతరం ఈ సందర్భంగా స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఎస్‌హెచ్‌ఎస్ 2025 ప్రదర్శన నిర్వహించి అందరినీ ఆకట్టుకున్నారు. శానిటేషన్ సెక్రటరీస్, ఆర్.సీ.ఎం. స్కూల్ టీచర్స్ ఇంకా సిబ్బంది పాల్గొన్నారు.



## కౌముది స్కూల్లో ఘనంగా దసరా ఉత్సవాలు

శృంగవరపుకోట,సెప్టెంబర్22, ప్రభాతవార్త

ఎస్.కోట కౌముది గ్లోబల్ స్కూల్లో ముందస్తుగా దసరా ఉత్సవాలతో పాటు గ్రాండ్ పేరెంట్స్ డే కార్యక్రమం సోమ వారం ఘనంగా నిర్వహించారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు శాంతి మోహంతి ఆధ్వర్యంలో జరిగిన ఉత్సవాలలో భాగంగా విద్యార్థులు తమ తాతయ్యలు, నానమ్మలు, అమ్మమ్మలతో కలిసి హజరయ్యారు. విద్యార్థులు వారికి కాళ్ళు కడిగి పాదపూజలు నిర్వహించి ఆశ్వీరాదం పొందారు. కొందరు విద్యార్థులు దుర్గాదేవి వేషాదారణలతో అందరినీ అలరించారు.అలాగే నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు కూడా ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 2002 ఓటర్ల జాబితా వ్యక్తులపై సమీక్ష చేయండి..

నెల్లిమర్ల, సెప్టెంబర్ 22, ప్రభాతవార్త



2002 వాటర్ జాబితాలో ఉన్న పేర్లపై సమీక్ష చేసి వారిలో ప్రస్తుతం బ్రతికి ఉన్న వారి పేర్ల జాబితాను బూత్ లెవెల్ అధికారులు తక్షణమే తయారు చేయాలని తాసిల్దార్ కే శ్రీకాంత్ ఆదేశించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం బిఎల్‌ఓలతో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 2002 ఓటర్ల జాబితాతో పాటు 2005 ఓటర్ల జాబితాను కూడా బిఎల్‌ఓ లకు పంపిణీ చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2002లో ఓటు హక్కు ఉండి, ఆ జాబితాలో పేర్లు కలిగి ఉండి ప్రస్తుతం బ్రతికి ఉన్న వారి పేర్లు జాబితా తయారు చేయాలని, దీనిని బట్టి బ్రతికి ఉండి ఓటర్ జాబితాలో పేర్లు లేని వారి వివరాలు తెలుస్తాయని. ఆయన అన్నారు. ఈ అంశంలో బి ఎల్ వో లు ఎలాంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా అప్రమత్తంగా వ్యవహరించి తయారుచేసిన జాబితాలను ఈనెల 25వ తేదీలోగా తమ కార్యాలయానికి అందజేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దారు వివిఆర్ జగన్నాధ రావు, రీ సర్వే డిటి సత్యనారాయణ, భాస్కరరావు మహేష్ పాల్గొన్నారు.



## పెదకాదలో పోషణ మాసోత్సవ కార్యక్రమం

దత్తిరాజేరు సెప్టెంబర్ 22 ప్రభాతవార్త

పౌష్టికాహారంతోనే మెరుగైన ఆరోగ్యం సిద్ధిస్తుందని అంగన్వాడి సూపర్వైజర్ శకుంతల అన్నారు పెదకాద అంగన్వాడి కేంద్రంలో ఎనిమిదవ రాష్ట్రయ మాసోత్సవ కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో భాగంగా సూపర్వైజర్ మాట్లాడుతూ పౌష్టికాహారం మెరుగైన ఆరోగ్యానికి సంబంధించి సుపోసిత్ భారత్ శక్షం భారత్ పోస్టర్ ద్వారా పందులకు పోషకాహారం తీసుకుంటే వారితోపాటు వారి పిల్లలకి కూడా ప్రయోజనం ఉంటుందని అన్నారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సిబ్బంది ఆశాలు తల్లులు పాల్గొన్నారు.

## అటవీ శాఖ అడ్డంకులతో తప్పని డోలీ మోతలు...

కొమరాడ, సెప్టెంబర్ 22 ప్రభాతవార్త



కొమరాడ మండలంలో గిరిశిఖర గ్రామాలకు నేటికీ డోలీ మోతలు తప్పడం లేదు. మండల కేంద్రానికి సుమారు 15 కిలోమీటర్ల దూరంలో ఉన్న నయా గ్రామపంచాయతీలో 9 వరకు గ్రామాలు ఉన్నప్పటికీ ఏ ఒక్క గ్రామానికి పక్క రహదారి లేకపోవడంతో గిరిజనులకు డోలిమోతలు తప్పడం లేదు. ఒక్కరికి అరోగ్య సమస్యలు ఉత్పన్నమైన మైదాన ప్రాంతంలో ఉన్న వైద్యశాలకు తీసుకురావాలి అంటే డోలీ కట్టి తేవాల్సిన పరిస్థితి ఏర్పడింది.కొలక బామిడమ్మ, నయా గ్రామానికి చెందిన గర్భిణీ కొలక బామిడమ్మ కు అనారోగ్యం చేసింది ఆమెను వైద్యశాలకు తీసుకువెళ్లేందుకు సోమవారం గ్రామస్తులు డోలీలో మోసుకుంటూ తీసుకువెళ్లారు. కనీసం ఈ గ్రామాలకు ఫీడర్ అంబులెన్స్ వంటివి కూడా వెళ్లలేని పరిస్థితి ఉంది. డోలి మోతలు లేని గ్రామాలుగా తీర్చిదిద్దుతామన్న పాలకుల మాటలకు క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదు అన్నాడానికి ఇదొక నిదర్శనంగా నిలుస్తుంది.ఈ రహదారి నిర్మాణానికి సుమారు ఏడేళ్ల క్రితం నిధులు మంజూరైనప్పటికీ అటవీశాఖ అడ్డంకులు వల్ల నేటి కి పక్కా రహదారిగా నిర్మాణానికి నోచుకోలేదని గిరిజనులు వాపోతున్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి అటవీశాఖ అనుమతులను మంజూరు చేసి బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని గిరిజనులు కోరుతున్నారు.

Tera page-8 (23-9 -25) 11.qxd:Tera page-8 (23-9 -25) 11.qxd 1/1/02 6:14 AM Page 1



# తెర

## చీర సొగసు చూడతరమా!



కళింగ, సురాపానం లాంటి సినిమాలతో ఆడియన్స్‌కి దగ్గరైంది ప్రగ్యా నయన్. చేసింది కొన్ని సినిమాలే అయినా మంచి క్రేజ్ తెచ్చుకుంది ఈ బ్యూటీ. అయితే సినిమాల కంటే సోషల్ మీడియాలోనే ప్రగ్యాకి క్రేజ్ ఎక్కువ. అందాలు ఆరబోస్తూ ప్రగ్యా షేర్ చేసే ఫొటోలు చూడటానికి నెటిజన్లు తెగ ఎదురుచూస్తూ ఉంటారు. ఇక వాళ్లకి కనులవిందు చేస్తూ ప్రగ్యా తరచూ ఫొటోలు వదులుతూ ఉంటుంది. తాజాగా మరోసారి అలాంటి ఫొటోలతో హాయ్ చెప్పింది ప్రగ్యా.

తెలుగు, కన్నడలో మూవీలు చేసింది ప్రగ్యా నయన్ చేసింది చిన్న సినిమాలే అయినా సోషల్ మీడియాలో ప్రగ్యా క్రేజ్ గట్టిగానే ఉంది. ఫిట్‌నెస్ అంటే పడిచచ్చే ప్రగ్యా జిమ్ వీడియోలతో తరచూ ఫ్యాన్స్‌ని పలకరిస్తూ ఉంటుంది. ఇక తాజాగా ఓ మూవీ ప్రమోషన్స్‌లో మెరుపుల చీరలో కనిపించింది ప్రగ్యా. ఇందుకు సంబంధించిన ఫొటోలు తాజాగా సోషల్ మీడియాలో షేర్ చేసింది.

## బాంబే వస్తున్నా... తలలు జాగ్రత్త!



ఓజి ట్రైలర్‌కు గంటలోనే 1 మిలియన్ వ్యూస్

ప్రీ రిలీజ్ వేడుకలో కత్తి పట్టుకుని ఎంట్రీ ఇచ్చిన పవర్‌స్టార్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మోస్ట్ అవైటెడ్ ఓజి ఫిల్మ్ విడుదలకు ఇంకో రెండు రోజులు మాత్రమే మిగిలి ఉంది. త్రబృందం సోమవారం ట్రైలర్‌ను యూట్యూబ్‌లో విడుదల చేసింది. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో భారీగా జరిగిన ప్రీ రిలీజ్ ఈవెంట్‌లోనే ట్రైలర్ రిలీజ్ చేస్తారని అంతా అనుకున్నారు కానీ, అక్కడ దాన్ని స్క్రీన్‌కి మాత్రమే పరిమితం చేశారు. ఆన్‌లైన్‌లో మాత్రం విడుదల ప్రీ రిలీజ్ ఈవెంట్ జరిగిన తర్వాత రోజు రిలీజ్ చేశారు. ప్రస్తుతం ట్రైలర్ యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. విడుదలైన గంటలోనే 1 మిలియన్ వ్యూస్‌తో దుమ్ము రేపుతోంది. ఓజి ట్రైలర్ 2 నిమిషాల 39 సెకన్ల నిడివి కలిగి ఉంది. ముంబైలో గ్యాంగ్ వార్స్ మళ్ళీ మొదలయ్యాయ్. కానీ ఈసారి గన్స్ అన్నీ సత్య దాదా వైపు తిరిగాయ్. దాదా వరకు వెళ్ళారంటే.. పరిస్థితి చేజారి పోతున్నట్టు ఉంది. వాళ్ళ ఎదుట నిలబడి గెలవడానికి మాత్రం ఒక్కడే అంటూ శుభలేఖ సుధాకర్ పాత్ర వాయిస్ ఓవర్లో ట్రైలర్ మొదలైంది. పవన్ చెప్పిన డైలాగ్స్ బాగా క్లిక్ అయ్యాయి. బాంబే వస్తున్నా.. తలలు జాగ్రత్త... లాంటి డైలాగ్స్ పవర్ ఫుల్‌గా అనిపించాయి.

అదే టైంలో విలన్ ఇమ్రాన్ హాష్మీ ఎంట్రీ.. ఆ తర్వాత పవన్ కళ్యాణ్ ఎంట్రీ వచ్చింది. సత్య దాదా కుటుంబానికి ఓజికి ఉన్న సంబంధం ఏంటి? ఓజి గతమేంటి? ఈ సస్పెన్స్‌ను మెయింటైన్ చేస్తూ ట్రైలర్‌ను కట్ చేశారు. ట్రైలర్ లో దర్శకుడు సుజిత్ మార్క్, టెక్నికల్ బ్రిలియన్స్ కనిపించాయి. తమన్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ కూడా హైలెట్‌గా నిలిచింది. సెప్టెంబర్ 25న థియేటర్స్‌లోకి రానున్న ఈ సినిమా, పవన్ కెరీర్‌లో మరో హై వాల్యూమ్ మాస్ ఎంటర్టైనర్ అవుతుందని అభిమానులు అంచనా వేస్తున్నారు.

### అప్పుడు ఇలాంటి టీం ఉండుంటే.. పాలిటిక్స్‌లోకి వచ్చేవాడిని కాదేమో

ఈ సందర్భంగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ.. ఒక సినిమా కోసం ఇంతమంది ఎదురు చూస్తున్నారు. నేను ఖుషి అప్పుడు చూశాను ఈ జోష్. అలాంటి జోష్ మళ్ళీ ఇప్పుడు చూస్తున్నాను. సినిమాలు వదిలేసి నేను పాలిటిక్స్‌లోకి వెళ్ళిపోయినా, మీరు నన్ను వదల్లేదు. మీరే నాకు భవిష్యత్ ఇచ్చింది. మీరిచ్చిన బలంతోనే ఇప్పుడు ప్రజల కోసం పోరాడుతున్నాను. నేను సినిమా ప్రేమికుడిని. సినిమా చేసేటప్పుడు, సినిమా తప్ప వేరే ఆలోచన ఉండదు. అలాగే పాలిటిక్స్ చేసేటప్పుడు, పాలిటిక్స్ తప్ప వేరే ఆలోచన ఉండదు. సినిమా చేసేటప్పుడు.. సినిమా ఎంత బాగా చేయాలి, దర్శకుడు చెప్పింది ఎంత బాగా చేయాలనే ఆలోచన మాత్రమే ఉంటుంది. నాకు జపనీస్ తెలీదు. ఈ సినిమా కోసం నేర్చుకున్నాను. వాషి యో వాషి అనేది జపనీస్ హైకూ(పద్యం). 'నువ్వు అందనంత ఎత్తులో ఉన్నావు. నిన్ను నేలకు దించుతాన్న అని విలన్‌కి హీరో తెలియజేసే సందర్భంలో ఈ హైకూ వస్తుంది. ఓజీతో పెట్టుకుంటే మరణం ఎంత భయంకరంగా ఉంటుందో ఈ పాట ద్వారా చెప్పారు. సుజీత్ డైరెక్షన్ టీంకి నా ప్రత్యేక అభినందనలు. నేను డైరెక్షన్ చేసే సమయంలో ఇలాంటి టీం ఉండుంటే.. నేను పాలిటిక్స్‌లోకి వచ్చి ఉండేవాడిని కాదేమో అని అన్నారు.



### కత్తిని తిప్పుతూ ఫ్యాన్స్‌కి అభివాదం

ఇక హైదరాబాద్ లోని ఎల్.బి. స్టేడియంలో ఘనంగా నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుక విషయానికొస్తే.. పవన్ కళ్యాణ్ స్టేజ్‌పై కత్తితో మాస్ ఎంట్రీ ఇచ్చారు. కత్తిని తిప్పుతూ ఫ్యాన్స్‌కి అభివాదం చేశారు. వర్షం కురుస్తున్నా, ఫ్యాన్స్ ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా భారీగా వచ్చారు. స్టేడియం మొత్తం 'పవన్' పేరు మార్మోగింది.

### తెలుగు వాడంటే ఉరుముతుంది ఆకాశం

తమన్ టీం కూడా అద్భుతంగా పని చేసింది. ఈ సినిమాలో ర్యాప్ పాడింది మన తెలుగువాళ్లే. తెలుగు వాడంటే ఉరుముతుంది ఆకాశం. శ్రియా రెడ్డి అద్భుతమైన నటి. కరెక్ట్‌గా చెప్పాలంటే సివంగి. భవిష్యత్‌లో ఆమెతో కలిసి పని చేస్తానని మాట ఇస్తున్నాన్న అన్నారు. సంగీత దర్శకుడు తమన్, కథానాయిక ప్రియాంక అరుళ్ మోహన్, నటీనటులు శ్రియా రెడ్డి, ఇమ్రాన్ హాష్మీ, అర్జున్ దాస్, ప్రముఖ నిర్మాతలు అల్లు అరవింద్, దిల్ రాజు, వై.

## సరికొత్త అవతారంలో



ప్రేక్షకులను ఒకప్పుడు ఉగ్రూతలూగించిన హాలీవుడ్ యాక్షన్ సిరీస్ అనకొండ సరికొత్త అవతారంలో మళ్లీ వెండి తెరపైకి రాబో తోంది. ఈసారి కేవలం భయం మాత్రమే కాకుండా యాక్షన్, కామెడీ, క్రూరమైన గందరగోళం కలగలిపి ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించనుంది. పాల్ రుడ్, జాక్ బ్లాక్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రం, ఈ క్రిస్మస్ కానుకగా డిసెంబర్ 25, 2025న థియేటర్లలో విడుదల కానుంది. సోనీ పిక్చర్స్ ఎంటర్టైన్మెంట్ ఇండియా నిర్మించిన ఈ చిత్రానికి టామ్ గోర్మికన్ దర్శకత్వం వహించారు. ఇక కథ విషయానికి వస్తే, మధ్య వయసులో ఉన్న ఇద్దరు బెస్ట్ ఫ్రెండ్స్ డగ్ (జాక్ బ్లాక్) మరియు గ్రిఫ్ (పాల్ రుడ్) తమ అభిమాన పాత సినిమాను రీమేక్ చేయాలనుకుంటారు.

ఇందుకోసం అమెజాన్ అడవిలోకి వెళ్లిన వీరికి ఊహిం చని విధంగా ఒక నిజమైన భారీ అనకొండ ఎదురవుతుంది. ఇక అప్పటి నుంచి ప్రాణాలు కాపాడుకోవడానికి వీరు సినిమా నిర్మాతల నుండి అసాధారణమైన పోరాట యోధులుగా మారాల్సి వస్తుంది. ఈ సినిమాలో కామెడీ, థ్రిల్లింగ్ సాహసాలుతో పాటు ఉత్కంఠభరితమైన యాక్షన్ సన్నివేశాలు పుష్కలంగా ఉంటాయి. స్టీవ్ జాన్, థాండివే న్యూటన్, డానియేలా మెల్చియోర్, సెల్టన్ మెల్లో వంటి ప్రముఖ నటులు కూడా ఈ చిత్రంలో భాగమయ్యారు. బ్రాడ్ ఫుల్లర్, ఆండ్రూ ఫార్మ్, కెవిన్ ఎట్టెన్, మరియు టామ్ గోర్మికన్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రం తెలుగు, హిందీ, తమిళం, ఇంగ్లీష్ భాషల్లో విడుదల కానుంది. ప్రస్తుతం విడుదలైన ట్రైలర్ సినిమాపై అంచనాలను భారీగా పెంచింది. ఈ క్రిస్మస్‌కు అనకొండ ఖచ్చితంగా ప్రేక్షకులకు ఒక చిరస్మరణీయమైన సినిమా అనుభూతిని అందిస్తుంది.

## ధర్మరక్షణకు సూపర్ పవర్స్

యూనిక్, లార్జర్‌దాన్‌లైఫ్ ఎంటర్‌టైనర్‌లతో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న క్రియేటివ్ జీనియస్ ప్రశాంత్ వర్మ.. లార్జర్‌దాన్‌లైఫ్ సూపర్ హీరో సినిమా కోసం ఆర్.కె. డి స్టూడియోస్‌తో కలిసి పనిచేయబోతున్నారు. టాలీవుడ్‌లో తొలి జాంబీ జానర్ ఫిల్మ్‌తో అలరించిన ఆయన, తర్వాత ఇండియన్ సూ పర్ హీరో మూవీ హనుమాన్ తో సంచలనాన్ని సృష్టించారు. అదే డ్రీంని మరో మెట్టు పైకి తీసుకెళ్లే ప్రాజె క్ట్‌గా వస్తోంది అధీర. ఈ సినిమాలో కళ్యాణ్ దాసరి హీరోగా గ్రాండ్ డెబ్యూ చేస్తుండగా, కీలక పాత్రలో ఎస్. జే. సూర్య కనిపించనున్నారు. ఈ భారీ ప్రాజెక్ట్‌ను రివాజ్ రమేష్ దుగ్గల్ నేతృత్వంలోని ఆర్కేడీ స్టూడియోస్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తోంది. శరణ్ కొప్పిశెట్టి దర్శకత్వం వహిస్తున్నారు. ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్‌లో భాగంగా వస్తున్న ఈ చిత్రం, భారతీయ ఇతిహాసాల స్ఫూర్తితో, గ్రేట్ విజువల్స్‌తో రూపొందుతుంది. ప్రతి కథా వైవిధ్యంగా, ఒకే యూనివర్స్‌లో బ్లెండ్ అయ్యేలా ప్రశాంత్ వర్మ తన సూపర్ హీరో డ్రీమ్ యూనివర్స్‌కు బలమైన పునాది వేస్తున్నారు. ఇప్పటికే సినిమా షూటింగ్ జోరుగా జరుగుతోంది. ఈ క్రమంలో మేకర్స్ ఎస్. జే. సూర్య ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. బ్యాక్‌డ్రాప్‌లో ఒక అగ్నిపర్వతం పేలుడు, మంటలు, లావా, బూడిద ఆకాశాన్ని కప్పేస్తాయి. ఆ కల్లోలంలో నుంచి ఎస్. జే. సూర్య బుల్ లాంటి కొమ్ములతో, ట్రైబల్ దుస్తుల్లో, క్రూరమైన రాక్షసుడిలా కనిపిస్తున్నారు. తని ముందే కళ్యాణ్ దాసరి మోకాళ్లపై కూర్చుని ధైర్యంతో పైకి చూస్తూ మోడరన్ వార్ అవతార్ లో ట్రూ సూపర్ హీరోలా కనిపించారు. అధీర పోస్టర్ ఒక మహా సంగ్రామానికి నాంది పలికింది. ఇది ఆశ-అంధకారం మధ్య యుద్ధం. ధర్మాన్ని రక్షించడానికి కళ్యాణ్ దాసరి తన సూపర్ పవర్స్‌ని ఉపయోగిస్తారు. అద్భుతమైన యాక్షన్, స్టంట్స్, గ్రేట్ విజువల్స్, హై వోల్టేజ్ డ్రామాతో ఈ సినిమా థియేటర్స్ లో థండర్‌క్లాప్ ఎక్స్‌పీరియెన్స్ అందించబోతోంది.



ప్రశాంత వర్మ హనుమాన్ సినిమాకు పని చేసిన శివేంద్ర ఈ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందిస్తున్నారు. శ్రీ చరణ్ పాకాల మ్యూజిక్ అందిస్తున్నారు. శ్రీ నాగేంద్ర తంగల ప్రొడక్షన్ డిజైనర్. మిగిలిన నటీనటులు, టెక్నికల్ టీమ్ వివరాలు త్వరలో అనౌన్స్ చేస్తారు.

## పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పది




అసమాన ప్రజానేత, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బయోపిక్‌ను 'మా వందే' టైటిల్‌తో సిల్వర్ కాస్ట్ క్రియేషన్స్ బ్యానర్‌పై నిర్మిస్తున్నారు ప్రొడ్యూసర్ వీర్ రెడ్డి.ఎం. ఈ చిత్రంలో నరేంద్ర మోడీ పాత్రలో మలయాళ స్టార్ హీరో ఉన్ని ముకుందన్ నటిస్తున్నారు. ఎన్నో పోరాటాల కన్నా తల్లి సంకల్పం గొప్పదనే సందేశాన్నిస్తూ ప్రధాని మోడీ జీవితాన్ని యదార్థ ఘటనల ఆధారంగా అన్ని వర్గాల ప్రేక్షకులకు నచ్చేలా తెరకెక్కిస్తున్నారు దర్శకుడు క్రాంతికుమార్. సీహెచ్. సోమవారం హీరో ఉన్ని ముకుందన్ పుట్టినరోజు సందర్భంగా ఆయనకు శుభాకాంక్షలు చెబుతూ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. తన నట ప్రతిభతో ప్రధాని మోడీ పాత్రను సమర్థవంతంగా పోషిస్తున్నారాయన. ప్రధాని మోడీ వ్యక్తిగత, రాజకీయ జీవితంలోని విశేషాలన్నీ ఎంతో సహజంగా మా సినిమాలో చూపించబో తున్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో, అత్యున్న సాంకేతిక విలువలు, వీఎఫ్ఎక్స్‌తో రూపొందే 'మా వందే' చిత్రాన్ని పాన్ ఇండి యా భాషలతో పాటు ఇంగ్లీష్ లోనూ నిర్మాణవుతోంది.

## 'ప్రాణం ఖరీదు'తో నటుడుగా ప్రాణం పోశారు



మెగాస్టార్ చిరంజీవి తొలి చిత్రం ప్రాణం ఖరీదు విడుదలై నేటికి 47 ఏళ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా మెగాస్టార్ అభిమానులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ సోషల్ మీడియాలో ఓ పోస్ట్ పెట్టారు. 'ఈ చిత్రం 22 సెప్టెంబర్ 1978లో విడుదల అయింది. కొణిదెల శివ శంకర వరప్రసాద్ అనబడే నేను ప్రాణం ఖరీదు చిత్రం ద్వారా చిరంజీవిగా మీకు పరిచయం అయ్యి నేటితో 47 ఏళ్లు దిగ్విజయంగా పూర్తయ్యాయి. ఈ చిత్రం ద్వారా నాకు నటుడిగా ప్రాణం పోసి.., మీ అన్నయ్యగా, కొడుకుగా, మీ కుటుంబ సభ్యుడిగా, ఒక మెగాస్టార్‌గా.. అనుక్షణం నన్ను ఆదరించి, అభిమానించిన తెలుగు సినిమా ప్రేక్షకులకు నేను ఎల్లప్పుడూ కృతజ్ఞుడనై ఉంటాను. నేటికి 155 సినిమాలను నేను పూర్తి చేసుకున్నాను అంటే... అందుకు కారణం నిస్వార్థమైన మీ ప్రేమ. ఈ 47 ఏళ్ళలో నేను పొందిన ఎన్నో అవార్డులు, గౌరవమర్యాదలు నావి కావు, మీ అందరివీ, మీరందించినవి. మనందరి మధ్య ఈ ప్రేమానుబంధం ఎల్లప్పటికీ ఇలాగే కొనసాగాలి అని కోరుకుంటున్నాన్న అని చిరంజీవి పేర్కొన్నారు.

## శ్రీరాముడికి క్షమాపణలు చెప్పుకున్నా



తన కొత్త సినిమా 'మిరాయ్' ఘన విజయం నేపథ్యంలో పవిత్ర పుణ్యక్షేత్రం అయో ధ్యకు వెళ్లి.. శ్రీరాముడిని దర్శించుకున్నారు రాకింగ్ స్టార్ మంచు మనోజ్. అయోధ్య నుంచే మిరాయ్ సినిమా సక్సెస్ టూర్‌ను ప్రారం భిస్తున్నట్లు మనోజ్ వెల్లడించారు. మొదట హనుమాన్ గఢీని దర్శించి పూజలు చేసిన మంచు మనోజ్...ఆ తర్వాత అయోధ్య ఆలయంలో శ్రీరాముడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయోధ్య రావాలనేది నా కల. ఇప్పుడు ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. అమవాస్య రోజు దర్శనం మంచిదని స్వామిజీలు చెప్పారు. శ్రీరాముడు యుద్ధంలో గెలిచి ఇక్కడికి వచ్చాడు. మేము కూడా సినిమా యుద్ధంలో గెలిచి విజయం సాధించి ఈ పుణ్యక్షేత్రం రావడం సంతోషంగా ఉంది. దర్శనం అద్భుతంగా జరిగింది. మరో సారి వచ్చినప్పుడు కుటుంబ సభ్యులతో కలిసి అయోధ్యకు వస్తాను. రామాయణ ఇతిహాసం స్ఫూర్తి మా మిరాయ్ మూవీ కథలో ఉంది. ఈ చిత్రంలో బ్లాక్ స్వార్డ్ పాత్రలో నటించాను. అశోకుడు తొమ్మిది గ్రంథాల్లో రాసిన రహస్యాలు తెలుసుకుని బ్లాక్ స్వార్డ్ శ్రీరాముడిని ఎదుర్కొనే రావణుడిగా మారతాడు. ఈ పాత్రలో నటించినందుకు శ్రీరాముడికి క్షమాపణలు చెప్పుకున్నా. మా మిరాయ్ సినిమా సక్సెస్ టూర్ అయోధ్య నుంచే ప్రారంభమవుతోంది. శ్రీరాముడి ఆశీస్సులు మాపై ఉండాలని కోరుకుంటున్నా. అన్నారు.

## దసరా కానుకగా టైటిల్ అనౌన్స్



కింగ్ ఆఫ్ ఎంటర్టైన్మెంట్ శ్రీ విష్ణు హీరోగా జానకిరామ్ మారెళ్ల దర్శకత్వంలో ఓ సినిమా రూపొందుతోంది. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ బ్యానర్‌లో తెరకెక్కుతున్న ఈ చిత్రాన్ని కోసె వెంకట్ సమర్పిస్తున్నారు. ఈ సినిమా టైటిల్‌ని దసరా కానుకగా అక్టోబర్ 2న అనౌన్స్ చేయ నున్నారు. గన్స్, గ్రనైడ్, రోజ్ ఫ్లవర్స్, ఫారెస్ట్ బ్యాక్ డ్రాప్‌లో డిజైన్ చేసిన టైటిల్ అనౌన్స్ మెంట్ వీడియో చాలా క్యురియాసిటీ క్రియేట్ చేసింది. ఈ చిత్రంలో మహిమా నంబియార్, రాధికా శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే, శత్రు, సాయిచంద్, బ్రహ్మాజీ, కమెడియన్ సత్య, రెడిన్ కింగ్స్లీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ మ్యూజిక్ అందిస్తున్నారు.

## మంచి, చెడుకి జరిగే పోరాటం



నవరాత్రి శుభారంభం సందర్భంగా యష్ రాజ్ ఫిల్మ్స్ నిర్మిస్తున్న మర్దానీ 3 పోస్టర్‌ను ఆవిష్కరించారు. మంచి, చెడుకి జరిగే పోరాటాల్ని మర్దానీ 3లో చూపించబోతోన్నారు. రాణి ముఖర్జీ తనకు ఎంతో ఇష్టమైన, ప్రేమించిన డేర్ డెవిల్ పోలీస్ శివానీ శివాజీ రాయ్ పాత్రలో మరోసారి కనిపించబోతోన్నారు. మహిషాసురుడిని చంపినప్పుడు దుర్గా మాత శక్తిని తెలిపే అయిగిరి నందిని శ్లోకంతో రిలీజ్ చేసిన పోస్టర్ అదిరిపోయింది. ఓ కేసుని పరిష్కరించడానికి, దాని కోసం తన ప్రాణాలను పణంగా పెట్టే శివానీ సంకల్పం ఎలాంటిదో ఈ పోస్టర్ చెప్పకనే చెబుతోంది.

ఇండియాలో ఉమెన్ సెంట్రిక్‌గా వచ్చిన చిత్రాలు, సిరీస్‌లలో మర్దానీకి ఉండే ప్రత్యేక స్థానం గురించి అందరికీ తెలిసిందే. సమాజానికి కనువిప్పు కలిగించేలా, కళ్ళు తెరిపించేలా అద్భుతమైన కథలతో మర్దానీ ప్రతీ సారి ఆకట్టుకుంటూనే ఉంటుంది. మన దేశంలో ప్రతిరోజూ జరిగే దారుణమైన నేరాలను అందరూ గుర్తించేలా మర్దానీ ఫ్రాంచైజీలు వస్తుంటాయి.

మర్దానీ (2014), మర్దానీ 2 (2019) వంటి భారీ విజయాల తర్వాత ఈ మూడో అధ్యాయం ప్రేక్షకులకు సీట్ ఎడ్జ్ థ్రిల్లర్‌ను ఇచ్చేలా తెరకెక్కిస్తున్నారు. అభిరాజ్ మినావాలా దర్శకత్వంలో ఆదిత్య చోప్రా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. వైఆర్ఎఫ్ నుంచి ఐకానిక్ ఉమెన్ కాప్ ఫ్రాంచైజీలో భాగంగా రానున్న ఈ మూడో పార్ట్‌ని ఫిబ్రవరి 27, 2026న గ్రాండ్‌గా రిలీజ్ చేయబోతోన్నారు.

## కడప మాండలికంలో దేవగుడి

పుష్యమి ఫిలిం మేకర్స్ బ్యానర్‌పై బెల్లం సుధా రెడ్డి సమర్పణలో బెల్లం రామకృష్ణ రెడ్డి రచనా దర్శకత్వంలో స్వీయ నిర్మాతగా ప్రేక్షకుల ముందుకు రానున్న చిత్రం దేవగుడి. ఈ చిత్రానికి లక్ష్మీ ‌కాంత్ కనికే డిఓపిగా పనిచేయగా షేక్ మదీన్ సంగీతాన్ని అందించారు. నాగిరెడ్డి ఎడిటింగ్ చేశారు. అభినవ శౌర్య, నరసింహా, అనుశ్రీ ప్రధాన పాత్రలు పోషించగా పలువురు నటీనటులు ఈ చిత్రంలో కీలకపాత్రలు పోషించారు. ఈ చిత్ర ఫస్ట్‌లుక్ ఆంధ్రప్రదేశ్ విప్, జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి, మంత్రి మందిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదగా మీడి యా సమక్షంలో లాంచ్ చేశారు. ఈ సంద ర్భంగా దర్శక నిర్మాత బెల్లం రామ కృష్ణారెడ్డి మాట్లా డుతూ... మా నాయకుల నిబద్ధతను ప్రేరణగా తీసుకొని ఎంతో జాగ్రత్తగా ఈ చిత్రాన్ని రూపొందిం చామన్నారు. మంత్రి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ...ముఖ్యంగా మా కడప మాండలికంలో ఈ సినిమా ఉండటం నాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. ఈ చిత్ర నటీనటులకు, సాంకేతిక నిపుణులకు ఆల్ ద బెస్ట్ తెలుపుతున్నాను అన్నారు. నటుడు అభినవ్ శౌర్య మాట్లాడుతూ... ఇండస్ట్రీలో ఎంతో కష్టపడి ఎదగాలని వచ్చిన నాకు అవకాశం ఇచ్చిన మా దర్శక నిర్మాత బెల్లం రామకృష్ణా రెడ్డికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. అందరూ మా సినిమాను సపోర్ట్ చేయాలని మనస్పూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు. నటి అనుశ్రీ మాట్లా డుతూ... నాకు సినిమాలో క్యారెక్టర్ ఇచ్చి అవకాశం ఇచ్చిన దర్శకునికి ప్రత్యేక ధన్యవాదాలు. ఈ సినిమా కోసం అందరం ఎంతో కష్టపడ్డాము అన్నారు. నటులు నరసింహా, నాగేశ్వరరావు, సంగీత దర్శకుడు షేక్ మదీన్, డిఓపి లక్ష్మీ ‌కాంత్ తదితరులు మాట్లాడారు.



దేవగుడి చిత్రం ఫస్ట్‌లుక్ విడుదలకు హాజరైన మంత్రి రాంప్రసాద్

## నాన్న ఇక్కడే ఎందుకు మాయమయ్యాడు?



ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న కాంతారా: చాప్టర్ 1 ట్రైలర్‌ని రెబెల్ స్టార్ ప్రభాస్ లాంచ్ చేశారు. నాన్న ఇక్కడే ఎందుకు మాయమయ్యాడు? అనే డైలాగ్‌తో మొదలైన ట్రైలర్ విజువల్ వండర్ ఎక్స్ పీరియన్స్ ఇస్తూ ప్రేక్షకులుని కాంతారా ప్రపంచంలోకి తీసుకెళ్ళింది. ఎప్పుడు మనిషి అధర్మం వైపు వెళ్తాడో.. ధర్మాన్ని కాపాడ్డానికి ఆ ఈశ్వరుడు తన గణాలని పంపుతూనే ఉంటాడు. ఈ అన్ని గణాల వచ్చి కొలువైంది ఈ పుణ్యభూమిలో అనే డైలాగ్ కాంతారా ఎసెన్స్‌ని ప్రజెంట్ చేసింది. ట్రైలర్ చివర్లో ఈశ్వరుడి దర్శనం గూజ్ బంప్స్ తెప్పించింది. రిషబ్ శెట్టి ఎక్స్ ట్రార్డినరీ పెర్ఫార్మెన్స్‌తో అదరగొట్టారు. యాక్షన్ సీన్స్‌లో నెక్స్ట్ లెవల్‌లో కనిపించారు. యువరాణి పాత్రలో రుక్మిణి వసంత్ అద్భుతంగా కనిపించింది. రిషబ్ శెట్టి, రుక్మిణి ప్రేమ ప్రధాన ఆకర్షణగా నిలిచింది. గుల్షన్ దేవయ్య కీలక పాత్రలో ఆకట్టుకున్నారు. దర్శకుడిగా రిషబ్ శెట్టి అద్భుతాన్ని ఆవిష్కరించారు. ప్రతి ఫ్రేమ్ అదిరిపోయింది. అరవింద్ ఎస్ కశ్యప్ కెమరా వర్క్ మార్వలెస్‌గా వుంది. అజనీష్ లోక్‌నాథ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ యాక్షన్ ఎమోషన్ ని మరోస్థాయికి తీసుకెళ్ళింది. ప్రొడక్షన్ డిజైనర్ వినేశ్ బంగ్లాన్ సరికొత్త ప్రపంచాన్ని క్రియేట్ చేశారు. హోంబలే ఫిలింస్ ప్రొడక్షన్ వాల్యూస్ వరల్డ్ క్లాస్‌లో వున్నాయి. విజువల్ వండర్ గా నిలిచిన కాంతార: చాప్టర్ 1 ట్రైలర్ సినిమాపై అంచనాలని రెట్టింపు చేసింది. ఈ చిత్రం అక్టోబర్ 2న కన్నడతో పాటు హిందీ, తెలుగు, మలయాళం, తమిళం, బెంగాలీ, ఇంగ్లీష్ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.